మూ. కుపితో (ఽనూర్ధ్వగతిః) రుద్ధగతిర్వాయుశ్శోథశూలకరశ్చరన్
ముష్కౌ వజ్ఞణతఃప్రాప్య ఫలకోశాభివాహినీః
ప్రపీడ్య ధమనీర్వృద్ధిం కరోతి ఫలకోశయోః. ౧

తా:—శరీరమునందలి ప్రకుపిత వాతము అధోగమనముగలదియై వృషణములయందును గజ్జలయందును సంచరించుచు వాపు, నొప్పి వీనిని కలిగించి బీజములను అండకోశములను వ్యాపించియుండు ధమనులను దుష్టములుగజేసి అండములందును అండకోశములందును వృద్ధినొందును. ఈ వ్యాధిని వృద్ధిరోగమనియెదరు.

వృద్ధేస్సఙ్ఖ్యామాహ

మూ. దోషాస్రమేదో మూత్రాన్త్రైస్స వృద్ధిస్సప్తధా గదః
మూత్రాన్త్రజావప్యనిలాద్ధేతుభేదస్తు కేవలః. ౨

తా:— ఈ వ్యాధి వాతము, పిత్తము, శ్లేష్మము, రక్తము, మేదస్సు, మూత్రము, అంత్రము అను కారణభేదములవలన జనించుటచే యేడువిధములుగనుండును. మూత్రజవృద్ధికి అంత్రజవృద్ధికి వాతముకారణముగనుండినను చికిత్సా సౌకర్యముకొరకు భేదము చెప్పబడినది.

వాతజ పిత్తజౌ వృద్ధీ

మూ. వాతపూర్ణదృతిస్పర్శో రూక్షో వాతాదహేతురుక్
పక్వోదుమ్బర సఙ్కాశః పిత్తాద్దాహోష్మపాకవాన్. ౩

తా:—స్పృశించినయెడల వాతముచేనిండిన తిత్తివలెనుండుట, రూక్షముగనుండుట, కారణములేకనే నొప్పిగలుగుట అనులక్షణములుగలది వాతజవృద్ధియని యెరుంగునది. పండిన అత్తిపండువలె నుండుట, మంటగను, ఉష్ణముగను ఉండుట, పుండగుట అనులక్షణములుగలది పిత్తజవృద్ధియని యెరుంగవలయును.

శ్లేష్మజ రక్తజ మేదోజావృద్ధయః

మూ. కఫాచ్ఛీతో గురుస్స్నిగ్ధః కణ్డూమాన్కఠినోఽల్పరుక్
కృష్ణస్ఫోటావృతః పిత్తవృద్ధిలిఙ్గశ్చ రక్తతః

నొప్పితక్కువగనుండుట అనులక్షణములుగలది కఫజవృద్ధియని యెఱుంగవలయును. నల్లనిబొబ్బలతోకూడి పిత్తజవృద్ధి లక్షణములుకలిగియుండెనేని రక్తజవృద్ధియని యెఱుంగవలయును. వాపుమృదువుగను, తాటిపండువలెను ఉండి కఫజవృద్ధి లక్షణములుకలిగియుండెనేని మేదోజవృద్ధియని యెఱుంగవలయును.

## మూత్రజవృద్ధిమాహ

మూ. మూత్రధారణశీలస్య మూత్రజస్సతుగచ్ఛతః
అమ్భోభిః పూర్ణదృతివత్క్షోభంయాతిసరుఙ్మృదుః
మూత్రకృఛ్రమధస్తాత్స్యాచ్చాలయప్ఫలకోశయోః. ౫

తా:—మూత్రవేగనిరోధమువలన జనించి రోగినడుచునపుడు నీటితోనిండిన తిత్తివలె కదలుచు వేదనగలిగి మృదువుగనుండునది మూత్రజవృద్ధియని యెఱుంగవలయును ఈ మూత్రజ వృద్ధియందు అండకోశములక్రింద చలించుచు మూత్రకృఛ్రవ్యాధియందుజనించు వేదనలుకలుగును.

## అన్త్రజవృద్ధిమాహ

మూ. వాతకోపిభిరాహారైశ్శీతతోయావగాహనైః
ధారణేరణభారాధ్వ విషమాఙ్గప్రవర్తనైః
క్షోభణైః కుపితోఽన్యైశ్చ క్షుద్రాన్త్రావయవంయదా. ౬
పవనోవిగుణీకృత్య స్వనివేశాదధోనయేత్
కుర్యాద్వఙ్క్షణ సన్ధిస్థో గ్రన్థ్యాభం శ్వయథుంతథా. ౭
ఉపేక్ష్యమాణస్యచముష్కవృద్ధిమాధ్మానరుక్స్తమ్భవతీంసవాయుః
ప్రపీడితోన్తస్స్వనవాన్ప్రయాతిప్రాధ్మాపయన్నేతిపునశ్చముక్తః. ౮

తా:—వాతమును ప్రకోపింపజేయు పదార్థములను భుజించుట, శీతోదకమునందు మునుగుట మలమూత్రాదివేగములను నిరోధించుట, బలాత్కారముగ మలమూత్రాదులను వెడలించుట, శక్తికిమించిన బరువులనెత్తుట, అధికముగ త్రోవనడచుట, శరీరావయవములను విషమములుగనుంచుకొని పరుండుట మొదలగుచేష్టలను చేయుట అను కారణములవలనను, తనకంటెబలవంతులతో యుద్ధముచేయుట ధనురాకర్షణము మొదలగు కారణములవలనను వాతము ప్రకోపించి చిన్నప్రేగులలో నొకభాగమును స్వస్థానమునుండి క్రిందికి వెడలించును. అంతట ప్రేగుగజ్జలయందుచేరి గ్రంథిరూపమైన వాపునుగలిగించును. దీనిని

అన్త్రవృద్ధిరసాధ్యోఽయం వాతవృద్ధి సమాకృతిః.

తా:—పేగులలోనంతు శ్లేష్మముక్రిందికిజారి అండకోశములయందుజేరి వృద్ధినొంది వాత వృద్ధిలక్షణములనుకలిగియుండెనేని అట్టి అంత్రవృద్ధి అసాధ్యమని యెఱుంగవలయును.

## వర్ధ్మనిదానమ్

మూ. అత్యభిష్యన్ది గుర్వన్న సేవనా న్నిచయంగతః
కరోతిగ్రన్థివచ్ఛోథం దోషోవఙ్క్షణసన్ధిషు
జ్వరశూలాఙ్గసాదాఢ్యం తం వర్ధ్మ మితినిర్దిశేత్. ౧౦

తా:—స్రోతోరోధమునుకలిగించు పదార్థములను, గురుపదార్థములను భుజించుటవలన వృద్ధి నొందిన వాతాదిదోషములు గజ్జలయందు గ్రంథిరూపమైన శోథముకలిగించుచున్నవి. దీనిని వర్ధ్మరోగ మనియెదరు. ఈ వ్యాధియందు జ్వరము, శూల, అవయవశైథిల్యము అను లక్షణములుగలుగును.

## వృద్ధిచికిత్సామాహ వాతవృద్ధిచికిత్సా

మూ. సక్షీరంవా పిబేత్తైలం మాసమేరణ్డసమ్భవమ్
గుగ్గులూరుబుతైలంవా గోమూత్రేణాపిబేన్నరః
వాతవృద్ధింనిహన్త్యాశు చిరకాలానుబన్ధినీమ్. ౧౧

తా:—ఆముదమును ఆవుపాలలోకలిపిగాని, గోమూత్రమునందు గలిపిగాని, గుగ్గులును గోమూత్రమునందుగలిపిగాని ఒకమాసముదినములు సేవించినయెడల చిరకాలమునుండి బాధించు వాత వృద్ధినశించును.

## పిత్తవృద్ధిచికిత్సా

మూ. చన్దనం మధుకం పద్మ ముశీరం నీలముత్పలమ్
క్షీరపిష్టైఃప్రదేహస్స్యా త్పిత్తవృద్ధిరుజాపహః. ౧౨

తా:—చందనము, అతిమధురము, తామరగడ్డ, వట్టివేరు, నల్లకలువగడ్డ వీనిని పాలలోనూరి పైనపట్టువేసినయెడల పిత్తవృద్ధివలనగలిగిననొప్పి నశించును.

కల్కమును నేతితోకలిపి పైనపట్టువేయుట హితకరముగనుండును.

## కఫవృద్ధిచికిత్సా

మూ. కఫవృద్ధౌమూత్రపిష్టై రుష్ణవీర్యైఃప్రలేపనమ్
పాతవ్యోమూత్రసంయుక్తః కషాయఃపీతదారుణః. ౧౪

తా:—కఫజవృద్ధియందు ఉష్ణవీర్యముగల ద్రవ్యములను గోమూత్రముతోనూరి పైనపట్టువేయుచు మానిపసుపు కషాయమునందు గోమూత్రమునుకలిపి పానముచేయుట హితకరముగనుండును.

మూ. త్రికటుత్రిఫలాక్వాథం సక్షారలవణంపిబేత్
కఫవాతప్రకోపఘ్నం విరేకాత్కఫవృద్ధిజిత్: ౧౫

తా:—త్రికటుకములు, త్రిఫలములు వీనికషాయమునందు యవక్షారము, సైంధవలవణము వీనినికలిపి పానముచేసినయెడల కఫవాతముల ప్రకోపమునుతగ్గించి విరేచనముచేసి కఫజవృద్ధిని నశింపజేయును.

## రక్తవృద్ధిచికిత్సా

మూ. అవిదాహిచభైషజ్యం కర్తవ్యం రక్తపైత్తికే
సర్వం పిత్తహరంకార్యం రక్తజే రక్తమోక్షణమ్. ౧౬
ముహుర్ముహుర్జలౌకాభి శ్శోణితం రక్తజే హరేత్
శీతమాలేపనం సర్వం పాకోరక్ష్యఃప్రయత్నతః. ౧౭
త్రివృతంప్రపిబేత్క్షౌద్రశర్కరాసహితంముహుః
పిత్తగ్రన్థిక్రమంకుర్యా దామే పక్వేచ రక్తజే. ౧౮

తా:—రక్తజవృద్ధియందు విదాహమును కలిగించనట్టియు, రక్తపిత్త చికిత్సయందు చెప్పబడినట్టియు ఔషధముల నుపయోగించవలయును. మఱియు జలూకాప్రయోగముచే పలుమారు రక్తమోక్షణముగు చేయుచు శీతలద్రవ్యములచే పట్టువేయుచు వ్రణముకాకుండునటుల రక్షించుచుండవలయును. త్రివృచ్చూర్ణమునుగాని త్రివృత్కషాయమునుగాని తేనె, చక్కెర వీనితోచేర్చి సేవించునటుల చేయు

[illegible] వృద్ధి [illegible] భాగమున (కర్ణలలాటమధ్యభాగమున) కేశాంతసివనిని వదలి సిరావ్యధనము చేయవలయును. అంత్రవృద్ధి కుడిప్రక్కన జనించెనేని ఎడమకణతకు పైభాగమునను ఎడమప్రక్కన జనించెనేని కుడికణతకు పైభాగమునను, అండకోశములు రెండిటియందును జనించెనేని రెండుప్రక్కలను శిరావ్యధనము చేయవలయును.

## అన్త్రవృద్ధౌ యోగాః

మూ. తైలమేరణ్డజంపీతం బలాసిద్ధం పయోన్వితమ్
ఆధ్మానశూలోపచితా మన్త్రవృద్ధిం జయేన్నరః. ౧౪

తా:—బలాకల్కకషాయములచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఆముదమును వెచ్చని ఆవుపాలలోకలిపి పానముచేసినయెడల వాపు కొప్పి వీనితోకూడిన అంత్రవృద్ధి నశించును.

## రాస్నాదిః.

మూ. రాస్నాయష్ట్యమృతైరణ్డబలాగోక్షురసాధితః
క్వాథో౽న్త్రవృద్ధింహన్త్యాశు రుబుతైలేనమిశ్రితః. ౧౫

తా:—రాస్న, అతిమధురము, తిప్పతీగ, ఆముదపువేళ్లు, బలామూలము, పల్లేరు వీనికషాయమునందు ఆముదమునుగలిపి పానముచేసినయెడల అంత్రవృద్ధి నశించును.

## పిప్పల్యాదిప్రలేపః.

మూ. పిప్పలీ జీరకం కుష్ఠం బదరం శుష్కగోమయమ్
కాఞ్జికేనప్రలేపో౽యమన్త్రవృద్ధివినాశనః. ౧౬

తా:—పిప్పళ్ళు, జిలకర, చెంగల్వకోష్టు, రేగుఆకు, ఎండిన ఆవుపేడ వీనిని కాంజికముతో నూరి పట్టువేసినయెడల అంత్రవృద్ధి నశించును.

## దేవదార్వాదిప్రలేపః.

మూ. దేవదారు మిశీ వాసా టాకలీమూలసైన్ధవైః
క్షౌద్రియుక్తైశ్చతైర్లేపో వృద్ధిమన్త్రభవాన్హరేత్. ౧౭

మూ. తైలంనారాయణంయోజ్యం పానాభ్యఞ్జనవస్తిషు
గోమూత్రైరణ్డతైలాభ్యాం రసగన్ధకకజ్జలీమ్
పీత్వా నిహన్తిసహసా వృద్ధిం వృషణసమ్భవామ్. ౨౮

తా:—నారాయణతైలమును పానాభ్యంజన వస్తులయందుపయోగించినను. రసగంధకకజ్జలిని ఆముదమును గోమూత్రమునందుకలిపి పానముచేసినను అండవృద్ధి నశించును.

వాతకఫవృద్ధౌఫలత్రికాదిః

మూ. ఫలత్రికోద్భవంక్వాథం గోమూత్రేణైవపాయయేత్
వాతశ్లేష్మకృతంహన్తి శోథం వృషణసమ్భవమ్. ౨౯

తా:—త్రిఫలకషాయమునందు గోమూత్రమునుకలిపి పానముచేసినయెడల వాతశ్లేష్మముల వలనగలిగిన వృషణశోఫ నశించును.

ప్లక్షాదిపిణ్డీ

మూ. ప్లక్షాకబీజ శుణ్ఠీ నిర్గుణ్డీనాం మిథస్సమై శ్చూర్ణైః
ఘృతమధుసహితా పిణ్డీ నక్షుమతేముష్కవృద్ధికథామ్. ౩౦

తా:—జువ్విగింజలు, తానికాయలలోనిపప్పు, శుంఠి, వావిలాకు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి తేనె, నెయ్యి వీనితోనూరి పైపట్టువేసినయెడల అంత్రవృద్ధి నశించును.

మూ. వచాసర్షపకల్కేన ప్రలేప శ్శోథనాశనః
దార్వీచూర్ణం గవాంమూత్రై ర్నిపీతంముష్కవృద్ధిజిత్
ఆర్ద్రికస్వరసః క్షౌద్రయుక్తోవృషణవాతజిత్. ౩౧

తా:—వస, ఆవాలు వీనిని నీటితోనూరి పైనపట్టువేసినను పసుపుపొడిని గోమూత్రమునందు కలిపిత్రాగినను, అల్లపురసమునందు తేనెనుకలిపి సేవించినను అండవృద్ధి నశించును.

మాంస్యాదిఘృతమ్.

మూ. మా

సైన్ధవం తగరం ...చైవ కుటజాతివిషైస్సమైః

ఏతైశ్చ కార్షికైః కల్కైః ఘృతప్రస్థం విపాచయేత్. 33

వృషముణ్డీతకైరణ్డ నిమ్బపత్రభవం రసమ్

కణ్టకార్యాశ్చాపి దుగ్ధం ప్రస్థం ప్రస్థం వినిక్షిపేత్. 34

సిద్ధమేతద్ఘృతంపీత మన్త్రవృద్ధిం వ్యపోహతి

వాతవృద్ధింపిత్తవృద్ధిం మేదోవృద్ధిమథాపివా

మూత్రవృద్ధిఞ్చహన్త్యేత త్సర్పిరాశునసంశయః. 35

తా:—జటామాంసి, చెంగల్వకోష్టు, ఆకుపత్రి, యాలకులు, రాస్న, కర్కాటకశృంగి, చిత్రమూలము, వాయువిడంగములు, పెన్నేరుగడ్డలు, రాతిపువ్వు, కటుకరోహిణి, సైంధవలవణము, గ్రంథి తగరము, కొడిశపాలపట్ట, అతివస వీనిని ప్రత్యేక మొక కర్షమువంతున గ్రహించి కల్కముచేసి అందు ఒక ప్రస్థము ఘృతము, అడ్డసరపాకు, బోడతరము, ఆముదపాకు, వేపాకు, వాకుడు వీనిరసములు, ఆవుపాలు ఇవి ప్రత్యేక మొక్కొకప్రస్థము ఇటుల వీనినన్నిటి నొకటిగజేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ పానముచేసినయెడల అంత్రవృద్ధి, వాతజవృద్ధి, పిత్తజవృద్ధి, మేదోజవృద్ధి ఇవి నిస్సంశయముగ నశించును.

## పునర్నవాదితైలమ్.

మూ. పునర్నవాఽమృతాదారు సక్షారంలవణత్రయమ్

కుష్ఠంసటీవచాముస్తం రాస్నాకట్ఫలపుష్కరమ్. 36

యవానీ హపుషా శిగ్రు శ్శతాహ్వాచాజమోదికా

విడఙ్గాతివిషాయష్టీ పఞ్చకోలకసంయుతైః. 37

ఏతైరక్షసమైఃకల్కైః స్తైలప్రస్థం విపాచయేత్

గోమూత్రం ద్విగుణందేయం కాఞ్జికఞ్చతథైవచ. 38

పునర్నవాద్యమేతత్తు వస్తౌ పానే తథోత్తమమ్

కట్యూరుపృష్ఠమేఢ్రేషు కుక్షౌచవృషణాశ్రితమ్

కఫవాతోద్భవం శూల మన్త్రవృద్ధిం వినాశయేత్. 39

తా:—గలిజేరువేళ్ళు, తిప్పతీగ, దేవదారు, యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలలవణము, బిడాలవణము, చెంగల్వకోష్టు, కచోరాలు, వస, తుంగగడ్డలు, రాస్న, కాయఫలము, పుష్కర

[illegible] రెండుప్రస్థముల గోమూత్రమును, రెండుప్రస్థముల కాంజికమును పోసి తైలపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ పానముచేసినను వస్తికర్మయందుపయోగించినను నడుము, తొడలు, వీపు, మేఢ్రము, కుక్షి, వృషణములు ఈ ప్రదేశములయందు కఫవాతప్రకోపముచే జనించినశూల అంత్రవృద్ధి ఇవి నశించును.

## వర్ధ్మచికిత్సా బిల్వాదిచూర్ణమ్

మూ. మూలంబిల్వకపిత్థయోరరలుకస్యాగ్నేర్బృహత్యోర్ద్వయోః
శ్యామాపూతికరఞ్జ శిగ్రుకతరోర్వృశ్వావషధారుష్కరమ్
కృష్ణాగ్రంథికలేల్ల పఞ్చలవణం క్షారాజమోదాన్వితమ్
శీతంకాఞ్జిక కోష్ణతోయమథితైశ్చూర్ణీకృతంవర్ధ్మజిత్. ౪౦

తా.—మారేడువేళ్ళు, వెలగవేళ్ళు, దుండిలపువేళ్ళు, చిత్రమూలము, వాకుడువేళ్ళు, ములకవేళ్ళు, తెగడవేళ్ళు: పూతికరంజము, (గబ్బుకానుగ), మునగవేరు, శుంఠి, జీడిగింజలు, పిప్పళ్ళు, మోడి, వాయువిడంగములు, పంచలవణములు, యవక్షారము, ఓమము వీనిని సమభాగములుగ్రహించి చూర్ణముచేసి ఈ చూర్ణమును కాంజికమునందుగాని ఉష్ణోదకమునందుగాని కలిపిత్రాగినయెడల వర్ధ్మరోగము నశించును.

## ఏరణ్డతైలాదిః

మూ. భృష్టశ్చైరణ్డతైలేన కల్కః పథ్యాసముద్భవః
కృష్ణాసైన్ధవ సంయుక్తో వర్ధ్మరోగహరఃపరః. ౪౧

తా:—కరకవలుపు కల్కమును ఆముదములో ఉడికించి అందు పిప్పలిచూర్ణము సైంధవలవణమునుగలిపి సేవించినయెడల వర్ధ్మరోగము నశించును.

## శ్వదంష్ట్రాదిః.

మూ. శ్వదంష్ట్రాసిన్ధు విశ్వాబ్దదారుకృమిహరాశ్మభిత్
లోధ్రచూర్ణం ఘృతేనాద్యాద్వాతవర్ధ్మహరంపరమ్. ౪౨

తా:—పల్లేరు, సైంధవలవణము, శుంగగడ్డలు, దేవదారు, వాయువిడంగములు, కొండపిండివేళ్ళు, లొద్దుగపట్ట వీనిచూర్ణమును ఘృతానుపానముతో సేవించినయెడల వాతమువలన జనించిన వర్ధ్మరోగము నశించును.

విడఙ్గాతివిషేశ్యామా హరేణు ర్నీలినీ స్థిరా. ౪౪

బిల్వాజమోదా రాస్నాచ దన్తీ కృష్ణాచ తైస్సమైః
సాధ్యమేరణ్డజం తైలం తైలంవా కఫవాతనుత్. ౪౫

వర్త్మోదావర్త గుల్మార్శః ప్లీహమేహాఢ్యమారుతాన్
ఆనాహమశ్మరీం చైవ హన్యాత్తదనువాసనాత్. ౪౬

తా:—సైంధవలవణము, మ్రింగకాయలు, చెంగల్వకోష్టు, సనాప, పుల్లప్రబ్బలి, వస, కురు వేరు, అతిమధురము, భారంగి, దేవదారు, శుంఠి, కాయఫలము, పుష్కరమూలము, మేద, చవ్యము, చిత్రిమూలము, కచోరాలు, వాయువిడంగములు, అతివస, నల్లతెగడ, రేణుకలు, నీలివేళ్ళు, శాలిపర్ణి, మారేడువేళ్ళు, ఓమము, రాస్న, దంతీమూలము, పిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు ఆముదముగాని, నువ్వులనూనెగాని చేర్చి తైలమునకు నాలుగింతలు జలమునుపోసి తైలపక్వముగకాచి వడియకట్టి ఈతైలముతో అనువాసనవస్తిని చేసినయెడల కఫవాతవ్యాధులు, వర్త్మరోగము, ఉదావర్తము, గుల్మము, అర్శస్సు, ప్లీహోదరము, మేహము, ఆఢ్యవాతము, ఆనాహము, అశ్మరి ఈరోగములు నశించును.

## అజాజ్యాదిలేపః.

మూ. అజాజీ హపుషా కుష్ఠం గోమయం బదరాన్వితమ్
కాంజికేనతు సంపిష్టం కుర్యాద్వర్త్మప్రలేపనమ్ ౪౭

తా:—జిలకర, జోడశరము, చెంగల్వకోష్టు, ఆవుపేడ, రేగుఆకు వీనిని కాంజికముతో నూరి పైన పట్టువేసినయెడల వర్త్మరోగము నశించును

మూ. సద్యోమృతస్య కాకస్య మాంసేన (మలేన) పరిలేపనమ్
వర్త్మరోగః ప్రయాత్యాశు రవిణా తిమిరంయథా
పక్వే౽తత్రిదారణంకృత్వా ప్రకర్తవ్యా వ్రణక్రియా. ౪౮

తా:—అప్పుడే మృతినొందిన కాకిమాంసమును వర్త్మపైనవైచి కట్టుకట్టినయెడల సూర్యునిచే చీకటినశించునటుల వర్త్మరోగమునశించును. వర్త్మరోగము పక్వముయ్యేనేని శస్త్రముచే దారణముచేసి వ్రణచికిత్సాక్రియను నాచరించవలయును.

ఈయోగము ముద్రితగ్రంథములన్నిటియందును "సద్యోమృతస్య కాకస్య మలేనపరిలేపనమ్"

యొండిలేదు. మృతమైనది మలినస్పర్శము చేయును. కాబట్టి "మలిన" అను పాఠము సరియైనదికాదు. మఱియు ఈవిషయమున బృందమాధవము.

## వర్ధ్మచికిత్సా—వృద్ధ్యధికారము

"మృతమాత్రేతువై కాకేవిశస్తేతు ప్రవేశయేత్ । వర్ధ్మంముహూర్తం మేధావీ తత్క్షణాదరుజంభవేత్ । మృతమాత్రి ఇతిపక్వోర్యూరితే । విశస్తే పాటితే కాకస్య క్రోడం పాటయిత్వా తత్రక్రోడే వర్ధ్మప్రవేశనీయమ్ । తత్రప్రబన్ధఃకార్యః ॥ అనగా అప్పుడు మృతినొందిన కాకియొక్క క్రోడమును చీల్చి దానిలోనికి వర్ధ్మను ప్రవేశపెట్టి కట్టుకట్టవలయును. అని చెప్పబడియున్నది.

## కురణ్డచికిత్సా.

మూ. యః పిత్తదోషేణకురణ్డరోగో భవేచ్ఛిశోర్దక్షిణముష్కభాగే
తస్యోర్ధ్వభాగంశ్రవణస్యవిధ్యేద్వామస్యవామప్రభవేఽపరస్య. ౪౯

తా:—బాలురకు పిత్తదోషమువలన వృషణమునందు వాపుజనించెనేని దానిని కురండరోగమనియెదరు. అట్టివాపు కుడివృషణమునందు జనించెనేని ఎడమచెవి పైభాగమునందలి శిరను, ఎడమవృషణమునందు జనించెనేని కుడిచెవి పైభాగమునందలి శిరను వ్యధనము చేయవలయును. ఇయ్యది బాలరోగచికిత్సలలో చెప్పదగినదైనను వర్ధ్మస్థానముననే జనించుటచే వయోభేదమేగాని స్థానభేదము లేకుండుట నుబట్టి గ్రంథకర్తచే ప్రకరణానుగుణముగ ఇచ్చట చెప్పబడెడినది.

## ఏరణ్డతైలాదియోగః

మూ. ఏరణ్డతైలసమ్మిశ్రంకాసీనంసైన్ధవంపిబేత్
వస్త్రేణవృషణం బద్ధం కురణ్డ జ్వరనాశనమ్. ౫౦

తా:—ఆముదమునందు కాసీససిందూరమును, సైంధవలవణమును కలిపి పానముచేయించి దీనినేపైనపూసి వృషణమును వస్త్రఖండముచే కట్టియుంచినయెడల కురండరోగము దానియందు కలుగు జ్వరము ఇవి నశించును.

## ఇన్ద్రవారుణ్యాదిః

మూ. ఇన్ద్రవారుణికామూలం తైలం పుష్కరజంతథా
సమ్మర్ద్యచ సగోదుగ్ధం పిబేజ్జన్తుః కురణ్డజే. ౫౧

తా:—

మూ. సఙ్చూర్ణితంసైన్ధవమాజ్యయుక్తంసమ్మర్ద్యతోయస్థితమేవసోష్ణమ్
ముహుర్ముహుర్యః కురుతేపరిలేపమ్ విలీయతేతస్యకురణ్డరోగః. ౫౨

తా:—సైంధవలవణమును చూర్ణించి నేతితోకలిపి నీటిమీదనేఉడికించి నేడివేడిగ పైనపట్టు వేసినయెడల కురండరోగము నశించును. ఈపట్టును పలుమారు వేయుచుండవలయును.

సైన్ధవాదిలేపః.

మూ. గవాంఘృతేనసంయుక్తం క్షిపే త్తై స్సైన్ధవచూర్ణకమ్
పిబే త్సప్తదినంయావ త్తావల్లేపఃకురణ్డజే. ౫౩

తా:—ఆవు నేతియందు సైంధవలవణ చూర్ణమునుకలిపి పానముచేయించుచు దానినే పైపరి కారము నీటితోనూరి ఉడికించి పట్టువేయుచుండవలయును. ఇటుల యేడుదినములు చేసినయెడల కురణ్డ రోగము నశించును.

ఘృతపురలేపః.

మూ. తణ్డులవారివిమిశ్రిం ఘృతపురసంజ్ఞం యదుచ్యతేలోకే
తన్మూలపిష్టలేపం కురణ్డగలగణ్డయోఃకుర్యాత్. ౫౪

తా:—ఘృతపుర (నేతికానుగ) వేరును కడుగు నీటితోనూరి పైనపట్టువేసినయెడల కురండ రోగము నశించును.

ఈశ్వరీమూలాదిలేపః

మూ. ఈశ్వరీమూల మేరణ్డమూలం మూషకచర్మచ
ప్రలేపస్స్యాత్కురణ్డానాం రోగవిచ్ఛేదకారకః. ౫౫

తా:—ఈశ్వరివేరును, ఆముదపువేరును, యెలుకచర్మమును, తండులోదకముచే నూరి పట్టు వేసినయెడల కురండరోగము నశించును.

బ్రాహ్మణయష్టీమూలప్రలేపః

మూ. సుపేషితం బ్రాహ్మణయష్టికాయా మూలంసమంతణ్డులధావనేన

గలగండము, గండమాల,

శిరండము మొదలగునవి నశించును-

## ఇన్ద్రవారుణీమూలయోగః.

మూ. వాతారితైలమృదితం సురవారుణీజం
మూలం నరః పిబతి యోమసృణంవిచూర్ణ్య
గవ్యే నిధాయ పయసి త్రిదినావసానే
తస్యప్రణశ్యతి కురణ్డకృతో వికారః. ౫౭

తా:—వెఱ్ఱిపుచ్చవేరును నూరి ఆముదముతో కలిపి అందు ఆవుపాలను చేర్చి మూడుదినములు పానముచేయించినయెడల కురండరోగము నశించును.

## సిద్ధహారీతకీ

మూ. గోమూత్రసిద్ధాంరుబుతైలభృష్టాంహారీతకీంసైన్ధవచూర్ణయుక్తామ్
ఖాదేన్నరః కోష్ణజలానుపానాన్నిహన్తి కురణ్డమతీవవృద్ధమ్. ౫౮

తా:—గోమూత్రమును ఒక కుండలోపోసి దానిపైన స్త్రమునుకట్టి అందు కరకకాయలను పరచి పైన మూతపెట్టి ఆవిరిచే బాగుగ నుడికించి చల్లారనిచ్చిన పిమ్మట కరకకాయలలోని విత్తనములను తీసివైచి ఉడికినచెక్కలను ఆముదముతో వేయించి సైంధవలవణమునుకలిపి సేవించి వేడినీటిని అనుపానముగ త్రాగినయెడల మిక్కిలి వృద్ధినొందిన కురండరోగము నశించును.

## శమ్బూకయోగః

మూ. శమ్బూకోదరనిహితం గవ్యం సప్తాహమాతపేసర్పిః
స్థితమపహరతికురణ్డం సైన్ధవచూర్ణాన్వితంలేపాత్. ౫౯

తా:—శంబూకము (నత్తగుల్ల) లలో ఆవునేతినిపోసి యేడుదినములు ఎండలోనునిచి అందు సైంధవలవణచూర్ణమునుకలిపి నూరి పట్టువేసినయెడల కురండరోగము నశించును.

## వర్ధ్మవృద్ధ్యోః పథ్యాపథ్యమ్

మూ. సంశోధనం వస్తిరసృగ్విమోక్షః ...

పునర్నవా గోక్షురకాగ్నిమన్థం తామ్బూలపథ్యాసరలారసోనమ్
వాతిజ్ఞనం గృఞ్జనకం మధూని కౌమ్భంఘృతం తప్తజలఞ్చతక్రమ్. ౬౧
అధ్రేన్నువద్వ్యఞ్జణయోశ్చదాహోవ్యత్యాసతో బాహుశిరావ్యధశ్చ
యథాశుశ్రితశ్శస్త్రవిధిశ్చవర్గస్యాద్వర్థ్మవృద్ధ్యామయినాంసుఖాయ.

తా:—శోధనచికిత్స, వస్తికర్మ, రక్తమోక్షణము, స్వేదకర్మ, పట్టువేయుట, ఎఱ్ఱపరిబియ్యము, ఆముదము, గోమూత్రము, జాంగలజంతుమాంసము, మునగకాయలు, పొట్లకాయలు, గలిజేరుకూర, పల్లేరుఆకు, తక్కిలిఆకు, తాంబూలము, కరకపిందెలు, దేవదారుకూర, తెల్లగడ్డలు, లేతవంకాయలు, గాజరగడ్డలు, తేనె, నూరేండ్లనాటి ఘృతము, వేడినీరు, మజ్జిగ, అర్ధచంద్రాకృతిగ గజ్జలయందు రక్తు చేయుట, వాపు కుడిప్రక్కనుండినయెడల యెడమచేతియందును, వాపు యెడమప్రక్కనుండెనేని కుడిచేతియందును శిరావ్యధనము చేయుట, అవస్థాభేదమునుబట్టి శస్త్రచికిత్స చేయుట అనునివి వర్థ్మరోగము, వృద్ధిరోగముగలవారలకు హితకరముగ నుండును.

మూ. అనూపమాంసాని దధీని మాషాః పిష్టాని దుష్టాన్నముపోదికాచ
గురూణిశుక్రోత్థితవేగరోధస్స్యుర్వర్థ్మ వృద్ధ్యామయినామమిత్రాః. ౬౩
వేగాహతిం పృష్ఠయానం వ్యాయామం మైథునం తథా
అత్యశన మథాధ్వాన ముపవాసం పరిత్యజేత్. ౬౪

తా:—అనూపజంతుమాంసము, పెరుగు, మినుములు, పిండిపదార్ధములు, చెడిపోయిన ఆహారపదార్ధములు, బచ్చలికూర, గురుపదార్థములు, శుక్రవేగధారణము అనునివి వర్థ్మవృద్ధి రోగులకు అపథ్యములుగనుండును. మఱియు వేగరోధము, గుఱ్ఱములు మొదలగువానిపై స్వారిచేయుట, దేహపరిశ్రమ, మైథునము, అతిభోజనము, త్రోవనడచుట, ఉపవాసము అనునివియును అపథ్యములుగ నుండును.

---

# గలగణ్డగణ్డమాలాపచీగ్రన్థ్యర్బుద నిదానమాహ.

మూ. నిబద్ధశ్శ్వయథుర్యస్య ముష్కవల్లమ్బతేగలే
మహాన్వా యదివా హ్రస్వో గలగణ్డం తమాదిశేత్. ౧

మూ. మహాన్తం శోథ మల్పంవా హనుమన్యాగలాశ్రియమ్
లమ్బన్తం ముష్కవద్దృష్ట్వా గలగండం వినిర్దిశేత్. ౨

తా:—దౌడలు, మన్య, కంఠము వీనియందు పైవిధముగ వాపుజనించి అండమువలె వ్రేలాడు చుండినయెడల నయ్యది గలగండమని భోజుడు వచించెను.

గలగండ సంప్రాప్తిమాహ

మూ. వాతఃకఫశ్చాపిగలేప్రదుష్టోమన్యేతుసంశ్రిత్యతథైవమేదః
కుర్వన్తి గణ్డం క్రమశ స్స్వలిఙ్గై స్సమన్వితం తంగలగణ్డమాహుః. ౩

తా:—వాతము, కఫము, మేదస్సు ఇవి వేర్వేరుగ దుష్టములై మన్యాఖ్యను నరమును ఆశ్రయించి క్రమముగ వాతజ, కఫజ, మేదోజములను గలగండరోగములను కలిగించును. వ్యాధి స్వభావము చేతనే పిత్తజ గలగండము లేదని యెరుంగునది

వాతికగలగండమాహ.

మూ. తోదాన్వితః కృష్ణశిరావనద్ధశ్శ్యావారుణోవా పవనాత్మకస్తు
పారుష్యయుక్త శ్చిరవృద్ధ్యపాకోయదృచ్ఛయాపాకమియాత్కదాచిత్
వైరస్యమాస్యస్యచ తస్యజన్తోర్భవేత్తథా తాలుగలప్రశోషః. ౪

తా:—సూదులతో పొడిచినటులపోటు, నల్లని నరములచే చుట్టబడియుండుట, నలుపు యెరుపు రంగులు కలసియుండుట, గరుసుగనుండుట, చాలకాలమునకు పెద్దదియగుట, పక్వము గాకుండుట, ఒకానొకప్పుడు తనంతటతానే పక్వమగుట, నోరువిరసముగనుండుట, దౌడలు, గొంతు యివి యెండి (శుష్కించి)పోవుట ఈలక్షణములుగలది వాతజ గలగండమని యెరుంగవలయును.

శ్లైష్మిక గలగండమాహ

మూ. స్థిరస్సవర్ణో గురురుగ్రకణ్డూశ్శీతోమహాంశ్చాపి కఫాత్మకస్తు
చిరాభివృద్ధిం భజతేచిరాద్వాప్రపచ్యతే మన్దరుజః కదాచిత్
మాధుర్యమాస్యస్యచ తస్యజన్తోర్భవేత్తథా తాలుగలప్రలేపః. ౫

తా:—

[illegible] దౌడలు, గొంతు ఇవి కఫముచే పూయబడినటులనుండుట ఈలక్షణములుగలది కఫజ గలగండమని యెరుంగవలయును.

మేదోజగలగండమాహ

**మూ.** స్నిగ్ధోగురుః పాణ్డురనిష్టగన్ధో మేదోభవః కణ్డుయుతో౽ల్పరుక్చ
ప్రలమ్బతే౽లాబువదల్పమూలో దేహానురూపక్షయవృద్ధియుక్తః
స్నిగ్ధాస్యతా తస్య భవేచ్చ జన్తోర్గలే౽నుశబ్దం కురుతే౽తిమాత్రమ్. ౬

తా:—నునుపుగను, పెద్దదిగను, తెల్లగను, దుర్గంధయుక్తముగనునుండుట, దురద, స్వల్పమైన వేదన గలిగియుండుట, సొరకాయవలె సన్ననిమూలము గలిగి వ్రేలాడుచుండుట, శరీరమునను సరించి వృద్ధిక్షయములను పొందుచుండుట, నోరుజిగటగనుండుట, మాటలాడునపుడు కంఠమునందు ప్రతిధ్వని కలుగుట, అను లక్షణములుగలది మేదోజగలగండమని యెరుంగవలయును.

గలగండస్యాసాధ్యత్వమాహ

**మూ.** కృచ్ఛ్రాచ్ఛ్వసన్తం మృదుసర్వగాత్రం సంవత్సరాతీతమరోచకార్తమ్
క్షీణఞ్చ వైద్యో గలగణ్డయుక్తం భిన్నస్వరఞ్చాపి వివర్జయేద్ధి. ౭

తా:—మిక్కిలికష్టముగ శ్వాసమును వెడలించుచుండుట, శరీరమున్మృదువుగనుండుట, వ్యాధి జనించి సంవత్సరకాలము గడచియుండుట, అరుచి, కృశత్వము, కంఠస్వరము మారిపోవుట ఈ లక్షణములుగల గలగండరోగము అసాధ్యమనియెంచి చికిత్సచేయక విడువవలయును.

గణ్డమాలామాహ

**మూ.** కర్కన్ధుకోలామలకప్రమాణైః కక్షాంసమన్యాగలవఙ్క్షణేషు
మేదఃకఫాభ్యాం చిరమన్దపాకైః స్యాద్గణ్డమాలా బహుభిశ్చ గణ్డైః. ౮

తా:—మేదఃకఫములవలన చిన్నరేగుపండు, పెద్దరేగుపండు, ఉశిరికపండు వీనికి సమానమైన ఆకారముగల గ్రంథులు చంకలు, భుజశిరస్సులు, మెడనరములు, కంఠము, గజ్జలు ఈ స్థలములయందు వరుసగ ఒకదాని వెంబడి ఒకటి జనించినయెడల నవ్యాధి గండమాలయని వ్యవహరింపబడును. ఈ గ్రంథులు చిరకాలమునకు పక్వములగును. అనేక గ్రంథులు మాలారూపముగ జనించుటంజేసి ఈ వ్యాధిని గండమాలయని వచించెదరు.

యథాహభోజః

**మూ.** [illegible]

తాన్దోషానూర్ధ్వగోవక్షఃకక్షామన్యాగలాశ్రితః.
నానాప్రకారాన్కురుతే గ్రన్థీనాన్యాపచీఇవ ౧౦
అపచీకణ్ఠమన్యాసు కక్షావఙ్క్షణసన్ధిషు
గణ్డమాలాంవిజానీయా దపచీతుల్యలక్షణామ్. ౧౧

తా:—వాత, పిత్త, కఫ, మేదస్సులు వృద్ధినొంది పిక్కలయందుండు కండరములను జేరి చేపగుడ్లవంటి గ్రంథులను గలిగించును. ఆగ్రంథులవలన వాతముమిక్కిలి ప్రకోపించి పై దోషములను శరీరముయొక్క ఊర్ధ్వభాగమునకు వ్యాపింపజేసి వక్షఃస్థలము, చంకలు, మెడవరములు, కంఠము వీని యందు నానావిధగ్రంథులను గలిగించును. ఈ గ్రంథులు అపచీవ్యాధివలెనుండును. ఈవ్యాధి కంఠము, మెడవరములు, చంకలు, గెజ్జలు వీనియందు అపచీలక్షణములతోకూడి మాలారూపముగ గ్రంథులు జనించినయెడల గండమాలయని భోజుడువచించెను.

అపచీమాహ

మూ. తేగ్రన్థయఃకేచి దవాప్తపాకాః స్రవన్తి నశ్యన్తి భవన్తి చాన్యే
కాలానుబన్ధం చిరమాదధాతి సైవాపచీతి ప్రవదన్తి కేచిత్
సాధ్యాస్స్మృతాఃపీనసపార్శ్వశూలకాసజ్వరఛర్దియుతాస్త్వసాధ్యాః.

తా:—గండమాలతో సమానమైన లక్షణములుకల అపచిని చెప్పుచున్నారు పైగ్రంథులు చిరకాలానుబంధముగనుండి కొన్నిపక్వములై స్రవించుచు, కొన్నితమంతట నశించుచు మరలజనించుచున్న యెడల అపచియని వచించెదరు. ఈ యపచీగ్రంథులు అనుపద్రవములుగనుండినయెడలసామాన్యముగ సుసాధ్యములుగనుండును. పీనస, పార్శ్వశూల, కాస, జ్వరము, ఛర్ది అను ఉపద్రవములతో కూడిన అపచీవ్యాధి అసాధ్యముగనుండును.

గ్రన్థీనాహ.

మూ. వాతాదయో మాంసమసృక్ప్రదుష్టాస్సన్దూష్య మేదశ్చ తథాశిరాశ్చ
వృత్తోన్నతం విగ్రథితన్తుశోథంకుర్వన్త్యతోగ్రన్థిరితిప్రదిష్టః. ౧౩

తా:—వాతాదిదోషములు దుష్టములై మాంసము, రక్తము, మేదస్సు, శిరలు వీనినన్నిటిని చెరచి గుండ్రముగను, ఎత్తుగను గట్టిగనునుండు వాపును కలిగించును, ఇదియే గ్రన్థియని చెప్పబడును.

వాతికగ్రంథిమాహ.

తా:—ఈడ్చిపట్టినటులను, ఛేదింపబడినటులను, పొడిచినటులను, కొట్టినటులను, చిలికినటులను, పగులగొట్టినటులను బాధగలుగుట, నల్లగను మృదువుగను వస్తివలె విశాలముగను ఉండుట, పగిలినపుడు నిర్మలమైన రక్తము స్రవించుట అను లక్షణములుగలది వాతజగ్రంథియని యెరుంగవలెను.

## పైత్తికగ్రంథిమాహ.

మూ. దన్దహ్యతే ధూప్యతి చూష్యతేచ పాపచ్యతే ప్రజ్వలతీవచాపి
రక్తస్సపీతో౽ప్యథవా౽పిపిత్తా ద్భిన్నస్స్రవే దుష్టమతీవచాస్రమ్. ౧౫

తా.—కాల్చినటులను, పొగవెడలునటులను, పీల్చినటులను, ఉడుకుచున్నటులను, మండుచున్నటులను బాధగలుగుట, ఎఱ్ఱగను, పచ్చగను ఉండుట. పగిలినపుడు దుష్టమగు రక్తము అధికముగ స్రవించుట అను లక్షణములుగలది పిత్తజగ్రంథియని యెఱుంగవలయును.

## శ్లైష్మికగ్రంథిమాహ.

మూ. శీతో౽వివర్ణో౽ల్పరుజో౽తికణ్డూః పాషాణవత్సంహననోపపన్నః
చిరాభివృద్ధిశ్చ కఫప్రకోపా ద్భిన్నస్స్రవే చ్ఛుక్లఘనఞ్చపూయమ్. ౧౬

తా:—చల్లగనుండుట, శరీరవర్ణముతో సమానవర్ణము గలిగియుండుట, నొప్పిస్వల్పముగనుండుట, మిక్కిలి దురదగలిగియుండుట, రాయివలెగట్టిగనుండుట, చిరకాలమునకు పెద్దదియగుట, పగిలినపుడు తెల్లగను చిక్కగను ఉండు చీముకారుట ఈ లక్షణములుగలది కఫజగ్రంథియని యెఱుంగవలయును.

## మేదోజగ్రంథిమాహ

మూ. శరీరవృద్ధి క్షయవృద్ధిహానిః స్నిగ్ధో మహాన్కణ్డుయుతో౽ల్పరుక్చ
మేదఃకృతోగచ్ఛతి చాత్రభిన్నే పిణ్యాకసర్పిఃప్రతిమఞ్చమేదః. ౧౭

తా:—శరీరము వృద్ధినొందినపుడు వృద్ధియగుట, శరీరము క్షీణించినపుడు క్షీణించుట, నున్నగను, పెద్దదిగను, దురదతోగూడినదిగను, స్వల్పమైన నొప్పిగలదిగను ఉండుట, పగిలినపుడు గానుగపిండివలెను పేరిన నేతివలెను ఉండు మేదస్సువెడలుట అను లక్షణములుగలది మేదోజగ్రంథియని యెఱుంగవలయును.

ఉక్తఞ్చభోజేన:-

కృశః కృశే మహాన్స్థూలే గ్రన్థిశ్ఛిన్నశ్చపేడితః
తిలకల్కనిభస్రావో ఘృతవచ్చాస్యజాయతే. ౧౯

తా:—వాతము ప్రకోపించి మేదస్సును మాంసమునందుగాని చర్మమునందుగాని చేయన టులచేసినయెడల నచట గ్రంథిజనించును. అట్టి గ్రంథి శ్యావారుణ వర్ణములుగలదిగ నుండును. మఱియు శరీరమువృద్ధినొందినపుడు వృద్ధినొందుట, శరీరము కృశించినపుడు కృశించుట, పగిలినపుడు ఒత్తినయెడల గానుగపిండివలెను పేరిననేతివలెనుఉండు మేదస్సువెడలుట అను లక్షణములు కలిగియుండునని భోజుడు వచించెను.

సిరాజగ్రన్థేస్స్వప్రాప్తిమాహ.

మూ. వ్యాయామజాతైరబలస్యతైస్తైరాక్షిప్యవాయుస్తు శిరాప్రతానమ్
సఙ్కుచ్యసమ్పీడ్య విశోష్యచాపిగ్రన్థింకరోత్యున్నతమాశువృత్తమ్.

తా:—బలహీనుడగు మనుజుడు ఆయాసకరములగు పనులనుచేయుటవలన వాతముప్రకోపించి సిరలను సంకోచము నొందునటులను శుష్కించునటులను చేసి గుండ్రముగను ఎత్తుగనుఉండు గ్రంథిని కలిగించును. దీనిని సిరాజగ్రంథియని వచించెదరు.

మూ. గ్రన్థిశ్శిరాజస్సతు కృఛ్రసాధ్యో భవేద్యదిస్యాత్సరుజశ్చలశ్చ
సచారుజశ్చాప్యచలో మహాంశ్చమర్మాస్థిజశ్చాపివివర్జనీయః. ౨౦

తా:—పై జెప్పబడిన సిరాజగ్రంథి స్వభావముగనే కష్టసాధ్యముగనుండును. బాధయు, చలనమునుకలిగియుండెనేని సాధ్యముగను, బాధలేక నిశ్చలముగను పెద్దదిగనుండినను, మర్మలయందును ఎముకలయందునుజనించినను అసాధ్యముగనునుండును.

ఉక్తంభోజేన:-

మూ. పక్షైప్రతానరుజోగ్రన్థి స్సమర్మజానచలాంస్త్యజేత్
కపోలగలమన్యాను దుశ్చికిత్స్యశ్చ సన్ధిషు. ౨౧

తా:—పై చెప్పిన ఐదువిధములైనగ్రంథులును బాధలేక నిశ్చలములుగనుండినను, మర్మల యందుజనించినను చెక్కిళ్ళు, కంఠము, మెడనరములు, సంధులు వీనియందు జనించినను అసాధ్యములుగ నుండునని భోజుడు వచించెను.

అర్బుదాన్యాహ

మూ. గాత్రప్రదేశే క్వచిదేవదోషా సమ్మూర్ఛితా మాంసమభిప్రదూష్య

...శరీరమునందు దేని ఒక భాగమునందలి రక్తమాంసములను చేరచి గుండ్రముగను, గట్టిగను, అల్పమైన బాధగలదిగను, పెద్దదిగను, గాఢమైనమూలముగలదిగను, చిరకాలమునను వృద్ధిపొంది పక్వమగునదిగను, మిక్కిలి లోతుగ జనించినదిగనుఉండు మాంసపిండమునుకలిగించును. దీనిని అర్బుదరోగమని ఆయుర్వేదవిదులు వచించెదరు.

## అర్బుదస్యసఙ్ఖ్యామాహ.

మూ. వాతేన పిత్తేన కఫేనచాపి రక్తేన మాంసేనచ మేదసాచ
తజ్జాయతే తస్యచ లక్షణాని గ్రన్థేస్సమానాని సదాభవన్తి. ౨౪

తా:—ఈయర్బుదవ్యాధి వాతము, పిత్తము, కఫము, రక్తము, మాంసము, మేదస్సు అను వీనిచే ప్రత్యేకముగ జనించుటవలన ఆఱువిధములగుచున్నది. అందు వాత, పిత్త, కఫ, మేదస్సులవలన జనించిన అర్బుదములు క్రమముగ వాత, పిత్త, కఫ, మేదస్సులవలన గలిగిన గ్రంథులయొక్క లక్షణములను గలిగియుండును.

## రక్తార్బుదమాహ.

మూ. దోషాఃప్రదుష్టా రుధిరంశిరాశ్చసఙ్కుచ్యసమ్పిణ్డ్య గతాస్త్వపాకమ్
సాస్రావమున్నహ్యతిమాంసపిణ్డంమాంసాఙ్కురైరాచితమాశువృద్ధిమ్.
కుర్వన్త్యజస్రం రుధిరప్రవృత్తిమసాధ్యమేతద్రుధిరాత్మకంతు
రక్తక్షయోపద్రవపీడితత్వాత్పాణ్డుర్భవేదర్బుదపీడితస్తు. ౨౫

తా:—వాతాదిదోషములు ప్రకోపించి రక్తమును చెరచి సిరలను సంకోచింపజేసి ఒకచోట గుంపుగజేర్చి ఉన్నతముగునట్టియు మాంసాంకురములతో కూడినట్టియు మాంసపిండమును జనింపజేయును. ఆమాంసపిండము కొంచెముగ పగిలి స్రవించుచుండును. దీనిని రక్తార్బుదమని వచించెదరు. ఈవ్యాధియందు రక్తము ఎల్లప్పుడును అధికముగ స్రవించుచుండును. ఇవ్యాధి అసాధ్యముగ నుండును ఈవ్యాధిగలవాడు రక్తక్షయ రూపమైన ఉపద్రవముచే పీడింపబడుటవలన పాండువర్ణముగలిగి యుండును.

## మాంసార్బుదస్యసమ్ప్రాప్తిమాహ.

మూ. ముష్టిప్రహారాదిభి రర్దితేఽఙ్గేమాంసంప్రదుష్టంజనయేత్తుశోథమ్
అవేదనంస్నిగ్ధమనన్యవర్ణ మపాకమశ్మోపమమప్రచాల్యమ్
ప్రదుష్టమాంసస్యనరస్యగాఢ మేతద్భవేన్మాంసపరాయణస్య. ౨౬

తా:—శరీరమునందు పిడికిటిపోటు మొదలగుదెబ్బలు తగులుటచే మాంసము చెడి ...

ము చెడినవానికిని ముఖ్యముగ నెల్లపుడు మాంసమును భుజించువానికిని జనించును.

### మాంసార్బుదస్యాసాధ్యత్వమాహ

మూ. మాంసార్బుదంత్వేతదసాధ్యముక్తం సాధ్యేష్వపీమాని వివర్జయేత్తు
సమ్ప్రస్రుతంమర్మణి యచ్చజాతం స్రోతస్సువాయచ్చభవేదచాల్యమ్.

తా:—ఈమాంసార్బుదము అసాధ్యముగనుండును. సాధ్యములగు ఇతర అర్బుదవ్యాధులు గూడ అధికస్రావము, మర్మలయందు పుట్టుట, స్రోతస్సులయందు జనించుట, నిశ్చలముగనుండుట అను లక్షణములు కలిగియుండెనేని అసాధ్యములుగనుండును.

### అధ్యర్బుదలక్షణమాహ

మూ. యజ్జాయతేఽన్యత్ఖలు పూర్వజాతే జ్ఞేయం తదధ్యర్బుదమర్బుదజ్ఞైః
యద్ద్వన్ద్వజాతంయుగపత్క్రమాద్వాద్విరర్బుదంతచ్చభవేదసాధ్యమ్.

ఉక్తంభోజేన:-

అర్బుదేత్వర్బుదంజాతం ద్వన్ద్వజఞ్చానుజఞ్చయత్
ద్విరర్బుదమితిజ్ఞేయం తచ్చాసాధ్యం వినిర్దిశేత్. 30

తా:—ఒక అర్బుదమునందు వేరొక అర్బుదము జనించినయెడల దానిని అధ్యర్బుదమనియు, ఏకకాలమునగాని, క్రమముగగాని జంటగ రెండర్బుదములు జనించినయెడల ద్విరర్బుదమనియు వైద్యశాస్త్రజ్ఞులువచించెదరు. ఇయ్యవి అసాధ్యములగనుండును.

### అర్బుదానాంపాకాభావే హేతుమాహ.

మూ. నపాకమాయాన్తి కఫాధికత్వాన్మేదోబహుత్వాచ్చ విశేషతస్తు
దోషస్థిరత్వా ద్గ్రథనాచ్చతేషాం సర్వార్బుదాన్యేవనిసర్గతస్తు. 3౧

తా:—పూర్వోక్తములగు అర్బుదములన్నిటియందును మేదస్సు, కఫము అనునవి అధికముగ నుండుటవలనను, దోషములు స్థిరగుణముకలవిగనుండువలనను, కఠినముగ నుండుటవలనను అర్బుదములు పాకమునొందకుండును- ఇయ్యది వ్యాధి స్వభావమని యెరుంగవలయును-

### గలగణ్డచికిత్సా.

మూ. స్వేదోఽనిలోఽప్తే గలగ...

... ష్మములగు ఔషధ ద్రవ్యములు, ఆకులు, పిండ
ములు మొదలగువానిని చేర్చి నాడీస్వేదమును చేయవలయును, కఫజ గలగండమునందు ఉపనాహస్వేద మును చేయించి కఫహరములగు చికిత్సలను చేయవలయును.

వాతగణ్డే నిచులాదిలేపః.

మూ. నిచులం శిగ్రుమూలాని దశమూలమథాపిచ
ఆలేపనంవాతగణ్డే సుఖోష్ణం సమ్ప్రశస్యతే. ౩౩

తా:—నీటిప్రబ్బలిపట్ట, మునగవేరు, దశమూలములు వీనిని నూరి ఉడికించి సుఖోష్ణముగ పట్టువేసినయెడల వాతజ గలగండము నశించును.

కఫగణ్డే దేవదార్వాదిలేపః.

మూ. దేవదారువిశాలాభ్యాం కఫగణ్డే ప్రలేపనమ్
ఛర్దనం శీర్షరేకశ్చ సర్వో రేచనికో హితః. ౩౪

తా:—దేవదారు, వెఱ్ఱిపుచ్చవేరు వీనిని నీటితోనూరి ఉడికించి సుఖోష్ణముగ పట్టువేసిన యెడల కఫజ గలగండము నశించును. మఱియు కఫజ గలగండవ్యాధిగలవానికి వమనము, నస్యకర్మ, విరేచనౌషధములు హితకరములుగనుండును.

మేదోగణ్డే శ్యామాదిలేపః

మూ. మేదస్సముత్థేఽత్ర యథోపదిష్టాం విధ్యేచ్ఛిరాంస్నిగ్ధతనోర్నరస్య
శ్యామాసుధాలోహపురీషదన్తీ రసాఞ్జనైశ్చాపి హితః ప్రలేపః. ౩౫

తా:—మేదోజగలగండమునందు మొదట రోగికి స్నేహపానము చేయించి పిమ్మట సిరావ్యధన ము చేయవలయును. మఱియు తెగడవేరు, సున్నము, చిట్టెపురాస్య, నంతీమూలము, రసాంజనము వీనిని నూరి ఉడికించి సుఖోష్ణముగ పట్టు వేయవలయును.

మేదోగండే అన్యోలేపః

మూ. తణ్డులోదకపిష్టేన మూలేన పరిలేపితః
హస్తికర్ణపలాశస్య గలగణ్డః ప్రశామ్యతి. ౩౬

తా: ...

పిబే త్క్వథిత్రిఫలాక్వాథే గలగణ్డనివృత్తయే. ౩౭

తా:—జలకుంభీ ( వక్తగుల్లలు ) భస్మమును గోమూత్రమునందుకలిపి ఉడికించి వస్త్ర గాలనముచేసి క్షారోదకమునువలె పానముచేయుచు అటుక అన్నమును మజ్జిగతో భుజించుచుండినయెడల గలగండములు ఇవినశించును.

మూ. మహిషీమూత్రవిమిశ్రం లోహమలం సంస్థితంఘటేమాసమ్
అనర్థామవిదగ్ధం మధునా గలగణ్డనాశనంలీఢమ్. ౩౮

తా:—చిట్టెపురాళ్ళను బర్రెమూత్రమునందొక మాసముంచి పిమ్మట అంతర్ధూమ విధానముగ భస్మమునుచేసి తేనెతోకలిపి సేవించినయెడల గలగండములు నశించును

మూ. సూర్యావర్తరసోనాభ్యాం గలగణ్డోపనాహనమ్
స్ఫోటాస్రావైశ్చమంయాతి గలగణ్డో నసంశయః. ౩౯

తా:—పొద్దుపొడుపుచెట్టు, వెల్లుల్లి ఈ రెంటినినూరి గలగండముపై పట్టువేసి కట్టుకట్టినయెడలపగిలి చీముకారిగలగండము నిస్సంశయముగ నశించును.

మూ. సర్షపా శ్శిగ్రుబీజాని శణబీజాతసీ యవాః
మూలకస్యచబీజాని తక్రేణామ్లేన పేషయేత్. ౪౦

గణ్డానిగ్రన్థయశ్చైవ గణ్డమాలా స్తథైవచ
లేపనాత్తేనశామ్యన్తి విలయంయాన్తివాఽచిరాత్. ౪౧

తా:—ఆవాలు, మునగగింజలు, జనపవిత్తనములు, అవిశగింజలు, యవలు, ముల్లంగిగింజలు వీనిని పుల్లమజ్జిగతోనూరి పట్టువేసినయెడల గలగండములు, గ్రంథులు, గండమాలలు ఇవినశించును.

## గలగండేనస్యమ్.

మూ. జీర్ణకర్కారుకరసో బిడసైన్ధవసంయుతః
నస్యేన తరుణం హన్తి గలగండంనసంశయః. ౪౨

మూ. శ్వేతాపరాజితామూలం పాశితః పిష్ట్వా పిబేన్నరః
సర్పిపానియతాహారో గలగండప్రశాన్తయే. ౪౩

తా:—విష్ణుక్రాంతమూలమును కల్కముచేసి నేతితోకలిపి సేవించుచు నియతాహారుడుగ నుండినయెడల గలగండము నశించును.

గలగండేజలపానవిధిః.

మూ. తిక్తాలాబుఫలే పక్వే సప్తాహముషితంజలమ్
గలగణ్డంనిహన్త్యాశు పానా త్పథ్యానుశీలినః. ౪౪

తా:—చేదుసొరకాయబుర్రలలో నీటినిపోసి యేడుదినములుఉంచి ఆనీటిని పానముచేయుచు పథ్యాహారములను భుజించుచుండినయెడల గలగండము నశించును.

అమృతాదితైలమ్.

మూ. తైలంపిబే చ్చామృతవల్లిహింగునిమ్బాభయావృక్షక పిప్పలీభిః
సిద్ధంబలాభ్యాఞ్చ సదేవదారు హితాయ నిత్యంగలగణ్డరోగే. ౪౫

తా:—తిప్పతీగ, ఇంగువ, వేపపట్ట, కరకవలుపు, కొడిశపాలపట్ట, పిప్పళ్ళు, బలామూలము, దేవదారు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తైలముచు, తైలమునకు నాలుగింతలు జలమునుచేర్చి తైలపక్వముగకాచి బలానుసారముగ సేవించినయెడల గలగండ రోగములు నశించును.

తుమ్బితైలమ్.

మూ. విడఙ్గక్షారసిన్ధూగ్ని రాస్నాగ్నివ్యోషదారుభిః
కటుతుమ్బీఫలరసైః కటుతైలం విపాచితమ్
చిరోత్థమపినస్యేన గలగణ్డం వినాశయేత్. ౪౬

తా:—వాయువిడంగములు, యవక్షారము, సైంధవలవణము, వస, సన్నరాస్న, చిత్రమూలము, త్రికటుకములు, దేవదారు వీనిని సమభాగములుగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింత

మూ. జిహ్వాధఃపార్శ్వయోర్మూలా చ్ఛిరాద్వాదశకీర్తితాః
తాసాం స్థూలే శిరేద్వేచ ఛిన్ద్యాత్తేచశనైశ్శనైః. ౪౭

బడిశేనైవ సఙ్గృహ్య కుశపత్రేణ బుద్ధిమాన్
స్రుతేరక్తేవ్రణేతస్మి న్దద్యాత్సగుడమార్ద్రికమ్. ౪౮

తా:—నాలుకయొక్క క్రిందిభాగమున ఇరుప్రక్కలయందును పండ్రెండుసిరలుగలవు. అందునల్లనివియూ పెద్దవియూనగు రెండు సిరలను బడిశయంత్రముచేపట్టి కుశపత్రమను శస్త్రముచే ఛేదించిరక్తమును వెడలించినయెడల గలగండములు నశించును. పైన చెప్పబడిన సిరలయొక్క వ్రణము లకు అల్లమును బెల్లమునునూరి పూయవలయును.

మూ, భోజనఞ్చానభిష్యన్ది యూషఃకౌలత్థఇష్యతే
యవముద్గపటోలాది కటురూక్షన్తుభోజనమ్
ఛర్దిఞ్చరక్తముక్షిఞ్చ గలగణ్డేప్రయోజయేత్. ౪౯

తా:—గలగండరోగులకు స్రోతోరోధమును గలిగించకుండునట్టిపదార్థములు, ఉలవకట్టు, యవలు, పెసలు, పొట్లకాయలు మొదలగుపదార్థములు, కారము, రూక్షగుణముగల పదార్థములు, వమనౌషధము, రక్తమోక్షణము అనునివి హితకరములుగనుండును.

గణ్డమాలాపచీచికిత్సా

మూ. బ్రహ్మదణ్డీయమూలన్తు పిష్టంతణ్డులవారిణా
స్ఫుటితాంహన్తి లేపేన గణ్డమాలాం నసంశయః. ౫౦

తా:—బ్రహ్మదండివేరును బియ్యపు కడుగునీటితోనూరి పగిలినగండమాలపై లేపముచేసిన యెడల గండమాలలు మానును.

ముణ్డీవ్రలేపః

మూ. నిజద్రవేణసమ్పిష్టం ముణ్డీమూలం ప్రలేపయేత్
గణ్డమాలాక్షయంయాతి తద్ద్రవఞ్చాపిబేత్ఫలమ్. ౫౧

మూ. కాఞ్చనారత్వచః క్వాథః శుణ్ఠీచూర్ణేన నాశయేత్
గణ్డమాలాం తథా క్వాథః క్షౌద్రేణ వరుణత్వచః. ౫౨

తా:—దేవకాంచనపుపట్ట కషాయమునందు శుంఠిచూర్ణమునువైచి త్రాగినను, ఉలిమిరిపట్ట కషాయమునందు తేనెనుకలిపి త్రాగినను గండమాలలు నశించును.

గండమాలాయాం లేపః

మూ. జలేనపేషయేత్తుల్యం కాఞ్చనీ చిత్రకం విషమ్
సప్తాహం లేపయేద్యస్య యదిస్యాద్గణ్డమాలికా
స్ఫుటన్తి నాత్ర సన్దేహః స్ఫోటే లేప మిమంకురు. ౫౩

తా:—దేవకాంచనపుపట్ట, చిత్రమూలము, వత్సనాభి వీనిని సమభాగములుగ గ్రహించి నీటితోనూరి గండమాలపై లేపము చేసినయెడల గండమాలలు పగిలినశించును.

మూ. ఆరగ్వధశిఫాంపిష్ట్వా సమ్యక్తణ్డులవారిణా
తస్యనస్యప్రలేపాభ్యాం గణ్డమాలాం సముద్ధరేత్. ౫౪

తా:—రేలవేరును బియ్యపుకడుగునీటితోనూరి పైనపట్టువేసినను నస్యకర్మయందుపయోగించినను గండమాలలు నశించును.

త్రికటుకాద్యోగుగ్గులుః

మూ. షట్పలం త్రికటుజ్ఞేయం త్రిఫలాఽత్ర పలద్వయమ్
కాఞ్చనారత్వచాచూర్ణం యోజయే ద్ద్వాదశంపలమ్. ౫౫
గుగ్గులుస్సర్వతుల్యస్స్యా త్సర్వమేకత్ర కుట్టయేత్
క్షౌద్రం పలశతం దేయం గుటికాం కర్షసమ్మితామ్
భక్షయేద్గణ్డమాలార్తో గలగ్రన్థిఞ్చ నాశయేత్. ౫౬

తా:—శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు వీనిచూర్ణము ప్రత్యేకము రెండేసిపలములు, త్రిఫలాచూర్ణము ప్రత్యేకము రెండేసిపలములు, దేవకాంచనపుపట్టచూర్ణము పండ్రెండుపలములు, ఈ చూర్ణములకన్నిటికిసమముగ శుద్ధిచేసిన గుగ్గులు వీనినన్నిటినొకటిగ చేర్చి నూరుపలముల తేనెనుకలపి మర్దించి కర్షప్రమాణము గుటికలను చేసిసేవించినయెడల గండమాలలు గళగ్రంథులు నశించును.

కాఞ్చనారగుగ్గులుః

కర్షకర్షమితం గ్రాహ్యం సర్వాణ్యేకత్ర చూర్ణయేత్. ౫౮
సర్వంచూర్ణమిదంయావ త్తావన్మాత్రస్తు గుగ్గులుః
సమ్మర్ద్యగుటికాఃకార్యా శ్శాణమాత్రాస్తతోబుధైః. ౫౯
ఏకైకాంభక్షయేత్ప్రాత ర్బుద్ధిమాంశ్చ సదానరః
గణ్డమాలాంజయేదుగ్రా మపచీమర్బుదానిచ- ౬౦
గ్రన్థీన్వ్రణాంసగుల్మాంశ్చ కుష్ఠానిచ భగన్దరమ్
అనుపానేప్రయోక్తవ్యః క్వాథో ముణ్డీసముద్భవః
క్వాథోవాఖదిరస్యాపి పథ్యాక్వాథో ౽థచాల్పకః- ౬౧

తా:—దేవకాంచనపుపట్టచూర్ణము పదిపలములు, త్రిఫలచూర్ణము ఆరుపలములు, త్రికటుకచూర్ణము మూడుపలములు, ఉలిమిరిపట్టచూర్ణము ఒకపలము, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి వీని చూర్ణము ఒక్కొక్కకర్షము, పైచూర్ణములకన్నిటికి సమము శుద్ధమహిషాక్షుగుగ్గులు వీనినన్నిటినొకటిగచేర్చి నేతితో మర్దించి శాణపరిమాణవటికలనుచేసి ఒక్కొక్కగుటికను బోడతరము కషాయము, చండ్రచేవకషాయము, కరకవలుపు కషాయము వీనిలో దేనియనుపానముతోనైనను ప్రాతఃకాలములనే పూటకొకటి వంతున సేవించినయెడల గండమాల, భయంకరమైన అపచి, అర్బుదము, గ్రంథులు, గుల్మములు, కుష్ఠములు, భగందరము అనువ్యాధులు నశించును- ఈ కషాయములను స్వల్పముగ త్రాగవలయును:

## అజమోదాదితైలమ్

మూ. అజమోదాచసిన్దూరం హరితాలం నిశాద్వయమ్
క్షారద్వయంఫేనయుతం సార్ధ (బ్ధి) కం సరలోద్భవమ్. ౬౨
ఇన్ద్రవారుణ్యాపామార్గ కదలీకన్దకైస్సమైః
ఏభిస్సార్షపకంతైల మజామూత్రాప్రయోజితమ్, ౬౩
మృద్వగ్నౌపాచయేదేత త్స్నుహ్యర్కక్షీరసంయుతమ్
అజమోదాదికంతైలం గణ్డమాలాం వ్యపోహతి- ౬౪
ఆమాంవిదగ్ధ్వాతు పచేత్పక్వాంచైవ విశోధయేత్
రోపణంమృదుభావఞ్చ తైలేనానేనకారయేత్- ౬౫

ఏవంత్ర్యహాత్పు ఘట స్త్వత్ర దధ్యన్నం బన్ధయేత్తతః
గణ్డమాలాగ్రన్థ్యపచ్యో బహిర్నిర్యాన్తి నాన్యథా. ౧౯

తా:—శుద్ధగంధకము, వెలిగారము, సైంధవలవణము, దేవకాంచనపుపట్ట, నవాసారము, సౌవర్చలలవణము, యవక్షారము, కాచలవణము, గంగసిందూరము, సౌవర్చలవణము, శంఖపాషాణము, గౌరిపాషాణము, ఎలుకపాషాణము, నేపాళపు గింజలలోనిపప్పు వీనినన్నింటిని సమభాగములుగ గ్రహించి నిమ్మపండ్లరసముతో మర్దించి గండమాలపైన కత్తితో గాటుపెట్టి పైమందును లేపనముచేసి పైన ఆముదపాకులువేసికట్టుగట్టవలెను. ఇట్లు మూడుదినములు చేసినయెడల గండమాలలు పక్వములై పగులును. పగిలిన పిమ్మట అన్నమును పెరుగుతో బాగుగనూరి పిండి కట్టుకట్టినట్టుల కట్టవలెను. ఇట్లు చేసినయెడల గ్రంధులు, గండమాలలు, అపచి యివి నశించును.

మూ. అభిమన్త్ర్య సితంసాయం రవౌ ప్రాతస్సమాహరేత్
శ్వేతాటరీమూలకంధూపై ర్ధూపయిత్వాఽథ ఖణ్డయేత్
చతుర్దశగుణై స్సూత్రై ర్బధ్వాగ్రన్థిం గళే స్థితమ్. ౨౦

తా:—శనివారము సాయంకాలమున శ్వేతబలామూలము (తెల్లపువ్వులుగలదిట్టాముట్టిచేరు)ను ఈ క్రిందిమంత్రముచే అభిమంత్రించి ఆదివారమునాడు ఉదయముననే మూలమును పెళ్లగించితెచ్చి ధూపమువైచి చిన్నచిన్న ముక్కలుగజేసి పదునాలుగు పోగులుగలదారముచే ముడివైచి గండమాలా రోగపీడితుని మెడకు కట్టవలయును.

మన్త్రః—ఓం గుడం ప్రిసాపిహితిరితిరి చిత్రిపుటక భగనాజ్ఞతేపాపట గాలాపరదళమూల వాసుకాలదేపాలకేదం గురుప్రసాదాత్.

గన్ధకాది లేపః

మూ. గన్ధకంసూతకంతుల్య మర్కక్షీరం ససైన్ధవమ్
పిష్ట్వా చకాఞ్చనీమూలం లేపోఽయం గణ్డమాలికే. ౨౧

తా:—శుద్ధగంధకము, శుద్ధరసము, సైంధవలవణము, దేవకాంచనపువేరు వీనిని సమభాగములుగ గ్రహించి జిల్లేడుపాలతో నూరి పైన లేపముచేసినయెడల గండమాలలు నశించును.

జేపాలపత్రవటీ.

మూ. పిష్ట్వా జేపాలపత్రాణి స్వరసేనతతో వటీ
ఛాయాశుష్కాతతో లేపా దణమాలావినశ్యతి. ౨౨

మూ. భల్లాతకాసీసహుతాశదన్తీమూలంగుడస్నుగ్విదుగ్ధదిగ్ధైః
లేపాన్విశ్వైర్గచ్ఛతిగణ్డమాలా సమీరవేగాదివమేఘమాలా. ౭౩

తా:—జీడిగింజలు, అన్నభేది, చిత్రమూలము, దంతీమూలము, బెల్లము, జెముడుపాలు, జిల్లేడుపాలు వీని నన్నిటి నొకటిగమర్దించి పైన లేపము చేసినయెడల వాయువేగముచే మేఘమాల నశించునటుల గండమాల నశించును.

## గణ్డమాలాకణ్డనోరసః

మూ. కర్షసూతంశుద్ధమస్య గన్ధకస్త్వర్ధముత్తమమ్
సార్ధకర్షంతామ్రభస్మ మృతంకిట్టంత్రికర్షకమ్. ౭౪
వ్యోషంమట్కర్షతులిత మర్ధాక్షం సైన్ధవంసితమ్
కాఞ్చనారత్వచశ్చూర్ణం పలత్రియమితం క్షిపేత్. ౭౫
పలత్రియంగుగ్గులోశ్చ శుద్ధస్యసముపాహరేత్
ఏతద్వ్యక్త్వాతుసమ్మేల్య దృఢంసురభిసర్పిషా. ౭౬
గణ్డమాలాకణ్డనోఽయం రసోమాషత్రయాత్మకః
భుక్తో నిహన్తిగణ్డాని గణ్డమాలాశ్చదారుణామ్. ౭౭

తా:—శుద్ధరసము ఒకకర్షము, శుద్ధగంధకము అర్ధకర్షము, తామ్రభస్మము ఒకటిన్నరకర్షము, మండూరభస్మము మూడుకర్షములు, త్రికటుకచూర్ణము ఆరుకర్షములు, తెల్లగనుండు సైంధవలవణము అర్ధకర్షము, దేవకాంచనపుపట్ట చూర్ణము మూడుపలములు, శుద్ధగుగ్గులు మూడుపలములు ఇటుల వీని నన్నిటిని గ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిచేసి పిమ్మట తక్కినవాని నన్నిటిని అందుచేర్చి ఆవునేతితో బాగుగమర్దించి వటికలుచేసి మూడు మాషముల ప్రమాణము ఔషధమును సేవించినయెడల గలగండము, గండమాలలు ఇవి నశించును.

## అపచీచికిత్సా

మూ. అలమ్బుషాయాస్స్వరసః పీతోద్విపలమాత్రయా
అపచీగణ్డమాలానాం కామలాయాశ్చనాశనః. ౭౮

మూ: వనకార్పాసికామూలం తణ్డులైస్సహ యోజితమ్
పక్త్వాచపోలికాంఖాదే దపచీనాశనాయచ. ౭౯

తా:—అడవిపత్తివేళ్ళను బియ్యముతోడకలిపినూరి రొట్టెలుచేసి కాల్చిభుజించినయెడల అపచీరోగము నశించును.

సౌభాఞ్జనాదిలేపః

మూ. సౌభాఞ్జనం దేవదారు కాఞ్జికేనతు పేషితమ్
కోష్ణంప్రలేపతోహన్యా దపచీమతిదుస్తరామ్. ౮౦

తా:—మునగవేరు, దేవదారు వీనిని కాంజికముతోనూరి ఉడికించి సుఖోష్ణముగ పట్టువేసినయెడల దుస్తరమైన అపచీరోగము నశించును.

సర్షపాదిలేపః

మూ. సర్షపారిష్టపత్రాణి దన్త్యాభల్లాతకైస్సహ
ఛాగమూత్రేణసమ్పిష్ట మపచీఘ్నం విలేపనమ్. ౮౧

తా:—ఆవాలు, వేపాకు, దంతీమూలము, జీడిగింజలు వీనిని మేకమూత్రముతోనూరి లేపము చేసినయెడల అపచీరోగము నశించును

అశ్వత్థాదిలేపః

మూ. అశ్వత్థకాష్ఠనిచులం గవాందన్తఇ్చ దాహయేత్
వరాహమజ్జసంయుక్తం భస్మహన్త్యపచీవ్రణాన్. ౮౨

తా:—రావిచెట్టుకట్టెలు, నీటిపప్పిబ్బలి, గోదంతములు వీనినికాల్చి మసిజేసి పందికొవ్వుతోనూరి లేపముచేసినయెడల అపచీవ్రణము నశించును.

అపచ్యాంరక్తావిధిః

మూ. మణిబన్ధోపరిష్టాద్వా కుర్యా ద్రేఖాత్రియంభిషక్ ౮౩

మూ. చన్దనంసాభయాలాక్షా వచా కటుకరోహిణీ
ఏతత్తైలంశృతంపీతం సమూలా మపచీఞ్జయేత్. ౨౪

తా:—చందనము, కరకవలుపు, లక్క, వస, కటుకరోహిణి వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తైలమును, తైలమునకు నాలుగింతలు జలమునుచేర్చి తైలపక్వముగకాచి పానముచేసిన యెడల అపచి నిర్మూలముగ నశించును.

## వ్యోషాద్యంతైలమ్.

మూ. వ్యోషం విడఙ్గం మధుకం సైన్ధవం దేవదారుచ
తైలమేభిశ్శృతంనస్యా త్కృచ్ఛ్రామప్యపచీఞ్జయేత్. ౨౫

తా:—త్రికటుకములు, వాయువిడంగములు, అతిమధురము, సైంధవలవణము, దేవదారు వీనిని కల్కముచేసి పరిభాషానుసారముగ తైలమును సిద్ధముచేసి నస్యముచేసినయెడల కష్టసాధ్యమైన అపచీరోగముకూడ నశించును.

## గ్రన్థిచికిత్సా.

మూ. గ్రన్థిష్వామేషుకుర్వీత భిషక్శోథప్రతిక్రియామ్
పక్వానాపాట్య సంశోధ్య రోపయేద్వ్రణభేషజైః. ౨౬

తా:—గ్రంథులు అపక్వముగనున్నపుడు శోఫహారములగు చికిత్సలను చేయవలయును. పక్వములైన గ్రంథులను పాటనముచేసి పూయములను వెడలించి శోధనముచేసి వ్రణరోపణములైన ఔషధములచే మాన్పవలయును.

మూ. హింస్రాసరోహిణ్యమృతాథభార్గీస్యోనాకబిల్వాగురుకృష్ణగన్ధాః
* గోమూత్రపిష్టా స్సహతాలపత్ర్యాగ్రన్థౌవిధేయోఽనిలజేప్రలేపః. ౨౭

తా:—వాకుడు, కటుకరోహిణి, తిప్పతీగ, భారంగి, దుండిలపువేళ్ళు, మారేడు, అగురుచక్క, మునగపట్ట, నల్లనేలతాడిగడ్డలు వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రముతో నూరి వాతజగ్రంథిపైలేపనము చేయవలయును.

మూ. జలౌకసఃపిత్తకృతేహితాస్స్యుః క్షీరోదకాభ్యాం పరిషేచనఞ్చ

తా:—పైత్తికగ్రంథియందు జలగవలంటించి రక్తమునుదీయుట, పాలనునీళ్ళను సమానముగకలిపి తడుపుచుండుట, ద్రాక్షారసమునందు గాని చెఱుకురసమునందు గాని కరక్కాయ చూర్ణమును కలిపి సేవించుట అనునీచికిత్సలు హితకరముగనుండును.

మూ. మధూకజమ్బ్వర్జునవేతసానాం త్వగ్భిః ప్రదేహానవచారయేచ్చ
హృతేషు దోషేషు యథానుపూర్వం గ్రన్థేర్భిషక్ శ్లేష్మసముత్థితేషు. ౫౯

తా:—శ్లేష్మజగ్రన్థిగలరోగికి మొదట వమనవిరేచనాది శోధనచికిత్సలను చేసి దోషములను వెడలించి ఇప్ప, నేరేడు, మద్ది, ప్రబ్బలి వీనిపట్టలనునూరి పైనలేపము జేయవలయును.

మూ. అమర్మజాతం శమమప్రయాతం అపక్వమేవాపహరేద్విదార్య
సద్యఃక్షతోక్తం చ విధిం విదధ్యాద్దహేత్తి సన్నే చాసృజి సిద్ధకర్మా. ౬౦

తా:—మర్మలయందు జనించక లేపాదులచే శమించకనుండు గ్రంథిని పక్వముకాకుండినను శస్త్రప్రయోగముచే చీల్చిఛేదించవలయును. పిమ్మట సద్యఃక్షతవ్రణ (గాయము)నకు జేయుచికిత్సలను జేయవలయును- అట్లుచేసినను రక్తస్రావము ఉండినయెడల రక్షచేయవలయును-

మూ, శస్త్రేణ చోత్కృత్య సుపక్వమాశు ప్రక్షాలయేత్ప్రథ్యత మైకషాయైః
సంశోధనైస్తచ్చ విశోధయేత్తు క్షారోత్తరైః క్షౌద్రఘృతప్రగాఢైః
సిఞ్చేచ్చ తైలం త్వవచారణీయం విడఙ్గపాఠా రజనీవిపక్వమ్, ౬౧

తా:—బాగుగపండిన (పక్వమైన) గ్రంథిని శస్త్రముచేచీల్చి వ్రణఘ్నములగు వ్రణప్రక్షాళనకషాయములచే కడిగి క్షారములు, ఘృతము, తేనె వీనితో శోధనమును జేయవలయును. వాయువిడంగములు, విషబొద్ది, పసుపు వీనిచే సిద్ధము చేయబడినతైలమును పైన లేపము చేయవలయును

మేదస్సముత్థే తిలకల్కదిగ్ధం దత్త్వోపరిష్టాద్ద్విగుణం పటాన్తమ్
హుతాశతప్తేన ముహుః ప్రమృజ్యాల్లోహేన ధీమాన్ దహనం హితాయ
ప్రలిప్య దార్వీమధులాక్షయా చ ప్రతప్తయా స్వేదనమస్య కార్యమ్. ౬౨

నిపాత్య వా శస్త్రమపోహ్య మేదో దహేత్సుపక్వం త్వథవా విదార్య
ప్రక్షాల్య మూత్రేణ తిలైస్సుపిష్టైస్సువర్చలా ... ౬౩

నైచిన వస్త్రముచే కట్టుగట్టి దానిపై యినుపరేకును వెచ్చజేసి రుద్దుటయు, మాగినిపసుపునునూరి పైన పట్టువేసి దానిపై కరగిన లక్కలో రక్తు వేయుటయు హితకరముగనుండును. మఱియు స్వేదనమునుకూడ చేయించవలయును. మేదోజగ్రింథిని శస్త్రముచే ఛేదించి మేదస్సును బైటవెడలించి గ్రింథిగలచోట రక్తు వేయుట హితకరము. బాగుగపక్వమైన మేదోజగ్రింథిని విదారణముచేసి దోషమును వెడలించి గోమూత్రిముచే వ్రణమునుకడిగి నువ్వులు, సౌవర్చలవణము, హరితాళము, సైంధవలవణము, యవక్షార ము వీనిని బాగుగనూరి అందు తేనె నెయ్యి వీనినికలిపి పైనపూసినయెడల వ్రణము శుద్ధమగును. పిమ్మట కానుగ, కల్లుకానుగ, గురిగింజవేరు, వెదురుకొమ్మపొడి, ప్రేంకణపుపువ్వు, గారచెట్టువేరు వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు నూనెను, నూనెకునాలుగింతలు గోమూత్రమును చేర్చి తైలపక్వముగ కాచి పైనపూయుచుండినయెడల గ్రంథులు నశించును.

మూ. విష్ణుక్రాన్తాచ పేటారీకాఞ్జికేన సుపేషితా
కాలస్ఫోటం హరేల్లేపాద్దుష్టగ్రన్థిషు కా కథా? ౯౫

తా:—విష్ణుకాగ్రింత, బలామూలము వీనిని కాంజికముతోనూరి పైన పట్టువేసినయెడల కాలస్ఫోటమునైనను పోగొట్టుచుండ నికగ్రంథుల విషయమై చెప్ప నేల?

మూ. పుత్రజీవస్యమజ్జానం జలేపిష్ట్వా ప్రలేపయేత్
కాలస్ఫోటంవిషస్ఫోటం సద్యోహన్యాత్సవేదనమ్
కక్షాగ్రన్థిం కర్ణగ్రన్థిం గలగ్రన్థిఞ్చ నాశయేత్. ౯౬

తా:—పుత్రజీవిగింజలలోనిపప్పును నీటితోనూరి పైన పట్టువేసినయెడల కాలస్ఫోటము, విషస్ఫోటము, బాధతోగూడిన కక్షాగ్రింథి, కర్ణగ్రింథి, గళగ్రింథి ఇవి నశించును.

మూ. రాజికాలశునంపేష్యం లేపోహృద్గలగ్రన్థికః
గన్ధోఽర్కదుగ్ధతాలేన జేపాలేనచ నాశయేత్. ౯౭

తా:—ఆవాలు, తెల్లగడ్డలు వీనిని బాగుగనూరి లేపము చేసినను, గంధకము, తాళకము, నేపాళపుగింజలు వీనిని జిల్లేడుపాలతోనూరి లేపము చేసినను హృద్గ్రింథి, గళగంథి ఇవి నశించును.

## అర్బుదచికిత్సా.

మూ. గ్రన్థ్యర్బుదానాం న యతోవిశేషః ప్రదేశహేత్వాకృతిదోషదూష్యైః
తతశ్చికిత్సే ద్భిషగర్బుదాని విధానవి ద్గ్రన్థిచికిత్సితేన. ౯౮

కను అర్బుదములను ...
చికిత్సలనే చేయవలయును.

మూ. వాతార్బుదం క్షీరఘృతామ్లసిద్ధైరుష్ణైస్సతైలై రుపనాహయేత్తు
కుర్యాత్తు ముఖ్యాన్యుపనాహనాని సిద్ధైశ్చ మాంసై రథవేసవారైః.
స్వేదం విదధ్యాత్కుశలశ్చనాడ్యా శృఙ్గేణ రక్తం బహుశో హరేచ్చ
వాతఘ్ననిర్యూహపయోమ్లభాగైస్సిద్ధాంశతాహ్వాం త్రివృతాం పిబేద్వా.

తా:—వాతార్బుదమునందు క్షీరము, ఘృతము, అమ్లద్రవములు, తైలము వీనినికలిపి పరిభాషానుసారముగ కాచి వేడివేడిగ ఉపనాహస్వేదమును చేయవలయును. మఱియు పక్వమైన మాంసము వేసవారము వీనిచేత ఉపనాహస్వేదమును, నాడీస్వేదమును, శృంగములచే రక్తమోక్షణమును జేయవలయును. సదాపాకుచూర్ణమును గాని త్రివృచ్చూర్ణమును గాని వాతహరకషాయము పాలు అమ్లద్రవములు వీనితోకలిపి సేవించవలయును.

మూ. స్నేహోపనాహో మృదవస్తుపథ్యాః పిత్తార్బుదే కాథవిరేచనఞ్చ
విఘృష్య సోదుమ్బర శాకగోజీ పత్రైర్భృశం క్షౌద్రయుతైః ప్రలిమ్పేత్,

తా:—పిత్తార్బుదమునందు స్నేహపానము, ఉపనాహస్వేదము, మృదుస్నేహము, పిత్తహరద్రవ్యకషాయములచే విరేచనము జేయించుట అనునీచికిత్సలు హితకరములుగనుండును. మఱియు అత్తి ఆకులు, టేకుఆకులు, ఎద్దునాలుకఆకులు వీనినినూరి తేనెతోకలపి లేపము చేయవలయును

మూ. శుద్ధస్య జన్తోః కఫజేఽర్బుదే చ రక్తేఽవసిక్తే తు తతోఽర్బుదం తత్
ద్రవ్యాణి యాన్యూర్ధ్వమధశ్చ దోషాన్హరన్తి తైః కల్కకృతైః ప్రదిహ్యాత్.

తా:—కఫార్బుదమునందు వమన విరేచనములచే కోష్ఠమునుశుద్ధముజేసి రక్తమోక్షణముజేసి పిమ్మట ఊర్ధ్వాధశ్శోధనముజేయు ద్రవ్యములనుకల్కముజేసి పైన లేపము జేయవలయును.

మూ. మేదఃకృతే మాంసకృతేఽపి కార్యం ప్రణోదితం సర్వచికిత్సితఞ్చ
లిప్తం యవక్షారవిడఙ్గబీజం గన్ధోపలైస్స్యాన్మసృణీకృతైర్యత్
రక్తేన మిశ్రైస్సరటస్య సద్య స్తదర్బుదం శామ్యతి నాస్యథైతత్. ౧౦౩

పృణశ్యత్యచిరాన్న ల్గాణాం పిటికార్బుదజాతయః. ౧౦౪

తా:—బచ్చలిఆకురసమును పైఁపూసి బచ్చలిఆకులను పైనకట్టుచుండినయెడల ప్రమేహపిటి కలు, అర్బుదములు శీఘ్రముగ నశించును.

మూ. ఉపోదికాకాఞ్జికతక్రపిష్టాతయోపనాహో లవణేనసార్ధమ్
దృష్టోర్బుదానాంప్రశమాయ కైశ్చిద్దినేదినేరాత్రిషుమర్మజానామ్.

తా:—బచ్చలిఆకును మజ్జిగతోడను, పుల్లగంజితోడనునూరి సైంధవలవణమును చేర్చి ప్రతిదిన ము రాత్రులయందు కట్టుకట్టుచుండినయెడల మర్మలయందు జనించిన అర్బుదములు నశించును.

మూ. గన్ధశిలా విశ్వౌషధ విడఙ్గ నాగభస్మభి స్సమైశ్చూర్ణమ్
కృకలాసరక్తయుక్తం లేపా త్సద్యోఽర్బుదధ్వంసి. ౧౦౫

తా:—గంధకము, మనశ్శిల, శుంఠి, విడంగములు, సీసభస్మము వీనిని సమభాగములుగ గ్రహిం చి చూర్ణించి తొండరక్తముచేనూరి పైన లేపనము చేసినయెడల వెంటనే అర్బుదములు నశించును.

మూ. స్నుహీగణ్డీరికాస్వేదో నాశయే దర్బుదానిచ
లవణేనాథవాస్వేద స్సీసకేనతథైవచ. ౧౦౬

తా:—ఆకుజెముడు, బొంతజెముడు, ఉప్పు, పలుచని సీసపురేకు వీనిలో దేనిచేతనైనను స్వే దనము చేసిన లేక కట్టుకట్టినయెడల అర్బుదములు నశించును.

మూ. హరిద్రాలోధ్రపత్తఙ్గ గుడధూమోమనశ్శిలా
మధుప్రగాఢో లేపోఽయం మేదోర్బుదహరఃపరః
ఏతామేవక్రియాంకుర్యా దశేషాం శర్కరార్బుదే. ౧౦౭

తా:—పసుపు, లొద్దుగపట్ట, రక్తచందనము, బెల్లము, కరిదువ్వ, మనశ్శిల వీనిని తేనెతో నూరి లేపము చేసినయెడల మేదోర్బుదము నశించును.

శర్కరార్బుదమునందును దీనినే ఉపయోగించవలయును.

## గలగణ్డాదిషుపథ్యాపథ్యమ్

దీపనానిచసర్వాణి గుగ్గులుశ్చ శిలాజతు, ౧౧౦

గలగణ్డే గణ్డమాలాపచీగ్రన్థ్యర్బుదాన్తరే
యథాదోషం యథావస్థం పథ్యమేత త్ప్రకీర్తితమ్, ౧౧౧

తా:—పురాణఘృతము, ప్రాతవియగు ఎఱ్ఱవరిబియ్యము, యవలు, పెసలు, పొట్లకాయ, ఎఱ్ఱమునగకాయలు, కాకరకాయలు, శాలించశాకము, పేము చిగుళ్ళు, రూక్షగుణముగలవియు, కటురసముగలవియు, అగ్నిదీప్తి నిగలిగించునవియునగు పదార్థములు, గుగ్గులు, శిలాజతు అను వీనిని గలగండము, గండమాల, అపచి, గ్రంథి, అర్బుదము ఈ రోగములందు దోషానుగుణముగ నొసంగినయెడల హితకరములుగ నుండును,

మూ, దుగ్ధేక్షువికృతీస్సర్వా మాంసంచానూపసమ్భవమ్
పిష్టాన్నమమ్లంమధురం గుర్వభిష్యన్దకారిచ, ౧౧౨

గలగణ్డం గణ్డమాలాపచీగ్రన్థ్యర్బుదామయాన్
చికిత్సన్నగదజ్ఞాఽర్థీ యశోఽర్థీ పరివర్జయేత్, ౧౧౩

తా:—క్షీరము, క్షీరవికృతులగు కిలాటాదులు, చెఱకురసము చే జేయబడు బెల్లము చక్కెర మొదలగునవియు, అనూపజంతుమాంసము, పిండితో నేయబడిన పదార్థములు, అమ్లపదార్థములు, మధుర పదార్థములు, గురుపదార్థములు. స్రోతోరోధమునుగలిగించు జిడ్డుపదార్థములు అనువీనిని కీర్తికాముడగు వైద్యుడు గలగండము, గండమాల, అపచి, గ్రంథులు, అర్బుదము ఇవిగలరోగులకు ఒసంగరాదు,

---

# శ్లీపదనిదానం.

మూ- మేదోమాంసాశ్రియంశోఫం పాదయోశ్శ్లీపదంవదేత్
స్థూలిజ్జదర్శిభిర్దోషైస్త్రేధాస్యాచ్ఛకఫోత్తరమ్- ౧

తా:—మేదస్సును, మాంసమును ...

శ్లీపదస్యసంప్రాప్తిమాహ.

మూ. యస్సజ్వరోవఙ్క్షణజోభృశార్తిశ్శోథోనృణాంపాదగతఃక్రమేణ
తచ్ఛ్లీపదంస్యాత్కరకర్ణనేత్రశిశ్నోష్ఠ నాసాస్వపికేచిదాహుః. ౨

తా:—జ్వరము, నొప్పి వీనితోగూడి గజ్జలయందు వాపుజనించి క్రమముగ నది పాదములకు దిగినయెడల నయ్యది శ్లీపదమనబడును. కొందఱువైద్యులు ఈవ్యాధి హస్తములు, చెవులు, నేత్రములు, శిశ్నము, పెదవులు, ముక్కు ఈప్రదేశములయందును జనించునని చెప్పుచున్నారు.

వాతజశ్లీపదమాహ.

మూ. వాతజంకృష్ణరూక్షన్తు స్ఫుటితం తీవ్రవేదనమ్
అనిమిత్తరుజంతస్య బహుశోజ్వరఏవచ. ౩

తా:—నల్లగను, రూక్షముగను, పగుళ్ళుగలదిగను, తీవ్రమైన బాధగలదిగను, కారణములేకనే నొప్పిని కలిగించునదిగను నుండుట, అధికమైనజ్వరము ఈలక్షణములుగలది వాతజశ్లీపదమని యెఱుంగవలయును.

పిత్తజశ్లేష్మజ శ్లీపదా.

మూ. పిత్తజం పీతసఙ్కాశం దాహ జ్వరయుతం మృదు
శ్లైష్మికంస్నిగ్ధవర్ణఞ్చ శ్వేతం పాణ్డుం గురుస్థిరమ్. ౪

తా:—పీతవర్ణముగనుండుట, తాపము, జ్వరము, వాపుగలచోట మెత్తగనుండుట ఈలక్షణములుగలది పిత్తజశ్లీపదమని యెఱుంగవలయును. వాపు నిగనిగలాడుచు తెల్లగను, పాండువర్ణముగలదిగను, బరువుగను, కఠినముగనునుండు శ్లీపదము కఫముచే జనించినదని యెఱుంగవలయును.

శ్లీపదే కఫస్యప్రాధాన్యమాహ

మూ. త్రీణ్యేతానివిజానీయాచ్ఛ్లీపదానికఫోచ్ఛ్రయాత్
గురుత్వఞ్చ మహత్వఞ్చ యస్మాన్నాస్తి కఫాద్వినా, ౫

శ్లీపదసమ్భవహేతుస్థానాని

మూ, పురాణోదకభూయిష్ఠా స్సర్వర్తుషుచ శీతలాః
యేదేశా స్తేషుజాయన్తే శ్లీపదాని విశేషతః. ౩

తా:—దిగుడుబావులు మొదలగు జలాధారములయందుండు జలము ఇంకిపోవుటకుగాని వేరు మార్గమున వెడలిపోవుటకుగాని వీలులేక నిలువయుండు జలముగల ప్రదేశములందును, అన్ని ఋతువులయందును మిక్కిలి శీతలముగనుండు ప్రదేశములందును నివసించువారికి విశేషముగ శ్లీపదవ్యాధి జనించుచుండును.

శ్లీపదాసాధ్యత్వమాహ

మూ. వల్మీకమివసఞ్జాతం కణ్టకైరివసఞ్చితమ్
సర్వాత్మకం మహత్తచ్చ వర్జనీయం విశేషతః. ౪

తా:—పాముపుట్టవలె అనేక శిఖరములతో కూడుకొని మాంసాంకురములతో నిండియుండునదియు, సంవత్సరము గడచినదియు, మిక్కిలి పెద్దదియునగు శ్లీపదము అసాధ్యమని యెరుంగవలెను.

మూ. యచ్ఛ్లేష్మలాహారవిహారజాతం పుంసఃప్రకృత్యాచ కఫాత్మకస్య
నాస్రావమత్యున్నతసర్వలిఙ్గం సకణ్డుకం శ్లేష్మయుతం వివర్జ్యమ్. ౫

తా:—కఫప్రకృతిగల మనుజునకు కఫవర్ధకములగు ఆహారవిహారములవలనజనించిన శ్లీపదము, స్రావముగలది, మిక్కిలి వృద్ధిపొందినది, త్రిదోషలక్షణములతోగూడినది అధికమైన దురద కఫము వీనితోగూడినది ఈ లక్షణములుగల శ్లీపదము వర్జనీయము.

శ్లీపదచికిత్సా

మూ, లఙ్ఘనాలేపనస్వేదరేచనై రక్తసేచనైః
ప్రాయశ్శ్లేష్మహరై రుష్ణైః శ్లీపదం సముపాచరేత్. ౬

తా.—లంఘనము, పట్టువేయుట, స్వేదముచేయుట, విరేచనము చేయించుట, రక్తమోక్షణము, ప్రాయికముగ నుష్ణవీర్యములును శ్లేష్మహరములునునగు ఆహారములనొసంగుట అనునీయుపాయములచే శ్లీపదరోగమును చికిత్సించవలయును.

మునకు పైన నాలుగంగుళముల దూరమునందు సిరను వ్యధనము చేయవలయును.

మూ. గుల్ఫస్యాధశ్శిరాంవిధ్యే చ్ఛ్లీపదేపిత్తసమ్భవే
పిత్తఘ్నీశ్చక్రియాంకుర్యా త్పిత్తార్బుదవిసర్పవత్. ౧౧

తా:—పిత్తజశ్లీపదమునందు గుల్ఫమునకు క్రిందిభాగమునందు సిరను వ్యధనముచేసి పిత్తార్బుదమునందును పిత్తవిసర్పమునందును చెప్పబడిన పిత్తహరములగు చికిత్సలన్నిటిని చేయవలయును.

మూ- మఞ్జిష్ఠాంమధుకంరాస్నామహింస్రాం సపునర్నవామ్
పిష్ట్వాఽఽరనాలై ర్లేపోఽయం పిత్తశ్లీపదశాన్తయే- ౧౨

తా:—మంజిష్ఠ, అతిమధురము, రాస్న, వాసము, గలిజేరు వీనిని ఆరనాళముతోనూరి పిత్తజశ్లీపదమునందు పట్టువేయవలయును.

మూ. శిరాంసువిదితాంవిధ్యే దఙ్గుష్ఠే శ్లేష్మశ్లీపదే
సిద్ధార్థసౌభాఞ్జన దేవదారు విశ్వౌషధైర్మూత్రయుతైఃప్రలేపయేత్
పునర్నవా నాగరసర్షపాణామ్ కల్కేనవా కాఞ్జికమిశ్రితేన- ౧౩

తా:—శ్లేష్మజశ్లీపదమునందు అంగుష్ఠమునందలి శిరను వ్యధనము చేయవలయును.
తెల్లఆవాలు, మునగవేరు, దేవదారు, శుంఠి వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రముతోనూరి పట్టువేసినను, గలిజేరు, శుంఠి, ఆవాలు వీనిని కాంజికముతోనూరి పట్టువేసినను శ్లీపదములు నశించును.

మూ. ధత్తూరైరణ్డనిర్గుణ్డీ వర్షాభూ శిగ్రుసర్షపైః
ప్రలేపఃశ్లీపదంహన్తి చిరోత్థమపిదారుణమ్. ౧౪

తా:—ఉమ్మెత్తాకులు, ఆముదపుఆకులు, వావిలిఆకు, గలిజేరువేరు, మునగవేరు, ఆవాలు వీనిని గోమూత్రముచేనూరి పట్టువేసినయెడల చిరకాలమునుండి బాధించునట్టియు భయంకరమైనట్టియు శ్లీపదము నశించును.

మూ. హితశ్చలేపనేనిత్యం చిత్రకో దేవదారుచ
సిద్ధార్థశిగ్రుకల్కోవా సుఖోష్ణో మూత్రపేషితః. ౧౫

పిబేదేవంగుడూచీఙ్చ నాగరంభద్రదారువా. ౧౬

తా:—కరకవలుపు, తిప్పతీగ వీనిలో దేనికల్కమునుగాని, దేవదారు, శుంఠి వీని కల్కమునుగాని ఆవ్టవిధమూత్రములలో దేనియందైనను కలిపి సేవించినను శ్లీపదము నశించును.

మూ. పిబేత్సర్షపతైలేన శ్లీపదానాం నివృత్తయే
పూతీకరఞ్జఛదజం రసంవాపి యథాబలమ్. ౧౭

తా:—గబ్బుకానుగాకురసమునందావనూనెనుకలిపి బలానుసారముగ సేవించినయెడల శ్లీపదమునశించును.

మూ. అనేనైవ విధానేన పుత్రజీవకజం రసమ్
పిబేయుఃశ్లీపదభిషజ్ఞః కాలసాత్మ్యవిభాగతః, ౧౮

తా:—పైవిధముగనే పుత్రజీవియాకులరసమునందు ఆవనూనెనుకలపి, కాలము, దేశము, సాత్మ్యము మొదలగువానినెరింగి కుశలుడగు వైద్యుడు శ్లీపదరోగమునందొసంగవలయును.

మూ. పలాశమూలస్వరసం పిబేద్వా తైలేనతుల్యం సితసర్షపాణామ్
మూత్రేణపథ్యామరదారువిశ్వం సగుగ్గులుం శ్లీపదిభిర్నిషేవ్యమ్. ౧౯

తా:—మోదుగవేళ్ళ స్వరసమునందు తెల్లావాలనూనెను సమముగకలిపి సేవించినను, కరకవలుపు, దేవదారు, శుంఠి, గుగ్గులు వీని సమభాగములుగగ్రహించి చూర్ణించి ఈ చూర్ణమును గోమూత్రమునందుకలిపి సేవించినను శ్లీపదరోగము నశించును,

మూ, వృద్ధదారకచూర్ణంవా మూత్రసౌవీరకాదిభిః
శీలితం శ్లీపదంహన్తి కృఛ్రంసంవత్సరోషితమ్. ౨౦

తా:—వృద్ధదారుచూర్ణమును గోమూత్రము, కాంజికము మొదలగువాని యనుపానములో సేవించినయెడల సంవత్సరముక్రింద జనించి కృఛ్రసాధ్యముగనుండు శ్లీపదమునయితేను నశించును.

## పిప్పల్యాదిచూర్ణము

జీర్ణేవా పరిహీనం స్యా ద్భోజనంసార్వకామికమ్. ౨౨
శ్లీపదం వాతరోగాంశ్చ ప్లీహగుల్మమరోచకమ్
అగ్నిఞ్చకురుతేఘోరం భస్మకఞ్చవ్రియచ్ఛతి. ౨౩

తా:—పిప్పళ్ళు, త్రిఫలములు, మానిపసుపు, శుంఠి, గలిజేరు వేళ్ళు వీనిని రెండేసిపలముల వంతున గ్రహించి చూర్ణించి ఈ చూర్ణమునకు సమముగ వృద్ధదారు (సముద్రపాల) చూర్ణమునుకలిపి కర్ష మెత్తుచూర్ణమును కాంజికమునందుకలిపి సేవించవలయును. ఔషధము జీర్ణమైనపిమ్మట హితకరములగు పదార్థములను అల్పముగ భుజించవలయును. ఈచూర్ణము శ్లీపదము, వాతరోగములు, ప్లీహరోగము, గుల్మము, అరుచి, భస్మకరోగము వీనిని పోగొట్టి సమాగ్నిని కలిగించును.

కృష్ణాద్యోమోదకః.

మూ, కృష్ణాచిత్రకదన్తీనాం కర్షమర్ధపలంపలమ్
వింశతిశ్చహరీతక్యో గుడస్యచపలద్వయమ్
మధునాసహసంయుక్తం శ్లీపదంహన్తిదారుణమ్. ౨౪

తా:—పిప్పళ్ళు ఒకకర్షము, చిత్రమూలము రెండుకర్షములు, దన్తీమూలము నాలుగుకర్షములు, ఇరువది కరకకాయలవలుపు వీనిని చూర్ణించి అందు రెండుపలముల బెల్లమునుకలిపి మర్దించి మోదకములుచేసి తేనె యనుపానముతో సేవించినయెడల భయంకరమైన శ్లీపదరోగము నశించును.

విడఙ్గాది తైలమ్.

మూ. విడఙ్గసారివార్కేషు నాగరే చిత్రజే తథా
భద్రదార్వేలకాఖ్యేషు సర్వేషు లవణేషుచ
తైలంపక్వంపిబేద్వాఽపి శ్లీపదానాంనివృత్తయే. ౨౫

తా:—వాయువిడంగములు, సుగంధిపాల, జిల్లేడువేరు, శుంఠి, చిత్రమూలము, దేవదారు, ఏలకులు, పంచలవణములు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు నువ్వులనూనెను, నూనెకు నాలుగింతలు జలమునుచేర్చి తైలపక్వముగకాచి పానముచేసినయెడల శ్లీపదములు నశించును.

సౌరేశ్వరఘృతమ్

యవాగ్రిజస్నపాఠశ్ప చవ్యైలం వృద్ధదారకః. ౨౭
కల్కైశ్చకార్షికై రేభి ర్ఘృతప్రస్థం విపాచయేత్
దశమూలకషాయేణ ధాన్యయూషదధ్రివేణచ. ౨౮
దధిమణ్డసమాయుక్తం ప్రస్థం ప్రస్థం పృథ క్పృథక్
పక్వంస్యాదుద్ధృతంకల్కా త్పిబే త్కర్షత్రియం హవిః. ౨౯
శ్లీపదం కఫవాతోత్థం మాంసరక్తాశ్రితశ్చ యత్
మేదశ్శ్రితాభిఘాతోత్థం హన్యా దేవ నసంశయః. ౩౦
అపచీగలగణ్డాని అన్త్రవృద్ధిం తథాఽర్బుదమ్
నాశయే ద్గ్రహణీదోషం శ్వయథుం గుదజాన్యపి. ౩౧
పరమగ్నికరంహృద్యం కోష్ఠక్రిమివినాశనమ్
ఘృతంసౌ రేశ్వరంనామ శ్లీపదంహన్తి సేవితమ్. ౩౨
జీవకేనఘృతంహ్యేత ద్రోగానీకవినాశనమ్
యవాన్నంకూర్మమాంసఞ్చ కటుతైలఞ్చయోజయేత్. ౩౩

తా:—తులసి, దేవదారు, త్రిఫలములు, త్రికటుకములు, గజపిప్పళ్ళు, పంచలవణములు, వాయువిడంగములు, చిత్రమూలము, చవ్యము, మోడి, గుగ్గులు, బోడతరము, వస, యవక్షారము, విష బొద్ది, చవ్యము, ఏలకులు, వృద్ధదారు, వీనిని ప్రత్యేక మొకకర్షమువంతుసంగ్రహించి కల్కముచేసి అందు ఘృతము, దశమూలకషాయము, ధాన్యామ్లము, పెరుగు పైతేట వీనిని ప్రత్యేక మొకప్రస్థమువంతునచేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి మూడుకర్షముల ఘృతమును పానముచేసినయెడల కఫవాతములవలన జనించినదియు, రక్తమాంస మేదస్సుల నాశ్రయించినదియు, అభిఘాతమువలనజనించినదియునగు శ్లీపదములను, అపచి, గలగండము, అంత్రవృద్ధి, అర్బుదము, గ్రహణి, శోఫ, అర్శస్సు అనురోగములను, కోష్ఠగతకృములను పోగొట్టి అగ్నిదీప్తిని హృదయమునకు బలమునుకలిగించును, దీనిని సౌరేశ్వరఘృతమందురు. ఈఘృతమును జీవనీయగణద్రవ్యకషాయానుపానముతో సేవించినయెడల సమస్తరోగములు నశించును. ఈ యౌషధమును సేవించునపుడు యవాన్నము, తాబేలుమాంసము, ఆవనూనె ఇవి హితకరములుగనుండును. మూలమునందు మూడుకర్షముల మోతాదు చెప్పబడియున్నను కర్షప్రమాణమే సేవించదగును

మూ. శ్లీపదానాంప్రశాన్త్యర్థం మాంసాంతం దాహమగ్నినా. ౩౪
తా:—శ్లీపదరోగమునందు అగ్నిచే మాంసమువరకు కాలునటుల రత్తువేయవలెను.

దినములు సేవించినయెడల శ్లీపదరోగము నశించును.

గుడూచ్యాదిలేపః.

మూ. గుడూచీ కటుకా శుంఠీ దేవదారు విడఙ్గకమ్
పిష్ట్వాగోమూత్రసంయుక్తం లేపాచ్ఛ్లీపదనాశనమ్. ౩౬

తా:—తిప్పతీగ, కటుకరోహిణి, శుంఠి, దేవదారు, వాయువిడంగములు వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రముతోనూరి పట్టువైచినయెడల శ్లీపదము నశించును.

ధాన్యామ్లాదిపానమ్.

మూ. ధాన్యామ్లం తైలసంయుక్తం కఫవాతవినాశనమ్
దీపనఞ్చాఽఽమదోషఘ్నం మేద శ్లీపదనాశనమ్. ౩౭

తా:—ధాన్యామ్లమునందు ఆవనూనెను కలిపి పానము చేసినయెడల కఫవాతములు, ఆమదోషము, మేదస్సు, శ్లీపదరోగము ఇవి నశించును.

మూ. పిణ్డారకతరుసమ్భవవన్దాకశిఫా జయతి సర్పిషా పీతా
శ్లీపద ముగ్రం నియతం బద్ధ్వా సూత్రేణ జఙ్ఘాయామ్. ౩౮

తా:—కానరేగు చెట్టుపై జనించిన బదనిక వేరు మార్గము నేతితోకలిపి సేవించుచు ఆవేరును దారముతో చుట్టి పిక్కకు కట్టినయెడల భయంకరమైన శ్లీపదముకూడ నశించును.

మూ. సమ్పిష్టామారనాలేనరుఞుకామూలవల్కలమ్
ప్రలేపా చ్ఛ్లీపదం హన్తి బద్ధమూలమపి దృఢమ్. ౩౯

తా:—తెల్లజిల్లేడు వేళ్ళ పొలుపును ఆరనాళముతోనూరి పట్టువేసినయెడల చిరకాలముగ నాటుకొనియున్న శ్లీపదముసయితము నశించును.

పాదకణ్డూదాహహరౌయోగౌ

మూ. పాదకణ్డూహరం కుర్యాన్నవనీతేన మాక్షికమ్

నశించును. మఱియూ నువ్వులు ఒకభాగము, పావంచాలు రెండుభాగములు వీనినిమార్దించి తేనె, నెయ్యి వీని అనుపానములో కర్షమెత్తు సేవించినయెడల శ్లీపదరోగికిజనించు పాదనాహము నశించును.

## శ్లీపదే పథ్యాపథ్యమ్

మూ. పురాతనాష్షష్టిక శాలయశ్చ యవాఃకులత్థా లశునం పటోలమ్
వార్తాక సౌభాఞ్జన కారవేల్లం పునర్నవా మూల ముపోదికాచ. ౪౧
ఏరణ్డతైలం సురభీజలఞ్చ కటూనితిక్తానిచ దీపనాని
ఏతానిపథ్యాని భవన్తిపుంసాం రోగేసతి శ్లీపదనామధేయే. ౪౨

తా:—పాత్త్రి యెఱ్ఱవరిబియ్యము, యవలు, ఉలవలు, తెల్లగడ్డలు, పొట్లకాయలు, వంకాయలు, మునగకాయలు, కాకరకాయలు, గలిజేరు, ముల్లంగి, బచ్చలి, ఆముదము, గోమూత్త్రము, కారము, చేదు గలపదార్థములు, అగ్నిదీప్తికరములగు పదార్థములు ఇవియన్నియూ శ్లీపదరోగులకు హితకరములుగనుండును.

మూ. పిష్టాన్నం దుగ్ధవికృతిం గుడమానూపమామిషమ్
స్వాద్వమ్లం పారియాత్త్రిఞ్చ సిన్ధువిన్ధ్యనదీజలమ్
పిచ్ఛిలం గుర్వభిష్యన్ది శ్లీపదీ పరివర్జయేత్. ౪౩

తా:—పిండివంటలు, క్షీరవికృతులైన పెరుగు మొదలగునవి, బెల్లము, అనూపజంతుమాంసము, మధురామ్లరసములుగల పదార్థములు, పారియాత్త్రిపర్వతమునందుపుట్టిన నదీజలము, సింధునదీజలము, వింధ్యపర్వతమునందుబుట్టిన నదీజలము, జిగటగలపదార్థములు గురుపదార్థములు, అభిష్యంది పదార్థములు వీనిని శ్లీపదరోగి విడువవలయును.

---

# విద్రధినిదానం

విద్రధిసంప్రాప్తిమాహ.

సవిద్రధిరితిఖ్యాతో విజ్ఞేయష్షడ్విధశ్చసః ౨
పృథగ్దోషైస్సమస్తైశ్చ క్షతేనాప్యసృజాతథా
షణ్ణామపిచతేషాన్తు లక్షణం సమ్ప్రచక్షతే. ౩

తా:—వాతాదిదోషములు వృద్ధినొంది చర్మము, రక్తము, మాంసము వీనిని దూషింపజేసి అస్థులనాశ్రయించి పెద్దదియగు మూలముగలిగినట్టియు, అధికమైనబాధతో గూడినదియు, వర్తులాకారముగగాని పొడవుగగాని యుండునదియునగు భయంకరమైన వాపునుగలిగించును. దీనిని విద్రధియని వచించెదరు. "రసాలఫలతుల్యోయ శ్శోఫో బాహ్యోఽథవాన్తరః పృథగ్దాహరుజాసాహకారకోవిద్రధిస్స్మృతః" మానిడిపండు యాకారముగల శోఫ శరీరముయొక్క పైభాగమునగాని లోపలిభాగమునగాని జనించి మంట, నొప్పి, పైకి ఉబ్బియుండుట ఈలక్షణములు గలిగియున్న యెడల వ్యాధి విద్రధి యనబడును." అని మతాంతరము. మతియు నివ్యాధి వాత, పిత్త, కఫ, సన్నిపాత, క్షత, రక్తములచే వేర్వేరుగా జనించుటంజేసి వాతజ విద్రధి, పిత్తజ విద్రధి, కఫజవిద్రధి, సన్నిపాతజ విద్రధి, క్షతజ విద్రధి, రక్తజవిద్రధి అని ఆరువిధములుగనుండును. వీనిలక్షణములు వేర్వేరుగా వివరింపబడును.

వాతికవిద్రధిమాహ.

మూ. కృష్ణోఽరుణోవా విషమో భృశమత్యర్థవేదనః
చిత్రోత్థానవిపాకశ్చ విద్రధిర్వాతసమ్భవః. ౪

తా:—కృష్ణవర్ణముగగాని, అరుణవర్ణముగగాని ఉండుట, ఒకప్పుడు పెద్దదిగను ఒకప్పుడు చిన్నదిగను ఉండుట, నొప్పి అధికముగనుండుట, చిత్రములైన అనగా నానావిధములైన ఉత్పత్తి, పాకము ఇవి కలిగియుండుట అను నీలక్షణములుగలది వాతజ విద్రధియనబడును.

పైత్తికవిద్రధిమాహ.

మూ. పక్వోదుమ్బరసఙ్కాశః పీతోవా జ్వరదాహవాన్
క్షిప్రోత్థానవిపాకశ్చ విద్రధిఃపిత్తసమ్భవః. ౫

తా:—పండిన అత్తిపండువలెనుండుట, పీతవర్ణముగలిగియుండుట, జ్వరము, తాపము ఇవి కలిగియుండుట, శీఘ్రముగ జనించుట, శీఘ్రముగ పక్వమగుట అను నీలక్షణములుగలది పిత్తజవిద్రధి యనబడును.

శ్లేష్మజవిద్రధిమాహ.

మూ. శరావసదృశః పాణ్డు శ్శీతః స్నిగ్ధోఽల్పవేదనః
చిరోత్థానవిపాకశ్చ విద్రధిః కఫసమ్భవః

తా:—దురదకలదియు, తెల్లగను, చల్లగను, నగనగలాడునదిగను, అల్పమైన బాధగలదిగను ఉండునది కఫజవిద్రధియనబడును. మఱియు పైజెప్పబడిన మూడు విద్రధులలో వాతజవిద్రధియందు పలుచని స్రావమును, పిత్తజవిద్రధియందు పచ్చని స్రావమును, కఫజవిద్రధియందు తెల్లని చీమును వెడలుచుండును.

## సాన్నిపాతికవిద్రధిమాహ

మూ. నానావర్ణరుజాస్రావో ఘాటాలోవిషమోమహాన్
విషమంపచ్యతేచాపి విద్రధిస్సాన్నిపాతికః. ౭

తా:—అనేకవర్ణములును, బాధలును, ఆస్రావములును కలిగియుండుట, పెడతలవలెనున్నత మగనుండుట, మిగుల నసాధ్యమైనదిగనుండుట, ఒకచోట ఆలస్యముగను, ఒకచోట శీఘ్రముగను పక్వమగుట ఈ లక్షణములుగలది సన్నిపాతజ విద్రధియని యెఱుంగవలయును.

## ఆగంతుజవిద్రధి సమ్ప్రాప్తిమాహ

మూ. క్షైస్తైర్భావైరభిహతే క్షతేవాఽపథ్యకారిణః
క్షతోష్మావాయువిస్మృతస్సరక్తం పిత్తమీరయేత్. ౮
జ్వరస్తృష్ణాచదాహశ్చ జాయన్తేతస్య దేహినః
ఆగన్తుర్విద్రధిర్జ్ఞేయ పిత్తవిద్రధిలక్షణః. ౯

తా:—కఱ్ఱలు, రాళ్ళు మొదలగువానిచే దెబ్బతగిలినను, గాయముతగిలినప్పుడపథ్యాహారము లనుసేవించినను, గాయమువలనగలిగిన ఉష్ణమువాతముచే శరీరమునందు వ్యాపించి రక్తముతోకూడిన పిత్తమును ప్రకోపింపజేయును. అందువలన జ్వరము, దప్పి, తాపము, మొదలగు పిత్తవిద్రధి లక్షణము లుజనించును. దీనిని ఆగంతుక విద్రధియని వచించెదరు.

## రక్తజవిద్రధిమాహ

మూ. కృష్ణస్ఫోటావృతః శ్యావస్తీవ్రదాహరుజాజ్వరః
పిత్తవిద్రధిలిఙ్గస్తు రక్తవిద్రధిరుచ్యతే
ఉక్తావిద్రధయోహ్యేతే తేష్వసాధ్యస్తుసర్వజః. ౧౦

మూ. అభ్యన్తరానతస్సూర్ధ్వం విద్రధీన్సంప్రచక్షతే
గుర్వసాత్మ్యవిరుద్ధాన్న శుష్కసంసృష్టభోజనాత్. ౧౧

అతివ్యవాయవ్యాయామవేగాఘాతవిదాహిభిః
పృథక్సమ్భూయవాదోషాః కుపితాగుల్మరూపిణమ్
వల్మీకవత్సమున్నద్ధ మన్తః కుర్వన్తి విద్రధిమ్. ౧౨

తా:—గురుపదార్థములను, అసాత్మ్యపదార్థములను, పరస్పర విరుద్ధపదార్థములను, శుష్కములగు శాకాదులను నుపయోగించుట, అతిమైథునము, దేహపరిశ్రమ, వేగరోధము, విదాహిపదార్థములనుభుజించుట ఈ కారణములవలన వాతాదిదోషములు వేర్వేరుగగాని అన్నియుకలిసిగాని ప్రకోపించి శరీరముయొక్క లోపలిభాగమునందు పాముపుట్టవలెనున్నతమైనట్టియు, గుల్మమువంటి యాకారము గలదియునగు విద్రధినికలిగింమను. దీనిని అంతర్విద్రధియని వచించెదరు-

అంతర్విద్రధిస్థానాన్యాహ

మూ. గుదే వస్తిముఖే నాభ్యాం కుక్షౌ వజ్ఞణయో స్తథా
వృక్కయోః ప్లీహ్నియకృతిక్లోమ్నివా ఒప్యథవాహృది. ౧౩

తా;—అంతర్విద్రధిగుదము, వస్తిద్వారము, నాభి, కుక్షి, గెజ్జలు, వృక్కలు, ప్లీహము, యకృత్తు, హృదయము, క్లోమము ఈ స్థలములలో నేచోటనైనను జనించును.

అంతర్విద్రధిలక్షణమ్

మూ. ఏవముక్తానిలిఙ్గాని బాహ్యవిద్రధిలక్షణైః
అధిష్ఠానవిశేషేణ లక్షణాని నిబోధమే. ౧౪

గుదేవాతనిరోధస్తు వస్తౌకృచ్ఛ్రాల్పమూత్రతా
నాభ్యాం హిధ్మాతు సాటోపః కుక్షౌమారుతకోపనమ్. ౧౫

కటీపృష్ఠగ్రహస్తీవ్రో వజ్ఞణస్థేతువిద్రధౌ
వృక్కయోఃపార్శ్వసఙ్కోచః ప్లీహ్నిశ్వాసనిరోధనమ్. ౧౬

కలిగియుండును, స్థానభేదములచేజనించు విశేషలక్షణములనుమాత్రమిట నుదహరించెదను. అంతర్విద్రధిగుద స్థానమునజనించెనేని అపానవాతము వెడలకుండుట, వస్తియందుజనించెనేని మూత్రము మిగులకష్టముచే నల్పముగవెడలుచుండుట, నాభియందు జనించెనేని ఎక్కిళ్ళు, ఆటోపము ఇవి కలుగుట, కుక్షియందు జనించెనేని వాతము ప్రకోపించుట, గజ్జలలోజనించెనేని నడుము, వీపు ఈ స్థలములయందు పట్టినటుల నుండుట, వృక్కములయందుజనించెనేని ఇరుప్రక్కలు ముకుముకొనిపోవుట, ప్లీహమునందుజనించెనేని శ్వాసవెడలకుండుట, హృదయమునందుజనించినయెడల సర్వాంగములయందు వేదన, దగ్గు ఈలక్షణములు కలుగుట, యకృత్తునందుజనించినయెడల శ్వాసకలుగుట, క్లోమమునందు జనించినయెడల యెక్కిళ్ళు, దప్పి ఇవి జనించుట అనులక్షణములు కలుగును.

విద్రధిస్రావనిర్గమమాహ.

మూ. నాభేరుపరిజాఃపక్వా యాన్త్యూర్ధ్వ మితరేత్వధః
అధఃస్రుతేషుజీవేత్తు స్రుతేషూర్ధ్వం నజీవతి. ౧౮

ఊర్ధ్వంప్రపన్నేషు ముఖాన్నరాణాంప్రవర్తతేఽసృక్సహితోహిపూయః
అధఃప్రపన్నేషుచ పాయుమార్గాద్ద్వాభ్యాంప్రవృత్తిస్త్విహనాభిజేచ. ౧౯

తా:—నాభికి పైభాగమున జనించిన అంతర్విద్రధులు పక్వములై పగిలెనేని చీము మొదలగునవి ఊర్ధ్వమార్గమున (నోట) వెడలుచుండును- నాభికి క్రిందిభాగమున జనించిన విద్రధులు పక్వములైనపుడు పూయాదులు అధో (గుద) మార్గమున వెడలుచుండును- చీము మొదలగునవి అధోమార్గమున స్రవించునేని రోగి జీవించును- ఊర్ధ్వమార్గమున వెడలెనేని రోగి మృతినొందును- నాభియందు జనించిన విద్రధి పక్వమై పగిలెనేని ఊర్ధ్వాధోమార్గములరెంటను చీము నెత్తురు మొదలగునవి స్రవించుచుండును-

విద్రధిస్రావవిషయేసాధ్యాసాధ్యత్వమాహ.

మూ. హృన్నాభివస్తివర్జ్యాయే తేషు భిన్నేషుబాహ్యతః
జీవేత్కదాచిత్పురుషో నేతరేషు కదాచన. ౨౦

తా:—హృదయము, నాభి, వస్తి అను నీప్రదేశములయందుతప్ప తక్కినచోటుల జనించిన విద్రధులు పైకితేలి పగిలినయెడల ఒకప్పుడు రోగి జీవించవచ్చును- హృదయము, నాభి, వస్తి ఈప్రదేశములయందు జనించిన విద్రధులు పక్వములైనయెడల రోగి జీవించనేరడు.

మూ. అసాధ్యో...

ముగాకున్నను అసాధ్యమనియు, వస్తియందుజనించిన విద్రధిపక్వమైనయెడల అసాధ్యమనియు, నాభికి క్రిందజనించిన విద్రధులు, చర్మగతమైన విద్రధియును సాధ్యములనియు, నాభికి పై భాగమునజనించిన విద్రధులును అసాధ్యములని యెఱుంగవలయును.

మూ. సాధ్యా విద్రధయః పఞ్చ వివర్జ్యస్సాన్నిపాతికః
ఆమపక్వవిదగ్ధత్వం తేషాం శోథవదాదిశేత్. ౧౨

తా:—వాత, పిత్త, కఫ, రక్తములవలనజనించిన విద్రధులును, ఆగంతుక విద్రధియును సాధ్యములనియు, సన్నిపాతవిద్రధి అసాధ్యమనియు ఎఱుంగునది. మఱియు విద్రధులన్నింటియందును ఆమపక్వవిదగ్ధావస్థలను శోఫరోగమునందువలెనే తెలిసికొనవలయును.

అంతర్విద్రధిష్వసాధ్యత్వమాహ

మూ. ఆధ్మాతం బద్ధనిష్యన్దం ఛర్దిహిక్కాతృషాన్వితమ్
రుజాశ్వాససమాయుక్తం విద్రధిర్నాశయేన్నరమ్. ౧౩

తా:—అంతర్విద్రధిచే పీడింపబడు మనుజునికి కడుపుబ్బరము, పూయాదులు బయలువెడల కుండుట, వాంతి, ఎక్కిళ్ళు, దప్పి. నొప్పి, శ్వాస ఈలక్షణములు జనించెనేని మృతినొందును.

మూ. ఆమోవా యదివా పక్వోమహాన్వాయది వేతరః
సర్వోమర్మోత్థితత్వాత్తు విద్రధిఃకష్టఉచ్యతే
హృన్నాభివస్తిజః పక్వో వర్జ్యో యశ్చత్రిదోషజః. ౧౪

తా:—మఱియు హృదయాది మర్మస్థానములందు జనించిన విద్రధులన్నియు పక్వములుగాకున్నను, పక్వములైనను, పెద్దవియైనను, చిన్నవియైనను కష్టసాధ్యములుగ నుండును. హృదయము, నాభి, వస్తి వీనియందు జనించి పక్వములైన విద్రధులును, సన్నిపాతజ విద్రధియును అసాధ్యములుగ నుండును. కనుక వీనిని చికిత్సజేయక విడువవలయును.

విద్రధిగుల్మయోర్భేదః.

మూ. ముష్టిపరిణాహోగుల్మస్తు విద్రధిస్తు తతఃపరమ్
గుల్మస్తిష్ఠతికోష్ఠేషు విద్రధిర్మాంసశోణితే
విద్రధిఃపచ్యతేయస్మాద్గుల్మశ్చాత్రినపచ్యతే. ౧౫

గుల్మము పక్వముగాకుండును. ఈవిధముగ గుల్మ విద్రధులకుగల భేదము నెరుంగునది.

## స్తనవిద్రధినిదానమ్.

మూ. ఏవమేవ స్తనశిరా స్సంవృతా హ్యథ యోషితామ్
సూతానాంగర్భిణీనాఞ్చ సమ్భవేచ్ఛ్వయథుర్ఘనః ౨౬
స్తనేస్త్రీయాస్సదుగ్ధేవా బాహ్యావిద్రధిలక్షణః
నాడీనాంసూక్ష్మవక్త్రత్వాత్కన్యానాం న స జాయతే. ౨౭

తా:—బాలింతలకుగాని, గర్భవతులకుగాని, పాలతో కూడిన స్తనములయందలి సిరలుమూసి కొనిపోవుటచే బాహ్యవిద్రధిలక్షణములతో కూడిన గట్టివాపు స్తనములయందు జనించును- దీనిని స్తన విద్రధియని వచించెదరు. కన్యలయొక్క స్తనములయందలి శిరలు అతి సూక్ష్మములగుటచే కన్యలకీ స్తన విద్రధి జనించుటలేదు,

## విద్రధిచికిత్సా

మూ. జలౌకాపాతనంశస్తం సర్వస్మిన్నేవ విద్రధౌ
మృదుర్విరేకోలఘ్వన్నం స్వేదః పిత్తోత్తరంవినా- ౨౮

తా:—సమస్త విద్రధులయందును జలగలనంటించి రక్తమును దీయుట, మృదు విరేచనము చేయించుట, లఘ్వాహారమునొసంగుట, స్వేదకర్మ అనునివి హితకరములుగ నుండును. పిత్తజ విద్రధి యందుమాత్రము స్వేదకర్మను చేయరాదు

## వాతవిద్రధౌ

మూ- 1, 2 వాతఘ్నమూలకల్కైస్తు వసాతైలఘృతప్లుతైః
సుఖోష్ణో బహులోలేపః ప్రయోజ్యో వాతవిద్రధౌ
స్వేదోపనాహాఃకర్తవ్యా శిగ్రుమూలసమన్వితాః- ౨౯

తా:—వాతవిద్రధియందు మునగవేరు కల్కమునందు వసా, తైలము, ఘృతము వీనిలో దేని నైనను చేర్చి ఉడికించి వెచ్చగను, మందముగను పట్టు వేయవలయును: మరియు మునగవేరు కల్కమును ఉడికించి స్వేదనము చేయవలెను. దానినే విద్రధిపై కట్టవలయును.

దశమూలాభయామ్భసా
గుగ్గుల్వేరణ్డతైలంవా పిబేన్మారుతవిద్రధౌ. 30

తా:—గలిజేరువేళ్ళు, దేవదారు, శుంఠి, దశమూలములు, కరకపలుపు వీని కషాయమునందు శుద్ధగుగ్గులును గాని ఆముదమును గానికలిపి పానము చేయవలయును.

## పిత్తవిద్రధిచికిత్సా

మూ. పైత్తికే సారివా లాజా మధుకైశ్శర్కరాయుతైః
ప్రదిహ్యా త్క్షీరపిష్టైర్వా పయస్యోశీరచన్దనైః 3౧

పిబేద్వాత్రిఫలాక్వాథం త్రివృత్కల్కాక్షసంయుతమ్
పఞ్చవల్కలకల్కేన ఘృతమిశ్రేణ లేపనమ్. 3౨

తా:—పిత్తజవిద్రధియందు సుగంధపాల, వరిపేలాలు, అతిమధురము, చక్కెర వీనిని నీటితో నూరి పైనపట్టువేసినను, క్షీరకాకోలి, వట్టివేరు, చందనము వీనిని పాలతో నూరి పట్టువేసినను హితకరముగనుండును. మఱియు త్రిఫలకషాయమునందు కర్షప్రమాణము త్రివృచ్చూర్ణమునుగలిపి సేవించి పంచవల్కలముల కల్కమును నేతితో కలిపి పైన పట్టువేయవలయును.

## శ్లేష్మవిద్రధిచికిత్సా

మూ. త్రిఫలాశిగ్రువరుణ దశమూలామ్భసా పిబేత్
గుగ్గులుం మూత్రసంయుక్తం విద్రధౌ కఫసమ్భవే. 33

తా:—కఫజవిద్రధియందు త్రిఫలములు, మునగవేరు, ఉలిమిరివేరుపట్ట, దశమూలములు వీని కషాయమునందు శుద్ధగుగ్గులును, గోమూత్రమునుకలిపి సేవించవలయును.

## స్వేదనమ్.

మూ. ఇష్టికాసికతాలోహశ్వశకృత్తుషపాంసుభిః
మూత్రైర్వుష్ణైశ్చ సతతం స్వేదయే చ్ఛ్లేష్మవిద్రధౌ. 3౪

మూ. విద్రధౌకుశలఃకుర్యా ద్రక్తాగన్తునిమిత్తజే
పిత్తవిద్రధివత్కుర్యా త్క్రియాంనిరవశేషతః. ౩౫

తా:—రక్తజ విద్రధియందును, ఆగంతుక విద్రధియందును కుశలుడగు వైద్యుడు పిత్త విద్రధికి జెప్పిన చికిత్సలన్నింటిని చేయవలెను.

## అంతర్విద్రధిచికిత్సా

మూ. శిగ్రుదీప్యవరుణ ద్వియామినీ కుఙ్కరాశనకృతః కషాయకః
బోలచూర్ణసహితోఽన్తరుత్థితం విద్రధింవిదలయేదసంశయమ్. ౩౬

తా:—మునగవేరు, ఓమము, ఉలిమిరిపట్ట, పసుపు, మ్రానిపసుపు, రాగిపట్ట వీని కషాయమునందు బాలింతబోలు చూర్ణమునుకలిపి సేవించినయెడల అంతర్విద్రధి నిస్సంశయముగ నశించును

## వరుణాదిక్వాథః

మూ. కాసీససైన్ధవశిలాజతు హిఙ్గుచూర్ణ
మిశ్రీకృతోవరుణవల్కజఃకషాయః
అభ్యన్తరోత్థితమపక్వమతిప్రమాణమ్
నృణామయంజయతివిద్రధి ముగ్రశోఫమ్. ౩౭

తా.—ఉలిమిరిపట్టకషాయమునందు కాసీసపిందూగము, సైంధవలవణము, శుద్ధిజేసిన గోమూత్రశిలాజతు, పొంగించిన ఇంగువ వీని చూర్ణమునుకలిపి పానముచేసినయెడల పక్వముగాకుండునదియు, మిక్కిలి పెద్దదియు, భయంకరమైన వాపుగలదియునగు అంతర్విద్రధి నశించును.

## శ్వేతపునర్నవాదిః

మూ. శ్వేతవర్షాభువోమూలం మూలఙ్చవరుణస్యచ
జలేనక్వథితంపీత మపక్వంవిద్రధింజయేత్. ౩౮

తా:—తెల్లగలిజేరువేళ్ళు, ఉలిమిరివేళ్ళు వీని కషాయము పక్వముగాకుండు అంతర్విద్రధిని నశింపజేయును.

## యవాదిలేపః

విద్రధులు క్షణమాత్రమున అణగిపోవును. పక్వము కాదగిన విద్రధులు శీఘ్రముగ పక్వములగును.

### దశమూలాదిక్వాథః

మూ. దశమూలీఛిన్నరుహా పథ్యాదారుపునర్నవా
జ్వరవిద్రధిశోఫేషు శిగ్రువిశ్వయుతో హితః. ౪౦

తా:—దశమూలములు, తిప్పతీగ, కరకపెచ్చు, దేవదారు, గలిజేరు, మునగవేరు, శుంఠి వీని కషాయము జ్వరము, విద్రధి, శోఫ ఈరోగములయందు హితకరముగనుండును.

### వరుణాదిగణః

మూ. వరుణాదిగణక్వాథ మపక్వేఽభ్యంతరోత్థితే
ఊషకాదిప్రతీవాపం పిబేత్సంశమనాయవై. ౪౧

తా:—వరుణాదిగణక్వాథమునందు ఊషకాదిగణద్రవ్య చూర్ణమునుగలిపి పానముచేసినయెడల అపక్వముగనుండు అంతర్విద్రధులు నశించును. వరుణాదిగణము:- ఉలిమిరిపట్ట, నల్లగోరింట, కారుమునగ, మునగ, చాగ (మూర్వ), అగ్నిమంథము, తెల్లపూలగోరింట, పచ్చపూలగోరింట, దొండ, అవిశపట్ట, పొద్దుపాదుపుచెట్టు, చిత్రమూలము, పిల్లిగడ్డలు, మారేడు, దర్భవేళ్ళు, ములక, వాకుడు అనునివి. ఊషకాదిగణము:—చౌడుప్పు, సైంధవలవణము, శిలాజతు, పుష్పకాసీసము, వాలుకాసీసము, ఇంగువ మైలతుత్థము. ఈచూర్ణమునందు మైలతుత్థము బాగుగశుద్ధిచేసి చేయబడిన భస్మముతు అల్పాల్పముగ చేర్చుకొనవలయును.

### మానకమూలాది.

మూ. శమయతిమానకమూలం క్షౌద్రయుతం తండులామ్బునా పీతమ్
అన్తర్భూతం విద్రధి ముద్ధత మాశ్వేవ మనుజస్య. ౪౨

తా:—మానకందమును చూర్ణమునేసి తేనెతో సేవించి వెంటనే తండులోదకమును అనుపానముగ త్రాగినయెడల భయంకరమగు అంతర్విద్రధిని పోగొట్టును.

### హరీతక్యాదిచూర్ణమ్

తోకలిపి సేవించినయెడల భయంకరమగు అంతర్విద్రధి నశించును.

### సౌభాఞ్జనాదినిర్యూహః

మూ. సౌభాఞ్జనక నిర్యూహో హిఙ్గు సైన్ధవసంయుతః
అచిరాద్విద్రధింహన్తి ప్రాతఃప్రాతర్ని షేవితః. ౪౪

తా:—మునగపట్టకషాయమునందు పొంగించినఇంగువ, సైంధవలవణము వీని చూర్ణమునుకలిపి ప్రాతఃకాలముననే సేవించుచున్నయెడల అంతర్విద్రధి శీఘ్రముగ నశించును.

మూ. శిగ్రుమూలంజలేధౌతం దరపిష్టం ప్రలేపయేత్
తద్రసంమధునా పీత్వాహన్త్యన్తర్విద్రధింనరః. ౪౫

తా:—మునగవేరును నీటితో నూరి పైన పట్టువేయుచు మునగవేరురసమునందు తేనెనుచేర్చి పానముచేయుచున్నయెడల అంతర్విద్రధి నశించును.

### త్రిఫలాగుగ్గులుః

మూ. త్రీణిఫలానిఫలత్రితయస్య ద్వేతుపలే తులితే మగధాయాః
పఞ్చపలాని భవన్తి పురస్య స్యాత్సఫలత్రికగుగ్గులుయోగః. ౪౬
పక్వేషువిద్రధిషుపూయమతిస్రవత్సునాడీషుచవ్రణగదేషుభగందరేషు
స్యాద్గణ్డమాలిషుఫలత్రికగుగ్గులుస్స్యాత్పథ్యంఫలత్రికపురేఘృతభోజనఞ్చ

తా:—త్రిఫలములచూర్ణము మూడుపలములు, పిప్పళ్ళచూర్ణము రెండుపలములు, శుద్ధిచేసిన మహిషాక్షిగుగ్గులు అయిదుపలములు, వీనివన్నింటిని ఒకటిగకలిపి నేతినిచేర్చి మర్దించి గుటికలుచేసి పక్వములైన విద్రధులు, పూయములను అధికముగ స్రవింపజేయు విద్రధులు, నాడీవ్రణములు, వ్రణములు, భగందరములు, గండమాల ఈ వ్యాధులయందు బలానుసారముగ ప్రయోగించవలయును. ఈత్రిఫలాగుగ్గులును సేవించునపుడు ఘృతాన్నముతు భుజించుచుండవలయును.

### వరుణాదిఘృతమ్

పత్రత్రాతః ప్రపిబేద్భోజన సమయే నిశాస్యేఽపి. ౪౯

తా:—పూర్వోక్త వరుణాదిగణద్రవ్యములను సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతమును, ఘృతమునకు నాలుగింతలు వరుణాదిగణద్రవ్యక్వాథమును చేర్చి ఘృతపక్వముగ కాచి ప్రాతస్సాయంకాలములయందును భోజనసమయమునందును బలానుసారముగ సేవించినయెడల భయంకరమైన అంతర్విద్రధి, శిరశ్శూల, అగ్నిమాంద్యము, ఐదువిధములగు గుల్మములు వీనిని జలము అగ్నినిచల్లార్చినవిధమున నశింపజేయును.

## విద్రధౌ రసగన్ధకయోగః

మూ. వరుణాదికషాయేణ రసగంధకకజ్జలీమ్
భుక్త్వా నిహన్తి మాషైకాం బాహ్యామన్తశ్చ విద్రధిమ్
అపక్వే త్వేతదుద్దిష్టం పక్వే త ద్వ్రణవత్క్రియా- ౫౦

తా:—శుద్ధములగు రసగంధకముల కజ్జలిని మాషమెత్తు గ్రహించి వరుణాదిగణద్రవ్యక్వాథానుపానముతో సేవించినయెడల బాహ్యాభ్యంతర విద్రధులు నశించును. మూలమునందు జెప్పబడిన మోతాదు మాషపరిమాణమైనను రెండుగురిగింజలయెత్తు మాత్రము సేవింపుటయుక్తము. పై చెప్పబడిన చికిత్సలన్నియు అపక్వవిద్రధిచికిత్సలని యెఱుంగునది, పక్వమైన విద్రధులయందు వ్రణచికిత్సలను చేయవలయును,

## విద్రధిపథ్యాపథ్యమ్

మూ- ఆమస్థే రేచనం చైవ లేపస్స్వేదోఽస్రమోక్షణమ్
జీర్ణాశ్శ్యామాకకలమాః కులత్థా లశునాని చ- ౫౧
రక్తశిగ్రుశ్చ నిష్పావః కారవేల్లం పునర్నవా
శ్రీపర్ణం చిత్రకం క్షౌద్రం శోథోక్తాని చ సర్వశః, ౫౨

తా:—విరేచనౌషధసేవనము, పట్టువేయుట, స్వేదనము, రక్తమోక్షణము, ప్రాతవియగు చామలు, ప్రాతరాజనములు, ఉలవలు, తెల్లగడ్డలు, ఎఱ్ఱమునగకాయలు, అనుములు, కాకరకాయలు, గలిజేరు, పెద్దగుమ్మడి, చిత్రమూలము, తేనె, శోథరోగమునందు జెప్పబడిన పథ్యవర్గము ఇవియన్నియు విద్రధి ఆమావస్థయందున్నపుడు హితకరములుగనుండును.

మూ- పక్వాపక్వసేవ్యస్తుకర్మ పురాణా రక్తశాలయః

చన్దనం తప్తశీతామ్బు సర్వాణ్యాపి వ్రణోదితమ్- ౫౪
నరాణాంవిద్రధౌవ్యాధౌ యథావస్థం యథామలమ్
పథ్యాన్యేతానిసర్వాణి నిర్దిష్టాని మహర్షిభిః- ౫౫

తా:—శస్త్రప్రయోగము, ప్రాతవియగు ఎఱ్ఱవరిబియ్యము, నెయ్యి, నూనె, పెసలకట్టు, విశేషి, జాంగలజంతువుల మాంసరసము, శాలించశాకము, అరటికాయలు, పొట్లకాయలు, పచ్చకర్పూరము, చందనము, కాగిచల్లారిననీళ్ళు, వ్రణరోగమునందు జెప్పబడిన పథ్యవర్గము యివియన్నియూ విద్రధిపక్వమైనపుడు హితకరముగనుండును. విద్రధిరోగమునందు రోగముయొక్క అవస్థ వాతాదిదోషములు వీని ననుసరించి పూర్వోక్త పథ్యవర్గమును మహర్షులు వచించిరి.

మూ- శోఫినాంయాన్యపథ్యాని వ్రణినామపియానిచ
క్రమాదామేచపక్వేచ విద్రధౌవర్జయేన్నరః- ౫౬

తా:—విద్రధి ఆమావస్థయందున్నపుడు శోథరోగమునందు జెప్పబడిన అపథ్యవర్గమును విడువందగును.

---

# వ్రణశోథనిదానం

మూ, ఏకదేశోత్థితశ్శోఫో వ్రణానాం పూర్వలక్షణమ్
షడ్విధస్స్యాత్పృథక్సర్వ శోణితాగన్తుభేదతః, ౧

తా:—శరీరమునందేదేనియొక ప్రదేశమున శోఫజనించెనేని అయ్యది వ్రణమునకు పూర్వరూపమని యెరుంగవలయును. ఆశోఫ వాతము, పిత్తము, కఫము, సన్నిపాతము, రక్తము వీనివలనను ఆగంతుకకారణములవలనను జనించుటంజేసి ఆరువిధములుగనుండును.

## శోఫలక్షణమాహ

కఫజఃపిత్తవచ్ఛోథో రక్తాగన్తుసముద్భవః, 3

తా:—పై జెప్పబడిన ఆరువిధములగు వ్రణశోథలు ఇంతకుముందు చెప్పబడిన శోథరోగలక్షణములను కలిగియుండును. అయినను వ్రణశోథపక్వమగుస్వభావముగలదిగనుక ఇట వ్రణశోథలకన్నింటికిని పక్వాపక్వలక్షణములను వివరించెదను. వాతజవ్రణశోథవిషమముగ (కొంతభాగముపక్వమై కొంతభాగముపక్వముగాకుండునటుల) పక్వమగును. పిత్తజవ్రణశోథ శీఘ్రముగ పక్వమగును. కఫజవ్రణశోథ చాలకాలమునకు పక్వమగును. రక్తజవ్రణశోథయు ఆగంతుకవ్రణశోథయు పిత్తజవ్రణశోథవలెనే శీఘ్రముగ పక్వమగును.

## ఆమవ్రణశోథలక్షణమ్

మూ. మన్దోష్మతాల్పశోథత్వం కాఠిన్యం త్వక్సవర్ణతా
మన్దవేదనతా చైవ శోఫానా మామలక్షణమ్. ౪

తా:—ఉష్ణము, వాపు ఇవి అల్పముగనుండుట, వాపు కఠినముగనుండుట, చర్మముతో సమానమైనవర్ణముగలిగియుండుట, నొప్పి అల్పముగనుండుట ఇవి అపక్వవ్రణశోథలక్షణములని యెఱుంగవలెను.

## పచ్యమానవ్రణశోథలక్షణమ్

మూ. దహ్యతే దహనేనేవ క్షారేణేవ విపచ్యతే
పిపీలికాగణేనేవ దశ్యతే ఛిద్యతే తథా. ౫
భిద్యతే చైవశస్త్రేణ దణ్డేనేవచ తాడ్యతే
పీడ్యతేపాణినేవాన్త స్సూచీభిరివ తుద్యతే. ౬
సోషచోషోవివర్ణస్స్యా దఙ్గుల్యేవావపీడ్యతే
ఆసనే శయనే స్థానే శాన్తింవృశ్చికవిద్ధవత్, ౭
నగచ్ఛేదాతతశ్శోథో భవేదాధ్మాతవస్తివత్
జ్వర స్తృష్ణాఽరుచిశ్చైవ పచ్యమానస్యలక్షణమ్. ౮

తా:—నిప్పుతో కాల్చినట్లుండుట, క్షారము పెట్టినటుల చిమచిమలాడుట, చీమలుకుట్టినటులనుండుట, శస్త్రాదులచే ఛేదించినటులను, భేదించినటులను, కఱ్ఱతో కొట్టినటులను, చేతితో పిసికినటులనుండుట, నిప్పుతో కాచబడినటుల సంతాపము కలుగుట, అగ్నిసమీపముననున్నటుల బాధకలుగుట, వర్ణముమారుట, వేళ్ళతో నొత్తినటులనుండుట, కూర్చొనినను, పండుకొనినను, నిలుచుండినను తేలుకుట్టి

మూ. వేదనోపశమశ్శోఫోలోహితో౽ల్పో నచోన్నతః
పాణిదుర్భావోవలీసాఖ్యో తోదః కణ్డూర్ముహుర్ముహుః. ౯
ఉపద్రవాణాంప్రశమో నిమ్నతా స్ఫుటనంత్వచామ్
వస్తావివామ్బుసఞ్చార స్స్యాచ్ఛోఫే౽ఙ్గులిపీడితే. ౧౦
పూయస్యపీడయత్యేక మన్తమన్తేచ పీడితే
భక్తాకాఙ్క్షాభవేచ్చైవ శోఫానాంపక్వలక్షణమ్. ౧౧

తా:— బాధతగ్గుట, వాపు రక్తవర్ణముగలిగి స్వల్పముగ నణగియుండుట, ముడుతలుపడుట, మాటిమాటికి సూదులతోపొడిచినటుల పోటు, దురద ఇవి గలుగుట, - జ్వరాద్యుపద్రవములు శమించుట, వ్రణాగ్రమున పల్లముగనుండుట, చర్మముపగులుట, శోఫమున్ వ్రేలితో ఒత్తినపుడు తిత్తిలోని ఉదకమువలె కదలుచుండుట, వ్రణమునందొక ప్రక్క అదిమిన యొకచో నొక్కినచో చీమునిండినటులుండుట, ఆహారమునందిచ్ఛగలుగుట అను నీలక్షణములన్నియు వ్రణశోఫ పక్వమైనపుడు కలుగును.

## వ్రణపాకకాలేత్రిదోషసమ్బన్ధమాహ

మూ. నర్తే౽నిలాద్రుగ్వినాచపిత్తందాహఃకఫఞ్చాపివినానపూయః
తస్మాద్ధిసర్వేపరిపాకకాలేదోషైస్త్రిభిర్యాన్తిగదావిపాకమ్. ౧౨

తా:— వాతప్రకోపము లేక నొప్పిగాని, పిత్తప్రకోపములేక మంటగాని, కఫప్రకోపము లేక చీముగాని కలుగనేరవు కనుక వ్రణములు పక్వములగునపుడు త్రిదోషములు ప్రకోపించునని యెరుంగవలయును.

మూ. కాలాన్తరేణాభ్యుదితన్తుపిత్తం కృత్వావశేవాతకఫౌప్రసహ్య
పచత్యతశ్శోణితమేవ పాకో మతఃపరేషాం విదుషాంద్వితీయః. ౧౩

తా:— కాలాంతరమున పిత్తముప్రకోపించి వాతకఫములను తన వశముచేసికొని రక్తమును పచింపజేయుటచే నారక్తము చీముగామారునని కొందఱు విద్వాంసులువచించిరి. ఇది వ్రణశోఫము సంబంధించిన ద్వితీయపాకమని యెఱుంగునది.

మూ. కఫజేషుచశోఫేషు గమ్భీరం పాకమేత్యసృక్
పక్వలిఙ్గంతతస్పష్టం యతస్స్యాచ్ఛోఫశీతతా

తా:—కఫమువలనజనించిన వ్రణశోథయందు రక్తము మిక్కిలిలోతుగ పాకమునొందుటచే పక్వలక్షణములు స్పష్టముగ తెలియబడకుండు అట్టిశోథ వాపువల్లగనుండుట, చర్మమునకు సమానమైన వర్ణముగలిగియుండుట, నొప్పితగ్గుట, రాయివలె కఠినముగనుండుట ఈ లక్షణములచే వ్రణముమిక్కిలి లోతుగ పక్వమైనదని యెఱుంగవలయును.

మూ. కక్షంసమాసాద్య యథైవవహ్ని ర్వాతేరిత స్సన్దహతి ప్రసహ్య
తథైవపూయోఽప్యవినిస్సృతోహి మాంసంశిరాస్స్నాయుచఖాదతీహ.

తా:—వ్రణముపక్వమైనపిమ్మట అంకలిచీము బయటవెడలకుండనేని వాతప్రేరితమైనయగ్ని గడ్డివాములను దహించునట్లు పూయము వాతప్రేరితమై మాంసము, సిరలు, స్నాయువులు వీనిని నశింపజేయును. కాబట్టి వ్రణముపక్వమైన వెంటనే పూయములను వెడలింపజేయవలయును.

మూ. ఆమం విపచ్యమానఞ్చ సమ్యక్పక్వఞ్చ యో భిషక్
జానీయా త్సభవేద్వైద్య శ్శేషాస్తస్కరవృత్తయః. ౧౬

తా:—ఆమవ్రణము పచ్యమానవ్రణము పక్వవ్రణము అను వీనిలక్షణములను బాగుగ నెఱింగిన వారే వైద్యులనియు ఇతరులు దొంగలవలె ద్రవ్యాపహర్తలనియు నెఱుంగవలయును.

మూ. యశ్ఛినత్త్యామమజ్ఞానా ద్యశ్చ పక్వముపేక్షతే
శ్వపచావివమన్తవ్యౌ తా వనిశ్చితకారిణౌ. ౧౭

తా:—పక్వముగాని వ్రణమును అజ్ఞానముచే ఛేదించువైద్యుడును, పక్వవ్రణమును ఛేదించక ఉపేక్షించు వైద్యుడును వీరిరువురు శ్వపచులవలె క్రూరులని యెఱుంగవలెను.

శారీరవ్రణనిదానమ్.

మూ. ద్విధావ్రణఃపరిజ్ఞేయ శ్శారీరాగన్తుభేదతః
దోషైరాద్య స్తతోఽన్యశ్చ శస్త్రాదిక్షతసమ్భవః. ౧౮

తా:—వ్రణములు శారీరకములనియు, ఆగంతుకములనియు రెండువిధములుగనుండును. వాతాదిదోషప్రకోపమువలన జనించిన వ్రణములు శారీరవ్రణములనియు, శస్త్రప్రహారాద్యాగంతుక కారణములవలన జనించిన వ్రణములు ఆగంతుకములనియు యెఱుంగునది. ఇట "వ్రణగాత్రచూర్ణనే" అను ధాతువునుండి వ్రణశబ్దము నిష్పన్నమైనది కాబట్టి శరీరమునందలి మాంసాదులను చూర్ణముచేయునది వ్రణమని కొందరువైద్యులు వచించిరి. సుశ్రుతయునందు వ్రణశబ్ద నిర్వచనమీక్రిందివిధముగ జెప్పబడియున్నది. "శ్లో- వ్రణోతియస్మాద్రూఢేఽపి వ్రణవాస్తునన్నశ్యతి ఆదేహధారణాజ్జన్తోః వ్రణస్తస్మాన్నిరు

మూ. స్తబ్ధః కఠినసంస్పర్శో మన్దస్రావో మహారుజః
తుద్యతే స్ఫురతి శ్యావో వ్రణో మారుతసమ్భవః. ౧౯

తా:—వాతవ్రణము స్తంభించియుండుట, కఠినస్పర్శముగలదిగనుండుట, పూయాదులల్పముగ స్రవించుట, మిక్కిలిబాధగలిగియుండుట, సూదులతో పొడిచినటులుండుట, అదరుచుండుట, శ్యావవర్ణముగలిగియుండుట అను నీలక్షణములు గలదిగనుండును.

## పైత్తికవ్రణమాహ.

మూ: తృష్ణామోహజ్వరక్లేద దాహదుఃఖావదారణైః
వ్రణంపిత్తకృతం విద్యాద్గన్ధైః స్రావైశ్చపూతికైః. ౨౦

తా:—దప్పి, మోహము, జ్వరము, క్లేదము, తాపము, పగులదీసినటుల బాధగలుగుట, దుర్గంధయుక్తముగనుండుట, దుర్గంధమైనచీము మొదలగు స్రావములు కలిగియుండుట అనునీలక్షణములు గలది పిత్తజవ్రణమని తెలియవలయును.

## కఫజవ్రణమాహ

మూ. బహుపిచ్ఛోగురుస్స్నిగ్ధః స్తిమితో మన్దవేదనః
పాణ్డువర్ణోఽల్పసఙ్క్లేద శ్చిరపాకీకఫవ్రణః. ౨౧

తా:—కఫజవ్రణము మిక్కిలి జిగటగను, బరువుగను, నునుపుగలదిగను, నిశ్చలమైనదిగను, అల్పమైనవేదనగలదిగను, తెల్లగను, అల్పమైనక్లేదముగలదిగను, చాలకాలమునకు పక్వమగునదిగను నుండును.

## రక్తజవ్రణమాహ

మూ. రక్తోరక్తస్రుతీరక్తాద్ద్వి త్రిజస్స్యాత్తదన్వయః ౨౨

తా:—రక్తజవ్రణము రక్తవర్ణముగను, రక్తమునధికముగ స్రవింపజేయునదిగనుండును. ద్విదోషలక్షణములతో కూడినది ద్విదోషజవ్రణమనియు. త్రిదోషలక్షణములతో కూడినది త్రిదోషజవ్రణమనియు ఎఱుంగవలయును.

## వ్రణస్యసాధ్యాసాధ్యత్వమాహ

మూ.

సర్వైర్విహీనోఽసాధ్యస్తు తథైవోపద్రవాన్వితః, ౧౪

తా:—వివేకవంతుడును, యౌవనవయస్కుడునగువానికి సుఖకరములైన (మర్మలయందలి తప్పిన) ప్రదేశములయందును, సుఖకాలము (హేమంతశిశిరము) నందును, చర్మము, మాంసము వీని నాశ్రయించి నూతనముగజనించి ఉపద్రవ రహితముగనుండు వ్రణము సుఖసాధ్యముగనుండును. పై గుణములలో కొన్ని లేకుండినయెడల కష్టసాధ్యముగను, పై గుణములన్నియు లేకుండినను, ఉపద్రవసహితముగనుండినను అసాధ్యముగనుండును-

దుష్టవ్రణలక్షణమాహ

మూ. పూతిపూయాతిదుష్టాసృక్స్రావ్యుత్సఙ్గీ చిరంస్థితః
దుష్టవ్రణోఽతిగన్ధాది శ్శుద్ధ లిఙ్గవిపర్యయః. ౧౫

తా:—దుర్గంధయుక్తమైనచీమును, అతిదుష్టమైనరక్తమును అధికముగ స్రవించుట, వ్రణము నందలి తోలువలెనుండుట, చిరకాలము అనుసరించియుండుట, గంధవర్ణాదులధికముగనుండుట, శుద్ధవ్రణ లక్షణములకు విరుద్ధలక్షణములు కలిగియుండుట అను లక్షణములుగలది దుష్టవ్రణమనియెరుంగవలయును-

శుద్ధవ్రణలక్షణమాహ

మూ. జిహ్వాతలాభస్సుశ్లక్ష్ణః స్నిగ్ధోవిగతవేదనః
సువ్యవస్థోనిరాస్రావ శ్శుద్ధోవ్రణ ఇతిస్మృతః. ౧౬

తా:—నాలుకవలె మృదువుగనుండుట, నునుపుగలిగి స్నిగ్ధముగనుండుట, బాధలేకుండుట, వ్రణము నిమ్నోన్నతములులేక సమముగనుండుట, స్రావమువశించుట అను నీలక్షణములుగలది శుద్ధవ్రణమని యెఱుంగవలెను

వ్రణరోహణోన్ముఖలక్షణమ్

మూ. కపోతవర్ణ ప్రతిమా యస్యాన్తాః క్లేదవర్జితాః
స్థిరాశ్చపిటికావన్తో రోహతీతితమాదిశేత్. ౧౭

తా:—పావురమువలె పాండు ధూసరవర్ణములుగలిగి క్లేదము (చెమ్మ) లేక గట్టిపడి సన్నని బొబ్బలతో గూడియుండెనేని వ్రణము మానుచున్నదని తెలియవలయును.

రూఢవ్రణలక్షణమ్

మూ. రూఢవర్త్మానమగ్రనిమశూనమరుజంవ్రణమ్

చర్మమునకు సమానమైనవర్ణము కలిగియుండుట, ఘిట్టపల్లములులేక సమముగనుండుట అను లక్షణములు కలిగెనేని వ్రణము బాగుగ మానినదని యెరుంగవలయును.

### వ్యాధివిశేషేవ్రణస్యకృచ్ఛ్రసాధ్యత్వమ్

మూ. కుష్ఠినాం విషజుష్టానాం శోషిణాం మధుమేహినామ్
వ్రణాఃకృచ్ఛ్రేణసిధ్యన్తి యేషాఞ్చాపి వ్రణేవ్రణాః. ౨౯
వసాంమేదోఽథ మజ్జానం మస్తులుఙ్గఞ్చయస్స్రవేత్
ఆగన్తుజోవ్రణస్సిధ్యేన్నసిధ్యేద్దోషసమ్భవః. ౩౦

తా:—కుష్ఠరోగులు, విషపీడితులు, క్షయరోగులు, మధుమేహముగలవారు వీరలకు జనించిన వ్రణములును, వ్రణములులేచి పూర్తిగమానని స్థలములందు మగలజనించిన వ్రణములును కష్టసాధ్యములుగ నుండును. వస, మేదస్సు, మజ్జ, మస్తులుంగము (మెదడు) వీనినిస్రవించు ఆగంతుకవ్రణములు మాత్రము సాధ్యములనియు, పైలక్షణములుగల దోషజ వ్రణములు అసాధ్యములనియు తెలియవలయును.

### వ్రణేగన్ధవికృతిమాహ

మూ. మద్యాగర్వాజ్యసుమనః పద్మచన్దనచమ్పకైః
సగన్ధా దివ్యగన్ధాశ్చ ముమూర్షూణాం వ్రణాస్స్మృతాః. ౩౧

తా:—మద్యము, అగరు, నెయ్యి, జాజిపూలు, తామరపూలు, చందనము, సంపంగిపూలు వీనితో సమానమైనవాసనకలిగియున్నట్టియు, దివ్యములగు పారిజాతాది పుష్పములవాసనవంటి వాసనగలిగినట్టియు వ్రణములు మృత్యువుసమీపించినవానికి జనించును.

మూ. యేచమర్మసుసమ్భూతా భవన్త్యత్యర్థవేదనాః
దహ్యన్తేచాన్తరత్యర్థం బహిశ్శీతాశ్చ యేవ్రణాః. ౩౨
ప్రాణమాంసక్షయ శ్వాస కాసారోచకపీడితాః
ప్రవృద్ధపూయరుధిరా వ్రణా యేషాఞ్చ మర్మసు. ౩౩
క్రియాభిస్సమ్యగారబ్ధా నసిధ్యన్తిచ యేవ్రణాః
వర్జయేదేవ తా న్వైద్యః సంరక్షన్నాత్మనోయశః. ౩౪

చికిత్స చేయుచున్నను శమించనివి యుండునవి వ్రణములు అసాధ్యములుగ నుండును కావున వైద్యుడు అట్టివ్రణములకు చికిత్స చేయక విడువవలయును.

## వ్రణశోథచికిత్సా—సప్తోపాయాః

మూ. ఆదావిమ్లాపనం కుర్యాద్ ద్వితీయ మవసేచనమ్
తృతీయముపనాహఞ్చ చతుర్థీ పాటనక్రియా. ౩౫

పఞ్చమం శోధనం కార్యం షష్ఠం రోపణమిష్యతే
ఏతే క్రమా వ్రణస్యోక్తా స్సప్తమం వైకృతాపహమ్. ౩౬

తా:—వ్రణశోథలయందు మొదట విమ్లాపనము (అణగిపోవునటులజేయుట), రెండవది రక్తమోక్షణము, మూడవది ఉపనాహము (కట్టుకట్టుట), నాల్గవది పాటనము చేయుట, అయిదవది వ్రణమును శోధనము చేయుట, ఆరవది వ్రణరోపణము (మాన్పుట), ఏడవది వ్రణమువలన ఏర్పడినమచ్చను పోగొట్టి చర్మముతో సమానముగజేయుట అను నీ చికిత్సలను క్రమముగ చేయవలయును.

## విమ్లాపనమ్

మూ. అభ్యజ్య స్వేదయిత్వా తు వేణునాడ్యా శనైశ్శనైః
విమ్లాపనార్థం గృహ్ణీత తలేనాఙ్గుష్ఠకేన వా. ౩౭

తా:—వ్రణశోథగలచోట తైలమును పూసి వెదురుగొట్టముచే నాడీస్వేదమును చేసి పిమ్మట అరచేతితో గాని బొటనవ్రేలితో గాని అణచినటుల రుద్దినయెడల వ్రణశోథ నశించును.

## వ్రణశోథే లేపః.

మూ. మాతులుఙ్గాగ్నిమన్థౌ చ సురదారు మహౌషధమ్
అహింస్రా చైవ రాస్నా చ ప్రలేపో వాతశోథహా. ౩౮

తా:—మాదీఫలపుచెట్టువేళ్ళు, తక్కిలివేరు, దేవదారు, శుంఠి, బ్రహ్మదండి, రాస్న వీనిని నూరి లేపము చేసినయెడల వాతజవ్రణశోథ నశించును.

## శాఖోటవ్రణలేపః.

మూ. కటు ... శాఖోటకత్వచః

చేయును.

### పిత్తవ్రణశోథే దూర్వాదిలేపః

మూ. దూర్వాచ నలమూలఞ్చ మధుకం చన్దనం తథా
శీతలైశ్చ గణైస్సర్వైః ప్రలేపః పిత్తశోథజిత్. ౪౦

తా:—గరికవేళ్ళు, కిక్కిసగడ్డి, అతిమధురము, చందనము, శీతవీర్యములగు న్యగ్రోధాది కాకోల్యాదిద్రవ్యములను నూరికల్కముచేసి లేపనముచేసినయెడల పిత్తజవ్రణశోథ నశించును.

### కఫవ్రణశోథేఽజగన్ధాదిలేపః

మూ. అజగన్ధాఽశ్వగన్ధాచ కాలాసరలయాసహ
కమ్పిల్లకాచ శృఙ్గీచ ప్రలేపశ్శ్లేష్మశోథహా. ౪౧

తా:—వామింటవేసలేక ఓమము, పెన్నేరుగడ్డ, నల్లజిలకర, సరళదేవదారు, కంపిల్లకము, కర్కాటకశృంగి వీనిని కల్కముచేసి ఉడికించి సుఖోష్ణముగ పట్టువేసినయెడల శ్లేష్మజ వ్రణశోథ నశించును.

### కృష్ణాదిలేపః

మూ. కృష్ణా పురాణపిణ్యాకం శిగ్రుత్వక్సికతాశివా
మూత్రపిష్టస్సుఖోష్ణోఽయం ప్రలేపశ్శ్లేష్మశోథహా. ౪౨

తా:—పిప్పళ్ళు, పాతదియగు గానుగపిండి, మునగవేరుపట్ట, ఇసుక, కరకవలుపు వీనిని గోమూత్రముతో నూరి కల్కమునేసిఉడికించి సుఖోష్ణముగ పట్టువేసినయెడల శ్లేష్మజవ్రణశోథనశించును.

### రక్తజవ్రణశోథే లేపః

మూ. న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ ప్లక్షవేతసశేలుభిః
చన్దనద్వయమఞ్జిష్ఠా యష్టీసూరణగైరికైః. ౪౩
శతధౌతఘృతోన్మిశ్రైః ప్లేపోరక్తప్రసాదనః
దాహపాకరుజాస్రావ శోథనిర్వాపణఃపరః

రక్తచందనము, మంజిష్ఠ, అతిమధురము- అడవికంద, కావిరాయి వీనినిసమభాగములుగ గ్రహించి కల్కము చేసి శతధౌతఘృతములో కలపి పట్టు వేసినయెడల రక్తమును నిర్మలముగజేసి దాహము, పాకము, నొప్పి, స్రావము, శోఫ వీనిని పోగొట్టును. మఱియు నీలేపము ఆగంతుక వ్రణశోఫను, రక్తజ వ్రణశోఫను పోట్టుటయందు ప్రశస్తమైనది.

## రాత్రి లేపనిషేధః

మూ. నరాత్రౌలేపనందద్యా ద్దత్తఞ్చపతితం తథా
నచపర్యుషితం నైవ శుష్యమాణఞ్చ ధారయేత్. ౪౫

తా;—రాత్రులయందు పట్టువేయుట. పట్టువేసినపిమ్మట కొంతసేపటికాపట్టు క్రిందపడెనేని దానితో మరల పట్టువేయుట, రాత్రియంతయు నిలువయుంచిన కల్కాదులచే పట్టువేయుట, ఎండిపోయినపట్టును అటులనే ఉంచుకొనుట ఇవియన్నియు వ్రణశోఫలయం దహితములు.

## అపసేచనమ్

మూ. రక్తావసేచనంకుర్యా దాదావేవవిచక్షణః
శోఫేమహతిసంవృద్ధే వేదనావతివా వ్రణే. ౪౬

తా:—వ్రణశోఫమిక్కిలి వృద్ధిపొంది బాధించుచుండెనేని కుశలుడగు వైద్యుడు మొదటనే రక్తమోక్షణమును చేయించవలయును.

మూ. యో నయాతి శమం లేపాత్స్వేదసేకాపతర్పణైః
సోఽపినాశం వ్రజత్యాశుశోథ శ్శోణితమోక్షణాత్. ౪౭

తా:—పట్టువేయుట, స్వేదకర్మ. పరిషేకము, అపతర్పణము వీనివలన విమ్లాపనమునొందని వ్రణశోథసయితము రక్తమోక్షణముచే వెంటనే విమ్లాపనమునొందును.

మూ. ఏకతశ్చ క్రియాస్సర్వా రక్తమోక్షణమేకతః
రక్తంహి విక్రియాంయాతి తన్మోక్షే నాస్తి విక్రియా. ౪౮

తా:—వ్రణశోథలయందు రక్తము వికృతినిజెందును. రక్తవికృతిని పోగొట్టుటకై రక్తమోక్ష

మూ. నపరిశామ్యతి యశ్శోథః ప్రలేపాది విధానతః
దర్వ్యాణి పాచనీయాని దద్యాత్తత్రోపనాహనే. ౪౯

తా:—వ్రణశోథప్రలేపాదులచే నుపశమించనియెడల వ్రణమును పక్వము చేయునట్టి ద్రవ్యములచే ఉపనాహనము (కట్టుకట్టుట) ను చేయవలయును.

## తిలాద్యుపనాహనమ్

మూ. సతిలా స్సాతసీబీజా దధ్యమ్లై స్సక్తుపిణ్డికాః
సకిణ్వాకుష్ఠలవణా శ్శస్తాస్స్యురుపనాహనే. ౫౦

తా:—నువ్వులు, అవిశగింజలు, పెరుగు, అమ్లద్రవములు, పేలపిండి, కిణ్వము (సురాబీజము) చెంగల్వకోష్టు, సైంధవలవణము ఈ ద్రవ్యములు ఉపనాహనమునందు ప్రశస్తములు.

## సక్తుపిణ్డాదిః

మూ. తైలేనసర్పిషావాఽపి ద్వాభ్యాంసక్తుకపిణ్డికా
సుఖోష్ణశ్శోథపాకార్థముపనాహః ప్రశస్యతే. ౫౧

తా:—పేలపిండిని నువ్వులనూనెతోగాని నేతితోగాని లేక నూనెను నేతిని రెంటిని చేర్చిగాని ఉడికించి సుఖోష్ణముగనుండునపుడు వ్రణశోథపై దట్టముగపట్టువైచి కట్టుకట్టినయెడలపక్వమగును.

## శణాదిప్రదేహః

మూ. శణమూలకశిగ్రూణాంఫలాని తిలసర్షపాః
సక్తవః కిణ్వ మతసీ ప్రదేహఃపాచనస్స్మృతః. ౫౨

తా:—జనపగింజలు, ముల్లంగిగింజలు, మునగగింజలు, నువ్వులు, ఆవాలు, పేలపిండి, సురాబీజము, అవిసెగింజలు వీనిని సమభాగములుగగ్రహించి బాగనూరి ఉడికించి సుఖోష్ణముగ పట్టువేసినయెడల వ్రణశోథపక్వమగును.

## పాటనమ్

పొందుటకు సిద్ధముగనుండినయెడల కుశలుడగు వైద్యుడు వెంటనే శస్త్రప్రయోగముచేగాని ఔషధాదులచేగాని వ్రణశోథను పగులునటుల చేయవలయును.

### బాలాదిషు వ్రణదారణలేపః

మూ. బాలవృద్ధాసహక్షీణభీరూణాం యోషితామపి
మర్మోపరిజాతేషు రోగేషూక్త శ్చ దారణమ్. ౫౪
చిరబిల్వోగ్నికో దన్తీ చిత్రకో హయమారకః
కపోతకఙ్కగృధ్రాణాం మలంలేపేనదారణమ్. ౫౫

తా:—బాలురు, వృద్ధులు, బాధను ఓర్చుకొనలేనివారు, భయపడువారు, స్త్రీలు వీరికి జనించినట్టియు, మర్మలయందు జనించినట్టియు వ్రణశోథలను శస్త్రముచే ఛేదించక నీక్రింద జెప్పబోవు లేపాదులచే పగులునటుల చేయవలయును.

కానుగగింజలు, నాగేటిపణతగడ్డ లేక నల్లజీడి, దంతీమూలము, చిత్రమూలము, గన్నేరువేరు, పావురము రాబందుపక్షి గద్ద అను వీనిమలములు వీనన్నిటినినూరి పట్టువేసినయెడల వ్రణములుపగులును.

### స్వర్జికాదిలేపః

మూ. స్వర్జికా యావశూకాద్యాః క్షారాలేపేన దారణాః
హేమకాన్త్యాస్తథాలేపో వ్రణే పరమదారణః. ౫౬

తా:—సర్జక్షారము, యవక్షారము, పలాశక్షారము మొదలగు క్షారములను పట్టువేసినను, పసుపును ఉడికించి పట్టువైచినను వ్రణములు పగులును

### దన్త్యాదిలేపః

మూ. దన్తీచిత్రకమూలత్వక్స్నుహ్యర్కపయసీగుడః
భల్లాతకాస్థికాసీస సైన్ధవై ర్దారణస్మృతః. ౫౭

తా:—దంతీమూలము, చిత్రమూలము, జెముడుపాలు, జిల్లేడుపాలు, బెల్లము, జీడిగింజలు, అన్నభేది, సైంధవలవణము వీనిని నూరి పట్టువేసినయెడల వ్రణములు పగులును.

### హస్తిదన్తలేపః

మూ. హస్తిదన్తో జలే ఘృష్టో బిన్దుమాత్రః ప్రలేపితః

మూ. యవగోధూమచూర్ణశ్చ సక్షారందారణంపృథక్
హరిద్రాభస్మచూర్ణాభ్యాం ప్రలేపోదారణఃపరః
అజవిట్క్షారమృజ్జశ్చప్రలేపో వ్రణదారణః. ౫౯

తా:—యవలపిండినిగాని, గోధుమపిండినిగాని క్షారముతో చేర్చి నూరి పట్టువేసినను, పసుపు నకాల్చినబూడిద, సున్నము వీనినినూరి పట్టువేసినను వ్రణములు పగులును.

గణ్డకోపేలేపః

మూ. కటుతైలాన్వితై ర్లేప స్సర్పనిర్మోకభస్మభిః
చయశ్శామ్యతిగణ్డస్య ప్రకోపస్స్ఫుటతిద్రుతమ్. ౬౦

తా:—పాము కుబుసముయొక్క భస్మమును ఆవనూనెతో నూరి పట్టువేసినయెడల వృద్ధిబొందిన గండవ్రణశోఫను శమించునటులగాని పగులునటులగాని చేయును.

వ్రణముఖే లేపనిషేధః

మూ. శుష్యమాణముపేక్షేత ప్రదేహంపీడనంప్రతి
నచాపిముఖమాలిమ్పేత్తేనదోషఃప్రసిచ్యతే. ౬౧

తా:—వ్రణశోథమందు ఆవపీడనముకొఱకు వేసినపట్టును యెండినను కదుగరాదు. మఱియు ఈ పట్టును వేయునపుడు వ్రణముఖమునుతప్పించి పట్టువేయవలయును. ఇట్లుచేయుటచే పూయాము వ్రణద్వారమునుండి వెలువడును. లేనిచో లోపలనేనిలచి విషతుల్యమగును.

వ్రణశోధనవిధిః ప్రక్షాలమ్

మూ. తతఃప్రక్షాలనేక్వాథః పటోలీనిమ్బపత్రజః
అవిశుద్ధే విశుద్ధేతు న్యగ్రోధాది త్వగుద్భవః. ౬౨

తా:—వ్రణములుపగిలి పూయాములతో కూడియుండునపుడు చేదుపొట్ల, వేపయాకు వీని కషాయముతో

మూ. పఞ్చమూలీద్వయంవాతే న్యగ్రోధాదిశ్చపైత్తికే
ఆరగ్వధాదికో యోజ్యః కఫజే సర్వకర్మసు. ౬౩

తా:—వాతజవ్రణమునందు దశమూలకషాయముతోడను, పిత్తజవ్రణమునందున్యగ్రోధాదిగణ ద్రవ్యకషాయముతోడను, కఫజవ్రణమునందును ఇతర వ్రణములన్నిటియందును ఆరగ్వధాదికషాయముతోడను క్షాళనము చేయుచుండవలయును.

మూ. తిలసైన్ధవయష్ట్యాహ్వానిమ్బపత్రనిశాయుతైః
త్రివృన్మధుయుతైః పిష్టైః పరిలేపో వ్రణశోధనః. ౬౪

తా:—నువ్వులు, సైంధవలవణము, అతిమధురము, వేపాకు, పసుపు, తెగడ వీనిని తేనెతో నూరి పట్టువేసినయెడల వ్రణములు శుద్ధములగును.

తిలాదికల్కాః

మూ. తిలకల్కస్సలవణో ద్వేహరిద్రే త్రివృద్ఘృతమ్
మధుకం నిమ్బపత్రాణి లేపస్స్యాద్వ్రణశోధనః. ౬౫

తా:—నువ్వులకల్కము, సైంధవలవణము, పసుపు, మ్రానిపసుపు, తెగడ, అతిమధురము, వేపాకు వీనిని నేతితో నూరి పట్టువేసినయెడల వ్రణము శుద్ధమగును.

మూ. నిమ్బకోలకపత్రాణాం లేపస్స్యాద్వ్రణశోధనః
నిమ్బపత్రతిలైఃకల్కో మధునావ్రణశోధనః. ౬౬

తా:—వేపాకు, రేగాకు వీనిని నూరి లేపనము చేసినను, వేపాకు, నువ్వులు వీనిని తేనెతోనూరి లేపము చేసినను వ్రణము శుద్ధమగును.

మూ. నిమ్బపత్రంతిలాదన్తీ త్రివృత్సైన్ధవమాక్షికమ్
దుష్టవ్రణప్రశమనో లేపశ్శోధనరోపణః. ౬౭

మూ, అభయా త్రివృతా దన్తీ లాఙ్గలీ మధుసైంధవైః
వ్రణాన్విశోధయేద్వర్త్యా సూక్ష్మాస్యాన్సన్ధిమర్మగాన్. ౬౮

తా:—సన్నని ముఖముగలిగినట్టియు, సంధిమర్మలను వ్యాపించినట్టియు వ్రణములను కరకవలుపు తెగడ, దంతీమూలము, నాగేటిపణతగడ్డ, సైంధవలవణము వీనిని తేనెతోనూరి వర్తిజేసి వ్రణముఖము నందు ప్రవేశింపజేసినయెడల గంభీరవ్రణములుకూడ శోధనమగును.

మూ. సుమనీపత్రిధత్తూర కర్ణమోట కుఠేరికాః
పృథగేతేప్రలేపేన గమ్భీరవ్రణశోధనాః. ౬౯

తా:—మఱియు కాకరాకు, ఉమ్మెత్తాకు, నల్లతుమ్మ, తులసి వీనిలో దేనినైననునూరి లేపము చేసినయెడల గంభీరవ్రణములు శుద్ధములగును.

మూ, నిమ్బపత్రమధుభ్యాన్తు యుక్తస్సంశోధనస్స్మృతః
ఏకంవా సారిబామూలం సర్వవ్రణవిశోధనమ్
న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ కదమ్బప్లక్షవేతసాః. ౭౦

తా:—వేపాకును తేనెతోనూరి లేపనుచేసినయెడల వ్రణములు శుద్ధమగును. ఒక సుగంధి పాలవేరును మాత్రమేనూరి లేపము చేసినను వ్రణములు శుద్ధుగును. మఱియు మఱ్ఱి, అత్తి, రావి, కడిమి, జువ్వి, ప్రబ్బలి వీనినినూరి లేపముచేసినను వ్రణము శుద్ధమగును.

విడఙ్గాదిగుగ్గులుః వ్రణశోధనే

మూ. విడఙ్గ త్రిఫలా వ్యోషచూర్ణం గుగ్గులునా సమమ్
సర్పిషా వటకాన్కుర్యాత్ఖాదేద్వా హితభోజనః
దుష్టవ్రణాపచీ మేహ కుష్ఠ నాడీ విశోధనాన్. ౭౧

తా:—వాయువిడంగములు, త్రిఫలములు, త్రికటుకములు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ శోధిత గుగ్గులును చేర్చి ఘృతముతోమర్దించి వటకములుచేసి సేవించిన యెడల దుష్టవ్రణములు, అపచి, మేహవ్రణములు, కుష్ఠము, నాడీవ్రణములు వీనియందుగలుగు పూయాదులను శోధనముచేయును.

కరవీరాదికషాయః

తా:—గన్నేరువేరు, జిల్లేడువేరు, కటుకరోహిణి వీని కషాయముచే కడుగుచుండినయెడల వ్రణములు మానును.

సప్తదలకల్కః

మూ. సప్తదలదుగ్ధకల్క శ్శమయతి దుష్టవ్రణం ప్రలేపేన
మధుయుక్తా శరపుఙ్ఖా సర్వవ్రణరోపణీకథితా. ౨౩

తా:—ఏడాకుల పొన్నచెట్టు (సప్తపర్ణ) పాలను దుష్టవ్రణముపై లేపనముచేసినయెడల మానును. మఱియు తెల్లవెంపలివేరును తేనెతోనూరి లేపముచేసినను సమస్తవ్రణములు మానును.

పఞ్చవల్కలాదిః

మూ. పఞ్చవల్కలచూర్ణైర్వా శుక్తిచూర్ణసమాయుతైః
ధాతకీలోధ్రచూర్ణైర్వా నిస్సారా యాన్తి తేవ్రణాః.

తా:—పంచవల్కల చూర్ణమునందు రేగాకుచూర్ణమునుకలిపి నూరి లేపము చేసినను వ్రణములు ఆరిపోవును. ఇచ్చట శుక్తిశబ్దమునకు చక్రపాణిదత్తుడు బదరీపత్రమనియు బృందమాధవుడు విదారి యనియు వ్రాసియున్నారు.

శోధనరోపణవర్తిః

మూ. నిమ్బపత్రఘృతక్షౌద్ర దార్వీమధుకసంయుతా
వర్తిస్తిలానాంకల్కోవా శోధయే ద్రోపయేద్వ్రణమ్. ౨౪

తా:—వేపాకు, మ్రానిపసుపు. అతిమధురము వీనిచూర్ణమునందు నేతిని తేనెనుచేర్చి నూరి వత్తినిచేసి వ్రణముఖమునందుంచినను నువ్వులకల్కమును లేపముచేసినను వ్రణములు శుద్ధములై మానిపోవును.

నిమ్బాదిధావనమ్

మూ. న్బిమశమ్యాకజాత్యర్క సప్తపర్ణాశ్వమారకాః
కృమిఘ్నా మూత్రసంయుక్తా స్సేక లేపనధావనైః. ౨౫

తా:—వేపాకు, రేలయాకు, జాజిఆకు, జిల్లేడాకు, ఏడాకులపొన్న, గన్నేరు వీనిని గోమూ

మూ. కరఞ్జారిష్టనిర్గుణ్డీరసో హన్యా ద్వ్రణక్రిమీన్
లశునేనాథవా దద్యాల్లేపనం కృమినాశనమ్. ౭౭

తా:—కానుగాకు, వేపాకు, వావిలాకు వీనిరసములచేగాని కషాయములచేగాని వ్రణములను కడిగినను వెల్లుల్లిపాయలను నూరి పట్టువేసినను వ్రణములందలి క్రిములునశించును.

## నిమ్బాదిధూపః

మూ. నిమ్బపత్రవచాహిఙ్గు సర్పిర్లవణసైన్ధవైః
ధూపనంకృమిరక్షోఘ్నం వ్రణకణ్డూరుజాపహమ్. ౭౮

తా:—వేపాకు, వస, ఇంగువ, నెయ్యి, సైంధవలవణము వీనిచే ధూపమువేసినయెడల వ్రణములందలి క్రిములు, దురద, నొప్పి, రక్షోబాధ ఇవినశించును.

## గుగ్గులుయోగః వ్రణేషు

మూ. యేక్లేదపాకస్రుతి గన్ధవన్తో వ్రణామహాన్తస్సరుజాస్సశోథాః
ప్రయాన్తి తే గుగ్గులుమిశ్రితేన పీతేనశాన్తిం త్రిఫలాజలేన. ౭౯

తా:—త్రిఫలాకషాయమునందు శుద్ధగుగ్గులును చేర్చి సేవించినయెడల ఎల్లప్పుడు చెమ్మగలిగి పుండై పూయాదులను స్రవించుచు దుర్గంధము, నొప్పి, వాపు వీనితోగూడినట్టిమహావ్రణము లునశించును.

## గుగ్గులువటకాః

మూ. త్రిఫలాచూర్ణసంయుక్తో గుగ్గులుర్వటకీకృతః
నిషేవితోవిబన్ధఘ్నో వ్రణశోధనరోపణః ౮౦

తా.—త్రిఫలాచూర్ణము, శుద్ధగుగ్గులు వీనిని నేతితోమర్దించి వటకములుచేసి సేవించినయెడల మలబంధమునుపోగొట్టి వ్రణములను శోధనముచేసి మాన్పును.

## అమృతాద్యోగుగ్గులుః

ప్రతివాసరమేకైకాం గుటికాంఖాదే త్తథా౽క్షపరిమాణామ్
జేతుంవ్రణవాతాస్రం గుల్మోదరపాణ్డుశోథాదీన్. ౮౨

తా:—తిప్పతీగ, చేనుపాట్లవేరు, త్రికటుకములు, త్రిఫలములు, వాయువిడంగములు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి ఈ చూర్ణమునకు సమముగ శుద్ధగుగ్గులును చేర్చి నేతితో మర్దించి వటకములు చేసి ప్రతిదినము కర్షప్రమాణమును సేవించుచుండినయెడల వ్రణములు, వాతరక్తము, గుల్మము, ఉదరము, పాండు, శోఫ వీనిని పోగొట్టును.

## జాత్యాదిఘృతమ్

మూ. జాతీపత్రపటోలనిమ్బకటుకా దార్వీనిశాసారివా
మఞ్జిష్ఠాభయతుత్థసిక్థమధుకై ర్నక్తాహ్వబీజాన్వితైః
సర్పిస్సిద్ధమనేన సూక్ష్మవదనా మర్మాశ్రితాస్స్రావిణో
గమ్భీరాస్సరుజో వ్రణాస్సగతికాశ్శుధ్యన్తి రోహన్తి చ. ౮౩

తా:—జాజిఆకు, చేనుపాట్ల, వేపాకు, కటుకరోహిణి, మ్రానిపసుపు సుగంధిపాల, మంజిష్ట, కరకవలుపు, అతిమధురము, కానుగగింజలు వీనిని కషాయముచేసి అందు మైలతుత్థమును, మైనమును పై ద్రవ్యములవలెనే ఒక్కొక్కభాగముచు చేర్చి కషాయమునకు నాలుగవభాగము ఆవు నేతినికలిపి ఘృతపక్వముగకాచి వ్రణములయందుపయోగించినయెడల సన్నని ముఖములుగలవియు, మర్మలనాశ్రయించినవియు, పూయాదులను స్రవించునవియు, గంభీరమైనవియు, బాధతోగూడినవియు, నాడులు సిరలు మొదలగువానియందు వ్యాపించినవియునగు వ్రణములు శుద్ధములై మానిపోవును. వ్రణములచేనశించిన మాంసము మరలజనించును. ఈ యోగమునందుగల అభయశబ్దమునకు ఉశీరము అని అష్టాంగహృదయ వ్యాఖ్యానమున అరుణదత్తుడు వ్రాసెను.

## స్వర్జికాద్యంఘృతమ్

మూ. స్వర్జికాచ యవక్షారః కమ్పిల్లఞ్చ హరేణుకా
టఙ్కణం శ్వేతఖదిరం తుత్థం చూర్ణఞ్చ గోఘృతైః ౮౪
సర్వం సమాంశం సఞ్చూర్ణ్య మర్దయేత్ప్రహరం దృఢమ్
స్వర్జికాద్యమిదం సర్పి స్సర్వవ్రణహరం పరమ్
రోపణం కృమికణ్డూఘ్నం సవర్ణకరణం పరమ్. ౮౫

తా:—సర్జక్షారము, యవక్షారము, కంపిల్లము, రేణుకలు, పొంగించినవెలిగారము, తెల్లచా

గలిగించును.

## మనశ్శిలాదిలేపని

మూ, మనశ్శిలా సమఞ్జిష్ఠా సలాక్షా రజనీద్వయమ్
ప్రలేప స్సఘృతక్షౌద్ర స్త్వగ్విశుద్ధికరః స్మృతః. ౮౬

తా.—మనశ్శిల, మంజిష్ఠ, యవక్షారము, పసుపు, మ్రానిపసుపు వీనిని చూర్ణముచేసి అందు నేతిని తేనెను జేర్చిపూరి లేపనముజేసిన యెడల వ్రణములుజనించినచోట చర్మమునను వర్ణమునుగలిగించును

## పారదాదిమలహరణి

మూ- రసగన్ధకయోశ్చూర్ణం తత్సమం ముర్దశృఙ్గకమ్
సర్వతుల్యన్తుకమ్పిల్లం కిఞ్చిత్తుత్థసమన్వితమ్: ౮౭
సర్వంసమ్మేలయేద్ధత్వాఘృతం స్యాచ్చతుర్గుణమ్
పిచుప్లుతం ప్రదాతవ్యం దుష్టవ్రణవిశోధనమ్- ౮౮
నాడీవ్రణహరశ్చైవ సర్వవ్రణనిషూదనమ్
యే వ్రణా నప్రశామ్యన్తి భేషజా నాంశతేనచ
అనేన తే ప్రశామ్యన్తి సర్పిషా స్వల్పకాలతః. ౮౯

తా:—రసగంధకముల కజ్జలి ఒకభాగము, మృద్దారుశృంగి ఒకభాగము, కంపిల్లకము రెండు భాగములు, కొంచెము మైలుతుత్థము, అన్నిటికిని నాలుగింతలు ఘృతము వీని నన్నిటి నొకటిగజేర్చి మర్దించి దూదిపై దిట్టముగపూసి మలామువత్తివలెచేసి వ్రణములయం దుపయోగించినయెడల దుష్టవ్రణములు శుద్ధములగును. మఱియు నీఘృతము ఇతరౌషధములచే శాంతించని నాడీవ్రణములు మొదలగు సమస్తవ్రణములను శీఘ్రముగ నశింపజేయును.

## పారదాదిమలహరణి ద్వితీయః

మూ- రసగన్ధకసిన్దూరరాల కమ్పిల్లముర్దకమ్
తుత్థంఖాదిరకంచూర్ణం సర్వం ఘృతచతుర్గుణమ్- ౯౦
యుక్త్వాసమ్మేల్య పిచునా వ్రణేదేయం విజానతా
సర్వవ్రణప్రశమనం ఘృతమేతన్నసంశయః ౯౧

...ఘృతమునకలిపి మర్దించి మాసికోతకిపి మలా మువత్తి వలెచేసి వ్రణములయందుపయోగించి నయెడల సమస్తవ్రణములు నిస్సంశయముగ నశించును.

అయోరజాదిలేపః

మూ- అయోరజస్సకాసీసం త్రిఫలాకుసుమానిచ
ప్రలేపఃకురుతేకార్ష్ణ్యం సద్యఃవనవత్త్వచి- ౯౨

తా:—లోహభస్మము, కాసీససిందూరము, కరక, తాని, ఉశిరిక అను వృక్షములయొక్క పుష్పములు, అవి లేనియెడ త్రిఫలాచూర్ణము వీనిని నీటితోనూరి లేపముచేసినయెడల వ్రణము మానిన పిమ్మట క్రొత్తగ నేర్పడిన చర్మమునందుగలిగిన తెల్లనిచుచ్చు పోగొట్టి నలుపును కలిగించును.

---

# సద్యోవ్రణనిదానం.

మూ. నానాధారముఖైశ్శస్త్రై ర్నానాస్థాననిపాతితైః
భవన్తి నానాకృతయో వ్రణా స్తాం స్తాన్నిబోధమే. ౧

తా:—నానావిధములగుధారలు (వాదరలు) ను, నానావిధముఖములుగల శస్త్రములచే వివిధములైన అవయవములందు దెబ్బలుతగులుటచే పలువిధములగు సద్యోవ్రణములు జనించును. వానినన్నిటి నిటవివరించెదను.

సద్యోవ్రణానాం షడ్విధత్వమ్

మూ: ఛిన్నం భిన్నం తథా విద్ధం క్షతం పిచ్చితమేవచ
ఘృష్ట మాహు స్తథా షష్ఠం తేషాం వక్ష్యామి లక్షణమ్. ౨

తా:—ఛిన్నము, భిన్నము, విద్ధము, క్షతము, పిచ్చితము, ఘృష్టము అని సద్యోవ్రణము లారువిధములుగనుండును వాని లక్షణములను ప్రత్యేకముగ వివరించెదను.

ఛిన్నవ్రణమ్

బడి తెగినభాగము వేరుజేయబడినటులనుండెనేని నయ్యది ఛిన్నవ్రణమనబడును.

## భిన్నవ్రణమ్

మూ. శక్తికున్తేషుఖడ్గాగ్ర విషాణై రాశయోహతః
యత్కిఞ్చిత్స్రవేత్తద్ధి భిన్నలక్షణముచ్యతే. ౪

తా:—శక్తి (ఆయుధవిశేషము), కుంతము, బాణము, ఖడ్గాగ్రము, కొమ్ములు వీనిచే శరీరమునందలి మూత్రాద్యాశయములకు దెబ్బతగిలి పగిలి అందుండి మూత్రాదులు స్రవించుచుండెనేని దానిని భిన్నవ్రణమని వచించెదరు.

## ఆశయానాంభేదాః

మూ, స్థానాన్యామాగ్నిపక్వానాం మూత్రస్యరుధిరస్యచ
హృదుణ్డుకఃపుప్ఫుసశ్చకోష ఇత్యభిధీయతే, ౫

తా:—ఆమాశయము అగ్న్యాశయము, పక్వాశయము, మూత్రాశయము, రుధిరాశయము, హృదయము, ఉండుకము, పుప్ఫుసము అను వీనిని కోష్ఠాంగములని యెరుంగవలయును. అనగా ఇవన్నియు చేరియుండుదానికి కోష్ఠమని పేరు.

## భిన్నకోష్ఠస్యలిఙ్గమ్

మూ, తస్మిన్భిన్నే రక్తపూర్ణే జ్వరో దాహశ్చ జాయతే
మూత్రమార్గగుదాస్యేభ్యో రక్తం ఘ్రాణాచ్చ గచ్ఛతి. ౬
మూర్ఛా శ్వాస స్తృషాఽఽధ్మాన మభక్తచ్ఛన్దఏవచ
విణ్మూత్రవాతసఙ్గశ్చ స్వేదస్రావోఽక్షిరక్తతా- ౭
లోహగన్ధిత్వమాస్యస్య గాత్రేదౌర్గన్ధ్యమేవచ
హృచ్ఛూలం పార్శ్వయోశ్చాపి విశేషఞ్చాత్రమేశ్రృణు- ౮

తా:—ఈకోష్ఠాంగములలో దేనియందైనను అభిఘాతముకలిగి పగిలి రక్తముచే నిండెనేని జ్వరము, తాపముకలిగి మూత్రమార్గము, గుదము, నోరు, నాసారంధ్రములు వీనినుండి రక్తముస్రవించుట, మూర్ఛ, శ్వాస, దప్పి, కడుపుబ్బరము, అన్నద్వేషము, మలము, మూత్రము, అపానవాతము ఇవి బంధింపబడుట, చెమటగారుట, కన్నులెఱ్ఱగనుండుట, నోటియందు ఇనుమువాసన కలిగియుండుట, శరీరమునందు దుర్గంధము గలుగుట, రొమ్ము, ప్రక్క... భిన్నవ్రణములన్నిటి

మూ. ఆమాశయస్థేరుధిరే రుధిరంఛర్దయత్యపి
ఆధ్మానమతిమాత్రఞ్చ శూలఞ్చభృశదారుణమ్. ౯

పక్వాశయగతేచాపి రుజాగౌరవమేవచ
అధఃకాయేవిశేషేణ శీతతాచభవేదిహ, ౧౦

తా:—పూర్వోక్తవిధమున కోష్ఠమునందు భిన్నవ్రణము కలుగుటచే స్రవించినరక్తము ఆమాశయమున జేరెనేని అధికముగరక్తము వమనముకుట, కడుపుబ్బరము, దారుణమైన శూల ఈలక్షణములు జనించును. పై చెప్పబడినరక్తముపక్వాశయమునందు జేరెనేని పక్వాశయమునందు మిక్కిలి బాధ, శరీరము బరువుగనుండుట, అధఃకాయము (నాభికిక్రిందిభాగము) చల్లగనుండుట అనులక్షణములు జనించును.

## విద్ధవ్రణలక్షణమాహ

మూ, సూక్ష్మాస్యశల్యాభిహతంయదఙ్గంత్వాశయంవినా
ఉత్తుణ్డితం నిర్గతంవా తద్విద్ధమితి నిర్దిశేత్, ౧౧

తా:—సన్ననికొనగలముల్లు మొదలగు శల్యములు ఆమాశ్యాశయములందు తప్ప తక్కిన అవయవములలో నెచ్చటనైనను గ్రుమ్చుకొని విరిగి బైలువెడలకున్నను, విరుగకుండ బైలువెడలినను అయ్యది విద్ధవ్రణమనబడును.

## క్షతవ్రణలక్షణమాహ

మూ- నాతిచ్ఛిన్నం నాతిభిన్న ముభయోర్లక్షణాన్వితమ్
విషమం వ్రణమఙ్గే యత్తత్క్షతంతు వినిర్దిశేత్ ౧౨

తా:—అధికముగ ఛిన్నంబును, అధికముగ భిన్నంబునుగాక ఛిన్నభిన్న వ్రణలక్షణంబులు రెండును సూక్ష్మముగ కలిగియుండి నిమ్నోన్నతముగ నుండెనేని నయ్యది క్షతవ్రణమనబడును.

## పిచ్చితవ్రణలక్షణమ్

మూ. ప్రహారపీడనాభ్యాన్తు యదఙ్గం పృథుతాం గతమ్
సాస్థితత్పిచ్చితం విద్యాన్మజ్జరక్తపరిప్లుతమ్. ౧౩

మూ. ఘర్షణా దభిఘాతాద్వా యదఙ్గం విగతత్వచమ్
ఊషాస్రావాన్వితంతచ్చ ఘృష్టమి త్యభిధీయతే. ౧౪

తా:—ఒరిపిడివలనగాని, దెబ్బవలనగాని పైచర్మము ఊడి మంట, స్రావము ఇరికలిగి యున్న యెడల నయ్యది ఘృష్టవ్రణమనబడును.

సశల్యవ్రణలక్షణమ్

మూ. శ్యావం సశోథం పిటికాన్వితఞ్చ
ముహుర్ముహు శ్శోణితవాహినఞ్చ
మృదూద్గతం (మృదువృతం) బుద్బుదతుల్యమాంసం
వ్రణం సశల్యం సరుజం వద న్తి. ౧౫

తా:—నల్లగను, వాపు బొబ్బ వీనితోకూడినదిగను, మాటిమాటికి రక్తమును స్రవించునదిగను, మాంసము మృదువై నీటిబుగ్గవలె నుబికియుండునదియు, మిక్కిలి బాధతో గూడియుండునదియు నగు వ్రణము శల్యముతో కూడియుండునని యెఱుంగవలయును.

కోష్ఠభేదమాహ

మూ. త్వచోఽతీత్యశిరాదీని భిత్వాచ పరిహృత్యవా
కోష్ఠే ప్రతిష్ఠితం శల్యం కుర్యా దుక్తానుపద్రవాన్. ౧౬

తా:—శల్యము సప్తత్వక్కులను అతిక్రమించి సిరలను తప్పించుకొనిగాని భేదించుకొనిగాని కోష్ఠమున ప్రవేశించినయెడల సుశ్రుతమున వ్రణప్రశల్య విజ్ఞానీయాధ్యాయమున జెప్పబడిన ఆటోపము, ఆనాహము, మలము, మూత్రము, ఆహారము ఇవి వ్రణద్వారమునుండి స్రవించుట అను యుపద్రవములు జనించును.

అసాధ్యకోష్ఠభేదమాహ

మూ. తత్రాన్త్రర్లోహితం పాణ్డు శీతపాదకరాననమ్
శీతోచ్ఛ్వాసం రక్తనేత్రం మానద్ధం పరివర్జయేత్. ౧౭

తా:—కోష్ఠభేదమునందు రక్తము లోపలనే నిలిచియుండి వ్రణముపైభాగము పాండువర్ణము కలిగియుండుట, హస్తములు, పాదములు, ముఖము, శ్వాస ఇవి చల్లగనుండుట, కన్నులెఱ్ఱగనుండుట

మాంససిరాదీనాం భేదలక్షణమాహ

మూ. భ్రమిః ప్రలాపః పతనం ప్రమోహో విచేష్టనం గ్లాని రథోష్ణతాచ
స్రస్తాఙ్గతా మూర్ఛన మూర్ధ్వవాత స్తీవ్రారుజో వాతకృతాశ్చతాస్తాః
మాంసోదకాభం రుధిరఞ్చ గచ్ఛేత్సర్వేన్ద్రియార్థోపరమ స్తథైవ
దశార్ధసఙ్ఖ్యేష్వపివిక్షతేషు సామాన్యతో మర్మసులిఙ్గముక్తమ్. ౧౮

తా:—భ్రమ, ప్రలాపము, క్రిందపడుట, మనోవిభ్రమము, కాలుసేతులువిదలించుట, బలక్షీణము, శరీరము ఉష్ణముగనుండుట, అవయవములు శిథిలములైనట్టులుండుట, మూర్ఛ, త్రేపులు ఇవి అధికముగవచ్చుట, వాతవికారములు గలుగుట, మాంసముకడిగిన నీటివలె రక్తమువెడలుట, ఇంద్రియజ్ఞానము నశించుట అనునీలక్షణములన్నియు మాంసము, సిరలు, స్నాయువులు, అస్థులు, సంధులు అను అయిదింటియందుండు మర్మలలో గాయముకలిగినపుడు జనించునని యెఱుంగవలయును.

మాంసశిరాదీనాంక్షతమాహ

మూ. సురేన్ద్రగోపప్రతిమం ప్రభూతం రక్తంస్రవే త్తత్క్షతజశ్చవాయుః
కరోతిరోగా న్వివిధాన్యథోక్తాన్ శిరాసువిద్ధాస్వథవా క్షతాసు. ౧౯

తా:—సిరలయందలి మర్మస్థానములుతప్ప తక్కినభాగములలోని సిరలు విద్ధములైనను, క్షతములైనను, ఆర్ద్రపురుగులవలె నెఱ్ఱగనుండు రక్తము బైటవెడలును. మఱియు నాగాయమువలనవాతము ప్రకోపించి నానావిధ వాతవ్యాధులను కలిగించును. సిరలు విద్ధములై రక్తమధికముగ స్రవించినయెడల తలనొప్పి, కండ్లు కనబడకుండుట మొదలగు వ్యాధులు కలుగునని సుశ్రుతమునందు చెప్పబడియున్నది.

స్నాయువిద్ధవ్రణమాహ

మూ. కౌబ్జం శరీరావయవావసాదః క్రియాస్వశక్తి స్తుములా రుజశ్చ
చిరాద్వ్రణోరోహతి యస్యచాపితంస్నాయువిద్ధం మనుజంవ్యవస్యేత్. ౨౦

తా:—గూనితనము, శరీరావయవములు కృశించుట, పనులుచేయుటయందు శక్తిలేకుండుట, నానావిధములైన బాధలుగలుగుట, వ్రణము చిరకాలమునకు మానుట, అనునివి స్నాయువిద్ధవ్రణమునందు కలుగునని యెఱుంగవలెను.

సన్ధిక్షతలక్షణమ్

దు పగులగొట్టినటుల నొప్పి వాపు జనించుట, చాచుట, ముడుచుట మొదలగుపనులు చేయలేకుండుట అను లక్షణములు కలుగును.

## అమర్మాస్థివిద్ధవ్రణమాహ

మూ. ఘోరారుజో యస్యనిశాదినేషుసర్వాస్వవస్థాసు నచైతిశాన్తిమ్
భిష గ్విపశ్చి ద్విదితార్థసూత్రిస్తమస్థివిద్ధంమనుజంవ్యవస్యేత్. ౨౨

తా:—సర్వకాలసర్వావస్థలయందును క్రూరమైన బాధలుకలిగి శాంతించనియెడల అమర్మాస్థులయందు గాయము కలిగినదని పండితుడగు వైద్యుడు తెలిసికొనవలయును.

## సిరాదిమర్మవిద్ధవ్రణమాహ

మూ. యథాస్వమేతాని విభావయేచ్చ లిఙ్గానిమర్మ స్వభితాడితేషు
పాణ్డుర్వివర్ణస్స్పర్శితంనవేత్తి యోమాంసమర్మణ్యభితాడితశ్చ. ౨౩

తా:—సిరాదులయొక్క మర్మములయందు గాయములు తగిలెనేని పూర్వోక్తభ్రమ ప్రలాపాదిలక్షణములును అమర్మసిరావిద్ధాములకు వేర్వేరుగ చెప్పబడిన లక్షణములునుజనించునని ఎఱుంగవలయును. మఱియు మాంసగతమర్మలయందభిఘాతము కలిగినయెడల పాండువు, వైవర్ణ్యము, స్పర్శజ్ఞానము నశించుట అను లక్షణములు కలుగును.

## వ్రణాయామస్యాసాధ్యత్వమ్

మూ. మర్మాశ్రితంవ్రణంప్రాప్య వాయుర్వ్యస్సర్వదేహగః
వైగెరాయామయేద్దేహం వ్రణాయామన్తు తంత్యజేత్. ౨౪

తా:—సర్వశరీరవ్యాపియగు వాతము మర్మాశ్రిత వ్రణమునంముజేరి ప్రకోపించెనేని శరీరమును సీలుగులొని వంగునటులజేయును. దీనిని వ్రణాయామమని వచించెదరు. దీనిని అసాధ్యమని చికిత్స చేయక విడువవలయును.

## సర్వవ్రణోపద్రవానాహ

మూ. విసర్పః పక్షఘాతశ్చ శిరాస్తమ్భోఽపతానకః
మోహోన్మాదౌ వ్రణరుజోజ్వరతృష్ణాహనుగ్రహః. ౨౫

వ్రణమునందు బాధ, జ్వరము, దప్పి, హనుగ్రహము, దగ్గు, వమనము, అతిసారము, ఎక్కిళ్ళు, శ్వాస, వణకు అనునీపదునారు ఉపద్రవములు వ్రణితులకు కలుగునని వ్రణచికిత్సకులు వచించెదరు.

సద్యోవ్రణచికిత్సా

మూ. బుద్ధ్వాఽఽగన్తువ్రణం వైద్యో ఘృతక్షౌద్రసమన్వితామ్
శీతాం క్రియాం చరేదాశు రక్తపిత్తోష్మనాశినీమ్. ౨౮

తా:—వ్రణచికిత్సకుడు ఆగంతుక వ్రణమును వెంటనే నేయి తేనె వీనితో చేరినట్టియు, శీత వీర్యముగలిగినట్టియు, రక్తము, పిత్తము, ఉష్ణము వీనిని శమింపజేయునట్టియు చికిత్సలను చేయవలయును.

క్రుద్ధే సద్యోవ్రణే చికిత్సా

మూ. క్రుద్ధే సద్యోవ్రణే యుఞ్జ్యా దూర్ధ్వాధశ్చ శోధనమ్
లఙ్ఘనఞ్చ బలం జ్ఞాత్వా భోజనఞ్చ స్రమోక్షణమ్. ౨౯

తా:—సద్యోవ్రణము ప్రకోపించినయెడల వమన విరేచనములను చేయించి రోగి బలవంతుడుగ నుండెనేని లంఘనము అనగా లఘుభోజనమును, వాపుగలిగి యుండెనేని రక్తమోక్షణమును చేయించవలెను.

ఘృష్టవిదలితయోశ్చికిత్సా

మూ. ఘృష్టే విదలితే చైవ సుతరామిష్యతే విధిః
తయోరల్పం స్రవత్యస్రం పాకస్తేనాఽఽశు జాయతే. ౩౦

తా:—ఘృష్టవ్రణమునందును, విచ్ఛిత వ్రణమునందును పైచికిత్సలనే చేయవలయును. ఈ రెండువిధములగు వ్రణములనుండి రక్తము అల్పముగ స్రవించుటచే వ్రణము శీఘ్రముగ పక్వమగును.

ఛిన్నవ్రణాదిషు విధిః

మూ. ఛిన్నే భిన్నే తథా విద్ధే క్షతే చాసృగతిస్రవేత్
రక్తక్షయాత్తత్ర రుజః కరోతి పవనో భృశమ్. ౩౧
స్నేహపానపరీషేక లేపస్వేదోపనాహనమ్
[illegible] మారుతఘ్నౌషధైశ్చ [illegible] తైః. ౩౨

ముగసవిందుటచే వాతము ... 
పానము, పరిషేకము, లేపములు, స్వేదనము, ఉపనాహనము, వాతఘ్నద్రవ్యక్వాథముతోగూడిన, స్నేహవస్తి వీనిని చేయవలయును.

మూ. ఛిన్నే భిన్నే తథావిద్ధే క్షతే సద్యో భిషగ్వరః
పట్టసూత్రేణసంస్వేదం కుర్యా ద్వ్రణవిశారదః
ముహుర్ముహుర్యథాదుఃఖం నప్రాప్నోతి వ్రణీ నరః. ౩౩

అథవాదీప్యలవణపోటల్యా స్వేదయేన్ముహుః
సన్తప్తయా తప్తలోహపాత్ర సంయోగతః క్రమాత్. ౩౪

తా:—ఛిన్న, భిన్న, విద్ధ, క్షతవ్రణములగుంను వ్రణలక్షణములనెఱింగిన వైద్యుడు వెంటనే పట్టసూత్రము (వ్రణబంధనద్రవ్యము) చే రోగికి బాధకలుగకుండునటుల పలుమారు స్వేదనముచేయవలయును. లేక వాము, ఉప్పు ఈరెంటిని ఇనుపబాణలిలో వేయించి గుడ్డతో పొట్లముగట్టి సుఖోష్ణముగ స్వేదనము చేయవలయును.

## రక్తమోక్షణమాహ

మూ. దుష్టంరక్తంస్థితఞ్చాపి శృఙ్గ్యలాబ్వాదిభిర్హరేత్. ౩౫

తా:—రక్తము దుష్టమైనయెడల శృంగము, సొరకాయబుఱ్ఱలు మొదలగువానిచే రక్తమును వెడలించవలెను.

## సశూలక్షతవ్రణచికిత్సా

మూ. సద్యఃక్షతవ్రణంవైద్య స్సశూలం పరిషేచయేత్
యష్టీమధుకమిశ్రేణ నాతిశీతేన సర్పిషా. ౩౬

తా:—క్షతవ్రణముశూలతో కూడియుండెనేని నేతిలో అతిమధురచూర్ణముకలిపి ఉడికించి సుఖోష్ణముగ నానేతితో వ్రణమును తడుపుచుండవలెను.

మూ. కషాయమధురాశ్శీతాః క్రియాస్సర్వాస్తు యోజయేత్
సద్యోవ్రణానాంసప్తాహా త్పశ్చాత్పూర్వోక్తమాచరేత్
చికిత్సితన్తు తత్సర్వం సామాన్యవ్రణనాశనమ్. ౩౭

తా.—కషాయరసము, మధురరసము, శీతవీర్యముగల ద్రవ్యములచే లేపసేకాదులను సద్యోవ్రణములయందు యేడుదినములవరకు చేయుచుండవలయును. ఏడుదినములు ...

మూ. ఆమాశయస్థే రుధిరే వమనం పథ్యముచ్యతే
పక్వాశయస్థే దేయఙ్చ విరేచనమసంశయమ్. ౩౮

తా:—సద్యోవ్రణముచే ఆమాశయము రక్తపూర్ణమై యున్నయెడల వమనకర్మయు, పక్వాశయము సద్యోవ్రణముచే రక్తపూర్ణమై యున్నయెడల విరేచనకర్మయును హితకరముగ నుండును.

వంశత్వగాది క్వాథః

మూ. క్వాథో వంశత్వగేరణ్డ శ్వదంష్ట్రాశ్మభిదా కృతః
హిఙ్గుసైన్ధవసంయుక్తః కోష్ఠస్థం స్రావయేదసృక్. ౩౯

తా:—వెదురుబొంగుపై తోలుడుసాడి, ఆముదపువేళ్ళు, పల్లేరు, కొండపిండివేరు వీనిని సమభాగములుగ గ్రహించి కషాయముకాచి అందు పొంగించిన ఇంగువ సైంధవలవణము వీనినికలిపి త్రాగిన యెడల సద్యోవ్రణముచే కోష్ఠమునందు అధికముగ చేరియుండు రక్తమును బయలువెడలింపజేయును.

యవాదియవాగూః

మూ. యవకోలకులత్థానాం నిస్స్నేహేనరసేనచ
భుఞ్జీతాన్నం యవాగూంవా పిబేత్ సైన్ధవసంయుతామ్. ౪౦

తా:—సద్యోవ్రణమునందు యవలు, రేగుకాయలు, ఉలవలు వీని యూషముతో స్నేహరహితముగా అన్నమును భుజించవలయును. లేక యవలు, గోధుమలు మొదలగువాని యవాగువునందు సైంధవలవణమునుచేర్చి త్రాగవలయును.

గౌరాద్యంఘృతమ్

మూ. గౌరాహరిద్రామఞ్జిష్ఠా మాంసీమధుకమేవచ
ప్రపౌణ్డరీకం హ్రీబేరం నతంముస్తఞ్చచన్దనమ్, ౪౧
జాతీనిమ్బపటోలఞ్చ కరఞ్జం కటురోహిణీ
మధూచ్ఛిష్టం మధూకఞ్చ మహామేదాతథైవచ. ౪౨

నాడీవ్రణశ్చవిషమో నాశయత్య సంశయః. ౪౪

తా:—తెల్లావాలు, పసుపు, మంజిష్ఠ, జటామాంసి, అతిమధురము, మెట్టతామరదుంప, కురువేరు, గ్రంథితగరము, తుంగగడ్డలు, చందనము, జాజియాకులు, వేపాకు, చేదుపొట్ల, కానుగాకు, కటుకరోహిణి, మైనము, ఇప్పపూలు, మహామేద వీనిని సమభాగములుగ గ్రహించి చేసిన కల్కము నాలుగుపలములు, ఆవునెయ్యి పదునారుపలములు, పంచవల్కల కషాయము అరువదినాలుగుపలములు ఇటుల వీనినన్నింటినొకటిగ చేర్చి ఘృతపక్వముగ గాచి వ్రణములయందుపయోగించినయెడల సమస్త వ్రణములను శోధనము చేయును. మఱియు నాగంతుకవ్రణములు, సహజవ్రణములు, చిరకాలమునుండి బాధించుచున్న వ్రణములు, విషమములగు నాడీవ్రణములు వీనిని నిస్సంశయముగ పోగొట్టును. దీనిని గౌరాదిఘృతమందురు.

## తిక్తాదిఘృతమ్

మూ. తిక్తా సిక్థా నిశాయష్టీ నక్తాహ్వాఫలపల్లవైః
పటోలమాలతీనిమ్బపత్రై ర్వర్ణ్యం శృతం ఘృతమ్. ౪౫

తా:—కటుకరోహిణి, మైనము, పసుపు, అతిమధురము, కానుగగింజలు, కానుగ ఇగుళ్ళు, చేదుపొట్లాకులు, జాజియాకులు, వేపాకు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు ఆవునెయ్యి, నేతికి నాలుగింతలు జలము వీనిని చేర్చి ఘృతపక్వముగ కాచి లేపము చేసిన యెడల వ్రణములవలన గలిగిన మచ్చలు నశించి శరీరమునకు సమానమైనవర్ణము కలుగును.

## జాత్యాదితైలమ్

మూ. జాతీనిమ్బపటోలానాం నక్తమాలస్యపల్లవాః
సిక్థకం మధుకం కుష్ఠం ద్వే నిశే కటురోహిణీ. ౪౬
మఞ్జిష్ఠా పద్మకం లోధ్ర మభయానీలముత్పలమ్
తుత్థకం సారిబా బీజం నక్తమాలస్యచ క్షిపేత్. ౪౭
ఏతానిసమభాగాని పిష్ట్వాతైలం విపాచయేత్
విషవ్రణసముత్పత్తౌ స్ఫోటేషుచ సకచ్ఛుషు. ౪౮
కణ్డూవిసర్పరోగేషు కీటదష్టేషుసర్వథా
సద్యశ్శస్త్రప్రహారేషు దగ్ధవిద్ధక్షతేషుచ. ౪౯
నఖదన క్షతేదేహే

తా:—జాజి, వస, [illegible], కానుగ [illegible], మైనము, అతిమధురము, చెంగల్వకోష్టు, పసుపు, మ్రానిపసుపు, కటుకరోహిణి, మంజిష్ఠ, పద్మకాష్ఠము, లొద్దుగపట్ట, కరకవలుపు, నల్లకలువ, మైలతుత్థము, సుగంధిపాల, కానుగగింజలు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తైలమును, తైలమునకు నాలుగింతలు జలమును చేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి వ్రణములయందుపయోగించినయెడల విషవ్రణములు, దురదతోగూడినబొబ్బలు, దురద, విసర్పము, పురుగుకాటువలనగలిగిన వ్రణములు, శస్త్రాదులవలనగలిగిన సద్యోవ్రణములు, దగ్ధవ్రణములు, విద్ధవ్రణములు, గాయములు, నఖదంతక్షతములు ఇవి నశించును. మఱియు నీతైలము వ్రణమునందలి దుర్మాంసములను వెలిపరచుటయందును. శోధనరోపణములను చేయుటయందును హితమైనది

## విపరీతమల్లతైలమ్ (చక్రదత్తాత్)

శ్రీ రామచంద్ర గ్రంథాలయము,
పోడూరు.
(Via) పెంకొల్లు. ప. గోదావరి జిల్లా.

మూ- సిన్దూరకుష్ఠ విషహిఙ్గు రసోనచిత్ర
బాణాఙ్ఘ్రిలాఙ్గలిక కల్కవిపక్వతైలమ్
ప్రసాదమణ్డనయుతశ్చ సతుత్థఫేనః
క్లిన్నవ్రణప్రశమనే విపరీతమల్లః, ౫౦

ఖఙ్గాభిఘాతగురుగణ్డ మహోపదంశ
నాడీవ్రణవ్రణవిచర్చిక కుష్ఠపామాః
ఏతాన్నిహన్తి విపరీతకమల్లనామ
తైలం యథేష్టశయనాసనభోజనస్య. ౫౧

తా:—గంగసిందూరము, చెంగల్వకోష్టు, నాభి, ఇంగువ, తెల్లగడ్డలలోనిపాయలు, చిత్రమూలము, తెల్లవెంపలివేరు, నాగేటిపణతగడ్డ, తాళకము, మైలతుత్థము, సముద్రపునురుగు, వీనిని సమభాగములుగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తైలమును తైలమునకునాలుగింతలు జలమునుచేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి ఉపయోగించినయెడల క్లిన్న (ఎప్పుడును నీరుగారుచుండు) వ్రణములు నశించును. మఱియు నీవిపరీతమల్లతైలము కత్తిగాటు, గండమాలలు, ఉపదంశవ్రణములు. నాడీవ్రణము, సాధారణవ్రణములు, విచర్చికా, కుష్ఠవ్రణములు, పామా వీనినికూడ నశింపజేయును. ఈ తైలమునుపయోగించునపుడు రోగులు యథేష్టాహారవిహారులుగనుండవచ్చును. అనగా వ్రణితోపాస్రనీయమునందు చెప్పబడిన పథ్యముల నాచరింపనవసరములేదని భావము.

## దూర్వాదితైలమ్

మ్రానిపసుపు పైవలుపును గాని కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు తైలమును, తైలమునకు నాలుగింతల జలమును చేర్చి గాని కాచబడిన తైలమును వ్రణములయందుపయోగించినయెడల వ్రణములు మానిపోవును.

## సప్తవింశతికోగుగ్గులుః

మూ. త్రికటుత్రిఫలాముస్తా విడఙ్గామృతచిత్రకమ్
పటోలంపిప్పలీమూలం హపుషాసురదారుచ. ౫౪

తుమ్బురుఃపుష్కరంచవ్యం విశాలారజనీద్వయమ్
బిడం సౌవర్చలం క్షారం సైన్ధవం గజపిప్పలీ- ౫౫

యావన్త్యేతాని సర్వాణి తావద్ద్విగుణగుగ్గులుః
కోలప్రమాణాంవటికాం భక్షయేన్మధునాసహ- ౫౬

కాసం శ్వాసం తథా శోథ మర్శాంసిచ భగన్దరమ్
హృచ్ఛూలం పార్శ్వశూలఞ్చ కుక్షివస్తిగుదేరుజమ్. ౫౭

అశ్మరీంమూత్రకృచ్ఛ్రఞ్చ అన్త్రవృద్ధిం తథాకృమీన్
ఆనాహఞ్చ తథోన్మాదం కుష్ఠాన్యప్యుదరాణిచ
నాడీదుష్టవ్రణాన్సర్వా న్ప్రమేహాన్ శ్లీపదంతథా. ౫౮

చిరజ్వరోపసృష్టానాం క్షతోపహతచేతసామ్
సప్తవింశతికోనామ గుగ్గులుర్హితకారకః
ధన్వన్తరికృతో హ్యేష సర్వరోగనిషూదనః ౫౯

తా:—త్రికటుకములు, త్రిఫలములు, తుంగగడ్డలు, వాయువిడంగములు, తిప్పతీగె, చిత్రమూలము, చేదుపొట్ల, మోషి, బోడతరము, దేవదారు, తుంబురులు, పుష్కరమూలము, చవ్యము, వెట్టిపుచ్చవేరు, పసుపు, మ్రానిపసుపు, బిడాలవణము, సౌవర్చలవణము, యవక్షారము, సైంధవలవణము, గజపిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు రెండింతలు శుద్ధిచేసిన గుగ్గులును చేర్చి మర్దించి అర్ధకర్షప్రమాణము వటికలను చేసి తేనెతో సేవించినయెడల కాస, శ్వాస, శోఫ, అర్శస్సు భగందరము, హృచ్ఛూల, పార్శ్వశూల, కుక్షి, వస్తి, గుదము, వీనియందలిశూల, అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, అంత్రవృద్ధి, క్రిమిరోగము, ఆనాహము, ఉన్మాదము, కుష్ఠములు, ఉదరవ్యాధులు, నాడీవ్రణములు, దుష్టవ్రణములు, ప్రమేహములు, శ్లీపదము ఇవి నశించును. ధన్వంతరిచే ననుగ్రహింపబడిన ఈసప్తవింశతిక గుగ్గులు పురాణజ్వరితులకును, క్షతముచే నున్మత్తులైనరోగులకును మిక్కిలి హితకారిగను, అనుపాన విశేషములచే నొసంగినయెడల సమస్తవ్యాధులను పోగొట్టునదిగను నుండును.

మూ. తత్ర స్నిగ్ధం రూక్షం వాఽఽశ్రిత్య ద్రవ్యమగ్ని ర్దహతి అగ్నిసన్తప్తో హి
స్నేహ స్సూక్ష్మమార్గానుసారిత్వా త్త్వగాదీననుప్రవిశ్యాఽఽశు దహతి,
తస్మా త్స్నేహదగ్ధేఽధికా రుజో భవన్తి, తత్ర ప్లుష్టం దుర్దగ్ధం సమ్యగ్దగ్ధ
మతిదగ్ధమితి చతుర్విధం భవత్యగ్నిదగ్ధం, తత్ర వివర్ణమాత్రం ప్లుష్యతే
తత్ప్లుష్టం యత్రోత్తిష్ఠన్తి స్ఫోటాస్తీవ్రదాహవేదనాః శ్చిరాచ్చోపశా
మ్యన్తి తద్దుర్దగ్ధం, సమ్యగ్దగ్ధమనవగాఢం తాలఫలవర్ణం సుస్థితం పూర్వ
లక్షణయుక్తఞ్చ, అతిదగ్ధన్తు త్వఙ్మాంసావలమ్బనగాత్రవిశ్లేషణం శిరా
స్నాయుసన్ధ్యస్థివ్యాపాదన మతిమాత్రవేదనాజ్వరదాహపిపాసామూర్ఛా
శ్వాసోపద్రవా భవన్తి ఇతి ప్లుష్టాదిభేదేనాగ్నిదగ్ధశ్చతుర్విధో వ్రణో భవతి.

తా:—అగ్ని రూక్షపదార్థమును గాని, స్నేహపదార్థమును గాని ఆశ్రయించి యుండి శరీరమును కాల్చుచున్నది. అందు స్నేహపదార్థము నాశ్రయించి యుండు అగ్ని అనగా అగ్నిసంతప్తములైన తైల ఘృతాదులు సూక్ష్మమార్గములను ప్రవేశించు స్వభావము కలవియగుటవలన స్పృశించినవెంటనే త్వగాదు లను దహించుచున్నవి కాబట్టి స్నేహదగ్ధవ్రణములయందు విశేషముగ బాధగలుగుచున్నది. ప్లుష్టము, దుర్దగ్ధము, సమ్యగ్దగ్ధము, అతిదగ్ధము అని అగ్నిదగ్ధవ్రణములు నాలుగువిధములుగ నుండును. చర్మమునకు వివర్ణము కలుగునటుల కాలినవ్రణమునకు ప్లుష్టవ్రణమని యు; కాలినచోట తీవ్రమైనమంట, నొప్పి కోయూడిన బొబ్బలులేచి చాలకాలమునకు మానునట్టి వ్రణము దుర్దగ్ధవ్రణమని యు; లోతుగ కాలక తాటిపండువర్ణమువంటి వర్ణముగలిగి యుండెనేని సమ్యగ్దగ్ధవ్రణమని యు; కాలినచోట చర్మము మాంసము వ్రేలాడుచుండుట, సిరలు, స్నాయువులు, సంధులు, ఎముకలు ఇవి నశించుట, అధికముగ నొప్పి, జ్వరము, తాపము, దప్పి, మూర్ఛ, శ్వాస అను నీయుపద్రవములు జనించుట అను నీలక్షణములుగలది అతిదగ్ధవ్రణమనియు నెరుంగునది.

## అగ్నిదగ్ధవ్రణచికిత్సా

మూ. ప్లుష్టస్యాగ్నిప్రతపనం కార్యముష్ణం తథౌషధమ్
శీతాముష్ణాఞ్చదుర్దగ్ధే క్రియాంకుర్యా త్తతఃపునః
ఘృతాలేపనసేకాంస్తు శీతానేవాస్య కారయేత్. ౧

తా:—ప్లుష్టవ్రణమునందు నిప్పుసెగను కాచుట ఉష్ణవీర్యములగు ఔషధములచే లేపముచేయుట అను ఉపచారములను చేయవలయును. దుర్దగ్ధవ్రణమునందు మొదట శీతలోపచారములను చేసి పిమ్మట

యినుకను బూజుగదూదితో జేర్చి మెత్తగనూరి లేపముజేసినను అగ్నిదగ్ధవ్రణములు నశించును.

దగ్ధయవాదిలేపః

మూ. దగ్ధయవభస్మచూర్ణం తిలతైలాక్తం ప్రలేపనాదచిరాత్
హరతిశిఖిదాహదగ్ధం భూయోభ్యఙ్గాద్వ్రణశ్చాపి. ౭

తా:—యవలనుమాడ్చి చూర్ణించి నువ్వులనూనెతో కలిపి పలుమారు లేపముచేయుచుండిన యెడల అగ్నిదగ్ధవ్రణములు, ఇతరవ్రణములు మానును.

మధూచ్ఛిష్టాద్యంతైలమ్

మూ. మధూచ్ఛిష్టం సమధుకం లోధ్రం సర్జరసం తథా
మూర్వా చన్దనమఞ్జిష్ఠాః పిష్ట్వా సర్పిర్విపాచయేత్
సర్వేషామపి దగ్ధానాం వ్రణరోపణముత్తమమ్. ౮

తా:—మైనము, అతిమధురము లొద్దుగపట్ట, తెల్లగుగ్గిలము, చాగవేరు, చందనము, మంజిష్ఠ వీనిచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతమును లేపముచేసినయెడల అగ్నిదగ్ధ వ్రణములన్నియు మానును. ఈ యోగమునందు జెప్పబడిన ద్రవ్యములలో మైనము తెల్లగుగ్గిలము వీనినిమాత్రము పిండతైలమునందువలె ఘృతమును వడబోయునపుడు చేర్చుకొనవలయును.

పటోలీతైలమ్

మూ. సిద్ధంకషాయకల్కాభ్యాం పటోల్యాః కటుతైలకమ్
దగ్ధవ్రణరుజాస్రావ దాహవిస్ఫోటనాశనమ్. ౯

తా:—చేదుపొట్లకల్కము ఒకభాగము, ఆవనూనె నాలుగుభాగములు, చేదుపొట్లకషాయము పదునారుభాగములు గ్రహించి వీనినన్నిటినొకటిగచేర్చి తైలపక్వముగకాచి లేపముచేసినయెడల నొప్పి, స్రావము, తాపము, బొబ్బలు వీనితోకూడిన అగ్నిదగ్ధవ్రణములు నశించును.

చన్దనాద్యంతైలమ్

అగ్నిదగ్ధవ్రణే శ్రేష్ఠం తత్క్షణాద్రోపణంపరమ్. ౧౧

తా:—చందనము, మణ్జిష్ఠ, మంజిష్ఠ, అతిమధురము, మెట్టతామరదుంప, గరిక, పీత చందనము, ధాతకీపుష్పము వీనికల్కము ఒకభాగము, తిలతైలము నాలుగుభాగములు, తైలమునకు నాలుగింతలు ఆవుపాలు వీనినన్నిటి నొకటిగ చేర్చి తైలపక్వముగ కాచి లేపము చేసినయెడల అగ్నిదగ్ధ వ్రణములు నశించును.

## లాజ్గలీఘృతమ్.

మూ. ఉభేహరిద్రే మఞ్జిష్ఠా మధుకం లోధ్ర కట్ఫలమ్
కమ్పిల్లక ముభేమేదే లాజ్గలీమూలమేవచ. ౧౨
పిప్పలీత్రిఫలాచైవ నిమ్బపత్రఞ్చ కార్షికమ్
కపిలాయాఘృతంప్రస్థం పచే త్తద్ద్విగుణం పయః ౧౩
పలద్వయఞ్చసిక్థస్య సిద్ధేఘృతేచ దాపయేత్
లాజ్గలీకం ఘృతంనామ వ్రణానాంరోపణంపరమ్ ౧౪
అగ్నిదగ్ధే విసర్పేచ కీటలూతావ్రణేషుచ
చిరోత్థేషుచదుష్టేషు నాడీమర్మాశ్రితేషుచ ౧౫

తా:—పసుపు, మానిపసుపు, మంజిష్ఠ, అతిమధురము, లొద్దుగపట్ట, కాయఫలము, కంపిల్లకము మేదా, మహామేదా, నాగేటిపణతగడ్డ, పిప్పళ్ళు, త్రిఫలములు, వేపాకుఇవి ప్రత్యేక మొక్కొకకర్షము, కపిలవర్ణముగల ఆవుయొక్క నెయ్యి ఒకప్రస్థము, ఆవుపాలు రెండుప్రస్థములు, వీనినన్నిటినొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి ఒకపాత్రమునందు రెండుపలముల తేనెమైనము చిన్నముక్కలుగజేసివైచి దానిపై గుడ్డనుకట్టి అందు పైఘృతమునువడియబోసి మైనమును బాగుగకలియునట్లుచేసి గ్రహించవలయును. దీనిని అగ్నిదగ్ధవ్రణము, విసర్పము, కీటదష్టవ్రణములు, లూతవ్రణములు, చిరకాలానుబంధముల వ్రణములు నాడి మర్మలు వీనినాశ్రయించియుండు దుష్టవ్రణములు వీనిపై లేపముచేసినయెడల వెంటనే నశించును. దీనిని లాంగలీ ఘృతమనియెదరు. వ్రణములను రోపణముచేయు (మాన్పు)టయందియ్యది శ్రేష్ఠమైనది.

## ధాతక్యాదిలేపః

మూ. అగ్నిదగ్ధవ్రణే దేయం ధాతకీచూర్ణ ముత్తమమ్
అతసీతైలసమ్మిశ్రం వహ్నిదగ్ధవ్రణాపహమ్ ౧౬

## త్రిఫలాదిలేపః

మూ. అస్తర్ధూమవిదగ్ధం త్రిఫలాచూర్ణవిమిశ్రితం తైలైః
ఝామైర్మ్రక్షితమయ త్యగ్నిర్ర్వణమాశులేపేన. ౧౭

తా:—త్రిఫలాచూర్ణమును అంతర్దగ్ధభస్మమును చేసి కార్పాసతైలము (పత్తివిత్తనములచమురు) తోకలిపిలేపము చేసినయెడల వెంటనే అగ్నిదగ్ధవ్రణములు మానును.

## అన్యేలేపాః

మూ: పిత్తవిద్రధివీసర్పశమనం లేపనాదికమ్
అగ్నిదగ్ధవ్రణేసమ్య క్ప్రయుఞ్జీత విచక్షణః. ౧౮

తా:—సమర్థుడగువైద్యుడు అగ్నిదగ్ధవ్రణములయందు పిత్తవిద్రధి విసర్పము వీనియందుప యోగించులేపములనుకూడ ప్రయోగించవలయును.

## సుధాలేపః

మూ. సుధాపురాతనీ దధ్నోవారిణా పరిపేషితా
లేపనంతైలదగ్ధస్య విస్ఫోటవ్యాధినాశనమ్. ౧౯

తా:—తైలదగ్ధవ్రణములయందుజనించు బొబ్బలను పాతసున్నమును పెరుగు తేటతోనూరి లేపము చేసినయెడల వెంటనే నశించును.

## అక్షిదగ్ధేయోగః

మూ. అక్షిన్దగ్ధేషుచకర్తవ్య మిదమాశ్చోతనంహితమ్
శేలుత్వక్త్రిఫలావార్వీ క్వాథో రోచనయా యుతః
స్నుహ్యర్కక్షీరసిక్తే౽క్ష్ణి గవ్యంసర్పిర్నిషేచయేత్. ౨౦

తా:—నేత్రములందు అగ్నిదగ్ధవ్రణము జనించినపుడు ఇరికిచెట్టుపట్ట; త్రిఫలములు, మానిపసుపు వీనికషాయమునందు గోరోచనముకలిపి ఆశ్చ్యోతనము చేయవలయును. నేత్రములందుజెముడు

మూ. భగ్నంసమాసాద్ద్వివిధం హుతాశ! కాణ్డేచ సన్ధౌచహితత్రసన్ధౌ
ఉత్పిష్టవిశ్లిష్ట వివర్తితఞ్చతిర్యక్ప్రతిక్షిప్త మధశ్చషోఢా. ౧

తా:—ఓయగ్నివేశా! యెముకలయందును కీళ్ళయందును సంభవించుటంజేసి భగ్నము (విరుగుట) రెండువిధములుగ నుండును. అందు సన్ధిభగ్నము ఉత్పిష్ట (నలుగుట) మనియు, విశ్లిష్ట (తొలగుట) మనియు, వివర్తిత (క్రిందుమీదగుట) మనియు, తిర్యగ్గత (ఎముక అడ్డముగ తిరుగుట) మనియు, ప్రతిక్షిప్త (కీళ్ళ ఎముకలలో నొకటి పైకిపోవుట) మనియు, అధోగత (ఎముక క్రిందికి జారుట) మనియు నారువిధములుగ నుండును.

## సన్ధిభగ్నస్యసామాన్యంలిఙ్గమ్

మూ. ప్రసారణాకుఞ్చన వర్తనోగ్రా రుక్స్పర్శనిద్వేషణ మేతదుక్తమ్
సామాన్యత స్సన్ధిగతస్యలిఙ్గమ్.................... ౨

తా:—సంధిభగ్నమునందు అవయవములను చాచినను, ముడిచినను, కదలించుచుండినను తీవ్రమైన బాధకలుగుట, చేతితో తాకినయెడల నోర్వజాలకుండుట అను లక్షణములు సామాన్యముగ నుండును.

## ఉత్పిష్టవిశ్లిష్టలక్షణమాహ

మూ. ...............ఉత్పిష్టసన్ధే శ్శ్వయథుస్సమన్తాత్
విశేషతో రాత్రిభవారుజశ్చ విశ్లిష్టజే తౌచ రుజాచనిత్యమ్. ౩

తా:—ఉత్పిష్టమను సంధిభగ్నమునందు అంతటను వాపు, రాత్రులయందు బాధలధికమగుట అను లక్షణములు కలుగును. విశ్లిష్టమను సంధిభగ్నమునందు వాపు, రాత్రియు పగలును యెడతెగని బాధ కలిగియుండుట అను లక్షణములు కలుగును.

## వివర్తితాదిలక్షణమ్.

మూ. వివర్తితే పార్శ్వరుజశ్చతీవ్రా స్తిర్యగ్గతే తీవ్రరుజోభవన్తి
క్షిప్తేఽతిశూలం విషమత్వమస్థ్నోః క్షిప్తేత్వధోరుగ్విఘటశ్చసన్ధేః ౪

తా:—వివర్తనమను సంధిభగ్నమునందు కీళ్ళకు రెండు పక్కలయందును తీవ్రమైన నొప్పికలి

జనించును. అధఃక్షిప్త (అధోగత) మను సంధిభగ్నమునందు ఎముక క్రిందికిజారుటచే తీవ్రమైనబాధగలిగి కీళ్ళు ఒకదానితోనొకటి కలియకుండును.

కాణ్డభగ్న ప్రణమాహ.

మూ. కాణ్డేత్వతః కర్కటకాశ్వకర్ణ విచూర్ణితం పిచ్చితమస్థిఛల్లికా
కాణ్డేషుభగ్నం హ్యతిపాతితఞ్చ మజ్జాగతఞ్చ స్ఫుటితేచవక్రమ్
ఛిన్నంద్విధా ద్వాదశధాచ కాణ్డే. ౫

తా:—కర్కటమనియు, అశ్వకర్ణమనియు, విచూర్ణితమనియు, పిచ్చితమనియు, అస్థిఛల్లికమనియు, కాండభగ్నముఅనియు, అతిపాతితమనియు, మజ్జాగతమనియు, స్ఫుటితమనియు, వక్రమనియు, రెండువిధములగు ఛిన్నములనియు కాండభగ్నము పండ్రెండువిధములు.

కాణ్డభగ్న సామాన్యలక్షణమ్.

మూ. ప్రసారితా శోథరుజాతివృద్ధి స్సమ్పీడ్యమానే భవతీహశబ్దః
స్పర్శాసహస్స్పన్దన తోదశూలా స్సర్వాస్వవస్థాసు నశర్మలాభో
భగ్నస్యకాణ్డేఖలు చిహ్నమేతత్. ౬

తా:—అవయవములు సడలుట, వాపు, బాధ ఇవి వృద్ధినొందుట, చేతితో ఒత్తినపుడుశబ్దము కలుగుట, తాకినయెడల నోర్వజాలకుండుట, ఎముకలు కదలుచుండుట, పోటు, శూల, సర్వావస్థలయందును సుఖములేకుండుట ఈ లక్షణములన్నియు కాండభగ్నమునందు సామాన్యముగ కలుగుచుండును.

మూ. భగ్నస్తుకాణ్డే బహుధాప్రయాతి సమానతో నామభిరేవతుల్యమ్. ౭

తా:—కాండభగ్నము నానావిధములుగ కలుగుచుండును. పైనచెప్పబడిన కర్కటకాది నామములనుబట్టి యే లక్షణముల తెలుసుంగవలయును. కర్కటకాది కాండభగ్నలక్షణములు సుశ్రుతము నందీ క్రిందివిధముగ వివరింపబడియున్నవి

'విశేషతస్తు సమ్మూఢముభయతోఽస్థిమధ్యభగ్నంగ్రన్థి రివోన్నతం కర్కటకమ్। అశ్వకర్ణవ దుద్గతమశ్వకర్ణకమ్। చూర్ణితమస్థి తత్తు శబ్దస్పర్శాభ్యాంబోద్ధవ్యమ్। పిచ్చితం పృథుతాంగత మనల్పశోథమ్। పార్శ్వ ద్వయోరస్థిహీనోద్గత మస్థిచ్ఛల్లితమ్।

మివాధ్మాతం విపులం విస్ఫుటీకృతం స్ఫుటితమితి।

ఎముకమధ్యమునవిరిగి భగ్నమునకు ఊర్ధ్వాధోభాగములందుండు యెముక కార్యానర్హమై విరిగినచోట గ్రంథివలెనున్నతముగనుండునది కర్కటభగ్నమనియు, యెముకవిరిగి గుఱ్ఱపుచెవివలెనున్నతముగనుండునది అశ్వకర్ణమనియు; ఎముకవలిగి చేతితోతాకినయెడల ఎముకపొడియైనటుల గరగరమనిధ్వని గలిగియుండినయెడల విచూర్ణితమనియు; ఎముకకు అభిఘాతముకలుగుటచే వెడల్పుగనై అధికముగ వాపు కలిగినయెడల పిచ్చితమనియు; ఎముకవిరిగి మధ్యభాగమున పల్లముగనుండి ఇరుప్రక్కల కొంచెము ఉన్నతముగనుండునది అస్థిఛల్లికయనియు; ఎముకవిరిగినపుడు విశేషముగ కదలించుటచే ఎముకపైకిపొడుచుకొనివచ్చి అచ్చోటపల్లమేర్పడినయెడల కాండభగ్నమనియు, ఎముకలోనొకభాగమువిరిగి ఎముకలోనుండు మజ్జలోప్రవేశించి మజ్జను అడ్డగించునది మజ్జానుగతంబనియు, ఎముకసంపూర్ణముగ విరిగినయెడల అతిపాతితమనియు, ఎముకవిరుగక వంగిపోయినయెడల వక్రమనియు, ఒకప్రక్కన ఎముకవిరిగి ఒకప్రక్కన విరుగకుండునది ఛిన్నమనియు, ఎముకపలుతెరగుల చీలి వేదనకలిగినయెడల పాటితమనియు; ఎముక విశాలముగ పగిలి అంతటను సన్నని ముండ్లతోనిండినటుల బాధకలిగి వాపుజనించినయెడల స్ఫుటితమనియు నెరుంగవలయును ”

ఈ గ్రంథకర్త పాటితమును భగ్నము ఛిన్నభేదముగనే జెప్పెను:

భగ్నవ్రణస్యకష్టసాధ్యత్వమ్.

మూ. అల్పాశినో౽నాత్మవతో జన్తోర్వాతాత్మకస్యచ
ఉపద్రవైర్వాజుష్టస్య భగ్నంకృచ్ఛ్రేణసిధ్యతి. ౮

తా:—అల్పమైనఆహారమును భుజించువానికిని, ఇంద్రియ నిగ్రహములేనివానికిని, వాతప్రకృతిగలవానికిని జనించినదియు ఉపద్రవములతోకూడినదియునగు భగ్నము కృఛ్రసాధ్యముగ నుండును.

భగ్నవ్రణస్యాసాధ్యత్వమాహ.

మూ. భిన్నంకపాలంకట్యాన్తు సన్ధిముక్తం తథాచ్యుతమ్
జఘనంప్రతిపిష్టన్తు వర్జయేచ్చవిచక్షణః ౯
అసంశ్లిష్టం కపాలఞ్చ లలాటే చూర్ణితఞ్చయత్
భగ్నంస్తనాన్తరే శఙ్ఖే పృష్ఠే మూర్ధ్నిచ వర్జయేత్ ౧౦

తా:—కపాలాస్థులు భిన్నములైనను, కటిస్థలమునందలి యెముకలు భిన్నములైనను కీలులొలగినను యెముకవిరిగిజారినను, జఘనమునందలి యెముకలుపొడియైనను, కపాలాస్థులు నొకదానితోనొకటి కలియక తునియలైనను, లలాటాస్థిచూర్ణమైనను, స్తనముల మధ్యప్రదేశమునందుండు యెముకలు కణతలయందుండుయెముకలు వెన్నుయెముకలు శిరస్సునందుండు యెముకలు ఇవి విరిగినను అసాధ్యముగనుక చికిత్సచేయక విడువవలయును. కపాలాస్థులు అనగా “జానునితంబాంస గండతాలుశంఖవంక్షణ శిరస్సు

అస్థివిశేషభగ్నవిశేషమాహ.

మూ. తరుణాస్థీనినామ్యన్తే భిద్యన్తేనలకానితు
కపాలానివిభిద్యన్తే స్ఫుటన్తిరుచకానిచ. ౧౨

తా:—తరుణాస్థులు వంగును. నలకాస్థులు పగులును. కపాలాస్థులు తుత్తునియలగును రుచకాస్థులు చిట్లును. "ముక్కు, చెవి, మెడ, నేత్రములు, శ్వాసనాడి వీనియందుండునవి తరుణాస్థులు, శాఖలు మొదలగువానియందుండి లోపలరంధ్రముగలవి నలకాస్థులు, దంతములు రుచకాస్థులు అని యెఱుంగవలయును."

భగ్నచికిత్సా

మూ. భగ్నాన్యుపాచరేద్ధీమా న్సేకలేపనబన్ధనైః
శీతలైరేవ వివిధైః ప్రయోగైశ్చ సమీరితైః. ౧౩

తా:—బుద్ధిమంతుడగు వైద్యుడు భగ్నవ్రణమునందు మొదట సేకము (భగ్నసంధానకర ద్రవ్యకషాయాదులచే తడుపుట), పట్టువేయుట, కట్టుకట్టుట, వివిధములగు శీతలోపచారములను చేయుట అను వీనిచే నుపచరించవలయును.

మూ. తత్రాతిశిథిలేబన్ధే సన్ధిస్థైర్యం నజాయతే
గాఢేనాపిత్వగాదీనాం శోఫోరుక్పాకఏవచ
తస్మాత్సాధారణంబన్ధం భగ్నే శంసన్తితద్విదః. ౧౪

తా:—భగ్నవ్రణమునందు కట్టును శిథిలము (వదులు)గ కట్టినయెడల స్థిరముగ నతుకకొనజాలదు. మిక్కిలి గట్టిగకట్టినయెడల చర్మము మొదలగువానియందు వాపు, నొప్పి, పుండు ఈలక్షణములు కలుగును. కాబట్టి బంధము (బేండేజి) అతి శిథిలముగను అతి కఠినముగను గాక సాధారణముగ నుండునటుల కట్టవలయును.

మూ. ఆదౌభగ్నంవిదిత్వాతు సేచయేచ్ఛీతలామ్బునా
పఙ్కేనాఽఽలేపనంకుర్యా ద్బన్ధనఞ్చకుశాన్వితమ్. ౧౫

తా:—భగ్నవ్రణముకలిగినదని తెలిసినవెంటనే శీతోదకముచే ఆప్రదేశమును తడిపి మెత్తని బురదను పట్టువేచి, మోదుగ, అత్తి, రావి, ఇప్ప, మద్ది, వెదురు, సర్జ, మఱ్ఱి వీనిలో నేనిపట్టనైనను పైన వైచి కట్టుకట్టవలయును.

మూ. అవనామితమున్నామ్యే దున్నతఞ్చావపీడయేత్
క్షిప్తంద్విధాఽపిచస్థానే సంస్థాప్యవిధిహూచరేత్. ౧౬

తా:—వంగిన యెముకను పైకియెత్తి చక్కగజేసియు, పైకివచ్చిన యెముకను క్రిందికివంచి

శతధౌతఘృతోన్మిశ్రిం శాలిపిష్టఞ్చలేపనమ్- ౧౭

తా:—మంజిష్ఠ, అతిమధురము వీనిని అమ్లద్రవము చేనూరి గాని బియ్యపుపిండిని శతధౌత ఘృతమునందు కలిపిగాని పట్టువేయవలయును-

మూ- న్యగ్రోధాదికషాయన్తు శీతలంపరిషేచనే
పఞ్చమూలీవిపక్వన్తు క్షీరందద్యాత్సవేదనే- ౧౮

తా.—కాగి చల్లారినన్యగ్రోధాదిగణద్రవ్య కషాయముచే భగ్నప్రిణమును తడుపుచుండవలయును- లఘుపంచమూలములను చేర్చి కాచబడిన పాలను ఆహారముగ నొసంగవలయును-

శృగాలవిన్నామూలయోగః

మూ- మూలంశృగాలవిన్నాయాః పీత్వామాంసరసేనతు
చూర్ణీకృత్యతుసప్తాహా దస్థిభగ్నమపోహతి- ౧౯

తా:—నక్కతోకపొన్న వేరుచూర్ణమును మాంసరసానుపానముతో యేడుదినములు సేవించిన యెడల విరిగిన యెముకలు అతుకకొనును-

ఆభాదియోగః

మూ. ఆభాచూర్ణంమధుయుత మస్థిభగ్నేత్ర్యహంపిబేత్
పీత్వాచాస్థిభవేత్సమ్య గ్వజ్రిసారనిభందృఢమ్. ౨౦

తా:—తుమ్మపట్టచూర్ణమును తేనెతోకలపి మూడుదినములు సేవించినయెడల విరిగిన యెముకలు అతుకకొని వజ్రమువలె దృఢమైనవగును-

గృష్టిక్షీరయోగః

మూ. గృష్టిక్షీరంససర్పిష్కం మధురౌషధసాధితమ్
శీతలంలాక్షయాయుక్తం ప్రాతర్భగ్నేపిబేన్నరః ౨౧

మూ:—తొలియీత ఆవుపాలయందు మధురద్రవ్యము (కాకోల్యాదు)లను చేర్చి క్షీరపాకవిధి

మూ. సఘృతశ్చాస్థిసన్ధానం లాక్షాగోధూమమర్జునమ్
సన్ధిముక్తేఽస్థిభగ్నేచ పిబేత్క్షీరేణమానవః. ౧౨

తా:—లక్క, గోధుమలు, మద్దిపట్ట వీని చూర్ణమును నేతితోకలిపి క్షీరానుపానముతో సేవించినయెడల విరిగినయెముకలును జారినసంధులును కట్టుకొనును.

రసోనాదికల్కః భిన్నభిన్నేషు

మూ. రసోనమధులాక్షాజ్య సితాకల్కంసుమిశ్రితమ్
ఛిన్నభిన్నచ్యుతాస్థీనాం సన్ధానమచిరాద్భవేత్. ౧౩

తా:—తెల్లగడ్డలు, తేనె, లక్క, నెయ్యి, చక్కెర వీనిని కల్కముగచేసి సేవించినయెడల ఛిన్నవ్రణము, భిన్నవ్రణము ఇవిమానును- జారినవిరిగిన యెముకలు వెంటనే అతుకుకొనును.

లాక్షాగుగ్గులుః

మూ. లాక్షాస్థిసంహృత్కకుభాశ్వగన్ధా శ్చూర్ణీకృతానాగబలాపురశ్చ
సమ్భగ్నముక్తాస్థిరుజంనిహన్యా దఙ్గానికుర్యాత్కులిశోపమాని. ౧౪

తా:—లక్క, నల్లేరు, మద్దిపట్ట, పెన్నేరుగడ్డ, నాగబల, శుద్ధిజేసిన గుగ్గులు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి యుక్తానుపానముతో సేవించినయెడల ఎముకలు విరుగుట, కీళ్ళుతొలగుట, అను వీనివలనకలుగుబాధలునశించి అవయవములు వజ్రతుల్యములగును.

సవ్రణస్యభగ్నస్యచికిత్సా

మూ. సవ్రణస్యతుభగ్నస్య వ్రణస్సర్పిర్మధూత్తరైః
ప్రతిసార్యఃకషాయైస్తు శేషం భగ్నవదాచరేత్
వాతవ్యాధివినిర్దిష్టం స్నేహంతత్రాపియోజయేత్. ౧౫

తా:—వ్రణయుక్తమైనభగ్నమునందు వ్రణశోధకములగు న్యగ్రోధాదిగణకల్కమునందు తేనె నెయ్యి వీనినికలిపి ...

మూ. వల్లిజంభస్మమధునాపాతవ్యం హితభోజినా
సన్ధిభగ్నేఽస్థిభగ్నేచ విశేషేణ ప్రశస్యతే. ౨౬

తా:—మిరియాలభస్మమును తేనెతో సేవించుట అస్థిభంగము, సన్ధిభంగము వీనియందు మిక్కిలి హితకరముగనుండును.

ఆభాద్యోగుగ్గులుః

మూ. ఆభాఫలత్రికవ్యోషై స్సర్వైరేతై స్సమాంశకైః
తుల్యంగుగ్గులునాయోజ్యం భగ్నసన్ధిప్రసాధకమ్. ౨౭

తా:—తుమ్మపట్ట, త్రిఫలములు. త్రికటుకములు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణము చేసి చూర్ణమునకు సమముగ శుద్ధగుగ్గులునుచేర్చి నేతితో మర్దించి వటకములుచేసి సేవించినయెడల విరిగిన యెముకలు వెంటనే అతుకుకొనును-

భగ్నవ్రణే గోధూమప్రయోగః

మూ. ఈషద్విదగ్ధగోధూమచూర్ణం పీతంసమాక్షికమ్
కటిసన్ధిషుభగ్నేషు భుగ్నేష్వస్థిషుపూజితమ్. ౨౮

తా:—కటిసంధులును ఇతర యెముకలును విరిగినపుడును, వంగినపుడును కొంచెము మాడునటుల వేయించిన గోధుమచూర్ణమును తేనెతో కలిపి సేవించుట హితకరము.

భగ్నవ్రణేషు పథ్యాపథ్యమ్

మూ. అవిదాహిభిరన్నైశ్చ పిష్టకై స్సముపాచరేత్
మాంసంమాంసరసంక్షీరం సర్పిర్యూషఞ్చ ముద్గజమ్
బృంహణఞ్చాన్నపానఞ్చ సన్ధిభగ్నాయ దాపయేత్. ౨౯

తా:—విదాహమును కలిగించని యాహారములు, పిండిపదార్థములు, మాంసము, మాంసరసము, పాలు, నెయ్యి, పెసలకట్టు, బలకరములగు అన్నపానములు ఇవ్వన్ని సంధిభగ్నమునందు హితకరములుగ నుండును-

మూ. లవణం కటుకం క్షారం సామ్లం మైథునమాతపమ్

రూక్షాన్నములు ఇయ్యవి భగ్నవ్రణితులకు అపథ్యములు-

బాలానామాశుభగ్నసన్ధానమాహ

మూ. బాలానాం తరుణానాంఞ్చ భగ్నాన్యాశు భవన్తివై
సమీచీనాని వృద్ధానాం భగ్నానాం నవిశేషతః. ౩౧

తా:—బాలురకును, తరుణావస్థయందున్నవారికిని యెముకలు విరిగినేని శీఘ్రముగ నతుకుకొనును. వృద్ధులకుగలిగిన భగ్నములు శీఘ్రముగ నతుకుకొనజాలవు-

---

# నాడీవ్రణనిదానం.

వ్రణవిదారణేసావధానతయా పూయస్యాన్తర్గతిహేతుమాహ.

మూ. యశ్శోఫమామ మతిపక్వముపేక్షతేఽజ్ఞో
యోవావ్రణం ప్రచురపూయ మసాధువృత్తః
అభ్యన్తరంప్రవిశతి ప్రవిదార్యతస్య
స్థానానిపూర్వవిహితాని,,... ౧

తస్యాతిమాత్రగమనా ద్గతిరిష్యతేతు తతస్సపూయః
నాడీవ యద్వహతి తేన మతాతు నాడీ. ౨

తా:—అజ్ఞుడగువైద్యుడు అతిపక్వమైన వ్రణశోఫను పక్వముకాలేదని ఉపేక్షించినను, అధికము చీముచేరియుండువ్రణమును శోధనపీడనాదులచే చికిత్సించకుండినను, అపథ్యకరాహారముల భుజించినను అందలిచీము, చర్మము, మాంసము, సిరలు, స్నాయువులు, సంధులు, యెముకలు, కోష్ఠము, మర్మలు వీనిని భేదించుకొని లోపలప్రవేశించును.

మూ. దోషైస్త్రిభిర్భవతి సాపృథగేకశశ్చ
సమ్మూర్ఛితైరపిచ శల్యనిమిత్తతోఽన్యా. ౩

తా:—ప్రకోపించిన వాతాదిదోషములచే ప్రత్యేకముగను, త్రిదోషములచే నొకటియు, శల్యముచే నొకటియు జనించుటవలన ఈనాడీవ్రణము అయిదువిధములుగ నుండును. కొందఱు ద్విదోషములచేతను జనించునని వచించిరి.

వాతికనాడీవ్రణమాహ

మూ. తత్రానిలాత్పరుషసూక్ష్మ ముఖీ సశూలా
ఫేనానువిద్ధమధికం స్రవతిక్షపాసు. ౪

తా:—నాడీవ్రణము వాతప్రకోపముచే జనించినయెడల పరుషముగను, వ్రణముఖము సూక్ష్మముగను, శూలతోకూడినదిగను, నురుగుతోగలిసిన చీమును రాత్రులయందధికముగ స్రవించుచుండునదిగను నుండును.

పిత్తజనాడీవ్రణమాహ

మూ. పిత్తాత్తుతృడ్జ్వరకరీ భ్రమదాహయుక్తా
పీతంస్రవత్యధికముష్ణ మహస్సుచాపి. ౫

తా:—పిత్తప్రకోపముచే నాడీవ్రణముజనించినయెడల దప్పి, జ్వరము, భ్రమ, తాపము వీనితోకూడి ఉష్ణముగ పచ్చనిచీమును పగటియందధికముగ స్రవించునదిగ నుండును.

శ్లేష్మజనాడీవ్రణమాహ

మూ. జ్ఞేయాకఫాద్బహు ఘనార్జునపిచ్ఛిలాస్రా
స్తబ్ధా సకణ్డురరుజా రజనీప్రవృద్ధా. ౬

తా:—కఫప్రకోపముచే జనించిన నాడీవ్రణమునందు మిక్కిలి చిక్కగను, తెల్లగను, జిగురుగను ఉండు చీముకారుట, స్తబ్ధముగనుండుట, దురదగలిగి నొప్పిలేకుండుట, రాత్రులయందు స్రావాదులధికముగనుండుట అను లక్షణములు కలుగును.

త్రిదోషజనాడీవ్రణమాహ

మూ. దాహజ్వరశ్వసనమూర్ఛన వక్త్రశోషా
యస్యాంభవ న్త్యభిహితానిచ లక్షణాని
తామాదిశే త్పవనపిత్తకఫప్రకోపా

తా:—సన్నిపాతముచే జనించిన నాడీవ్రణమునందు, తాపము, జ్వరము, శ్వాస, మూర్ఛ, నోరెండుట, వాతాదిదోషములకు ప్రత్యేకముగ చెప్పబడిన లక్షణములును కలిగియుండును. ఈసన్నిపాతముచే జనించిన నాడీవ్రణము కాళరాత్రివలె భయంకరమైనదై మరణమును కలిగించును.

### శల్యనిమిత్తజనాడీవ్రణమాహ

మూ. నష్టంకథఞ్చిదనుమార్గముదీరితేషు స్థానేషుశల్య మచిరేణగతింకరోతి
సాఫేనిలంమథితముష్ణమసృగ్విమిశ్రం(స్రావంకరోతిసహసాసరుజాచనిత్యమ్.

తా:—శల్యములు (చీలలు ముల్లు మొదలగునవి) త్వఙ్మాంసాదులయందుప్రవేశించి కనుబడక శీఘ్రముగవ్రణమునుకలిగించినపుడు శల్యజనాడీవ్రణమనియెదరు దీనియందు నురుగుతోగూడి చిలికినటులకలక బారి ఉష్ణముగ రక్తముతోకలసిన చీమువెడలుచుండును. రేయింబవలును నొప్పికలిగియుండును.

### ద్విత్రిదోషజనాడీవ్రణమాహ

మూ. దోషద్వయాభిహిత లక్షణదర్శనేన
త్రిర్దో గతీ ర్వ్యతికరప్రభవాస్తువిద్యాత్. ౯

తా:—ఈ నాడీవ్రణములలో ద్విదోషలక్షణములచే సంసర్గజములగు మూడువిధములవ్రణములు కూడ జనించుననియు కొందరువచించిరి.

### నాడీవ్రణసాధ్యాసాధ్యత్వమాహ

మూ. నాడీత్రిదోషప్రభవానసిద్ధ్యే చ్ఛేషాశ్చతస్రః ఖలుయత్నసాధ్యాః. ౧౦

తా:—పూర్వోక్తనాడీవ్రణములన్నిటిలో త్రిదోష నాడీవ్రణమసాధ్యముగను తక్కినవనాలుగును కష్టసాధ్యములుగనుండును.

### నాడీవ్రణచికిత్సా

మూ. నాడీంహాంగతిమన్వీక్ష్య శస్త్రేణోత్పాట్య కర్మవిత్
సర్వవ్రణక్రమంకుర్యా చ్ఛోధనారోపణాదికమ్. ౧౧

మూ. కృశదుర్బలభీరూణాం నాడీమర్మాశ్రితాతు యా
క్షారసూత్రేణసఙ్ఛిద్యా న్నశస్త్రేణ కదాచన. ౧౨

తా:—కృశులు, దుర్బలులు, భయపడుస్వభావముగలవారు అను వీరికిజనించిన నాడీవ్రణము లందును, మర్మలనాశ్రియించిజనించిన నాడీవ్రణములందును క్షారసూత్రముచే ఛేదనము గావించవలయును గాని శస్త్రమునొకప్పుడును ప్రయోగించరాదు.

వాతనాడీవ్రణచికిత్సా

మూ. నాడీంవాతకృతాంసాధు పాటితాం లేపయేద్భిషక్
ప్రత్యక్పుష్పీఫలయుతై స్తిలైః పిష్టైః ప్రలేపయేత్. ౧౩

తా:—వాతజ నాడీవ్రణమును బాగుగ పాటనముచేసినపిమ్మట ఉత్తరేణుగింజలు, నువ్వులు వీనినినూరి లేపముచేయవలయును.

పిత్తజ, శ్లేష్మజ నాడీవ్రణచికిత్సా

మూ. పైత్తికీం తిలమఙ్జిష్ఠా నాగదన్తీనిశాహ్వయైః
శ్లైష్మికీం తిలయష్ట్యాహ్వ నికుమ్భారిష్టసైన్ధవైః ౧౪

తా:—పిత్తజనాడీవ్రణమును పాటనముచేసినపిమ్మట, నువ్వులు, మంజిష్ఠ, నాగదన్తివేరు, పసుపు వీనినినూరి లేపముచేయవలయును-

కఫజనాడీవ్రణమును పాటనముచేసినపిమ్మట నువ్వులు, అతిమధురము, దంతీమూలము, వేప ఇగుళ్ళు, సైంధవలవణము వీనినినూరి లేపముచేయవలయును-

శల్యజనాడీవ్రణచికిత్సా

మూ- శల్యజాం తిలమఙ్జిష్ఠా మధ్వాజ్యైర్లేపయేన్మహుః- ౧౫

తా:—శల్యజనాడీవ్రణమునందు పాటనమొనర్చి లోపలలీనమైయుండు శల్యమునుతీసివైచి నువ్వులు, మంజిష్ఠ, తేనె, నెయ్యి వీనిని లేపముచేయవలయును-

నాడీవ్రణసామాన్యచికిత్సా

మూ. ఆరగ్వధనిశాకాలచూర్ణాజ్యక్షౌద్రసంయుతా

దారమునుముంచి వర్తివలెచేసి నాడీవ్రణములందుపయోగించినయెడల శోధనమును చేసి వ్రణమును వ్యాపించకుండ మానునటులచేయును.

## జాత్యాదివర్తిః

మూ. జాత్యర్కశమ్పాకకరఞ్జదన్తీ సిన్ధూత్థసౌవర్చలయావశూకైః
వర్తీకృతాహన్త్యచిరేణనాడీ స్నుక్క్షీరపిష్టా సహసైన్ధవేన. ౧౭

తా:—జాజిఆకు, జిల్లేడువేరు, రేలఆకు, కానుగఆకు, దంతీమూలము, సైంధవలవణము, సౌవర్చలవణము, యవక్షారము వీనిని చూర్ణించి జెముడుపాలతో మర్దించి అందు దారమునుతడిపి వర్తిని చేసి నాడీవ్రణమునందుపయోగించినయెడల నాడీవ్రణములు వెంటనే నశించును.

## నిర్గుండీతైలమ్

మూ. సమూలపత్రాం నిర్గుండీం పీడయిత్వా రసం హరేత్
తేన సిద్ధం సమం తైలం నాడీదుష్టవ్రణాపహమ్. ౧౮

తా:—వావిలిచెట్టువేరును కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తిలతైలమును, తైలమునకునాలుగింతలు వావిలాకు స్వరసమునుగ్రహించి అన్నిటినొకటిగజేర్చి తైలపక్వముగకాచి వడియకట్టి వ్రణములయందుపయోగించినయెడల నాడీవ్రణము, దుష్టవ్రణములు ఇవి నశించును

## గుగ్గులుయోగః

మూ, గుగ్గులుత్రిఫలావ్యోషైః సమాంశైశ్చాజ్యయోజితైః
నాడీందుష్టవ్రణఞ్చాపి జయేదతిభగన్దరం. ౧౯

"ఇతి నాడీ వ్రణచికిత్సా"

తా:—శుద్ధగుగ్గులు, త్రిఫలములు, త్రికటుకములు వీనిని సమభాగములుగగ్రహించి నేతితో మర్దించి వటకములుచేసి సేవించినయెడల నాడీవ్రణములు, దుష్టవ్రణములు, భగందరవ్రణములు ఇవి నశించును.

## సర్వవ్రణరోగాణాంపథ్యాపథ్యమ్

మూ. యవషష్టికగోధూమాః పురాణాస్సితశాలయః

వార్తాకంశారవేల్లఞ్చ కర్కోటంతణ్డులీయకమ్
ఏతత్పథ్యంనరైస్సేవ్యం యథావస్థా యథామలమ్
వ్రణశోథేవ్రణే సద్యోవ్రణే నాడీవ్రణేఽపిచ. ౨౩

తా:—యవలు, షష్టికధాన్యము, గోధుమలు, పాతవియగు తెల్లబియ్యము, బటానాలు, కందులు వీనియూషములు, తేనె, చక్కెర, విలేపి, లాజమండము, జాంగలములగు మృగములు పక్షుల వీనిమాంసము, నెయ్యి, నూనె, పొట్లకాయ, పేముకొనలు, లేతముల్లంగి, వంకాయలు, కాకరకాయలు, దోసకాయలు, చిరికూర ఆమవీని దోషానుగుణముగను, ప్రకృత్యనుగుణముగను వ్రణశోథ, వ్రణములు, సద్యోవ్రణములు, నాడీవ్రణములు ఇవిగలవారు సేవించుట హితకరము-

మూ. రూక్షామ్లశీతం లవణంవ్యవాయమాయాసముచ్చైఃపరిభాషణఞ్చ
పిరియాసమాలోకన మహ్నినిద్రాంప్రజాగరం చఙ్క్రమణంనితాన్తమ్.
శోకం విరుద్ధాశన మమ్బుపానంతామ్బూలశాకానిచ పత్రివన్తి
అజాఙ్గలంమాంస మసాత్మ్యమన్నంవివర్జయేత్సన్తతమప్రమత్తః. ౨౪

తా:—రూక్షములు, అమ్లములు, లవణములు, శీతలములువగు పదార్థములు, మైథునము, శ్రమము, పెద్దగమాటలాడుట పిరికూరాలి నవలోకించుట, పగటినిద్ర, రాత్రిలయందునిద్రమేల్కొనుట, దుముకుట, శోకము, విరుద్ధాహారములు, అధికజలపానము, తాంబూలము, ఆకుకూరలు, అనూపజంతుమాంసము, అసాత్మ్యహారము అనునివి వ్రణితులకు అపథ్యములు గనుక కడుజాగరూకతతో వీని విడువవలయును.

మూ- వ్రణే శ్వయథురాయాసా త్సచరాగశ్చజాగరాత్
తౌచ రుక్చ దివాస్వాపా త్తేచమృత్యుశ్చమైథునాత్. ౨౫
అమ్లందధిచశాకఞ్చ మాంసమానూపవారిజమ్
క్షీరంగురూణిచాన్నాని వ్రణీచపరివర్జయేత్. ౨౬

తా:—వ్రణితులు శ్రమకరమగు పనులను చేసినయెడల వ్రణములయందు శోఫము, రాత్రి మేల్కొనుటవలన వాపు ఎఱుపును, పగలు నిద్రించుటవలన వాపు ఎఱుపు నొప్పియును, మైథునము వలన పైమూడులక్షణములేగాక మృత్యువుగూడకలుగును- మఱియు అమ్లము, పెరుగు, ఆకుకూరలు, గురుత్వమును చేయు ఆహారములు వీనినికూడ వ్రణితులువర్జించవలయును-

# భగన్దరనిదానం.

మూ॥ గుదస్య ద్వ్యఙ్గులే క్షేత్రే పార్శ్వతఃపిటికాఽఽర్తికృత్
భిన్నా భగన్దరో జ్ఞేయ స్సచ పఞ్చవిధో మతః. ౧
వాతపిత్తకఫై స్త్రేధా చతుర్థస్సన్నిపాతతః.
ఉన్మార్గగఃపఞ్చమ స్స్యాదేవం పఞ్చవిధోమతః. ౨

తా:—గుదస్థానమునకు ప్రక్కలయందు రెండంగుళములదూరమున బొబ్బజనించి బాధను కలిగించి పగిలినయెడల భగందరమని తెలియనగును. అయ్యది వాతపిత్తకఫములచేమూడును. సన్నిపాతముచేనొకటియు. ఉన్మార్గియనునదియొకటియు నిట్లైదువిధములుగ జనించుచుండును.

## భగందరస్య పూర్వరూపమాహ

మూ. కటీ కపాల నిస్తోద దాహకణ్డూరుజాదయః
భవన్తి పూర్వరూపాణి భవిష్యతి భగన్దరే, ౩

తా:—భగందరవ్యాధి జనించుటకుముందుగ కటిప్రదేశమునందుండు కపాలాస్థులయందు గుచ్చినటులబాధ, మంట, దురద, నొప్పి మొదలగునవి జనించును.

## వాతికభగందరమాహ

మూ, కషాయరూక్షై రతికోపితోఽనిల స్త్వపానదేశేపిటికాంకరోతి సా
ఉపేక్షణాత్పాకము పైతిదారుణంరుజాచభిన్నాఽరుణఫేనవాహినీ
తత్రాగమో మూత్రపురీషరేతసాంవ్రణైరనేకైశ్శతపోనకంవదేత్. ౪

తా:—అధికముగ వగరు రూక్షము ఈ గుణములుగల పదార్థములను సేవించుటవలన వాతము మిక్కిలిప్రకోపమునొంది గుదస్థానమున బొబ్బను గలిగించును. అట్టి బొబ్బను చికిత్సించక ఉపేక్షచేసిన యెడలపాకమునొంది పగిలి తీవ్రమైన బాధతోగూడి ఎఱ్ఱగ నురుగుగనుండు స్రావమును కలిగించును. అచ్చటననేక రంధ్రములుగలిగి ఆరంధ్రములద్వారా మలము, మూత్రము, శుక్రము అనునవి స్రవించును. ఇయ్యది జల్లెడవలె రంధ్రములుగలిగి యుండుటవలన శతపోనకమని చెప్పబడుచున్నది.

## పిత్తజ భగందరమాహ

శస్త్రముచే ... సాధనములచే
చికిత్సించి దోషానుగుణ్యముగ వ్రణచికిత్సయందు జెప్పబడిన క్రియనుమంత నాచరించవలయును.

భగందరే వటపత్రాదిలేపః

మూ. వటపత్రేష్టికాశుణ్ఠీ గుడూచీసపునర్నవాః
సుపిష్టాఃపిటికావక్త్రే లేప శ్శస్తో భగన్దరే. ౧౫

తా:—మఱ్ఱియిగుళ్ళు, ఇటుకరాతిపొడి, శుంఠి, తిప్పతీగ, గలిజేరువేరు వీనిని సమభాగములుగ గ్రహించి మృదువుగనూరి భగందరవ్రణముఖమున లేపనుచేయుట హితకరముగనుండును.

భగందరే ఖదిరాదిక్వాథః

మూ. ఖదిరత్రిఫలాక్వాథో మహిషీఘృతసంయుతః
విడఙ్గచూర్ణయుక్తశ్చ భగన్దరవినాశనః. ౧౬

తా:—చండ్ర, త్రిఫలములు వీనికషాయమునందు బఱ్ఱెనేతిని వాయువిడంగముల చూర్ణమును జేర్చి లేపముచేసినయెడల భగందరవ్రణములు నశించును.

భగందరే బిడాలాస్థిలేపః

మూ. త్రిఫలారససంయుక్తం బిడాలాస్థి ప్రలేపనమ్
భగన్దరం నిహన్త్యాశు దుష్టవ్రణహరం పరమ్. ౧౭

తా:—పిల్లియెముకను త్రిఫలకషాయముతోఁచాది గంధముతీసి లేపముచేసినయెడల భగందరవ్రణములు దుష్టవ్రణములు వెంటనేనశించును

భగందరే శునోఽస్థ్యాదిలేపః

మూ. శునోఽస్థిభూలతాతక్రైః పేషితా ఖరరక్తయుక్
లేపోభగన్దరంహన్త్యాన్నరాస్థ్నాం తైలమేవచ. ౧౮

తా:—కుక్క ఎముకలు, ఎఱ్ఱలు వీనిని మజ్జిగతోనూరి గాడిదరక్తముతో కలిపి లేపముచేసినను, మనుష్యుని యెముకల తైలమును లేపముచేసినను భగందర వ్రణములు ...

భగన్దరా స్స్రివన్తస్తు నాశయన్తి తహాతురమ్. ౧౦

తా:—భగందరవ్యాధులన్నియూ మిక్కిలి భయంకరములైనవగుటచే కష్టసాధ్యములుగ నుండును. వానిలో సన్నిపాతముచే జనించిన శంబూకావర్తమను భగందరము, గాయముచే జనించిన ఉన్మార్గియను భగందరము అసాధ్యములుగనుండును. మఱియూ భగందరద్వారమునుండి అపానవాతము, మూత్రము, పురీషము, పురుగులు, శుక్రము ఇవి వెడలుచుండినయెడల నవ్యాధి అసాధ్యమనియూ రోగిని చంపుననియూ తెలుసుకొనవలయును.

## భగన్దరచికిత్సా

మూ. గుదపిటికామామాద్యానుర్యా ద్రక్తావసేచనంమతిమాన్
జలసదనాభి రశేషం సా పాకం నప్రియాతి తథా. ౧౧

తా:—బుద్ధిమంతుడగు వైద్యుడు భగందరవ్యాధియందు పిటికజనించిన వెంటనే రక్తమోక్షణమును చేయవలెను. అట్లు చేయునపుడు నీటియందు గూర్చుండబెట్టుటమొదలగు ఉపాయములనే పక్వముకాకుండునటుల జేయవలయును.

## భగన్దరపిటికాదాహమాహ

మూ. అపానమార్గపిటికాం దహేత్స్వర్ణశలాకయా
అగ్నిప్రతప్తయా పశ్చాత్కుర్యాదగ్నివ్రణక్రియామ్. ౧౨

తా:—గుదస్థానమున జనించిన పిటికయందు కాల్చిన స్వర్ణశలాకచే దహించవలయును పిమ్మట అగ్నిదగ్ధవ్రణమునకు చేయు చికిత్సలను చేయువలయును.

## అపక్వభగందరపిటికాచికిత్సా

మూ. పిటికానామపక్వానా మపతర్పణపూర్వకమ్
కర్మకుర్యాద్విరేకాన్తం భిన్నానాం వక్ష్యతేక్రియా. ౧౩

తా:—మొదట పక్వముగాని భగందర పిటికలయందు లంఘనాదిరేచనాంతమపతర్పణ చికిత్సలను చేయవలయును. పక్వములైన భగందర పిటికలకు చికిత్సలు ఈక్రిందివిధముగ చెప్పబడుచున్నవి.

## భిన్నానాం భగందర పిటికానాం చికిత్సా

చికిత్సించి దోషానుగుణ్యాముగ వ్రణచికిత్సయందు జెప్పబడిన క్రియనుమంత యూ నాచరించవలయును.

భగందరే వటపత్రాదిలేపః

మూ. వటపత్రేష్టికాశుణ్ఠీ గుడూచీసపునర్నవాః
సుపిష్టాఃపిటికావక్త్రే లేప శ్శస్తో భగన్దరే. ౧౫

తా:—మఱ్ఱియిగుళ్ళు, ఇటుకరాతిపొడి, శుంఠి, తిప్పతీగె, గలిజేరువేరు వీనిని సమభాగములుగ గ్రహించి మృదువుగనూరి భగందరవ్రణముఖమున లేపనము చేయుట హితకరముగనుండును.

భగందరే ఖదిరాదిక్వాథః

మూ. ఖదిరత్రిఫలాక్వాథో మహిషీఘృతసంయుతః
విడఙ్గచూర్ణయుక్తశ్చ భగన్దరవినాశనః. ౧౬

తా:—చండ్ర, త్రిఫలములు వీనికషాయమునందు బర్రెనేతిని వాయువిడంగముల చూర్ణమును జేర్చి లేపము చేసినయెడల భగందరవ్రణములు నశించును.

భగందరే బిడాలాస్థిలేపః

మూ. త్రిఫలారససంయుక్తం బిడాలాస్థి ప్రలేపనమ్
భగన్దరం నిహన్త్యాశు దుష్టవ్రణహరం పరమ్. ౧౭

తా:—పిల్లిమొమికను త్రిఫలకషాయముతో చాది గంధముతీసి లేపము చేసినయెడల భగందర వ్రణములు దుష్టవ్రణములు వెంటనే నశించును

భగందరే శునోఽస్థ్యాదిలేపః

మూ. శునోఽస్థిభూలతాతక్రైః పేషితా ఖరరక్తయుక్
లేపో భగన్దరంహన్త్యాశ్వరాఘ్నాం తైలమేవచ. ౧౮

తా:—కుక్క ఎముకలు, ఎఱ్ఱలు వీనిని మజ్జిగతో నూరి గాడిదరక్తముతో కలిపి లేపము చేసి-

మూ. కుష్ఠం త్రివృత్తిలాదన్తీమాగధీసైన్ధవంమధు
రజనీత్రిఫలాతుత్థం హితం స్యాద్వ్రణరోపణమ్. ౧౯

తా:—చెంగల్వకోష్టు, తెగడవేరు, నువ్వులు, దంతీమూలము, పిప్పళ్ళు, సైంధవలవణము, తేనె, పసుపు, త్రిఫలములు, మైలతుత్థము వీని చే లేపముచేసినయెడల భగందరవ్రణములు మానును.

భగందరే తిలాదిలేపః

మూ. * త్రివృత్తిలానాగదన్తీ మఞ్జిష్ఠాసహసర్పిషా
సక్షౌద్రైశ్చప్రలేపోఽయం భగన్దరకులాన్తకృత్. ౨౦

తా:—తెగడవేరు, నువ్వులు, నాగదంతీమూలము, మంజిష్ఠ వీనిని మృదుచూర్ణముచేసి నెయ్యి తేనె వీనితోనూరి లేపముచేసినయెడల భగందరవ్రణములన్నియు నశించును.

భగందరే రసాఞ్జనాదికల్కః

మూ. రసాఞ్జనంహరిద్రేద్వే మఞ్జిష్ఠానిమ్బపల్లవాః
త్రివృత్తేజోవతీదన్తీ కల్కోనాడీవ్రణాపహః. ౨౧

తా:—రసాంజనము, పసుపు, మానిపసుపు, మంజిష్ఠ, వేపచిగుళ్ళు, తెగడవేరు, మాల్కాంగినీపట్ట, దంతీమూలము వీనికల్కము నాడీవ్రణమును భగందరమును నశింపజేయును.

భగందరే తిలాభయాదియోగః

మూ. తిలాభయా లోధ్రమరిష్టపత్రం నిశా వచా కుష్ఠమగారధూమః
భగన్దరేనాడ్యుపదంశయోశ్చ దుష్టవ్రణం శోధనరోపణోఽయమ్. ౨౨

తా:—నువ్వులు, కరకవలుపు, లొద్దుగపట్ట, వేపాకు, పసుపు, వస, చెంగల్వకోష్టు, కరిమువ్వ వీనిని నూరి లేపము చేసినయెడల భగందరము, నాడీవ్రణము, ఉపదంశవ్రణము, దుష్టవ్రణములు వీనిని శోధనముచేసి మాన్పును,

నవకార్షికోగుగ్గులుః

మూ. త్రిఫలాపురకృష్ణానాం త్రిపఞ్చైకకర్షయోజితాగుటికా

ఇటులు గ్రహించి ... సద్యోవ్రణము,
దుష్టవ్రణములు వీనిని శోధనము చేయును. ఈయోగమునందు ద్రవ్యములు తొమ్మిదికర్షములుండుటచే
నియ్యది నవకార్షికగుగ్గులు అను పేరబరగెను.

### భగందరే జమ్బూకామిషప్రకారః

మూ. జమ్బూకస్యామిషంభుక్త్వా ప్రకారైర్వ్యఞ్జనాదిభిః
అజీర్ణవర్జీమానేన ముచ్యతేతు భగన్దరాత్. ౨౪

తా:—నక్కమాంసమును ఒకమాసము ఆహారమునందు వ్యంజనాదులయందుపయోగించుచు
అజీర్ణపదార్థములను భుజించకుండిన యెడల భగందరము నశించును.

మఱియు సద్యోవ్రణచికిత్సయందు చెప్పబడిన సప్తవింశతిగుగ్గులునుకూడ ఉపయోగించనగును.

### భగందరే కరవీరాద్యంతైలమ్

మూ. కరవీర నిశా దన్తీ లాఙ్గలీ లవణాగ్నిభిః
మాతులుఙ్గార్కపయసా పచేత్తైలం భగన్దరే. ౨౫

తా:—గన్నేరువేరు, పసుపు, దంతీమూలము, నాగేటిపణతగడ్డ, సైంధవలవణము, చిత్రమూ
లము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి అంకు కల్కమునకు నాలుగింతలు తిలతైలమును,
తైలమునకు నాలుగింతలు మాదీఫలముల రసమును, జిల్లేడుపాలును చేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి
భగందరవ్రణములయందుపయోగించిన యెడల వెంటనే నశించును.

### భగందరే విష్యన్దనంతైలమ్

మూ. చిత్రకార్కౌ త్రివృత్పాఠే మలయూ హయమారకౌ
సుధాం వచాం లాఙ్గలికాం హరితాలం సువర్చికామ్. ౨౬
జ్యోతిష్మతీఞ్చ సంహృత్య తైలం ధీరో విపాచయేత్
ఏతద్విష్యన్దనం నామ తైలం దద్యాద్భగన్దరే
శోధనం రోపణఞ్చైవ సవర్ణకరణం తథా. ౨౭

తా:—చిత్రమూలము, జిల్లేడు, తెగడవేరు, విషబొద్ది, బ్రహ్మమేడివేరు, గన్నేరువేరు, జెము
డువేరు, వస, నాగేటిపణతగడ్డ, తాళకము, సర్జక్షారము, మాల్కంగినిపట్ట వీనిని సమభాగములుగ గ్రహిం

మొదలి వ్రణములు ... సమమైన వర్ణమునుగూడ కలిగించును.

## నిశాదితైలమ్

మూ. నిశార్కక్షీరసిన్ధ్వగ్ని పురలాఙ్గలివత్సకైః
సిద్ధమభ్యఙ్జనే తైలం భగన్దరవినాశనమ్. ౨౮

తా:—పసుపు, జిల్లేడుపాలు, సైంధవలవణము, చిత్రమూలము, గుగ్గులు, నాగేటిపంతగడ్డ కొడిశపాలగింజలు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి ఆంను కల్కమునకు నాలుగింతలు తిల తైలమును, తైలమునకు నాలుగింతలు జలముచేర్చి తైలపక్వముగకాచి భగందర వ్రణములయం దుప యోగించినయెడల వెంటనే నశించును.

## భగందరే హితాని

మూ. ఆమే సంశోధనం లేపో లఙ్ఘనం రక్తమోక్షణమ్
పక్వే పున శ్శస్త్రవిధి స్తథా క్షారాగ్నికర్మచ. ౨౯
సర్వత్రి శాలయో ముద్గా విలేపీ జాఙ్గలో రసః
పటోలం శిగ్రువేత్రాగ్రం ధత్తూరో బాలమూలకమ్. ౩౦
తిలసర్షపయో స్తైలం తిక్తవర్గో ఘృతం మధు
ఏతత్పథ్యం నరై స్సేవ్యం యథాదోషం భగన్దరే. ౩౧

తా:—భగందరపిటికలు పక్వముగాకమునుపు శోధనచికిత్సలు, లేపములు, లంఘనము, రక్త మోక్షణము అను నివియు, భగందరపిటికలు పక్వమైనయెడల శస్త్ర క్షారాగ్ని కర్మలును హితకరముగ నుండును. మఱియు భగందరము ఆమముగనుండినను పక్వమైనను శాలిధాన్యము, పెసలు, విలేపి, జాం గలజంతుమాంస రసము, పొట్లకాయ, మునగ, పేముఇగుళ్ళు, ఉమ్మెత్త, లేతముల్లంగి, నూనె, ఆవనూనె, తిక్తరసముగల పదార్థములు, నెయ్యి, తేనె అను నివి పథ్యముగ నుండును గనుక దోషానుగుణముగ సేవించవలయును.

## భగందరే అపథ్యమ్

మూ. వ్యాయామం మైథునం యుద్ధం పృష్ఠయానంగురూణిచ
సంవత్సరంపరిహారే దపిరూఢవ్రణోనరః. ౩౨

తా:— ... మైథునము, యుద్ధము, గుఱ్ఱము మొదలగువానిపై నెక్కి ... ప్రయాణము

మూ. హస్తాభిఘాతాన్నఖదన్తపాతాదధావనాదిత్యతిసేవనాద్వా
యోనిప్రదోషాచ్చభవన్తి శిశ్నేపఞ్చోపదంశావివిధాపచారైః. ౧

తా:—చేతితో మర్దనాద్యభిఘాతమును కలిగించుట. నఖదంతక్షతములు కలుగుట, రత్యనంతరము క్షాళనము చేసికొనకుండుట, అతిసంభోగము చేయుట, యోనిదోషములు, సంభోగానంతరము చెడు నీటిచే క్షాళనము చేయుట మొదలగు కారణములచే శిశ్నమునందు వాతజ, పిత్తజ, కఫజ, రక్తజ, సన్నిపాతజములను ఐదువిధములగు ఉపదంశవ్యాధులు జనించుచున్నవి.

వాతజపిత్తజరక్తజోపదంశానాహ

మూ. సతోదభేదస్ఫురణైః సకృష్ణైస్స్ఫోటైర్వ్యవస్యేత్పవనోపదంశమ్
పీతైర్బహుక్లేదయుతైస్సదాహైఃపిత్తేనరక్తైః పిశితావభాసైః. ౨

తా:—సూదులతో పొడిచినటుల బాధకలుగుట, పగులుట, అదరుట ఈలక్షణములతోకూడి నల్లనిబొబ్బలు కలిగియుండినయెడల పిత్తోపదంశమనియు, ఎఱ్ఱగమాంసమువంటి బొబ్బలుకలిగినయెడల రక్తోపదంశమనియు తెలియంగవలయును.

కఫజసన్నిపాతజోపదంశావాహ

మూ. సకణ్డురైశ్శోఫయుతైర్మహద్భిశ్శుక్లైర్ఘనైః స్రావయుతైః కఫేన
నానావిధస్రావరుజోపపన్నమసాధ్యమాహుస్త్రిమలోపదంశమ్. ౩

తా:—దురద, వాపు వీనితోకూడి పెద్దవిగను తెల్లనిరంగుగలవిగను బొబ్బలుజనించి చీము స్రవించుచుండినయెడల కఫోపదంశమని యెఱుంగవలయును. సన్నిపాతోపదంశమునందు వాతాదిదోషములకుప్రత్యేకముగ జెప్పబడినలక్షణములు, స్రావము, నొప్పికలిగియుండును ఇత్యాదిఅసాధ్యముగనుండును.

ఉపదంశాసాధ్యత్వమాహ

మూ. విశీర్ణమాంసం కృమిభిఃప్రజగ్ధం ముష్కావశేషం పరివర్జయేచ్చ
సఞ్జాతమాత్రే నకరోతిమూఢః క్రియాంనరోయో విషయేప్రసక్తః
కాలేనశోఫక్రిమిదాహపాకైః ప్రశీర్ణశిశ్నో మ్రియతే స తేన. ౪

సంభోగాదుల నాచరించుచుండినయెడల కాలక్రమముగ శిశ్నమునందు, వాపు, క్రిములు, మంట వీనితో కూడిన వ్రణ మేర్పడి లింగమునశించి మృతినొందును.

ఉపదంశేలిఙ్గార్శఆహ

మూ. అఙ్కురైరివ సఞ్జాతై రుపర్యుపరిసంస్థితైః
క్రమేణ జాయతే వర్తి స్తామ్రచూడశిఖోపమా
లిఙ్గవర్తిరితి ఖ్యాతా లిఙ్గార్శఇతిచాపరే. ౪
కోశస్యాభ్యన్తరే సన్ధౌ సర్వసన్ధిగతాఽపివా
సవేదనా పిచ్ఛిలాచ దుశ్చికిత్స్యా త్రిదోషజా
మేఢ్రసన్ధౌ వ్రణాః కేచిత్కేచిత్సర్వాశ్శ్రయా స్తథా. ౫

తా:—శిశ్నమునందు కోడిజుట్టువలె మాంసపు మొలకలు క్రమముగ ఒకదానిపైనొకటి జనించినయెడల లింగార్శస్సు అనియు కొందరు లింగవర్తి యనియు వచించెదరు. ఈవ్యాధి లింగముయొక్క రంధ్రమునందును, మణిసంధి (గాడి) యందును జనించును. ఈమాంసాంకురములు వేదనతోకూడి జిగట కలిగియుండును. ఇయ్యది త్రిదోషప్రకోపము చే జనించుటవలన కష్టసాధ్యముగనుండును. ఈలింగార్శస్సు మేఢ్రరంధ్రమునందు మాత్రమే జనించునని కొందరును, మేఢ్రమణి యందంతటను జనించునని మఱికొందరును వచించిరి.

స్త్రీణామప్యుపదంశ లక్షణమాహ

మూ. కులత్థాకృతయః కేచి త్కేచిత్పద్మదలోపమాః
రుజానాహార్తి బహులా స్తృష్ణాక్లేదసమన్వితాః
స్త్రీణాం పుంసాఞ్చ జాయన్తే ఉపదంశాశ్చదారుణాః. ౬

తా:—కొన్నిబొబ్బలు ఉలవగింజలవలెను, కొన్నిబొబ్బలు తామరాకులవలెను జనించి నొప్పి వాపు దప్పి క్లేదము వీనితో కూడి మిగులబాధకరమైనవిగ స్త్రీలకును పురుషులకునుకూడ జనించుచున్నవి.

ఉపదంశచికిత్సా

మూ. స్నిగ్ధస్విన్నస్య తేష్వాదౌ ధ్వజమధ్యేశిరావ్యధః
జలౌకాపాతనంవాస్యా దూర్ధ్వాధశ్శోధనంతథా. ౭

పిత్తజోపదంశములను ... న్నది.

మూ. సద్యోఽపహృతదోషస్య రుక్శోఫావుపశామ్యతః
పాకో రక్ష్యః ప్రియత్నేన శిశ్నక్షయకరశ్చసః. ౯

తా:—ఉపదంశవ్యాధియందు పైన చెప్పినటులచే యుటవలన వెంటనే నొప్పి, వాపు ఇవి నశించును. ఉపదంశమునందు బొబ్బలు పక్వము కాకుండునటుల నే ప్రయత్నపూర్వకముగ చికిత్స చేయవలయును. ఉపదంశము పక్వమైనచో శిశ్నమును నశింపజేయును-

ఉపదంశే పటోలాదిక్వాథః

మూ. పటోలనిమ్బత్రిఫలాకిరాతైః క్వాథం పిబేద్వా ఖదిరాసనాభ్యామ్
సగుగ్గులుం వా త్రిఫలాయుతం వా సర్వోపదంశాపహరః ప్రయోగః. ౧౦

తా:—చేదుపొట్ల, వేపపట్ట, త్రిఫలములు, నేలవేము వీని కషాయమును గాని, చండ్రచేవ పచ్చమద్ది వీని కషాయమును గాని, ఈ చెప్పబడిన కషాయములలో శుద్ధి చేసినగుగ్గులును త్రిఫలా చూర్ణము కలిపి గాని సేవించినయెడల సర్వోపదంశములు నశించును-

ఉపదంశే లేపాః

మూ. సపౌణ్డరీకై ర్మధుకరాస్నాకుష్ఠపునర్నవైః
సరలాగురుభద్రాహ్వైః లేపో వాతోపదంశహా. ౧౧

తా.—పద్మకాష్ఠము, అతిమధురము, రాస్న, చెంగల్వకోష్టు, గలిజేరు, సరలదేవదారు, అగరు, దేవదారు వీని లేపము వాతోపదంశమును పోగొట్టును.

పిత్తోపదంశే గైరికాదిః

మూ. గైరికాఞ్జనమఞ్జిష్ఠా మధుకోశీరపద్మకైః
సచన్దనోత్పలైస్స్నిగ్ధై ర్లేపః పిత్తోపదంశహా. ౧౨

తా:—కావిరాయి, రసాంజనము, మంజిష్ఠ, అతిమధురము, వట్టివేరు, పద్మకాష్ఠము, చందనము, కలువగడ్డ వీనిని సూక్ష్మచూర్ణము చేసి నేతితో కలిపి పానము చేసినయెడల పిత్తోపదంశము నశించును.

ఉపదంశే ప్రక్షాలనమ్

మూ. నిమ్బార్జునాశ్వత్థకదమ్బశాలజమ్బూవటోదుమ్బరవేతసాద్యైః

తా:—వస, అల్లముద్ది, రావి, కడిమి, పచ్చముద్ది, నేరేడు, మఱ్ఱి, అత్తి, ప్రబ్బలి వీనిపట్టలతో సిద్ధముచేయబడిన కషాయము, లేపము, ఘృతము, చూర్ణము అనునివి పిత్తోపదంశము, రక్తోపదంశము వీనినిపోగొట్టును. పైద్రవ్యముల కషాయముచే ప్రక్షాళనమును, లేపముచేపట్టును, ఘృతముచే పూతను, చూర్ణముచే అవధూలనమును చేయవలయును.

మూ. శాలాజకర్ణాశ్వకర్ణ ధవత్వగ్భిఃకఫోత్థితమ్
సురాపిష్టాభిరుష్ణాభి స్సతైలాభిః ప్రలేపయేత్. ౧౪

తా:—మద్ది, పచ్చమద్ది, ఎఱ్ఱమద్ది, ధవవృక్షము వీనిపట్టల చూర్ణమును మద్యముతోనూరి తిలతైలమునుచేర్చి కొంచెము వెచ్చజేసి లేపముచేసినయెడల కఫోపదంశము నశించును.

ఉపదంశేబబ్బూలదలాద్యవధూలనమ్

మూ. బబ్బూలదలచూర్ణేన దాడిమత్వగ్భిజోఽథవా
గుణ్ఠనంలిఙ్గదేశస్య లేపఃపూగఫలేనవా. ౧౫

తా:—తుమ్మఆకును ఎండించి చూర్ణముచేసిగాని, దానిమ్మపట్టను యెండించి చూర్ణించిగాని అవధూలనము చేసినను, వక్కలనునూరి లేపముచేసినను ఉపదంశ వ్రణములు మానును.

ఉపదంశే వటప్రరోహాదిలేపః

మూ. వటప్రరోహార్జున జమ్బుపథ్యాలోధ్రింహరిద్రాసహితఃప్రలేపః
సర్వోపదంశేష్వవరోహణార్థంచూర్ణప్లుతజ్జం విమలాఞ్జనేన. ౧౬

యా:—మఱ్ఱియూడ్పు, మద్దిపట్ట, నేరేడుపట్ట, కరకపలుపు, లొద్దుగపట్ట, పసుపు వీనిని నూరి లేపము చేసినయెడల సర్వోపదంశ వ్రణములు మానును. లేక పై ద్రవ్యములను చూర్ణించి అందు విమలాంజన చూర్ణమునుకూడ చేర్చి అవధూలనముచేసినను ఉపదంశ వ్రణములు మానును.

ఉపదంశే త్రిఫలామషీ

మూ. దహేత్కటాహే త్రిఫలాంతాంమషీం మధుసంయుతామ్
కృత్వోపదంశలేపోఽయం సద్యోరోపయతివ్రణమ్. ౧౭

మూ. త్వచో దారుహరిద్రాయాశ్శఙ్ఖనాభీరసాఞ్జనమ్
లాక్షాగోమయనిర్యాస స్తైలంక్షౌద్రంఘృతంపయః- ౧౮
ఏభిస్సుపిష్టైర్ద్రవ్యాంశై రుపదంశంప్రలేపయేత్
వ్రణాశ్చతేన శామ్యన్తి శ్వయథుర్దాహపవచ. ౧౯

తా:—మానిపసుపుపైపట్ట, శంఖముయొక్క బొడ్డు, సుర్మా రాళ్ళు, లక్క వీనినిచూర్ణించి అందు ఆవు పేడస్వరసము, నూనె, తేనె, నెయ్యి, పాలు వీనినిజేర్చి బాగుగనూరి లేపముజేసినయెడల వాపు, మంట వీనితోకూడిన ఉపదంశవ్రణములు నశించును.

ఉపదంశేనీలోత్పలాదిప్రదేహః

మూ: నీలోత్పలాని కుముదం పద్మసౌగన్ధికానిచ
ఉపదంశేషుచూర్ణాని ప్రదేహోఽయం ప్రశస్యతే. ౨౦

తా:—నల్లకలువ, తెల్లకలువ, తామర, ఎఱ్ఱతామర వీనిని చూర్ణించి దట్టముగనవధూళనము జేసినను ఉపదంశవ్రణములు నశించును.

ఉపదంశేరసాఞ్జనాదిలేపః

మూ. రసాఞ్జనంశిరీషేణ పథ్యయాచ సమన్వితమ్
సక్షౌద్రంలేపనంయోజ్యం సద్యోరోపయతివ్రణమ్. ౨౧

తా:—రసాంజనము దిరిశినపుపట్ట, కరకవలుపు వీనిని చూర్ణముజేసి తేనెతోమర్దించి లేపము జేసినయెడల ఉపదంశవ్రణములు వెంటనేమానును.

ఉపదంశేగోపీచన్దనాదిలేపః

మూ. గోపీచన్దనతుత్థేచ సమభాగేన మర్దయేత్
కజ్జలీజలసంయుక్తా వ్రణానాం లేపనే హితా. ౨౨

మూ. మోచాపూగవిభూతిఞ్చ కోలత్వక్శఙ్ఖజీరకమ్
పిష్ట్వోపదంశే లేపో౽యం పయసాపానమేవచ
నాశయే దుష్ణతాం తూర్ణం శుష్కాన్కుర్యాద్ర్వణానపి. ౧౩

తా:—అరటిపట్టను కాల్చినబూడిద, వక్కలను కాల్చినబూడిద, రేగుపట్ట, శంఖము, జిలకర వీనిని నీటితో నూరి లేపము జేయుచు పైచూర్ణమును పాలలో గలపి త్రాగుచుండినయెడల ఉపదంశవ్రణములను వానియందుగలు ఉష్ణమును వెంటనే తగ్గించి వ్రణముల నార్చును.

ఉపదంశే పారదాదిలేపః

మూ. పారదం గన్ధకం తాలం దరదఞ్చ మనశ్శిలామ్
పృథక్కర్షం ద్వికర్షఞ్చ ముద్దారం శఙ్ఖజీరకమ్. ౧౪
విధాయ కజ్జలీం శ్లక్ష్ణాం మర్దయే త్తులసీరసైః
ఛాయాశుష్కం తతః కృత్వా పునరున్మత్తజద్రవైః. ౧౫
విమర్ద్యాథ వటీ కార్యా ఉపదంశే ప్రయోజయేత్
గోఘృతేన ప్రలేపో౽యం వ్రణానాం రోపణే హితః. ౧౬

తా:—పాదరసము, గంధకము, తాళకము, ఇంగిలీకము, మనశ్శిల వీనిని ఒక్కొక కర్షమువంతునను, మృద్దారుశృంగి, శంఖనాభి, జిలకర వీనిని రెండేసి కర్షములచొప్పునను గ్రహించి మొదట రస గంధకములను కజ్జలి చేసి క్రమముగ వన్నిటిని చేర్చి తులసీరసముచే మర్దించి నీడను ఆరనిచ్చి మరల ఉమ్మెత్తాకు రసముతో మర్దించి వటికలు చేసి ఆవునేతితో నూరి లేపము చేసినయెడల ఉపదంశవ్రణములు మానిపోవును.

ఉపదంశే స్వరసాః ఆమ్రత్వగ్రసః

మూ. ఆమ్రత్వచం వినిష్పీడ్య నిగృహ్యా స్వరసం పలమ్
చతుష్పలస్త్వజాక్షీరం సంయుక్తం ప్రపిబేత్ప్రగే. ౧౭
ఏవం మునిదినం కుర్యా దుపదంశే వ్రణే హితమ్
తథా క్షీరం తథాజీర్ణం గోధూమం పథ్యమాచరేత్. ౧౮

మూ, జాతీపత్రివాలస్వరసం పలార్ధం ఘృతం సర్జరసేనయుక్తమ్
పిబేత్ప్రగేపఞ్చవిధోపదంశే క్షారాద్యతే గోధుమమాజ్యయుక్తమ్. ౨౯

తా:—జాజిఇగుళ్ళ స్వరసమును అర్ధపలము గ్రహించి అందు అవునేతిని శుద్ధిజేసిన తెల్లగుగ్గులుచూర్ణమునుజేర్చి ప్రాతఃకాలమున నే పానముజేయుచు ఉప్పునుజేర్చని గోధుమాన్నమునుగాని రొట్టెనుగాని నేతితో భుజించుచుండినయెడల పంచోపదంశములు నశించును.

ఉపదంశే త్రిఫలాదికషాయప్రక్షాలనమ్

మూ, త్రిఫలాయాః కషాయేణ భృఙ్గరాజరసేనవా
వ్రణప్రక్షాలనం కుర్యాదుపదంశ ప్రశాన్తయే, ౩౦

తా:—త్రిఫలకషాయముచేగాని గుంటగలగరాకు స్వరసముతోగాని ప్రక్షాళనముజేయుచుండినయెడల ఉపదంశవ్రణములు నశించును.

ఉపదంశే అశ్వత్థాదికషాయప్రక్షాళనమ్

మూ, అశ్వత్థోదుమ్బరప్లక్షవటవేతసజశ్శృతః
వ్రణశోథోపదంశానాం నాశనఃక్షాళనాత్స్మృతః, ౩౧

తా:—రావి, అత్తి, జువ్వి, మఱ్ఱి, ప్రబ్బలి ఈ యైదింటియొక్క పట్టలకషాయముచే క్షాళనముజేయుచుండినయెడల వ్రణశోథ, ఉపదంశవ్రణములు ఇవి నశించును.

జపాది కషాయక్షాళనమ్

మూ- జపాజాత్యశ్వమారార్క- శమ్యాకానాందలైఃపృథక్
కృతప్రక్షాలనేక్వాథం మేఢ్రపాకే ప్రయోజయేత్. ౩౨

తా:—దాసాని, జాజి, గన్నేరు, జిల్లేడు, రేల వీనిలో దేని ఇగుళ్ళనైనను కషాయము కాచి వడియగట్టి ప్రక్షాళనముచేసినయెడల మేఢ్రపాకము (ఉపదంశపరిణాము) నశించును.

ఉపదంశేలిఙ్గలేపః

మూ. రసకర్పూరగద్యాణం మర్దయే త్ఖదిరామ్బునా
ప్రక్షాలయే ద్వారిణాచ శుష్కే లేపస్తువారిణా

తా:—లింగమునకు పుట్టిన రసకర్పూరమును ఖదిరకషాయముతో నూరి నీటితో కడిగి యెండించి ఆ రసకర్పూరమును నీటితో నూరి లింగముపై లేపము చేసినయెడల ఉపదంశవ్రణము మూడు దినములలో మానును.

ఉపదంశవ్రణే పూగాదిలేపః

మూ. పూగంసుదగ్ధమేకన్తు రసగన్ధకహిఙ్గులమ్
ఖదిరం తుత్థకఞ్చైవ మర్దయే న్నిమ్బునీరకైః. 34
సమభాగానిసర్వాణి గుటికాంకారయేద్బుధః
ఉపదంశేఘృతైర్లేప స్త్రిదినాద్వ్రణరోపణః. 35

తా:—వక్కలను కాల్చి చేయబడిన భస్మము, రసము, గంధకము, ఇంగిలీకము. కాచు, మైలతుత్థము వీనిని సమభాగములుగగ్రహించి నిమ్మపండ్ల రసముచే మర్దించి గుటికలు చేసి ఎండించి నేతితో నూరి లేపము చేసినయెడల ఉపదంశవ్రణములు మూడుదినములలో మానును.

ఉపదంశస్ఫోటేలేపః

మూ. జాతీఫలవిడఙ్గాని రసకం దేవపుష్పకమ్
సమభాగానిసర్వాణి నవనీతేన మర్దయేత్
స్ఫోటానాముపదంశానాం వ్రణశోధనరోపణః. 36

తా:—జాజికాయలు, వాయువిడంగాలు, పాలతుత్థము, లవంగాలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి వెన్నతో మర్దించి లేపము చేసినయెడల ఉపదంశమునందు జనించు బొబ్బలను శోధనము చేసి మాన్పును.

ఉపదంశే భూనిమ్బాదిఘృతమ్

మూ. భూనిమ్బనిమ్బత్రిఫలాపటోల కరఞ్జజాతీఖదిరాసనానామ్
క్వాథైశ్చకల్కైః ఘృతమాశుపక్వం సర్వోపదంశాపహరం ప్రదిష్టమ్. 37

తా:—నేలవేము, వేపపట్ట, త్రిఫలములు, చేదుపొట్ల, కానుగపట్ట, జాజిఆకు, చండ్రి, వేగిసపట్ట వీనికల్కకషాయములచే పరిభాషానుసారముగ సిద్ధము చేయబడినఘృతమును లేపము చేసినయెడల సర్వోపదంశవ్రణములును నశించును

ఉపదంశే కరఞ్జాదిఘృతమ్

వ్రణము, చీముకారుట, ఎఱుపు ఈలక్షణములతో కూడిన ఉపదంశమునశించును.

## ఉపదంశేఅగారధూమాది తైలమ్

మూ. అగారధూమోరజనీ సురాకిణ్వాశ్చ తైస్త్రిభిః
భాగోత్తరైఃపచేత్తైలం కణ్డూశోథరుజాపహమ్. ౩౮
శోధనంరోపణంచైవ సవర్ణకరణంతథా. ౩౯

తా:—ఒకభాగము కరిదువ్వ, రెండుభాగములు పసుపు, మూడుభాగములు సురాబీజము (సారాయిమడ్డి) వీనిని కల్కముగగ్రహించి కల్కమునకు నాలుగింతలు తిలతైలమును, తైలమునకు నాలుగింతలు జలమును చేర్చి తైలపక్వముగకాచి ఉపదంశమునందు లేపనుచేసినయెడల వ్రణమునందు దురద, వాపు, నొప్పి వీనినిపోగొట్టి శోధనముజేసి మాన్పును. మఱియు చర్మమునకు సమమైనవర్ణమునుకూడ గలిగించును.

## చోపచీన్యాద్యచూర్ణమ్

మూ. కుడవందోపచీన్యాశ్చ శర్కరాయాః పలంతథా
పిప్పలీపిప్పలీమూలం మరిచం దేవపుష్పకమ్. ౪౦
ఆకల్లం క్షురకం శుణ్ఠీ జన్తుఘ్నశ్చ వరాఙ్గకమ్
పృథక్కోలమితంగ్రాహ్య మేతచ్చూర్ణీకృతంశుభమ్. ౪౧
సర్వమేకత్రసంయోజ్యం కర్షార్ధంప్రతివాసరమ్
భక్షయే న్మధుసర్పిర్భ్యాం యుక్తంపథ్యం సమాచరేత్. ౪౨
పఞ్చోపదంశరోగాణాం ప్రమేహాణాం తథైవచ
వ్రణానాం వాతరోగాణాం కుష్ఠానాఞ్చవినాశనమ్. ౪౩

తా:—ఆవుపాలలో శుద్ధిజేసిన పరంగిచెక్కచూర్ణము నాలుగు పలములు, చక్కెర ఒక పలము, పిప్పళ్ళు, మోడి, మిరియములు, లవంగాలు, అక్కలకర్ర, పల్లేరుకాయలు, శుంఠి, వాయువిడంగములు, లవంగపట్ట వీని చూర్ణములు ప్రత్యేకము అర్ధకర్షము గ్రహించి వీనినన్నిటినొకటిగ కలిపి ప్రతిదినము అర్ధకర్షప్రమాణము ఔషధమును తేనెనెయ్యి వీని యనుపానముతో సేవించుచు పథ్యాహారములను భుజించుచుండినయెడల పంచవిధోపదంశములు

మూ. చోపచీన్యద్భవంచూర్ణం పలద్వాదశమేవచ
పిప్పలీపిప్పలీమూలం మరిచం నాగరత్వచమ్. ౪౪

ఆకల్లకం లవజ్గఞ్చ ప్రత్యేకంకర్షసమ్మితమ్
శర్కరాసమచూర్ణఞ్చ పాచయే త్సర్వమేకతః. ౪౫

మోదకంకారయే త్తత్తు కర్షంకర్షంప్రమాణతః
సాయంప్రాతర్నిషేవ్యస్తు పథ్యంపూర్వోక్తచూర్ణవత్, ౪౬

ఉపదంశే వ్రణే కుష్ఠే వాతరోగే భగన్దరే
ధాతుక్షయకృతే కాసే ప్రతిశ్యాయేచ యక్ష్మణి
సర్వాన్రోగాన్నిహన్త్యాశు తతఃపుష్టికరోభవేత్. ౪౭

తా:—శుద్ధిచేసిన పరంగిచెక్కచూర్ణము పండ్రెండుపలములు, పిప్పళ్ళు, మోడి, మిరియాలు, శుంఠి, లవంగపట్ట, అక్కలకర్ర, లవంగాలు వీనిచూర్ణములు ప్రత్యేకమొక్కొకకర్షము, వీనికన్నిటికి సమముగ చక్కెర ఇటులగ్రహించి చక్కెరను పాకముబట్టి అందు పైచూర్ణములనువైచి కర్షప్రమాణము మోదకములుచేసి ప్రాతస్సాయంకాలములందు సేవించుచు పూర్వోక్తరోగమునందుచెప్పబడిన పథ్యాహారమును భుజించుచుండినయెడల ఉపదంశవ్రణములు, సాధారణవ్రణములు, కుష్ఠము, వాతరోగము, భగందరము. ధాతుక్షయమువలనకలిగిన కాస, ప్రతిశ్యాయము, క్షయమొదలగు సమస్తరోగములునశించి శరీరమునకు పుష్టికలుగును.

ఉపదంశేబాలహరీతకీయోగః

మూ. బాలపథ్యాపలైకఞ్చ తుత్థంశాణమితంతథా
నిమ్బుద్రవేణసమ్మర్ద్య దృఢంసప్తదినానివై. ౪౮

గుటికాంచణకప్రాయాం ఛాయాశుష్కాన్తుకారయేత్
శీతోదకానుపానేన నిత్యమేకాం ప్రదాపయేత్. ౪౯

ఘస్రాణామేకవింశత్యా ముచ్యతేతూపదంశతః
శాలిగోధూమముద్గాశ్చ గోసర్పిఃపథ్యమీరితమ్. ౫౦

తా:—కరకపిందెలు ఒకపలమును, మైలతుత్థము ఒకపలమునుగ్రహించి ఈరెంటిని నిమ్మపండ్లరసముతో యేడుదినములుమర్దించి శనగగింజలంతమాత్రలుజేసి నీడనుఆరనిచ్చి శీతోదకానుపానముతో ప్రతిదినము ప్రాతఃకాలమున నొక్కమాత్రచొప్పున ఇరువదియొక్కదినములు సేవించినయెడల ఉపదంశవ్రి

మూ. కర్షమాత్రో రసశ్శుద్ధో ద్వికర్షో గన్ధకస్తథా
విధివత్కజ్జలీంకృత్వా తాఞ్చ గోఘృతసంయుతామ్.
మాషమాత్రాంపరిలిదినం దద్యాదేవం త్రిసప్తకమ్ ౫౬
ఉపదంశాపహశ్శ్రేష్ఠో యోగో౽యం మునిభిస్స్మృతః. ౫౭

తా:—శుద్ధరసము ఒకకర్షము, శుద్ధగంధకము రెండుకర్షములు, ఈరెంటిని యథావిధిగ కజ్జలిచేసి మాషప్రమాణము ఔషధమును ఆవునేతితో ఇరువదియొక్కదినము సేవించుచు ఉప్పును చేర్పని గోధూమాన్నమునుగాని గోధుమరొట్టెనుగాని ఘృతయుక్తముగ భుజించుచుండినయెడల ఉపదంశవ్రణములునశించును. ఈయోగము ఉపదంశవ్రణములను హరించుటయందు మిగులశ్రేష్ఠమైనదని ఋషులు వచించిరి. ఈయోగమునందు చెప్పబడిన మోతాదును బలకాలానుగుణముగ తగ్గించియొసంగుట యుక్తము.

## మహాక్షారగుటీ

మూ. మహాక్షారమాకల్లకం ఖాదిరశ్చక్రమాద్వర్ధితం వారిణాపిష్టమేతత్
నిషేవేతమాషప్రమాణంఘృతేనమహారోగనిఘ్నంపరిణేషువ్రణఘ్నమ్.
గోధూమంగోఘృతం పథ్యం మన్దం లవణమాచరేత్
ద్వివారం గ్రాహయేన్నిత్యముపదంశనివృత్తయే. ౫౮

తా:—మహాక్షారము, ఒకభాగము, అక్కలకర్రి రెండుభాగములు, కాచు మూడుభాగములు వీనిని నీటితోమర్దించి మాషప్రమాణము ఔషధమునుఘృతానుపానముతో ప్రాతస్సాయంకాలములందు సేవించినయెడల కుష్ఠము, వ్రణములు, ఉపదంశము ఇవినశించును. ఈయౌషధమును సేవించునపుడు గోధుమలు, ఆవునెయ్యి స్వల్పముగ సైంధవలవణము వీనిని పథ్యమునందుపయోగించవలయును.

## సర్వోపదంశహరసఘృతమ్

మూ. శుద్ధంరసంపిచుమితం ద్విబలింపరిమర్ద్య
సర్పిర్ద్విభాగనవనీతమపిపరిమర్ద్య
వస్త్రేప్రలిప్యపిచుమన్దవివర్ణశాఖామ్
సంవేష్టయే స్నుతముఖం పరిదీప్యవర్తిమ్. ౫౯

పట్వాదికంరసఘృతేచ వివర్జనీయమ్. ౫౬

తా:—శుద్ధరసమొకకర్షము, శుద్ధగంధకము రెండుకర్షములుగ్రహించి కజ్జలిచేసి అందు వెన్న అరుకర్షములు కలిపి వస్త్రమునకుపూసి ఆకులులేని వేపపుల్లకుచుట్టి వెలిగించి తలక్రిందుగపట్టుకొని అందుండిస్రవించు ఘృతబిందువులను కాచపాత్రయందుపట్టి యుంచుకొని తమలపాకుపై మూడు మొదలు అయిదుబిందువులవరకును వైచి సేవించినయెడల ఉపదంశవ్రణములు నశించును. ఈరసఘృతమును సేవించునపుడు కట్వామ్లలవణరసములను వర్జించవలయును.

ఉపదంశేపూగాదియోగః

మూ. ద్విపలం చిక్కణంపూగం ద్వికర్షం సింధుసస్యకమ్
కర్కారుత్వక్కర్షమితా భృష్టమేతత్త్రికంభవేత్. ౫౭
జమ్బీరదరగతంతుత్థం పుటపాకవిధానతః
పక్వంచణకమానంతు సర్వమేతత్సుఖల్వకే. ౫౮
జమ్బీరసలిలైర్మర్ద్యం గాఢంసిద్ధందినత్రయాత్
వృదాకువీరుచ్ఛదనలిప్తం ప్నాతం నివారయేత్. ౫౯
ఉపదంశంచన్ద్రికశ్చ వ్రణం పూతిప్రమేహకమ్
శర్కరాసహితంపథ్యం గోధూమాన్నం ఘృతప్లుతమ్. ౬౦

తా:—రెండుపలముల పీటీవక్కలు, రెండుకర్షముల వావిలిగింజలు, ఒకకర్షము బూడిద గుమ్మడికాయ చెక్కలు వీనిని మాడ్చి యుంచుకొని నిమ్మకాయలోపెట్టి పుటపాకవిధానముగ వండిన మైలతుత్థమును ఒక శనగగింజ పరిమాణముగ్రహించి అన్నిటినొకటిగ ఖల్వమునందువైచి నిమ్మకాయరసముతో మూడుదినములు మర్దించి గురిగింజప్రమాణము ఔషధమును తమలపాకులోపెట్టి భక్షించి గోధూమాన్నమును చక్కెర నెయ్యి వీనితో కలపి భుజించుచుండినయెడల ప్నాత (గుంటకొరుకు), ఉపదంశము, చంద్రికము (సవాయిమచ్చలు), పూతిప్రమేహము (గనోరియా) ఇవి నశించును.

ఉపదంశేలేపః

మూ. పలమాత్రేకటుతైలే ద్వ్యూషంసిక్థశ్చ కర్షమేవపృథక్
కమ్పిల్లకం విరోజా సిన్దూరసౌరకశ్చైవ. ౬౧

సితవస్త్రేసంలిప్య వ్రణోపరిస్థాపయేత్సమ్యక్

క్షతభూ దేశంసర్వం సశూకదోషం ఫిరజ్గజం హన్యాత్. ౬౩

శస్త్రకృతం నఖజాతం దన్తజమాశువ్రణాం శిఖిజమ్

దృష్ట్వాప్రత్యయమేతత్ప్రకాశితం బాలబోధాయ. ౬౪

తా:—ఒకపలము ఆవనూనె, మైనము అర్ధపలము, కంపిల్లకము, గంధఫెరోజా, గంగసిందూరము, మురదారశృంగి ఇవి ప్రత్యేకము ఒక్కొకకర్షము గ్రహించి, వీనన్నిటిని ఒక నిత్తడి పాత్రయందుచేర్చి పొయిమీదపెట్టి సన్నపుసెగను కరగించి బాగుగకలియబెట్టుచు పక్వముచేసి యుంచుకొని తెల్లనిగుడ్డపై ప్లాస్త్రివలెపూసి వ్రణములపై వేయవలయును. ఈప్లాస్త్రివలన గాయములు, శూకదోషములు, ఫిరంగిరోగమువలనగలిగినవ్రణములు, నఖదంతక్షతములవలనగలిగిన వ్రణములు, అగ్నిదగ్ధవ్రణములు ఇవినశించును. ఇయ్యవి దృష్టప్రత్యయయోగములగుటచే ఎల్లరకు దెలియుటకై ఈ గ్రంథకర్తచే ప్రకటింపబడినది.

## ఉపదంశేపథ్యమ్

మూ. శాల్యోదనం తథాసూపస్తువరీణాం ఘృతం మధు

గోధూమ సైన్ధవం శిగ్రు బింబ్బి కోశాతకీఫలమ్

ఆర్ద్రకం జలమన్దోష్ణం హితమత్రప్రకీర్తితమ్. ౬౫

తా:—శాల్యన్నము, కందిపప్పు, నెయ్యి, తేనె, గోధుమలు, సైంధవలవణము, మునగకాయలు, దొండకాయలు, బీరకాయలు, అల్లము, వెచ్చనినీళ్ళు ఇయ్యవి ఉపదంశరోగులకు హితకరములుగ నుండును.

## ఉపదంశేఅపథ్యమ్

మూ. దివానిద్రాం మూత్రవేగం గుర్వన్నం మైథునం గుడమ్

ఆయాసమమ్లం తక్రంచ వర్జయే దుపదంశవాన్. ౬౬

తా:—పగటినిద్ర, మూత్రవేగము నాపుకొనుట, గురుపదార్థములు, సంభోగము, బెల్లము, దేహపరిశ్రమ, పుల్లనిపదార్థములు, మజ్జిగ వీనిని ఉపదంశరోగులు వర్జించవలయును.

మూ. అక్రియాచ్ఛేఫసోవృద్ధిం యోఽభివాఞ్ఛతి మూఢధీః
వ్యాధయస్తస్యజాయన్తే దశచాష్టౌచశూకజాః. ౧

తా:—మూఢుడగువాడు అక్రియముగ మేఢ్రమును వృద్ధినొందించదలచి జలమునందుండు కప్పవంటి విషజంతువును ఔషధములలోజేర్చి పూసికొనుటచే పదునెనిమిదివిధములగు శూకదోషములు జనించుచున్నవి.

సర్షపికామాహ

మూ. గౌరసర్షపసంస్థానాశూకదుర్భగ (దుర్భగ్న) హేతుకా
పిటికాశ్లేష్మవాతాభ్యాం జ్ఞేయాసర్షపికాతుసా. ౨

తా:—శూకదోషమువలనను, దుష్టమైన యోనిగల స్త్రీసంభోగమువలనను కఫవాతములు ప్రకోపమునొంది తెల్లఆవాలవంటి పొక్కులనుగలిగించును. దీనిని సర్షపికయను శూకదోషమనియెదరు.

అష్ఠీలికామాహ

మూ. కఠినావిషమైర్భగ్నై ర్వాయునాఽష్ఠీలికా భవేత్.

తా:—వక్రములును విషమములునునగు శూకములతోగూడిన ఔషధములను మేఢ్రమునందు పూయుటనే కఠినమగు గుబురుపులు జనించును, దీనిని అష్ఠీలికాయని వచించెదరు.

గ్రథితమాహ

మూ. శూకైర్యత్పూరితంశశ్వ ద్గ్రథితం నామతత్కఫాత్. ౩

తా:—ఎల్లప్పుడును శూకములచేనిండియుండుటచే కఫముప్రకోపించి గ్రథితమను శూకదోషమును కలిగించును.

కుమ్భికామాహ

మూ. కుమ్భికారక్తపిత్తోత్థా జామ్బవాస్థినిభాఽశుభా.

మూ. తుల్యజాం త్వలజీంవిద్యా ద్యథోక్తాఞ్చవిచక్షణైః- ౪

తా:—ప్రమేహపిటికలలో జెప్పబడిన అలజీలక్షణములతో సమానమైన లక్షణములుగల పిటికను అలజియని యెరుంగవలయును-

మృదితమాహ

మూ. మృదితం పీడితంయత్తు సంరబ్ధం వాతకోపతః.

తా:—శూకలేపానంతరము శిశ్నమునుమర్దించినయెడల వాతముపరికోపించి వాపునుకలిగించును. ఇయ్యది మృదితమను శూకదోషమనబడును.

సమ్మూఢపిటికామాహ

మూ. పాణిభ్యాం భృశసమ్మూఢే సమ్మూఢపిటికాభవేత్. ౫

తా:—శూకలేపానంతరము రెండుచేతులతో నధికముగ శిశ్నమును నలిపినయెడల ముఖములేని కురుపులు జనించును, దీనిని సమ్మూఢపిటికయను శూకదోషమని యెఱుంగవలయును.

అవమన్థమాహ

మూ. దీర్ఘాబహ్వ్యశ్చపిటికా దీర్యన్తే మధ్యతస్తుయాః
సోఽవమన్థః కఫాసృగ్భ్యాం వేదనారోమహర్షకృత్. ౬

తా:—శూకలేపమువలన కఫరక్తములు రెండును పరికోపించి పొడవుగను మధ్యచీలినటులను ండు కురుపులను అనేకముగజనింపజేయును. దీనిని అవమంథమను శూకదోషమనియెదరు. ఈ వ్యాధి యందు వేదన గగుర్పాటునుగలుగును.

పుష్కరికామాహ

మూ. పిటికాభిశ్చితాయాతు పిత్తశోణితసమ్భవా
పద్మకర్ణికసంస్థానా జ్ఞేయాపుష్కరికాచసా. ౭

తా:—శూకలేపముచే పిత్తరక్తములు ...

మూ. స్పర్శహానింతుజనయే చ్ఛోణితం శూకదూషితమ్.

తా:—శూకదోషమువలన రక్తము చెడి స్పర్శజ్ఞానములేని పిటికలుజనించును. దీనిని స్పర్శహాని యను శూకదోషమనియెదరు.

త్వక్పాకమాహ

మూ. వాతపిత్తకృతోజ్ఞేయ స్త్వక్పాకోజ్వరదాహకృత్. ౮

తా:—శూకదోషమువలన వాతపిత్తములు ప్రకోపించి మేఢ్రచర్మమును పుండగునటుల జేయును. దీనిని త్వక్పాకమను శూకదోషమనియెదరు. దీనియందుజ్వరమూ, తాపము ఇవి కలుగును.

ఉత్తమామాహ

మూ. ముద్గమాషోపమారక్తా రక్తపిత్తోద్భవాచసా
వ్యాధిరేషోత్తమానామ శూకాజీర్ణనిమిత్తజః. ౯

తా:—శూకదోషమువలన రక్తపిత్తములు ప్రకోపించి పెసలు, మినుములు వీనియాకారము వంటి యాకారముగలవియు, రక్తవర్ణముగనుండునవియునగు కురుపులనుకలిగించులు. దీనిని ఉత్తమయను శూకదోషమని వచించెదరు.

శతపోనకమాహ

మూ. ఛిద్రైరణుముఖై ర్లిఙ్గం చితంయస్యసమన్తతః
వాతశోణితజోవ్యాధి స్సజ్ఞేయ శ్శతపోనకః. ౧౦

తా:—శూకలేపమువలన వాతరక్తములు ప్రకోపించి శిశ్నమునందంతటను సన్ననిరంధ్రము లనుకలిగించును. దీనిని శతపోనకమను శూకదోషమనియెదరు.

శోణితార్బుదమాహ

మూ. కృష్ణై స్స్ఫోటై స్సరక్తాభిః పిటికాభి ర్నిపీడితమ్
యస్యవాస్తురుజశ్చోగ్రా జ్ఞేయంతచ్ఛోణితార్బుదమ్. ౧౧

మూ. మాంసదోషేణజానీయా దర్బుదంమాంససమ్భవమ్:  ౧౨

తా:—శూకదోషమువలన శిశ్నమునందలి [illegible]సము దుష్టమై కురుపులుజనించినయెడల మాంసార్బుదమనబడును.

మాంసపాకమాహ

మూ. శీర్యన్తేయస్యమాంసాని యస్యసర్వాశ్చవేదనాః
విద్యాత్తం మాంసపాకన్తు సర్వదోషకృతంభిషక్.  ౧౩

తా:—శూకదోషమువలన శిశ్నమునందు మాంసము కుళ్ళి నానాటికి మాంసము ఊడిపోవుచు వాతపిత్తకఫప్రకోపమువలన జనించునొప్పి, మంట, వాపు మొదలగు వేదనలుకలిగియున్నయెడల మాంసపాకమని వచించెదరు. ఇయ్యదిత్రిదోష ప్రకోపమువలన జనించును.

విద్రధిమాహ

మూ. విద్రధింసన్నిపాతేన యథోక్త మభినిర్దిశేత్.  ౧౪

తా:—శూకదోషమువలన సన్నిపాతవిద్రధిలక్షణములతో సమానలక్షణములుగల కురుపుజనించినయెడల విద్రధియను శూకదోషమనియెఱుంగవలయును.

తిలకాలకానాహ

మూ. కృష్ణానిచిత్రాణ్యథవాశూకాని సవిషాణితు
పాతితానిపచన్త్యాశు మేఢ్రంనిరవశేషతః.  ౧౫
కాలానిభూత్వామాంసాని శీర్యన్తే యస్య దేహినః
సన్నిపాతసముత్థాంశ్చ తాన్విద్యా త్తిలకాలకాన్.  ౧౬

తా:—నల్లగగాని చిత్రవర్ణముగగాని యుండు విషయుక్తములగు శూకములను లేపముచేయుటచే శిశ్నముఅంతయుపుండై మాంసమునల్లనై నానాటికి ఊడిపడుచుండినయెడల దానిని తిలకాలకమను శూకదోషమని వచించెదరు. ఇయ్యది సన్నిపాతముచే జనించును.

శూకదోషేఽసాధ్యత్వమాహ

మూ. తత్రమాంసార్బుదంయత్తు మాంసపాకశ్చ యస్స్మృతః

ము అనునియ్యది అసాధ్యములుగనుండును.

శూకదోషచికిత్సా

మూ. హితశ్చసర్పిషఃపానం పథ్యఞ్చాపివిరేచనమ్
హితశ్శోణితమోక్షశ్చ శూకరోగేషుదేహినామ్. ౧౮

తా:—శూకదోషములందు వ్రణహరములగుఘృతములను పానముచేయుట, విరేచనౌషధములను సేవించుట, రక్తమోక్షణము అను నీచికిత్సలు హితకరములుగ నుండును.

సార్షపీచికిత్సా

మూ. ఉల్లిఖ్యసార్షపీం తాలపత్రేణాథప్రలేపయేత్
త్రికటుత్రిఫలాలోధ్రై ర్గోమూత్రపరిపేషితైః
క్రియేయమవమన్థేఽపి రక్తంశోధ్యంతథోభయోః. ౧౯

తా:—సర్షపికయను శూకదోషమునందు మొదట రక్తమోక్షణముచేసి తాలపత్రముచే పొక్కులనుగీచివైచి పిమ్మట త్రికటుకములు, త్రిఫలములు, లొద్దుగపట్ట వీనిని గోమూత్రముచే బాగుగ మర్దించి లేపనముచేయవలయును. అవమంథమను శూకదోషమునందును ఈచికిత్సాక్రమమునే చేయవలయును. మఱియు పై రెంటియందును రక్తశోధన చికిత్సలను చేయవలెను.

అష్ఠీలికాచికిత్సా

మూ. అష్ఠీలాయాం హృతేరక్తే శ్లేష్మగ్రన్థిక్రియాం చరేత్- ౨౦

తా:—అష్ఠీలయను శూకదోషమునందు మొదట రక్తమోక్షణముచేసి కఫగ్రంథిచికిత్సలను చేయవలయును.

కుమ్భికాచికిత్సా

మూ. కుమ్భికాయాంహరేద్రక్తం పక్వాయాంశోధితేవ్రణే
తిన్దుకత్రిఫలాలోధ్రై ర్లేప స్తైలఞ్చరోపణమ్
అలజ్యాంహృతరక్తాయాం పూర్వవత్క్రియాక్రమః. ౨౧

తా:—కుమ్భికయను శూకదోషమునందు మొదట రక్తమోక్షణమును చేయవలయును. ఇయ్యది

ను రక్తమోక్షణముచేసి ఈచికిత్సలనే చేయవలయును.

## గ్రథితచికిత్సా.

మూ. స్వేదయేద్గ్రథితంపశ్చా న్నాడీస్వేదేనబుద్ధిమాన్
సుఖోష్ణై రుపనాహైశ్చ వ్రణోక్తై రుపనాహయేత్. ౨౨

తా:—గ్రథితమను శూకదోషమునందును మొదట రక్తమోక్షణమును, నాడీస్వేదమును చేసి పిమ్మట వ్రణచికిత్సయందు చెప్పబడిన సుఖోష్ణములగు లేపాదులను చేసి కట్టుకట్టవలయును.

## ఉత్తమాచికిత్సా.

మూ. ఉత్తమాఖ్యాన్తుపిటీకాం సంస్వేద్యబడిశోద్ధృతామ్
కల్కచూర్ణైఃకషాయాణాం క్షౌద్రయుక్తైరుపాచరేత్. ౨౩

తా:—ఉత్తమయను శూకదోషమునందు మృదుస్వేదముచేసి బడిశయంత్రముచే పిటికను తీసివైచి మద్ది మొదలగు కషాయరసముగల పట్టలయొక్క కల్కమునందుగాని చూర్ణమునందుగాని తేనెనుకలిపి మర్దించి పైనపూసి కట్టుకట్టవలయును.

## పుష్కరీ మూఢయోశ్చికిత్సా

మూ. క్రియాఃపిత్తవిసర్పోక్తాః పుష్కరీమూఢయోర్హితాః. ౨౪

తా:—పుష్కరిక, సంమూఢపిటిక యను శూకదోషములందు పిత్తవిసర్పచికిత్సలనే చేయవలయును.

## త్వక్పాకాదౌచికిత్సా

మూ. త్వక్పాకే స్పర్శహానౌచ సేచయే న్మృదితంపునః
బలాతైలేన కోష్ణేన మధురైశ్చోపనాహయేత్. ౨౫

తా:—త్వక్పాకము, స్పర్శహాని, మృదితము అను నీమూడు శూకదోషములందును కదుష్ణముగనుండు బలాతైలముచే సేచనముచేసి మధురద్రవ్యములనునూరి పట్టువైచి కట్టుకట్టవలయును.

## శతపోనకచికిత్సా

మూ. రసక్రియా విధాతవ్యా లిఖితేశతపోనకే

త్రిఫలములు వీని చేసిద్ధముచేయబడిన రసక్రియను రోపణార్థము లేపముచేయవలయును. పిమ్మట పృథక్పర్ణ్యాది గణద్రవ్యములచే సిద్ధముచేయబడిన తైలమును పూయవలయును.

రసక్రియయన:—"త్వత్తున్యగ్రోధవర్గస్యత్రిఫలాయా స్తథైవచరసక్రియాంరోపణార్థే విదధీతయథాక్రమమ్." అనియు,

పృథక్పర్ణ్యాగణము:—" పృథక్పర్ణ్యాత్మగుప్తాచ హరిద్రేమాలతీ సితా కాకోల్యాదిశ్చ యోజ్యస్స్యాద్విపజా రోపణే ఘృతే".

కోలపొన్న, దురదగొండి, పసుపు, మ్రానిపసుపు, తెల్లజాజిపూలు, కాకోలి, క్షీరకాకోలి, జీవకము, ఋషభకము, ముద్గపర్ణి, మాషపర్ణి, మేద, మహామేద, తిప్పతీగ, కర్కాటకశృంగి, వెదురుప్పు, పద్మకాష్ఠము, ప్రపౌండరీకము, ఋద్ధి, వృద్ధి, ద్రాక్ష, మనుబాల, అతిమధురము వీనిచేసిద్ధముచేయబడిన ఘృతమునుగాని తైలమునుగాని పూయవలయుననియు బృందమాధవమున జెప్పబడియున్నది.

## శోణితార్బుదచికిత్సా

మూ. రక్తవిద్రధివచ్చాపి క్రియాశోణితజేఽర్బుదే. ౨౭

తా:—రక్తార్బుదమను శూకదోషమునందు రక్తవిద్రధి చికిత్సలనే చేయవలయును.

## మాంసార్బుదచికిత్సా.

మూ. మాంసార్బుదేప్రకుర్వీత క్రియాంసద్యోవ్రణోదితామ్
త్రిఫలాగుగ్గులుశ్చాపి విశేషేణావచారయేత్. ౨౮

తా:—మాంసార్బుదమునందు సద్యోవ్రణచికిత్సలను చేయవలయును, మఱియు త్రిఫలాగుగ్గులును సేవించునటుల చేయవలయును.

## మాంసపాకచికిత్సా.

మూ. మాంసపాకేవటాద్యస్య గణస్యవిధివత్కృతైః
కషాయచూర్ణకల్కైశ్చ సేకోద్ధూలనలేపనమ్. ౨౯

తా:—మాంసపాకమను శూకదోషమునందు న్యగ్రోధాదిగణ ద్రవ్యములచే సిద్ధముచేయబడిన కషాయముచే సేకమును, మృదుచూర్ణముచే ఉద్ధూలనమును, కల్కముచే లేపమును చేయవలయును.

## విద్రధిచికిత్సా

పచారములు, ఉష్ణోపచారములు, ఉపవాసము, ఆహారము వీనిని క్రమముదప్పి సేవించుట, ఎండ, శ్రమ, భయము వీనిచేబడలినపుడు విశ్రమించకనే శీతోదకమును పానముచేయుట, అజీర్ణపదార్థములను భుజించుట, భుజించినఆహారము జీర్ణముగాకమునుపే మరలభుజించుట, వమనాదిపంచకర్మలను శాస్త్రవిరుద్ధముగజేసికొనుట, క్రొత్తబియ్యపుఅన్నము, పెరుగు, మత్స్యములు, ఉప్పు, పులుసు వీనిని అధికముగ భుజించుట, మినుములు, ముల్లంగి, పిష్టపదార్థములు, నువ్వులు, పాలు, బెల్లము వీనిని అధికముగసేవించుట, అన్నము జీర్ణముకాకుండునపుడు సంభోగముచేయుట, పగటినిద్ర, బ్రాహ్మణులను గురువులను ధిక్కరించుట, పాపకార్యములనుచేయుట అనునీకారణములచేత వాతాదిదోషములు ప్రకోపించి చర్మము, రక్తము. మాంసము, లసీక అనువానిని దూషింపజేసి కుష్ఠవ్యాధిని కలిగించుచున్నవి. కాబట్టి వాతము, పిత్తము, శ్లేష్మము, చర్మము, రక్తము, మాంసము, లసీక అను నీయేడును సప్తమహాకుష్ఠములకును, ఏకాదశక్షుద్రకుష్ఠములకును కారణమని యెఱుంగవలయును.

## కుష్ఠసఙ్ఖ్యామాహ.

మూ. కుష్ఠానిసప్తధాదోషైః పృథగ్ద్వన్ద్వైస్సమాగతైః
సర్వేష్వపితిృదోషేషువ్యపదేశోఽధికత్వతః. ౬

తా:—కుష్ఠవ్యాధి వాత పిత్త శ్లేష్మములచేతను, దోషద్వయ సంసర్గముచేతను, సన్నిపాతముచేతను జనించుటవలన యేడువిధములగుచున్నది. కుష్ఠములన్నియు త్రిదోషప్రకోపమువలన జనించునవియైనను త్రిదోషములలో నేది ప్రధానముగనుండునో దానిచే జనించినటుల వ్యవహరింపబడుచున్నవి.

## కుష్ఠపూర్వరూపాణి.

మూ. అతిశ్లక్ష్ణఖరస్పర్శ స్వేదాస్వేదావివర్ణతా
దాహఃకణ్డూ స్త్వచిస్వాపస్తోదఃకోఠోన్నతిశ్శ్రమః.
వ్రణానామధికంశూలం శీఘ్రోత్పత్తిశ్చిరస్థితిః ౭
రూఢానామపిరూక్షత్వంనిమిత్తేల్పేఽపికోపనమ్
రోమహర్షోఽసృజఃకార్ష్ణ్యం కుష్ఠలక్షణమగ్రిజమ్. ౮

తా:—కుష్ఠము జనించుచోట చేతితో స్పృశించినపుడు మిక్కిలి నునుపుగగాని గరగరలాడుచుగాని ఉండుట, అధికముగ చెమటపట్టుట లేక చెమటపట్టకుండుట, వర్ణముమారుట, మంట, దురద, స్పర్శజ్ఞానము నశించుట, సూదులతో పొడిచినటులపోటు, దద్దులులేచుట, శ్రమగలుగుట, కురుపులు శా

మూ. కృష్ణారుణం కపాలాభం యద్రూక్షం పరుషం తను
కాపాలం తోదబహులం తత్కుష్ఠం విషమంస్మృతమ్. ౧౦

తా:—నల్లగను, ఎఱ్ఱగను, కుండపెంకువలె మధ్యభాగమున కొంచెము యెత్తుగను, రూక్షముగను, గరుకుగను, పలుచగను, పోట్లు అధికముగను ఉండునది కపాలకుష్ఠమనబడును. ఇయ్యది అసాధ్యముగనుండును.

ఉదుమ్బరకుష్ఠమాహ

మూ. రుగ్దాహరాగకణ్డూభిః పరీతం రోమపిఞ్జరమ్
ఉదుమ్బరఫలాభాసం కుష్ఠమౌదుమ్బరంవదేత్. ౧౧

తా:—బాధ, మంట, ఎఱ్ఱనిరంగు, దురద వీనితోకూడి కపిలవర్ణముగలరోమములతోకూడి మేడిపండువలెనుండు కుష్ఠము ఔదుంబరకుష్ఠమనబడును.

మణ్డలకుష్ఠమాహ

మూ. శ్వేతం రక్తం స్థిరం స్త్యానం స్నిగ్ధముత్సన్నమణ్డలమ్
కృఛ్రమన్యోన్య సంయుక్తం కుష్ఠం మణ్డలముచ్యతే, ౧౨

తా:—తెల్లగను, ఎఱ్ఱగను, కఠినముగను, నీరుతోకూడినదిగను, ఎత్తుగనుండు మచ్చకలిగి ఒకదానితోనొకటికలిసికొనినదిగను ఉండుకుష్ఠము మండలకుష్ఠమనబడును. ఇయ్యది కృఛ్రసాధ్యముగనుండును.

ఋష్యజిహ్వామాహ

మూ. కర్కశంరక్తపర్యన్తమన్తశ్శ్యావంసవేదనమ్
యదృష్యజిహ్వాసంస్థాన మృష్యజిహ్వంతదుచ్యతే. ౧౩

తా:—గరుకుగను, చుట్టును యెఱ్ఱగను, నడుమనల్లగను, బాధతోకూడినదిగను, దుప్పినాలుకవంటి ఆకారముగలదిగను ఉండుకుష్ఠము ఋష్యజిహ్వమనబడును.

పుణ్డరీకమాహ

మూ. సుస్వేదం రక్తపర్యన్తం పుణ్డరీకదలోపమమ్
రక్తాన్తర్దాహకణ్డ్వాఢ్యం చితం పద్మమివాంబుభిః

సురదవీనితోకూడినదిగను, ఎత్తుగను, ఎఱ్ఱగనునుండు కుష్ఠము పుండరీకకుష్ఠమనబడును.

సిధ్మకుష్ఠమాహ

మూ, సితంతామ్రం తనుచ యద్రజో ఘృష్టం విముఞ్చతి
ప్రాయశ్చోరసితత్సిధ్మమలాబుకుసుమోపమమ్, ౧౫

తా:—తెల్లగను, ఎఱ్ఱగను, పలుచగను ఉండిచేతితో రుద్దినయెడల పిండివలె పొడిరాలుచు సొరపువ్వులతో సమానముగనుండునది సిధ్మకుష్ఠమనబడును. ఈవ్యాధిప్రాయికముగ రొమ్మునజనించు చుండును.

కాకణన్తికకుష్ఠమాహ.

మూ. పూర్వంరక్తఇ్చ కృష్ణఇ్చ కాకణన్తీ ఫలోపమమ్
సదాహ మస్పర్శసహం సపాకం తీవ్రవేదనమ్. ౧౬

యత్కాకణన్తికావర్ణం సపాకం తీవ్రవేదనమ్
త్రిదోషలిఙ్గంతత్కుష్ఠం కాకణం నైవసిధ్యతి. ౧౭

తా:—కుష్ఠముజనించినచోట గురిగింజవలె పూర్వభాగము ఎఱ్ఱగను, వెనుకభాగము నల్లగను, మంటతోకూడి తాకినపుడు ఓర్వలేకుండునదిగను, పుండగునదిగను, తీవ్రమైన బాధతోకూడినదిగను ఉండునది కాకణంతీ కుష్ఠమనబడును. ఇయ్యది త్రిదోషములచే జనించుటవలన అసాధ్యముగనుండును.

ఏకాదశక్షుద్రకుష్ఠాని-తేషు
చర్మకుష్ఠ గజచర్మకుష్ఠయోర్లక్షణమ్

మూ- అస్వేదనం మహావాస్తు యన్మత్స్యశకలోపమమ్
తదేకకుష్ఠంచర్మాఖ్యం బహలంహస్తిచర్మవత్- ౧౮

తా:—చెమటపట్టకుండుట, విశాలప్రదేశమున పెద్దదిగ జనించుట, మత్స్యశకలమువంటి వర్ణము గలిగియుండుట అను లక్షణములుగలది ఏకకుష్ఠమనియు, గజచర్మమువలె దట్టముగను, కఱుకుగను ఉండునది గజచర్మమనియు నెఱుంగవలయును.

కిటిభకుష్ఠమాహ

మూ- శ్యావంకిణఖరస్పర్శం పరుషం కిటిభంమతమ్- ౧౯

మూ- వైపాదికం పాణిపాదస్ఫుటనం తీవ్రవేదనమ్- ౨౦

తా:—హస్తపాదములయందు పగిలి తీవ్రవేదనగలది వైపాదిక కుష్ఠమనబడును.

అలసకకుష్ఠమాహ

మూ- కణ్డూమద్భిస్సరాగైశ్చ గణ్డైరలసకంవదేత్- ౨౧

తా:—దురదగలిగి ఎఱ్ఱగనుండు దద్దులతో కూడియుండునది అలసక కుష్ఠమనబడును.

దద్రుమణ్డలకుష్ఠమాహ

మూ- సకణ్డురాగపిటికం దద్రుమణ్డలముద్గతమ్- ౨౨

తా:—దురదగలిగి ఎఱ్ఱని దద్దులతో కూడిన మచ్చలు పైకిపొంగి ఉబ్బినటులనుండునది దద్రుమండలకుష్ఠమని యెఱుంగవలయును.

చర్మదలకుష్ఠమాహ

మూ- రక్తంసశూలం కణ్డూమత్సస్ఫోటం యద్దలయత్యపి
తచ్చర్మదలమాఖ్యాత మస్పర్శసహముచ్యతే- ౨౩

తా:—ఎఱుపు, నొప్పి దురద వీనితో కూడి పగిలి నీరు గారుట, చేతితో తాకినయెడల నోర్వలేకుండుట ఈలక్షణములుగలది చర్మదలమనబడును.

పామాకచ్ఛ్వోర్లక్షణమాహ

మూ- సూక్ష్మాబహ్వ్యఃపిటికాస్స్రావవత్యఃపామేత్యుక్తాఃకణ్డుమత్యస్సదాహాః
సైవస్ఫోటైస్తీవ్రదాహైరుపేతాజ్ఞేయాపాణ్యోఃకచ్ఛురుగ్రాస్ఫిజోశ్చ-

తా:—మిక్కిలి చిన్నవియు, దురద, మంట, చీము వీనితో కూడినవనియునగు అనేకములైన కురుపులు జనించినయెడల పామయనబడును. ఇదియే చేతులయందును పిఱ్ఱలయందును జనించి తీవ్రమైన బొబ్బలు, మంట వీనితో కూడియుండెనేని కచ్ఛువనబడును.

చినయెడల విస్ఫోటకుష్ఠమనబడును.

## రకసామాహ

మూ- కణ్డూమన్వితాయాపిటికా శరీరేసంస్రావహీనారకసోచ్యతేసా- ౧౬

తా:—శరీరమునందు దురదతోకూడిన బొబ్బలుజనించి స్రావము లేకుండినయెడల రకస యను కుష్ఠమని చెప్పబడును.

## శతారుమాహ

మూ. రక్తంశ్యావం సదాహార్తి శతారుస్స్యాద్బహువ్రణమ్. ౧౭

తా:—ఎఱ్ఱగనల్లగనుండునట్టియు, మంట నొప్పి వీనితోకూడినట్టియు అనేకవ్రణములు గలది శతారుకుష్ఠ మనబడును.

## విచర్చికామాహ

మూ- సకణ్డూః పిటికా శ్యావా బహుస్రావావిచర్చికా- ౧౮

తా:—దురదతోకూడిన నల్లనిబొబ్బలుజనించి పూయాములను స్రవింపుచుండినయెడల విచర్చికయని యెఱుంగవలయును.

ఈగ్రంథకర్త క్షుద్రకుష్ఠములలో పామాకచ్ఛువులను రెంటిని ఒకటిగను, వైపాదికవిచర్చికల నొకటిగను, రకసకుష్ఠమును నొకదానిని సుశ్రుతమతానుసారముగను గ్రహించి క్షుద్రకుష్ఠములు పదునొకండని వివరించెను. ఈవిషయమున భోజుడు:—

" దోషాఃప్రదూష్య త్వఙ్మాంసం పాణిపాదసమాశ్రితాః
పిటికాం జనయన్త్యాశు పామాకణ్డూసమన్వితామ్
దాల్యతేత్వఖరారూక్షా పాణ్యోర్జ్ఞేయావిచర్చికా
పాదే విపాదికాజ్ఞేయా స్థానాన్యత్వా ద్విచర్చికా " అని వచించెను.

## కుష్ఠానాందోషత్రయస్యనియతలిఙ్గమాహ

మూ. ఖరం శ్యావారుణం రూక్షం వాతకుష్ఠం సవేదనమ్
పిత్తాత్ప్రకుథితం దాహరాగస్రావాన్వితంమతమ్. ౧౯

జనించిన కుష్ఠమనియు, ... కుష్ఠముచేజనించిన కుష్ఠమనియు, చమ్మగిలుట, ఘనముగనుండుట, నునుపుగనుండుట, దురద, శైత్యము, గురుత్వము ఈ లక్షణములుగలది కఫముచేజనించిన కుష్ఠమనియు, రెండేసిదోషముల లక్షణములుగలది ద్వంద్వజకుష్ఠమనియు, త్రిదోషలక్షణములుగలది సన్నిపాతకుష్ఠమనియు తెలియవలయును.

## సప్తధాతుగతకుష్ఠలక్షణం క్రమేణోచ్యతే

మూ. త్వక్థస్సై వైవర్ణ్యమఙ్గేషు కుష్ఠేరౌక్ష్యఞ్చ జాయతే
త్వక్స్వాపోరోమహర్షశ్చ స్వేదస్యాప్యప్రవర్తనమ్. ౩౦

తా:—కుష్ఠము చర్మము అనగా రసధాతువు నాశ్రయించి జనించినయెడల శరీరవర్ణము మారుట, రూక్షముగలుగుట, స్పర్శజ్ఞానముపశించుట, అధికముగ చెమటవెడలుట అనులక్షణములు కలుగును.

## రక్తగతకుష్ఠమాహ

మూ. కణ్డూర్విపూయకశ్చైవ కుష్ఠేశోణితసంశ్రితే. ౩౧

తా.—రక్తగతకుష్ఠమునందు దురద, అధికముగ చీముగారుట అనులక్షణములుకలుగును.

## మాంసగతకుష్ఠమాహ

మూ- బాహుల్యం వక్త్రశోషశ్చ కార్కశ్యం పిటికోద్గమః
తోదస్స్ఫోటస్థిరత్వఞ్చ కుష్ఠేమాంససమాశ్రితే- ౩౩

తా:—మాంసగత కుష్ఠమునందు మండలములు పెద్దవియగుట, నోరెండుట, గరగరలాడుట, సన్నని బొబ్బలుజనించుట, సూదులతో పొడిచినటుల బాధ, పెద్దకురుపులగుట, జనించినచోటనే స్థిరముగ నుండుట అనులక్షణములు గలుగును.

## మేదోగతకుష్ఠమాహ

మూ. దౌర్గన్ధ్యంగాత్రదోషశ్చపూయోత్థాఃక్రిమయస్తథా
గాత్రాణాం భేదనఞ్చాపి కుష్ఠేమేదస్సమాశ్రితే. ౩౪
కౌణ్యంగతిక్షయోఽఙ్గానాం సమ్భేదఃక్షతసర్పణమ్

జనించుట, అవయవములలో పగులగొట్టినటుల బాధ, చేతివేళ్ళు నశించుట, అవయవములు స్వకార్యము లందసమర్థములగుట, శరీరమంతయు గాయములవలె పగిలి వ్రణములగుట, పూర్వోక్తరసాది ధాతుగత కుష్ఠలక్షణములన్నియు జనించుట అనునివి కలుగును.

అస్థిమజ్జాద్వయగతకుష్ఠమాహ

మూ. నాసాభఙ్గోఽక్షిరాగశ్చ క్షతేషు కృమిసమ్భవః
స్వరోపఘాతశ్చ భవేదస్థిమజ్జాసమాశ్రితే. ౩౬

తా:—అస్థిగత కుష్ఠమునందును, మజ్జాగతకుష్ఠమునందును, నాసాభంగము, నేత్రములెఱ్ఱగ నుండుట, వ్రణములయందు కృములుజనించుట, స్వరభంగము అనునీ లక్షణములు కలుగును.

శుక్రగతకుష్ఠమాహ

మూ. దమ్పత్యోః కుష్ఠబాహుల్యాద్దుష్టశోణితశుక్రయోః
యదపత్యంతయోర్జాతం జ్ఞేయంతదపికుష్ఠితమ్. ౩౭

తా:—భార్యాభర్తలిరువురికిని కుష్ఠము బలముగానుండినయెడల వారిశుక్రశోణితములు దుష్టములగును. అట్టివారికి జనించినశిశువు కుష్ఠరోగముచే బాధింపబడును. ఇయ్యది శుక్రగతకుష్ఠమన బడును. దీనియందు పైజెప్పబడిన రసరక్తమాంసమేదోమజ్జాస్థిగతకుష్ఠలక్షణములుగూడ కలిగియుండును.

కుష్ఠసాధ్యాసాధ్యమాహ

మూ. సాధ్యంత్వగ్రక్తమాంసస్థం వాతశ్లేష్మాధికఞ్చయత్
మేదోగం ద్వన్ద్వజం యాప్యం వర్జ్యం మజ్జాస్థిసంశ్రితమ్. ౩౮
కృమితృడ్దాహమన్దాగ్ని సంయుక్తం యత్త్రిదోషజమ్
ప్రభిన్నంప్రస్రుతాఙ్గఞ్చ రక్తనేత్రంహతస్వరమ్
పఞ్చకర్మగుణాతీతంకుష్ఠం హన్తీహకుష్ఠినమ్. ౩౯

తా:—చర్మము, రక్తము, మాంసము వీని నాశ్రయించిజనించిన కుష్ఠములును, వాతశ్లేష్మము లు ప్రధానముగనుండుకుష్ఠములును సాధ్యములుగనుండును. మేదోగతకుష్ఠము, ద్వంద్వజములు ఇవి యాప్యములుగనుండును. మజ్జాగతకుష్ఠము, అస్థిగతకుష్ఠము ఇవి అసాధ్యములుగనుండును. మఱియు కృములచేనిండినదియు, దప్పి మంట వీనితోకూడినదియు, అగ్నిమాంద్యమునుగలిగించునదియు, త్రిదోష లక్షణములుగలదియు, శరీరముపగులుట పూయాదులు స్రవించుట నేత్రములెఱ్ఱగనుండుట కంఠస్వర

మూ. వాతేనకుష్ఠం కాపాలం పిత్తాదౌదుమ్బరం కఫాత్
మణ్డలాఖ్యం విచర్చీచ ఋష్యాఖ్యం వాతపిత్తజమ్. ౪౦
చర్మైకకుష్ఠ కిటిభ సిధ్మాలస విపాదికాః
వాతశ్లేష్మోద్భవా శ్లేష్మపిత్తా ద్దద్రుశతారుషీ- ౪౧
పుణ్డరీకం సవిస్ఫోటం పామాచర్మదలం తథా
సర్వైస్స్యాత్కాకణం పూర్వం త్రికం దద్రుసకాకణమ్
పుణ్డరీకర్ష్యజిహ్వేచ మహాకుష్ఠాని సప్తతు, ౪౨

తా:—కపాలకుష్ఠము వాతమువలనను, ఔదుమ్బరకుష్ఠము పిత్తమువలనను, మండలకుష్ఠము కఫమువలనను, విచర్చికా ఋష్యజిహ్వాకుష్ఠములు వాతపిత్తములవలనను, చర్మకుష్ఠము, ఏకకుష్ఠము, కిటిభము, సిధ్మము, అలసకము, వైపాదికము అనునీయారును వాతశ్లేష్మములవలనను, దద్రుకుష్ఠము, శతారుకుష్ఠము, పుండరీకకుష్ఠము, విస్ఫోటము, పామా, చర్మదలము అనునీయారును శ్లేష్మపిత్తములవలనను, కాకణంతి కుష్ఠము సన్నిపాతమువలనను జనించునని ఎఱుంగవలయును. కపాలకుష్ఠము, ఉదుంబరకుష్ఠము, మండలకుష్ఠము, దద్రుకుష్ఠము, కాకణంతికుష్ఠము పుండరీకకుష్ఠము, ఋష్యజిహ్వము అనునీయేడును మహాకుష్ఠములని చెప్పబడును.

## శ్విత్రకుష్ఠమాహ

మూ. కుష్ఠైకసమ్భవం శ్విత్రం కిలాసం దారుణఞ్చయత్
నిర్దిష్టమపరిస్రావి త్రిధాతూద్భవసంశ్రయమ్. ౪౩
వాతా ద్రూక్షారుణం పిత్తా త్తామ్రం కమలపత్రవత్
సదాహం లోమవిధ్వంసి కఫా చ్ఛ్వేతం ఘనం గురు. ౪౪
సకణ్డురం క్రమాద్రక్తమాంసమేదస్సు చాదిశేత్
వర్ణేనైవేదృగుభయం కృచ్ఛ్రం తచ్చోత్తరోత్తరమ్. ౪౫

తా:—కుష్ఠముతో సమానమైన నిదానముగలది శ్విత్రకుష్ఠమనబడును. ఇయ్యది శ్విత్రమనియు, కిలాసమనియు, అరుణమనియు వ్యవహరింపబడుచున్నది. ఇయ్యది వాతపిత్తశ్లేష్మములవలన రక్తమాంస మేదస్సులయందు జనించి [illegible]

తత్రిమిథ్యోపచారాద్ధి వ్రిణస్య వ్రిణజంస్మృతమ్
దోషజంద్వివిధంప్రోక్త మాత్మజం పరజం తథా
పరసంస్కారసంస్పర్శా ద్యత్త్వరజముచ్యతే
తథాత్మజంవిజానీయా ద్యద్దేహేష్వనిలాదిజమ్."

శ్విత్రిము దోషజమనియు, వ్రిణజమనియు రెండువిధములు. దోషజశ్విత్రము ఆత్మజమనియు పరజమనియు రెండువిధములు. అందు వాతాదిదోష ప్రకోపజనితమగు శ్విత్రిము ఆత్మజమనియు, శ్విత్రి రోగముగలవారికి శుశ్రూషాదులను చేయుట, తాపట మొదలగు కారణములవలన జనించినది పరజమని యు ఎఱుంగవలయును. వ్రిణముజనించినపుడు మిథ్యోపచారములను జేయుటవలన జనించిన శ్విత్రిము వ్రిణజమనియు నెఱుంగనగును."

వాతముచేజనించిన శ్విత్రిము రూక్షముగను, అరుణవర్ణముగనునుండును. పిత్తముచేజనిం చిన శ్విత్రిము ఎఱ్ఱతామరరేకువలె మధ్యమున తెల్లగను, చుట్టును ఎఱ్ఱగను మంటతోకూడినదిగను, వెం ట్రుకలనునశింపజేయునదిగనుఉండును. కఫముచేజనించిన శ్విత్రిము తెల్లగను, దట్టముగను, బరువుగను, దురదతోకూడినదిగను ఉండును, వాతముచే నరుణవర్ణముగనుండు శ్విత్రిమురక్తము నాశ్రియించియు, పిత్తమువలన తామ్రివర్ణముగల శ్విత్రిము మాంసమునాశ్రియించియు, కఫమువలన శ్వేతవర్ణముగనుండు శ్విత్రిము మేదస్సు నాశ్రియించియు జనించునని ఎఱుంగవలయును, ఈ విధముగ దోషజవ్రిణజభేదములచే రెండువిధములైన శ్విత్రిములును అరుణాదివర్ణభేదములచే క్రిమముగ రక్తమాంసమేదస్సుల నాశ్రియిం చిజనించునని యెఱుంగవలయును.

రక్తజ (అరుణ) శ్విత్రిమునకంటె మాంసజ (తామ్రి) శ్విత్రిమున్ను, మాంసజశ్విత్రిమున కంటె మేదోజ (శ్వేత) శ్విత్రిమున్ను కృఛ్రిసాధ్యముగనుండును. వ్రిణముజనించినపుడు మిథ్యోపచార ములచేజనించిన శ్విత్రిము వ్రిణజమని యెఱుంగవలయును.

## శ్విత్రిస్యసాధ్యాసాధ్యత్వమాహ

మూ. అశుక్లలోమాబహులమసంస్పృష్టమథోనవమ్
అనగ్నిదగ్ధజం సాధ్యంశ్విత్రిం వర్జ్యమతోఽన్యథా. ౨౬

తా.—శ్విత్రిముజనించినచోట వెంట్రుకలు తెల్లబడక నల్లగనుండినను, మచ్చలుస్వల్పముగ నుండినను, మచ్చలొకదానితోనొకటి కలియకుండినను, నూతనముగజనించినను, కాలినందువలనగాక దో షమువలనజనించినను శ్విత్రిములు సాధ్యములుగనుండును. దీనికి విరుద్ధలక్షణములుగలవి అసాధ్యములుగ నుండును.

కనుక యశఃకాముడగువైద్యుడు చికిత్సించకవిడువవలయును.

కుష్ఠాదిసంసర్గజాన్రోగానాహ

మూ. స్పర్శైకాహారశయ్యాదిసేవనా త్ప్రాయశోగదాః
సర్వేసఞ్చారిణో నేత్ర త్వగ్వికారా విశేషతః. ౪౮

తా:—స్పర్శము, ఉచ్ఛిష్టభోజనము. ఏకశయ్య మొదలగుకారణములవలన రోగములన్నియు ఒకరినుండి మరియొకరికి వ్యాపించునవియైనను ముఖ్యముగ నేత్రరోగములు చర్మవ్యాధులుమాత్రము విశేషముగ సంక్రమించుచున్నవి.

మూ. ప్రసఙ్గా ద్గాత్రసంస్పర్శా న్నిశ్వాసా త్సహభోజనాత్
సహశయ్యాసనాచ్చాపి వస్త్రమాల్యానులేపనాత్. ౪౯

కుష్ఠం జ్వరశ్చ శోషశ్చ నేత్రాభిష్యన్ద ఏవచ
ఔపసర్గికరోగాశ్చ సఙ్క్రామన్తి నరాన్నరమ్. ౫౦

తా:—సంభోగము, శరీరస్పర్శము, ఉచ్ఛ్వాసనిశ్వాసములు, ఏకపాత్రభోజనము లేక సహభోజనము, ఏకశయ్య, ఏకాసనము, ఒకరుధరించిన వస్త్రమాల్యాదులనుపయోగించుట అనునీకారణములవలన కుష్ఠము, జ్వరము, క్షయ, కండ్లకలక, ఔపసర్గిక (గనేరియా మొదలగు) రోగములు ఒకరినుండి మఱియొకరికి సంక్రమించుచున్నవి.

పునర్జన్మనికుష్ఠప్రాప్తిమాహ

మూ. మరణంయదికుష్ఠేన పునర్జాతస్య తద్భవేత్
నాతోనిన్ద్యతరోరోగో యథాకుష్ఠంప్రకీర్తితమ్. ౫౧

తా:—ఎవ్వడేని కుష్ఠరోగముతో మృతిజెందెనేని వాడు పునర్జన్మమునకు కుష్ఠరోగిగ నేజన్మించును. కాబట్టి ఈవ్యాధికంటె నింద్యతరమైనవ్యాధి మఱియొకటిలేదు.

కుష్ఠచికిత్సా

మూ. వాతోత్తరేషు సర్పి ర్వమనం శ్లేష్మోత్తరేషు కుష్ఠేషు

యందు వమనమును, పిత్తప్రధానకుష్ఠములయందు రక్తమోక్షణమును విరేచనమును చేయించవలయును.

మూ. పరిభూతంవా జలౌకోభిః శృంగాలాబుశిరావ్యధైః
స్నిగ్ధస్యమోక్షయేదరక్తం కుష్టం కుష్ఠే పునఃపునః. ౫౩

తా:—కుష్ఠరోగికి మొదట స్నేహపానమును చేయించి మిక్కిలి దుష్టమైన రక్తమును జలగలు శృంగములు, సొరకాయబుఱ్ఱలు వీనిచేతను, శిరావ్యధనముచేతను అప్పుడప్పుడు వెడలింపజేయవలయును.

మూ. స్రుతే రక్తే హృతేదోషే స్నేహైస్సంశమితేఽనిలే
రసాయనానిహారిశ్యాశ్చ పరిశస్తాః కుష్ఠినాంమతాః. ౫౪

తా:—ఇటులదుష్టరక్తమును వెడలించి శోధనచికిత్సలచే దోషములను హరింపజేసి స్నేహపానముచే వాతము నుపశమింపజేసి పిమ్మట కుష్ఠహరములగు రసాయనౌషధములు, పరిశస్తములగు లేహ్యములు మొదలగువానిని సేవింపజేయవలయును.

కుష్ఠేవమనమ్

మూ. వచావాసాపటోలానాం నిమ్బస్యఫలినీత్వచః
కషాయోమధునాపీతో వాన్తికృన్మదనాన్వితః. ౫౫

తా:—వస, అడ్డసరము, చేదుపొట్ల, వేపపట్ట, ప్రేంకణపుపట్ట, మంగకాయలు వీని కషాయమునందు తేనెనుచేర్చి కుష్ఠరోగికి వమనార్థము పానము చేయించవలయును.

వమనక్వాథము:—,,క్వాథ్యద్రవ్యస్య కుడవం శ్రపయిత్వాజలాఢకే
చతుర్భాగావశిష్టన్తు వమనేష్వవచారయేత్."

అను పరిమాణము ననుసరించి నాలుగుపలములు కషాయద్రవ్యములను ఆఢకము జలమునందువైచి ప్రస్థము మిగులునటులకాచిన కషాయమును పైపరికారము ఉపయోగించవలయును.

కుష్ఠేవిరేచనమ్

మూ. విరేచనంప్రయోక్తవ్యం త్రివృద్దన్తీఫలత్రికైః ౫౬

మూ. షష్ఠేమాసేశిరామోక్షం ప్రతిమాసంవిరేచనమ్
ప్రతిపక్షఇచ్ఛవమనం కుష్ఠేలేపంత్ర్యహాచ్చరేత్. ౫౭

తా:—కుష్ఠరోగికి ఆరుసెలలకొకసారి రక్తమోక్షణమును, నెలకొకసారి విరేచనమును, పక్షమునకొకసారి వమనమును, మూడుదినములకొకసారి లేపమును చేయించుచుండవలయును.

కుష్ఠేపథ్యాదిలేపః

మూ. పథ్యాకరఞ్జసిద్ధార్థ నిశావల్గుజసైన్ధవైః
విడఙ్గసహితైఃపిష్టైః ర్లేపోమూత్రేణకుష్ఠజిత్. ౫౮

తా:—కరకనలుపు, కానుగగింజలలోనిపప్పు, తెల్లఆవాలు, పసుపు, బావంచాలు, సైంధవలవణము, వాయువిడంగములు వీనినిచూర్ణించి నీటితోనూరి లేపము చేసినయెడల కుష్ఠమునశించును.

కుష్ఠేఏలాదిలేపః

మూ. ఏలాకుష్ఠవిడఙ్గాని శతాహ్వాచిత్రకం బలా
దన్తీరసాఞ్జనఞ్చేతి లేపఃకుష్ఠవినాశనః. ౫౯

తా:—ఏలకులు, చెంగల్వకోష్టు, వాయువిడంగములు, సదాపాకు, చిత్రమూలము, బలామూలము, దంతీమూలము, రసాంజనము వీనినిచూర్ణించి గోమూత్రముతోనూరి లేపముచేసినయెడల కుష్ఠరోగము నశించును.

కుష్ఠేమనశ్శిలాదిలేపః

మూ. మనశ్శిలాలేమరిచాని తైలమార్కంపయః కుష్ఠహరఃప్రదేహః. ౬౦

తా:—మనశ్శిల, తాళకము, మిరియాలు వీనిని చూర్ణించి జిల్లేడుపాలతోనూరి ఆవనూనెతో కలిపి లేపముచేసినయెడల కుష్ఠమునశించును.

కుష్ఠేకరఞ్జబీజాదిలేపః

మూ. కరఞ్జబీజైడగజం సకుష్ఠం గోమూత్రపిష్టశ్చపరఃప్రదేహః. ౬౧

మూ- శ్వేతకరవీరమూలం కుటజకరఞ్జత్వచో దార్వ్యాః
సుమనఃప్రవాలయుక్తో లేపః కుష్ఠాపహస్సిద్ధః ౬౨

తా:—తెల్లగన్నేరు, కొడిశపాలపట్ట, కానుగపట్ట, మానిపసుపు, జాజియిగుళ్ళు వీనిలేపము కుష్ఠమునుపోగొట్టును ఇయ్యది సిద్ధయోగము.

కుష్ఠే శైలేయాది లేపః

మూ. శైలేయకమ్పిల్లకయష్టిసాహ్వసౌరాష్ట్రికా సర్జరసోత్పలాని
శిలాచచూర్ణో నవనీతయుక్తః కుష్ఠే ప్రవృత్త్యభ్యధికః ప్రదిష్టః. ౬౩

తా:—రాతిపువ్వు, కంపిల్లకము, అతిమధురము, సౌరాష్ట్రిమృత్తిక లేక పటిక, తెల్లగుగ్గులు, కలువగడ్డ, మనశ్శిల వీనిని చూర్ణించి వెన్నతో కలిపి లేపము చేసినయెడల అధికస్రావముగల కుష్ఠము నశించును.

కుష్ఠే రసగంధక లేపః

మూ. రసగన్ధకయోః పిష్టం కటుతైలేన భృఙ్గజైః
ద్రవైస్సమ్మర్ద్య తల్లేపా త్సర్వకుష్ఠం వినశ్యతి. ౬౪

తా:—రసగంధక కజ్జలిని గుంటగలగర రసముతో మర్దించి నీడను ఆరనిచ్చి ఆవనూనెతో కలపి లేపము చేసినయెడల సమస్త కుష్ఠములు నశించును.

కుష్ఠే గుడూచ్యాది క్వాథః

మూ. గుడూచీత్రిఫలాదార్వీ క్వాథశుద్ధైశ్చ వారిభిః
త్వగ్దోషవ్రణశోథఘ్నః పీతో మాసం సగుగ్గులుః. ౬౫

తా:—తిప్పతీగ, త్రిఫలములు, మానిపసుపు వీనికషాయమును కదుష్ణముగనుండునపుడు శుద్ధిచేసిన గుగ్గులుతో చేర్చి ఒకమాసము దినములు పానము చేయుచుండినయెడల చర్మదోషము (కుష్ఠము), వ్రణ శోథ ఇవి నశించును.

ఖదిరాష్టక క్వాథః

కుష్ఠము, దురద, విస్ఫోటము వీనిని పోగొట్టును.

## మహాకషాయః

మూ- శుణ్ఠీనిమ్బకిరాతతిక్తక కణాపాఠాహరిద్రాద్వయమ్
త్రాయన్తీత్రిఫలాఽమృతాఽబ్జకటుకా వాసావచాబాకుచీ
మఞ్జిష్ఠాఽతివిషాదురాలభమహానిమ్బాగ్నిషడ్గ్రన్థికా
వ్యాధిఘ్నాగజచిర్భిటాసకుటజా భార్గీసముస్తాయవా- ౬౭

మూర్వాచైవపటోలపత్రసహితా రక్తం తథా చన్దనమ్
శ్యామాపర్పటసారిబాకృమిహరా గాయత్రికాసంయుతా
గోమూత్రేణమహాకషాయమరుణోద్భూతంపిబే ద్యఃపుమాన్
తస్యాష్టాదశయాన్తి నాశమచిరాత్కుష్ఠాని దుష్టాన్యపి- ౬౮

తా:—శుంఠి, వేపపట్ట, నేలవేము, పిప్పళ్ళు, విషబొద్ది, పసుపు, మానిపసుపు, కలుగ్రాముగ, త్రిఫలములు, తిప్పతీగ, తామరపూవు కటుకరోహిణి, అడ్డసరము, వస, బావంచాలు, మంజిష్ఠ, అతివస, దురదగొండివేరు, తురకవేపపట్ట, చిత్రమూలము, కస్తూరిపసుపు, రేల, నెత్తిపుచ్చవేరు, కొడిశపాలపట్ట, గంటుభారంగి, తుంగగడ్డలు, యవలు, చాగవేరు, చేదుపొట్ల, రక్తచందనము, తెగడవేరు, పర్పాటకము, సుగంధిపాల, వాయువిడంగములు, చండ్రచేవ వీనిని సమభాగములుగ గ్రహించి క్వాథచూర్ణమును చేసి కషాయముకాచి అందు గోమూత్రమునుకలిపి ప్రాతఃకాలమున నే పానము చేసినయెడల దుష్టములగు అష్టాదశకుష్ఠములు నశించును. దీనిని మహాకషాయమనియెదరు.

## కుష్ఠేనవకకషాయః

మూ- త్రిఫలానిమ్బపటోలం మఞ్జిష్ఠా రోహిణీ వచా రజనీ
ఏషకషాయోఽభ్యస్తో నిహన్తి కఫపిత్తజంకుష్ఠమ్- ౬౯

తా:—త్రిఫలములు వేపపట్ట, చేదుపొట్ల, మంజిష్ఠ, కటుకరోహిణి, వస, పసుపు వీనికషాయమును పానము చేసినయెడల కఫపిత్తజన్యకుష్ఠములు నశించును,

## కుష్ఠేఖదిరోదకప్రయోగః

మూ- ప్రలేపోద్వర్తన స్నాన పాన భోజనకర్మసు

ఉపయోగించినయెడల సమస్త చర్మవ్యాధులు నశించును.

ఖాదిరరసప్రయోగః

మూ. దహ్యమానాద్ద్రుతఃకుమ్భే సమూలఖదిరాద్రసః
సాజ్యధాత్రీరసక్షౌద్రో హన్యాత్కుష్ఠంరసాయనమ్. ౨౧

తా:—చండ్రను సమూలముగ గ్రహించి చిన్నముక్కలుగజేసి ఒకభాండమునందుఁబైచి ఆ భాండమునకు అడుగున సన్నని రంధ్రములనుచేసి దానిక్రింద నొకకాచపాత్రమును బెట్టి భాండమునకు సంధిబంధనముచేసి భాండముచుట్టును కొంతవరకు మట్టినిపోసి భాండముపైన పుటము వేసినయెడల భాండములోని చండ్రయొక్కరసము కాచపాత్రములోనికి దిగును. చల్లారినపిమ్మట ఆరసమునుగ్రహించి అందు నెయ్యి ఉసిరికపండ్లరసము తేనె వీనిని కలిపి సేవించినయెడల కుష్ఠరోగము నశించును- ఇయ్యది రసాయనౌషధము-

కుష్ఠేనిమ్బాదికల్కః

మూ, నిమ్బపత్రశతంపిష్ట్వా నిమ్బామలకమేవచ
విడఙ్గబాకుచీకల్కం పిబేదాకుష్ఠనాశనమ్, ౨౨

తా:—నూరు వేపాకులనుగాని, వేపాకు ఉశిరికపండ్లు వీనినిగాని, వాయువిడంగములు బావంచిగింజలు వీనినిగాని నూరి కల్కముజేసి సేవించినయెడల కుష్ఠరోగములు నశించును.

పఞ్చనిమ్బచూర్ణమ్

మూ, పిచుమన్దఫలంపుష్పం త్వక్పత్రంమూలమేవచ
పఞ్చైతానిచసూక్ష్మాణి సమచూర్ణానికారయేత్. ౨౩
అష్టభాగావశేషేణ ఖదిరాసనవారిణా
భావయిత్వాతుసంయోజ్య ద్రవ్యాణ్యేతానిదాపయేత్. ౨౪
చిత్రకోఽథవిడఙ్గాని వ్యాధిఘాతకశర్కరాః
భల్లాతకహరీతక్యౌ శుణ్ఠ్యామలకగోక్షురాః. ౨౫
చక్రమర్దక బాకూచీ పిప్పలీ మరిచం నిశా
లోహచూర్ణసమాయుక్తం సమభాగంప్రమాణతః. ౨౬

పరిహారోనచాత్రాస్తి పథ్యానిమ్బ్యేఽవతిష్ఠతి
మాసమాత్రప్రయోగేణ కుష్ఠంహన్తి రసాయనమ్. ౭౯

త్వగ్దోషనీలికావ్యఙ్గాం తథైవ తిలకాలకాన్
అష్టాదశవిధంకుష్ఠం సప్తచైవ మహాక్షయాన్
సర్వవ్యాధివినిర్ముక్తో జీవే ద్వర్షశతం సుఖీ. ౮౦

తా:—వేపవిత్తనములు, వేపపువ్వు, వేపపట్ట, వేపాకు, వేపవేరు వీనిని సమభాగములుగ గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి ఈచూర్ణమును అష్టభాగావశేషముగ కాచబడినచండ్రి వేగిసపట్ట వీని కషాయములందు భావనచేసియుంచుకొని చిత్రమూలము, వాయువిడంగములు, ఏల, చక్కెర, జీడిగింజలు, కరకవలుపు, శుంఠి, ఉసిరిక, పల్లేరు, తగిరిసగింజలు, బావంచాలు, పిప్పళ్ళు, మిరియాలు, పసుపు, లోహభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి గుంటగలగరాకు రసముతో భావనచేసి ఎండించినచూర్ణమును పైవేంబచూర్ణమునకు అర్ధభాగముకలపి కర్షప్రమాణము చూర్ణమును నేతితోగాని, పాలతోగాని, చండ్ర వేగిసపట్ట వీనికషాయముతోగాని ప్రాతఃకాలముననే మాసముదినములు సేవించినయెడల కుష్ఠము, చర్మదోషములు, నీలిక, వ్యంగ (మంగు), తిలకాలకము, అష్టాదశకుష్ఠములు, సప్తమహాక్షయలు మొదలగు సమస్తవ్యాధులు నశించి నూరేండ్లు సుఖముగ జీవించును. ఇయ్యది రసాయనౌషధము. దీనిని సేవించునపుడు ఆహారనియమమును పాటించనక్కరలేదు.

కుష్ఠేషు ఉద్ధూలనేసర్షపాదిచూర్ణమ్.

మూ. సర్షప కరఞ్జ రజనీ దారునిశా దారు మఞ్జిష్ఠాః
త్రిఫలా శఠీ పటీర శ్వేతా మూర్వాప్రియఙ్గుకాశ్చాపి- ౮౧
త్రికటు త్రిగన్ధ కేసర లాక్షాశ్చైషాం కృతం రజ శ్లక్ష్ణమ్
ఉద్ధూలనేన రక్తజ పిత్తజ వాతోత్థితంవాఽపి
నిస్తోదభేదపిటికం కుష్ఠం స్ఫుటనం వినాశయతి- ౮౨

తా:—ఆవాలు, కానుగగింజలలోనిపప్పు, పసుపు, దేవదారు, మానిపసుపు, మంజిష్ఠ, త్రిఫలములు, కచోరాలు, చందనము, తెల్లసుగంధిపాల, చాగవేరు, ప్రేంకణము, త్రికటుకములు, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, లక్క వీనిని సమభాగములుగ గ్రహించి మిక్కిలి సూక్ష్మచూర్ణముచేసి

మూ. విడఙ్గత్రిఫలాకృష్ణాచూర్ణం లీఢంసమాక్షికమ్
హన్తికుష్ఠంకృమీన్మేహాన్నాడీదుష్టభగన్దరాన్ ౮౩

తా:—వాయువిడంగములు, త్రిఫలములు, పిప్పళ్ళు వీని మృదుచూర్ణమును తేనెతో కలిపి సేవించినయెడల కుష్ఠము, కృమిరోగము, ప్రమేహము, నాడీవ్రణములు, దుష్టవ్రణములు, భగందర వ్రణములు ఇవి నశించును.

## సర్వాఙ్గసున్దరీగుటికా

మూ. భల్లాతకసహస్రైకం త్రిఫలావారిణి క్షిపేత్
ద్రోణమాత్రే పచేత్తావ ద్యావత్పాదావశేషితమ్. ౮౪
శర్కరాయా దశపలాన్యేకం బాకుచికాపలమ్
తథాచైవాత్ర దేయాని పలాని దశ గుగ్గులోః. ౮౫
ఖదిరారిష్టమఞ్జిష్ఠా బీజకశ్చేన్ద్రవారుణీ
చిత్రకంద్వేహరిద్రే చ దేవదారు హరీతకీ. ౮౬
భార్గీవచేతినత్వేషాం ప్రత్యేకఞ్చపలార్ధకమ్
ప్రక్షిప్యగుటికాకార్యా నామ్నాసర్వాఙ్గసున్దరీ. ౮౭
ప్రత్యహంభక్షయేత్కుష్ఠీ త్వేతాంబదరమాత్రయా
సర్వాన్వ్యోగకుష్ఠాని శీఘ్రమేవవ్యపోహతి. ౮౮

తా:—శుద్ధిజేసిన జీడిగింజలను ఒక ద్రోణము త్రిఫలాకషాయమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి, అందుపదిపలములు చక్కెరవైచి చిక్కనగువరకు పక్వముచేసి అందు పదిపలములు శుద్ధగుగ్గులును చేర్చి పిమ్మట బావంచాలుఒకపలము, కాచు, వేపపట్ట, మంజిష్ఠ, మద్దిపట్ట, వెత్తిపుచ్చవేరు, చిత్రమూలము, పసుపు, మానిపసుపు, దేవదారు, కరకవలుపు, భారంగి, వస వీనిని ప్రత్యేకము అర్ధపలమునంతునను గ్రహించిచూర్ణించి పై యౌషధమునందుకలిపిమర్దించి కోలప్రమాణము గుటికలుచేసి సేవించినయెడల శీఘ్రముగ తీవ్రమైనకుష్ఠవ్రణములు నశించును.

## త్రిఫలాగుటికా

కుష్ఠం దద్రు కిలాసంజిత్వా వర్ణేణ సర్వథాపలితమ్
జీవతివర్షశతం వై దీప్తహుతాశో యువేవ సోత్సాహః. ౯౦

తా:—త్రిఫలములు, జీడిగింజలు, లోహభస్మ, బావంచిగింజలు, గుంటగలగర, నాగేటిపణత గడ్డ, త్రికటుకములు, నేలగుమ్మడుగడ్డ వీనిని ప్రత్యేకమొక్కొకపలముచొప్పునగ్రహించి చూర్ణించి చూర్ణమునకు రెండింతలు పరిభాషానుసారముగ బెల్లమును చేర్చి మర్దించి కర్షప్రమాణము గుటికలనుచేసి ప్రాతఃకాలమున ప్రతిదినమును సేవించుచుండవలయును. ఇటులనొక సంవత్సరకాలము సేవించినయెడల దద్రుకుష్ఠము, కిలాసకుష్ఠము, వలీపలితములు ఇవినశించును. ఈ యౌషధమును సేవించువాడు అగ్నిదీప్తిగలవాడుగను, యౌవనునివలె ఉత్సాహముగలవాడునునై నూరేండ్లుసుఖముగజీవించును.

## ఏకవింశతికోగుగ్గులుః

మూ. చిత్రక త్రిఫలా వ్యోష మజాజీ కారవీ వచాః
సైంధవాతివిషా కుష్ఠం చవ్యైలా యావశూకజమ్. ౯౧
విడఙ్గాన్యజమోదాచ ముస్తాన్యమరదారుచ
యావన్త్యేతాని సర్వాణి తావన్మాత్రస్తుగుగ్గులుః. ౯౨
సఙ్కుట్యసర్పిషాసార్ధం గుటికాం కారయేద్భిషక్
ప్రాత ర్భోజనకాలేవా భక్షయేత్తు యథాబలమ్. ౯౩
హన్త్యష్టాదశకుష్ఠాని కృమిదుష్టవ్రణానపి
గ్రహణ్యర్శోవికారాంశ్చ ముఖామయగలగ్రహాన్. ౯౪
గృధ్రసీమథభగ్నఞ్చ గుల్మఞ్చాపినియచ్ఛతి
వ్యాధీన్కోష్ఠగతాంశ్చాన్యా ఞ్జయే ద్విష్ణురివాసురాన్. ౯౫

తా:—చిత్రమూలము, త్రిఫలములు, త్రికటుకములు, జిలకర, నల్లజిలకర, వస, సైంధవలవణము, అతివస, చెంగల్వకోష్టు, చవ్యము, ఏలకులు, యవక్షారము, వాయువిడంగములు, ఓమము, తుంగగడ్డలు, దేవదారు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించిచూర్ణమునకు సమముగ శుద్ధిచేసిన గుగ్గులునుచేర్చి నేతితోమర్దించి గుటికలనుచేసి ప్రాతఃకాలమునగాని భోజనకాలమునగాని బలానుసారముగ సేవించినయెడల అష్టాదశకుష్ఠములు, కృములు, దుష్టవ్రణములు, గ్రహణి, అర్శోవ్యాధి,

మూ. త్రైఫలస్యతుచూర్ణస్య పలానిదశపఞ్చచ
సప్తైవ విడఙ్గానాం లోహచూర్ణంపలద్వయమ్. ౯౬
శతం భల్లాతకానాఞ్చ పలాని దశ బాకుచీ
శిలాజతుపలార్ధన్తు ద్వేపలేగుగ్గులోస్తథా. ౯౭
పలం పుష్కరమూలస్య పలార్ధం త్రివృతస్యచ
సచిత్రకం సమరిచం పిప్పలీ విశ్వభేషజమ్- ౯౮
త్వక్పత్రం కుఙ్కుమం ముస్తా కార్షికా నుపకల్పయేత్
యావన్త్యేతానిచూర్ణాని తావత్ఖణ్డం ప్రదాపయేత్- ౯౯
పలికాన్మోదకాన్కృత్వా ప్రాతరుత్థాయనిత్యశః
ఏకైకం భక్షయేత్ప్రాజ్ఞో యథేష్టఞ్చాత్రభోజనమ్- ౧౦౦
కుష్ఠాన్యష్టాదశాపీహ ప్లీహగుల్మభగన్దరాన్
అశీతింవాతజాన్రోగాం శ్చత్వారింశచ్చపైత్తికాన్- ౧౦౧
వింశతింశ్లైష్మికాంశ్చాపి సంసృష్టాన్సాన్నిపాతికాన్
శాలాక్యగతరోగాంశ్చ శిరోక్షిభ్రూగతాం స్తథా. ౧౦౨
కణ్ఠతాలుగతాంశ్చాపి జిహ్వాయాముపజిహ్వికమ్
ఊర్ధ్వజత్రుగతే రోగే భుక్తస్యోపరిదాపయేత్. ౧౦౩
శారీరే దాపయేత్పూర్వ మాదరే మధ్యభోజనే
నిరిష్టరోగాన్నమయే త్క్రియమాణంరసాయనమ్. ౧౦౪

తా:—త్రిఫలచూర్ణము పదునైదు పలములు, వాయువిడంగములు యేడుపలములు, లోహభస్మము రెండుపలములు, శుద్ధిజేసిన జీడిగింజలునూరు, బావంచాలు పదిపలములు. శిలాజతు అరపలము, శుద్ధిజేసినగుగ్గులు రెండుపలములు, పుష్కరమూలము ఒకపలము, తెగడ అరపలము, చిత్రమూలము, మిరియాలు, పిప్పళ్ళు, శుంఠి, లవంగపట్ట, ఆకుపత్రి, కుంకుమపువ్వు, తుంగగడ్డలు ఇవి ప్రత్యేక మొక్కొక కర్షము ఇటుల వీనినన్నిటిని గ్రహించి చూర్ణముచేసి చూర్ణమునకు సమముగ కలకండచూర్ణమును కలిపి పలప్రమాణము మోదకములుచేసి ప్రతిదినమును ప్రాతఃకాలమున ఒక మోదకమునుగాని బలానుసారముగ గాని సేవించవలయును. ఇయ్యది అష్టాదశకుష్ఠములు, ప్లీహరోగము, గుల్మము, భగందరము, అశీతివాత...

ను. మఱియీ [illegible] లక న సేవించవచ్చును.

భల్లాతకావలేహః

మూ. నిమ్బ గోపారుణాకట్వీ త్రాయన్తీ త్రిఫలా ఘనమ్
పర్పటావల్గుజానన్తా వచా ఖదిర చన్దనమ్. ౧౦౫
పాఠా శుణ్ఠీ శటీ భార్జ్గీ వాసా భూనిమ్బవత్సకమ్
శ్యామేన్ద్రవారుణీ మూర్వా విడఙ్గాతివిషానలమ్. ౧౦౬
హస్తికర్ణామృతాబ్రాహ్వం పటోలం రజనీద్వయమ్
కృష్ణారగ్వధ సప్తాహ్వ శిరీషఖోచ్చటాఫలమ్. ౧౦౭
మఞ్జిష్ఠా లాఙ్గలీ రాస్నా న క్తమాలః పునర్నవా
దన్తీబీజకసారశ్చ భృఙ్గరాజ కురణ్టకమ్. ౧౦౮
ఏతాన్ద్విపలికాన్భాగాఞ్జలద్రోణే విపాచయేత్
అష్టభాగావశిష్టశ్చ కషాయమవతారయేత్. ౧౦౯
భల్లాతక సహస్రాణి క్షిపేచ్ఛిత్వార్మణేఽమ్భసి
చతుర్భాగావశిష్టన్తు కషాయమవతారయేత్. ౧౧౦
తౌ కషాయౌ సమాదాయ వస్త్రపూతౌ తు కారయేత్
ఏకీకృత్య కషాయౌ తౌ పునరగ్నావధిశ్రయేత్. ౧౧౧
గుడస్యైకాం తులాందత్త్వా లేహవత్సాధయేద్భిషక్
భల్లాతకసహస్రస్య తత్రబీజాని దాపయేత్. ౧౧౨
త్రికటు త్రిఫలా ముస్తం విడఙ్గం చిత్రకంతథా
చన్దనం సైన్ధవం కుష్ఠం దీప్యకశ్చ పలంపలమ్, ౧౧౩
చాతుర్జాతశ్చ సఞ్చూర్ణ్య ఘృతభాణ్డేనిధాపయేత్
సౌగన్ధికస్య దాతవ్యం చూర్ణం పలచతుష్టయమ్. ౧౧౪
మహాభల్లాతకోహ్యేష మహాదేవేన నిర్మితః

శ్వేత్రమౌదుమ్బరం దద్రు మృష్యజిహ్వం సకాకణమ్
పుణ్డరీకఞ్చచర్మాఖ్యం విస్ఫోటం రక్తమణ్డలమ్. ౧౧౬

కృచ్ఛ్రం కాపాలికం కుష్ఠం పామాఞ్చాపి విపాదికామ్
అన్యాన్యపిచకుష్ఠాని నాశయే న్నాత్రసంశయః. ౧౧౭

వాతరక్తముదావర్తం పాణ్డురోగం వమీ న్కృమీన్
అర్శాంసి షట్ప్రకారాణి శ్వాసం కాసం భగన్దరమ్. ౧౧౮

అనుపానేన దాతవ్యం భిన్నాతోయేన తం భిషక్
భోజనే న సదాయోజ్య ముష్ణఞ్చామ్లంవిశేషతః. ౧౧౯

తా:—వేపపట్ట, సుగంధిపాల, మంజిష్ఠ, కటుకరోహిణి, కలుగొట్టుగ, త్రిఫలములు, తుంగ, గడ్డలు, పర్పాటకము, కావంచిగింజలు, పెద్దసుగంధిపాల, వస, చండ్రచేవ, చందనము, విషబొద్ది, శుంఠి, కచోరాలు, భారంగి, అడ్డసరము, సెలవేము, కొడిశపాలపట్ట, నల్లతెగడ, ఇంద్రవారుణి, నాగవేరు, వాయువిడంగములు, అతివస, చిత్రమూలము, బలరక్కసిగడ్డ, తిప్పతీగ, పెద్దతుంగగడ్డలు, చేదుపొట్ల, పసుపు, మానిపసుపు, పిప్పళ్ళు, కేలగుజ్జు, ఏడాకులపొన్నపట్ట, దిరిశనముపట్ట, ఎఱ్ఱగురిగింజవేరు, పొత్తిదుంప, రాస్న, కానుగపట్ట, గలిజేరువేరు, దంతీమూలము, మద్దిచేవ, గుంటగలగర, గోరింటవేరు వీనిని రెండేసిపలములవంతున గ్రహించి ద్రోణము జలమునందు వైచి యెనిమిదవవంతు మిగులునటుల కషాయముకాచి వడియకట్టియుంచుకొని శుద్ధిజేసి రెండుగకత్తిరించిన వేయిజీడిగింజలను ఒకద్రోణము జలమునందు వైచి నాలవపాలుమిగులునటుల కషాయముకాచి వడియగట్టి రెండుకషాయముల నొకటిగజేర్చి మరల పొయిమీదబెట్టి అందునూరుపలముల బెల్లమును వైచి పాకముచేయుచు శుద్ధిచేసిన వేయిజీడిగింజలను మెత్తగదంచినూరినముద్దను, త్రికటుకములు, త్రిఫలములు, తుంగగడ్డలు, వాయువిడంగములు, చిత్రమూలము, చందనము, సైంధవలవణము, చెంగల్వకోష్టు, ఓనుము, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరములు వీనిచూర్ణములు ప్రత్యేక మొక్కొక్కపలమువంతునను పైపాకమునందు చేర్చి బాగుగకలియునటుల చేసి పొయ్యిమీదనుంచిదించి చల్లారినపిమ్మట, నాలుగుపలములు శుద్ధగంధకచూర్ణమును చేర్చి కలియునటులచేసి ఘృతభాండమునందుంచి ధాన్యరాశిలో నొకపక్షమూదినములుంచి పిమ్మట బలానుసారముగ తిప్పతీగకషాయానుపానముతో సేవించినయెడల శ్వేతకుష్ఠము, ఔదుమ్బరకుష్ఠము, దద్రుకుష్ఠము, ఋష్యజిహ్వకము, కాకణంతికాకుష్ఠము, పుండరీకకుష్ఠము, గజచర్మకుష్ఠము, విస్ఫోటకము, మండలకుష్ఠము, కపాలకుష్ఠము, పామా, వైపాదికము మొదలగు చర్మవ్యాధులు, వాతరక్తము, ఉదావర్తము, పాండురోగము వాంతి, కృమిరోగము, షడ్విధార్శస్సులు, కాస, శ్వాస, భగందరము ఇవినశించును. ఈయౌషధమును సేవించు నపుడు ముఖ్యముగ ఉష్ణవీర్యముగలిగినట్టియు, ఆమ్లరసముకలిగినట్టియు పదార్థములను భోజనమునందువర్జించవలయును. ఈమహాభిల్లాతకలేహ్యము లోకకళ్యాణముకొఱకు మహాదేవునిచే నిర్మింపబడినది.

శశాఙ్కలేఖాదిలేహః

ఉశీరికవరుగు వీనిని సమభాగములుగ గ్రహించి నువ్వులనూనెతో కలిపి సేవించినయెడల సమస్తకుష్ఠములు నశించును.

## ధాత్ర్యవలేహః

మూ. ధాత్ర్యక్షపథ్యా సవిడఙ్గవహ్నిభల్లాతకావల్గుజలోహభృఙ్గాః
భాగాభివృద్ధ్యై స్తిలతైలమిశ్రైస్సర్వాణికుష్ఠాని నిహన్తి లేహః. ౧౨౧

తా:—ఉశీరికవరుగు ఒకభాగము, తానికాయవలుపు రెండుభాగములు, కరకవలుపు మూడు భాగములు, వాయువిడంగములు నాలుగుభాగములు, చిత్రమూలము అయిదుభాగములు, శుద్ధిచేసిన జీడిగింజలు ఆరుభాగములు, బావంచాలు యేడుభాగములు, లోహభస్మము ఎనిమిదిభాగములు, గుంటగలగరాకు తొమ్మిదిభాగములు ఇటుల వీనిని చూర్ణించి తిలతైలముతో కలిపి సేవించినయెడల సమస్తకుష్ఠములు నశించును.

## తిక్తషట్పలఘృతమ్

మూ. నిమ్బంపటోలదార్వ్యై దురాలభాం తిక్తరోహిణీం త్రిఫలామ్
కుర్యాదర్ధపలాంశా న్పర్పటకం త్రాయమాణాఞ్చ. ౧౨౨
సలిలాఢకసిద్ధానాం రసేఽష్టభాగస్థితేఘృతే
చన్దన కిరాతతిక్తక మాగధికాత్రాయమాణాఞ్చ. ౧౨౩
ముస్తం వత్సకబీజం కల్కీకృత్యార్ధకార్షికాన్భాగాన్
నవసర్పిషశ్చషట్సలమేత త్సిద్ధంఘృతంపేయమ్. ౧౨౪
కుష్ఠజ్వరగుల్మార్శో గ్రహణీపాణ్డ్వామయాన్హన్తి
పామావిసర్పపిటికాకణ్డూ గణ్డవ్రణాన్సిద్ధమ్. ౧౨౫

తా:—వేపపట్ట, చేదుపొట్ల, మానిపసుపు, దురదగొండివేళ్ళు, కటుకరోహిణి, త్రిఫలములు, పర్పాటకము, కలుకాగినుగ వీనిని ప్రత్యేకమర్ధపలమువంతున గ్రహించి ఆఢకజలమునందువైచి యెనిమిదవపాలుమిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందుసద్యోఘృతము ఆరుపలములును, చందనము, నేలవేము, పిప్పళ్ళు, కలుకాగినుగ, తుంగగడ్డలు, కొడిశపాలగింజలు, వీనినిప్రత్యేకము అర్ధకర్షమువంతున గ్రహించి చేయబడినకల్కమునుచేర్చి ఘృతపక్వముగకాచి యుక్తానుపానముతో బలానుసారముగ పానముచేసినయెడల కుష్ఠ...

మూ. నిమ్బం పటోలం వ్యాఘ్రీఞ్చ గుడూచీం వాసకంతథా
కుర్యా ద్దశపలాన్భాగా న్యేకైకస్యసుకుట్టితాన్. ౧౨౬
జలద్రోణేవిపక్తవ్యం యావత్పాదావశేషితమ్
ఘృతప్రస్థం పచేత్తేన త్రిఫలాగర్భసంయుతమ్. ౧౨౭
పఞ్చతిక్తమితిఖ్యాతం సర్పిః కుష్ఠవినాశనమ్
అశీతింవాతజాన్రోగాం శ్చత్వారింశచ్చపైత్తికాన్. ౧౨౮
వింశతింశ్లైష్మికాంశ్చైవ పానాదేవాపకర్షతి
దుష్టవ్రణకృమీనర్శః పఞ్చకాసాంశ్చ నాశయేత్. ౧౨౯

తా:— వేపపట్ట, చేదుపొట్ల, వాకుడువేరు, తిప్పతీగ, అడ్డసరము వీనిని ప్రత్యేకముగ పది పలములచొప్పున గ్రహించినలియగొట్టి ఒకద్రోణము జలమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందొకప్రస్థము ఘృతమును, నాలుగుపలముల త్రిఫలములకల్కమును చేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ సేవించినయెడల కుష్ఠములు, అశీతివాతములు, నలుపదిపిత్తములు, ఇరువదికఫవ్యాధులు, దుష్టవ్రణములు, కృములు, అర్శస్సు. పంచకాసలు ఇవినశించును. దీనిని పంచతిక్తఘృతమనియెదరు.

### మహాతిక్తకంఘృతం

మూ. సప్తచ్ఛదం ప్రతివిషాంశమ్యాకం తిక్తరోహిణీంపాఠామ్
ముస్తా ముశీరం త్రిఫలాం పటోలపిచుమన్దపర్పటకమ్. ౧౩౦
ధన్వయవాసకచన్దన ముపకుల్యే పద్మకంరజన్యౌచ
షడ్గ్రన్థాంసవిశాలాం శతావరీం సారివేచోభే. ౧౩౧
వత్సకబీజం వాసాం మూర్వా మమృతాంకిరాతతిక్తఞ్చ
కల్కాన్కుర్యా న్మతిమాన్యష్ట్యాహ్వాం త్రాయమాణఞ్చ. ౧౩౨
కల్కస్తుచతుర్థభాగో జలమష్టగుణంరసోఽమృతఫలానామ్
ద్విగుణో ఘృతా త్ప్రదేయ స్తత్సర్పిః ప్రాశయేత్సిద్ధమ్. ౧౩౩

[illegible] ౧౩౫

హన్యాదేతత్సద్యః పీతం కాలే యథాబలంసర్పిః

యోగశతైరప్యజితాన్మహావికారా న్మహాతిక్తమ్. ౧౩౬

తా:—ఏడాకులపాన్నపట్ట, అతివస, శేల, కటుకరోహిణి, విషబొద్ది, తుంగగడ్డలు, పట్టివేళ్ళు, త్రిఫలములు, చేదుపొట్ల, వేపపట్ట, పర్పాటకము, దురదగొండివేళ్ళు, చందనము, పిప్పళ్ళు, గజపిప్పళ్ళు, పద్మకాష్ఠము, పసుపు, మ్రానిపసుపు, వస, వెర్రిపుచ్చవేరు, శతావరి, తెల్లసుగంధిపాల, నల్లసుగంధిపాల, కొడిశపాలగింజలు, అడ్డసరపాస, చాగవేరు, తిప్పతీగ, నేలవేము, అతిమధురము, కలుకొర్రింగ వీనిని సమభాగములుగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతము, యెనిమిదింతలునీరు, ఘృతమునకు రెండింతలు ఉశిరికపండ్లరసము వీనినన్నిటినొకటిజేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ సేవించవలయును. ఈ మహాతిక్తకఘృతము కుష్ఠములు, రక్తపిత్తము, ప్రబలమైన రక్తార్శస్సులు, విసర్పము, అమ్లపిత్తము, వాతరోగము, పాండురోగము, విస్ఫోటకము, పామ, ఉన్మాదము, కామల, జ్వరము, దురద, హృద్రోగము, గుల్మము, కురుపులు, భగందరము, గండమాల ఈ వ్యాధులను, అనేకయోగములచే కుదురని మహావ్యాధులనుకూడ పోగొట్టును.

## మహాఖదిరఘృతమ్

మూ. ఖదిరస్యతులాఃపఞ్చ శింశపాసనయోస్తులే

తులార్ధంసర్వఏవైతే కరఞ్జారిష్టవేతసాః. ౧౩౭

పర్పటఃకుటజశ్చైవ వృషఃకృమిహరస్తథా

హరిద్రేకృతమాలశ్చ గుడూచీ త్రిఫలాత్రివృత్. ౧౩౮

సప్తపర్ణశ్చసంక్షుణ్ణో దశద్రోణేషువారిణి

అష్టభాగావశేషన్తు కషాయమవతారయేత్. ౧౩౯

ధాత్రీరసఞ్చతుల్యాంశం సర్పిషశ్చాఢకంపచేత్

మహాతిక్తకకల్కైస్తు యథోక్తైఃపలసమ్మితైః. ౧౪౦

నిహన్తిసర్వకుష్ఠాని పానాభ్యఞ్జనిషేవణాత్

మహాఖదిరమిత్యేతత్పరం కుష్ఠవికారనుత్. ౧౪౧

తా:—చండ్రచేవ యెనూరుపలములు, శింశపా (ఇరుగుడుచెట్టుపట్ట), వేగిసచెట్టుపట్ట ఇవి ప్రత్యేకము నూరేసిపలములు, కానుగపట్ట, వేపపట్ట, ప్రబ్బలి, పర్పాటకము, కొడిశపాలపట్ట, అడ్డసరము, [illegible]

నీటియందునైచి యెనిమిదవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి, కషాయమునకు సమముగ ఉసిరికపండ్లరసమును, నాలుగుపళ్లములనేతిని, మహాతిక్తకఘృతమునందు చెప్పబడినకల్కద్రవ్యములను ప్రత్యేకమొకపలము వంతునగ్రహించి చేసినకల్కమునుచేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి పానాభ్యంగాదులయందుపయోగించినయెడల సనుస్తకుష్ఠములును నశించును. ఈ మహాఖదిరఘృతము కుష్ఠరోగమును హరించుటయందు శ్రేష్ఠమైనది.

## చిత్రకాదితైలమ్

మూ. శుభ్రస్యకరవీరస్య రసోవేల్లఞ్చ చిత్రకమ్
త్రిభిశ్వపాచితంతైల మభ్యఙ్గాత్కుష్ఠజాతినుత్. ౧౪౨

తా:—వాయువిడంగములు, చిత్రమూలము, వీనిని కల్కముగగ్రహించి కల్కమునకు నాలుగింతలు ఆవనూనెను, ఆవనూనెకు నాలుగింతలు తెల్లగన్నేరువేళ్ళ కషాయమునుచేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి అభ్యంగము చేసిన (పైనపూయుచుండిన) యెడల కుష్ఠములన్నియు నశించును. ఈ యోగమునందు శ్వేతకరవీరరసమునకు సమముగ గోమూత్రమునుచేర్చి పక్వముచేయవలయునని బృందమాధవమున చెప్పబడియున్నది.

## వజ్రతైలమ్

మూ. సప్తపర్ణకరఞ్జార్క మాలతీ కరవీరజం
మూలంస్నుహీశిరీషాభ్యాం చిత్రకాస్ఫోతయోరపి. ౧౪౩
విషలాఙ్గలవజ్రాఖ్య కాసీసాలం మనశ్శిలామ్
కరఞ్జబీజం త్రిఫలాం త్రికటుం రజనీద్వయమ్
సిద్ధార్థకం విడఙ్గఞ్చ ప్రపున్నాటఞ్చ సంహరేత్. ౧౪౪
మూత్రపిష్టైఃపచేత్తైల మేభిఃకుష్ఠవినాశనమ్
అభ్యఙ్గాద్వజ్రకంనామ నాడీదుష్టవ్రణాపహమ్. ౧౪౫

తా:—ఏడాకులపొన్నవేరు, కానుగవేరు, తెల్లజిల్లేడువేరు, జాజివేరు, తెల్లగన్నేరువేరు, ఆకుజెముడువేరు, దిరిశనపువేరు, చిత్రమూలము, ఎఱ్ఱజిల్లేడువేరు లేక సుగంధిపాల, వత్సనాభి, నాగేటిపంతగడ్డ, బొంతజెముడువేరు, అన్నభేది, తాళకము, మనశ్శిల, త్రిఫలములు, త్రికటుకములు, పసుపు, మాని పసుపు, తెల్లఆవాలు, వాయువిడంగములు, తగిరిసగింజలు వీనిని సమభాగములుగగ్రహించిచూర్ణించి గోమూత్రముతోనూరి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తిలతైలము, తైలమునకునాలుగింతలు గోమూత్రమునుచేర్చి తైలపక్వముగకాచి పైనపూయుచుండినయెడల కుష్ఠము, నాడీవ్రణము, దుష్ట

మూ. మఞ్జిష్ఠారుగ్నిశాచక్రిమర్దారగ్వధపల్లవైః
త్రృణకస్వరసేసిద్ధం తైలం కుష్ఠహారంపరమ్. ౧౪౬

తా:—మంజిష్ఠ, చెంగల్వకోష్టు, పసుపు, తగిరిసగింజలు, రేలఇగుళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవనూనెను, ఆవనూనెకు నాలుగింతలు కామంచిగడ్డి స్వరసమునుచేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి అభ్యంగమునందుపయోగించినయెడల కుష్ఠరోగము నశించును.

## లఘుమరిచాద్యంతైలమ్

మూ. మరిచాలశిలాబ్దార్క పయోఽశ్వారిజటా త్రివృత్
శకృద్రసవిశాలారుగ్నిశాయుగ్దారుచన్దనైః. ౧౪౭
కటుతైలంపచేత్ప్రస్థం ద్వ్యక్షైర్విషపలాన్వితైః
సగోమూత్రంతదభ్యఙ్గా ద్దద్రుశ్విత్రవినాశకృత్. ౧౪౮

తా.—మిరియాలు, తాళకము, మణశ్శిల, తుంగగడ్డలు, గన్నేరువేళ్ళు, తెగడవేరు, ఆవుపేడరసము, నెత్తిపుచ్చవేరు, చెంగల్వకోష్టు, పసుపు, మ్రానిపసుపు, దేవదారు, చందనము వీనిని ప్రత్యేకము రెండుకర్షములుగ్రహించి కల్కముచేసి అంగు ఒక ప్రస్థము ఆవనూనెను. నాలుగుప్రస్థముల గోమూత్రమునుచేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి అభ్యంగముచేసినయెడల దద్రుకుష్ఠము, శ్విత్రకుష్ఠము ఇవి నశించును.

## ఖదిరారిష్టః

మూ. ఖదిరస్యతులార్ధన్తు తత్తుల్యందేవదార్వపి
వరాయావింశతిర్దార్వ్యాః పలానాంపఞ్చవింశతిః. ౧౪౯
వాకుచ్యాద్వాదశపలా న్యష్టద్రోణేఽమ్భసః పచేత్
ద్రోణశేషేకషాయేతుపూతశేషేవినిక్షిపేత్. ౧౫౦
ధాతక్యావింశతిపలం మాక్షికస్యశతద్వయమ్
శర్కరాయాస్తులామేకాం చూర్ణానీమాని దాపయేత్. ౧౫౧
కఙ్కోలకం లవఙ్గఞ్చ ఏలా జాతీఫలత్వచమ్
కేశరం మరిచం పత్రం పలికా న్యుపకల్పయేత్. ౧౫౨
పిప్పలీనానుకుడవం సావయేద్ఘృతభాజనే

సర్వకుష్ఠహరోహ్యేష పాణ్డుహృద్రోగకాసనుత
కృమిగ్రన్థ్యర్బుదగ్రన్థి గుల్మప్లీహోదరాన్తకృత్
ఏషవై ఖదిరారిష్టః కృష్ణాత్రేయేణపూజితః. ౧౫౪

తా:—చండ్రిచేవ, దేవదారు ఇవి ప్రత్యేకము ఏబదిపలములు, త్రిఫలములు ఇరువదిపలములు, మ్రానిపసుపు ఇరువదియైదుపలములు, బావంచాలు పండ్రెండుపలములు, వీనిని వలియగొట్టి ఎనిమిది ద్రోణములనీటియందువైచి ఒకద్రోణము కషాయముమిగులునటుల కాచి వడియగట్టి ఘృతభావితభాండమునందుబోసి ఇరువదిపలములు ధాతకీకుసుమము, తేనె ఇన్నూరుపలములు, చక్కెర నూరుపలములు, తక్కోలాలు, లవంగాలు, యాలకులు, జాజికాయలు, లవంగపట్ట, నాగకేసరాలు, మిరియాలు, ఆకుపత్రి ఇవి ప్రత్యేకమొకపలము, పిప్పళ్ళు నాలుగుపలములు వీనినన్నిటిని వలియగొట్టి పైభాండమునందుచేర్చి సంధిబంధనముచేసి ఒకమాసముదినములు గాలిలేనిప్రదేశమునందుంచి పిమ్మటవడియగట్టి సేవించినయెడల సమస్తకుష్ఠములు, పాండు, హృద్రోగము, కాస, కృమివ్యాధిగ్రంథి, అర్బుదము, గుల్మము, ప్లీహము, ఉదరము ఈరోగములునశించును. ఇయ్యది కృష్ణాత్రేయునిచే చెప్పబడిన ఖదిరారిష్టయోగము.

## కనకారిష్టః

మూ. ఖదిరకషాయం ద్రోణంసర్పిష్కుమ్భే నిధాపయే న్మధ్యే
పలికామాత్రాన్యేషా న్కృత్వాతు తానేవసూక్ష్మచూర్ణాన్తు. ౧౫౫

త్రిఫలాత్రికటురజనీ కనకత్వ గ్వాకుచీ గుడూచీచ
సవిడఙ్గ మత్ర మధుపలశతద్వయం ప్రక్షిపే త్సర్వమ్. ౧౫౬

ధాతక్యాశ్చపలాన్యష్టౌ క్వాథేఽస్మి న్ప్రదేయాని
ప్రాతఃప్రాతస్తుపిబే న్నాశయతి చిరోత్థితం కుష్ఠమ్. ౧౫౭

మాసేనసర్వరోగా న్వినిహన్తిచ సర్వశోఫమేహాంశ్చ
నిర్జితకాసశ్వాసో గుదకీలభగన్దరైర్ముక్తః
కనకారిష్టం ప్రపిబ న్భవతి పుమాన్కనకకాన్తిశ్చ. ౧౫౮

తా:—ఒకద్రోణము ఖదిరకషాయమును ఇన్నూరుపలములతేనెను నేతికోమాగినకుండలో పోసి అందుత్రిఫలములు, త్రికటుకములు, పసుపు, నల్లఉమ్మెత్తవేళ్ళవలుపు, బావంచాలు, తిప్పతీగ, వాయువిడంగాలు వీనినిఒక్కొకపలముపంతునను ధాతకీకుసుమము యెనిమిదిపలములునుచేర్చి సంధిబంధనము చేసి గాలిలేనిచోటమాసముదినములుంచి వడియకట్టి నిత్యము ప్రాతఃకాలముననే నెలదినములు సేవించు

మూ. కాసమర్దకమూలాని సౌవీరేణాతు పేషయేత్
దద్రుకిటిభకుష్ఠాని జయేదేత త్ప్రలేపనాత్. ౧౪౯

తా:—కసివింద వేరును సౌవీరము (కాంజికము) చేనూరి లేపము చేసినయెడల దద్రుకుష్ఠము కిటిభకుష్ఠము నశించును.

మూలకబీజాదియోగః

మూ. బీజానివామూలకసర్షపాణాం లాక్షారజస్యాప్రపునాటబీజమ్
శ్రీవేష్టకం వ్యోషవిడఙ్గకుష్ఠం పిష్ట్వాచమూత్రేణ విలేపనం స్యాత్
దద్రూణిసిధ్మంకిటిభానిపామాం కపాలకుష్ఠం విషమఞ్చహన్యుః. ౧౫౦

తా:—ముల్లంగిగింజలు, ఆవాలులక్క, పసుపు, మాణిపసుపు, తగిరిసగింజలు, శ్రీవేష్టకము (సరలదేవదారుబంక), త్రికటుకములు, వాయువిడంగములు, చంగల్వకోష్టు వీనిని గోమూత్రముతో నూరి లేపము చేసినయెడల దద్రుకుష్ఠము, సిధ్మకుష్ఠము, కిటిభకుష్ఠము, పామా, కపాలకుష్ఠము ఇవి నశించును.

ఆరగ్వధపత్రయోగః

మూ. ఆరగ్వధస్యపత్రాణి ఆరనాలేన పేషయేత్
దద్రుకిటిభకుష్ఠాని హన్తిసిధ్మ మసంశయః. ౧౫౧

తా:—రేలఆకుల్ను పుల్లగంజితో నూరి లేపము చేసినయెడల దద్రు, కిటిభ సిధ్మకుష్ఠములు ఇవి నశించును.

ప్రపున్నాటయోగః

మూ. ప్రపున్నాటస్యబీజాని ధాత్రీసర్జరసస్నుహీ
సౌవీరపిష్టందద్రూణా మేతదుద్వర్తనంపరమ్. ౧౫౨

తా:—తగిరిసగింజలు, ఉశిరికపరుగు, తెల్లగుగ్గులు, జెముడు వేరు వీనిని పుల్లగంజితో నూరి ఉద్వర్తనము చేసినయెడల దద్రుకుష్ఠము నశించును.

కణ్డూవ్యాదవార్వ్యాదియోగః

మూ.

ముతోడను పుల్లమజ్జిగతోడను నూరి మూడులేపములు చేసినయెడల చిరకాలముగ నాటుకొనియుండు దురదనశించును.

విడఙ్గాదిలేపః

మూ. విడఙ్గైడగజా కుష్ఠ నిశా సిన్ధూత్థ సర్షపైః
ధాన్యామ్లపిష్టైర్లేపోఽయం దద్రుకుష్ఠనిషూదనః. ౧౬౪

తా:—వాయువిడంగములు, తగిరిసగింజలు, చెంగల్వకోష్టు, పసుపు, సైంధవలవణము, ఆవాలు వీనిని కాంజికముతో నూరి లేపము చేసినయెడల దద్రుకుష్ఠము నశించును.

దరదాదిలేపః

మూ. దరదగన్ధకపారదపిప్పలీ విష విడఙ్గ నిశాగ్నిమరీచకమ్
అభయశుణ్ఠి ఘనాబ్ధికబాకుచీ కటురుహదురిమమేడగజాన్వితమ్. ౧౬౫
సమమిదం ఖలునిమ్బరసైర్యుతం హరతి దద్రుజ కణ్డువిసర్పకాన్
హరతి లూతభగన్దరమణ్డలం తనువిలిప్తమహో క్షణతో నృణామ్. ౧౬౬

తా:—ఇంగిలీకము, గంధము, పాదరసము, పిప్పళ్ళు, నాభి, వాయువిడంగములు, పసుపు, చిత్రమూలము, మిరియాలు, కరకవలుపు, శుంఠి, తుంగముస్తలు, సముద్రపునురుగు, బావంచాలు, కటుకరోహిణి, శేలఇగుళ్ళు, తగిరిసగింజలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి వేపాకురసముతో నూరి లేపముచేసినయెడల దద్రుకుష్ఠము, దురద, విసర్పము, లూతవ్రణము, భగందరవ్రణము, మండలకుష్ఠము వీనిని క్షణమాత్రమున నశింపజేయును.

చర్మాఖ్యచికిత్సా

మూ. సూతగన్ధకయోఃపిష్ట్వా కజ్జలీకాంవిధాయచ
మ్రక్షణేన విమర్ద్యాథ కరిత్వగ్లేపనే హితమ్. ౧౬౭

తా:—పాదరసము, గంధకము వీనిని సమభాగములుగ గ్రహించి కజ్జలిచేసి వెన్నతో నూరి లేపముచేసినయెడల గజచర్మకుష్ఠము నశించును.

కబాబాదిలేపః

తతో౽జ్జలేపాత్త్రిదినాచ్ఛ్వేతీవాత్రిం హరేచ్ఛ్వకచ్ఛ్వాం గజకర్ణపామామ్.

తా:—చలవమిరియాలు, పసుపు, చెంగల్వకోష్టు, మైలతుత్థము, జిలకర, మిరియాలు ఇవి ప్రత్యేక మొకకర్షము, మనశ్శిల, గంధకము ఇవి ప్రత్యేకము పండ్రెండుకర్షములు, పాదరసము ఆరుకర్షములు ఇటుల వీనినన్నిటినిచూర్ణించి ఇరువదికర్షముల ఘృతముతోకలిపి తామ్రభాజనమునందుంచి తామ్రదండముతోడ నేమర్దించి లేపము చేసినయెడల మూడుదినములలో తీవ్రమైనకచ్ఛు, గజచర్మము, పామా ఇవినశించును.

## గుఞ్జాద్యుద్వర్తనమ్

మూ. గుఞ్జా చిత్రక శఙ్ఖభస్మ రజనీ దూర్వాభయా లాఙ్గలీ
స్నుక్సిన్ధూత్థ కుమారికా జలధరార్కక్షీర ధూమైశ్శజై:
వల్గూపడగజా విడఙ్గ మరిచ క్షౌద్రైశ్చ ఖారీయుతై:
కార్యం వై గజచర్మదద్రు రకసా కణ్డూఘ్నముద్వర్తనమ్. ౧౭౦

తా:—గురిగింజలు, చిత్రమూలము, శంఖభస్మము, పసుపు, గరికవేళ్ళు, కరకవలుపు, పొత్తిదుంప, జెముడువేరు, సైంధవలవణము, కలబంద, తుంగముస్తలు, జిల్లేడుపాలు. కరివ్వ, పాదరసము, బావంచాలు, తగిరిసగింజలు, వాయువిడంగములు, మిరియాలు, ఖర్జూరపుగింజలు వీనిని చూర్ణించి తేనెతో మర్దించి ఉద్వర్తనము చేసినయెడల గజచర్మము; దద్రుకుష్ఠము; రకస; దురద ఇవినశించును.

## ఆరగ్వధపత్రయోగః

మూ. ఆరగ్వధదలైః పిష్టైః లేపః కాఞ్జికయుక్కృతః ౧౭౧
కరిత్వగ్దద్రుకుష్ఠాని హన్తి పామాం విచర్చికామ్. ౧౭౧

తా:—తెలఇగుళ్ళను కాంజికముతోనూరి లేపము చేసినయెడల గజచర్మము, దద్రుకుష్ఠము, పామా, విచర్చికా ఇవి నశించును.

## కిటిభచికిత్సా

మూ. చక్రాఙ్కబీజం స్నుక్క్షీరభావితం మూత్రసంయుక్తమ్
రవి వేతస కన్దశ్చ లేపనం కిటిభాపహమ్. ౧౭౨

తా:—జెముడుపాలతో...

## పిప్పల్యాది లేపః

మూ. పిప్పలీ పూతి కాయస్థా కుష్ఠ గోపిత్త చిత్రికైః
లేపంసమ్యక్ర్పశంసన్తి కిటిభఘ్నం చికిత్సకాః. ౧౭౩

తా:—పిప్పళ్ళు; పూతికరంజము (గబ్బుకానుగ); కరకవలుపు చెంగల్వకోష్టు; గోరోచనము, చిత్రమూలము వీనిని చూర్ణించి గోమూత్రములోనూరి లేపముచేసినయెడల కిటిభకుష్ఠము నశించునని వృద్ధవైద్యులు ప్రశంసించిరి.

## గోమూత్రాదిలేపః

మూ. గోమూత్రవారిసంపిష్టైః శ్శిలా కాసీస తుత్థకైః
లేపః కిటిభ వీసర్ప కుష్ఠనాశాయ పూజితః. ౧౭౪

తా:—మనశ్శిల; అన్నభేది; మైలతుత్థము వీనిని సమభాగములుగగ్రహించి గోమూత్రముచే మర్దించి లేపముచేసినయెడల కిటిభకుష్ఠము విసర్పము ఇవి నశించును.

## సిధ్మచికిత్సా ధాత్ర్యాదిలేపః

మూ. ధాత్రీఫలం సర్జరసో యావశూక స్త్వివదంత్రయమ్
సౌవీరపేషితంసర్వంసిధ్మశూలవిదారణమ్. ౧౭౫

తా:—ఉశిరికవరుగు, తెల్లగుగ్గులు; యవక్షారము ఈమూడింటిని పుల్లగంజితోనూరి లేపము చేసినయెడల సిధ్మము; శూల ఇవి నశించును.

## శిఖరీరసాదిలేపః

మూ. శిఖరీరసేనపిష్టం మూలకబీజం ప్రలేపతస్సిధ్మమ్
క్షారేణ కదల్యావా రజనీమిశ్రేణ నాశయతి. ౧౭౬

తా:—ముల్లంగిగింజలను ఉత్తరేణు స్వరసముతోనూరి లేపముచేసినను; కదలీక్షారముతో పసుపునుకలిపినూరి లేపముచేసినను సిధ్మకుష్ఠము నశించును.

## కుష్ఠాదిలేపః

... చేసినయెడల చిరకాలానుబంధముగు సిధ్మకుష్ఠము నశించును.

గన్ధపాషాణాది లేపః

మూ. గన్ధపాషాణమిశ్రేణ యవక్షారేణలేపితమ్
సిధ్మం నాశ ముపైత్యాశు కటుతైలయుతేనచ. ౧౭౮

తా:—గంధకము; యవక్షారము వీనిని కటుతైలముతో మర్దించి లేపము చేసినయెడల సిధ్మకుష్ఠము నశించును.

కాసమర్దబీజ లేపః

మూ. కాసమర్దకబీజాని మూలకానాంతథైవచ
గన్ధపాషాణమిశ్రాణి సిధ్మానాంపరమౌషధమ్. ౧౭౯

తా:—కసివిందగింజలు, ముల్లంగిగింజలు, గంధకము వీనిని కటుతైలముతో మర్దించి లేపము చేసినయెడల సిధ్మకుష్ఠము నశించును.

మూలకబీజాది లేపః

మూ. బీజంమూలకజం నిమ్బపత్రాణి సితసర్షపాన్
గృహధూమఞ్చ సమ్పిష్య జలేనాఙ్గం ప్రలేపయేత్. ౧౮౦
ఉద్వర్త్యనవనీతేన క్షాలయే దుష్ణవారిణా
త్ర్యహాదనేన సిధ్మాని శామ్యన్త్యాశు శరీరిణామ్. ౧౮౧

తా:—ముల్లంగిగింజలు, వేపాకు; తెల్లఆవాలు· కరిదువ్వ వీనిని నీటితో నూరి లేపము చేసి పిమ్మట నవనీతముచే నుద్వర్తనము చేసి వేడినీటిచే కడుగవలయును. ఇటుల మూడుదినములు చేసినయెడల సిధ్మకుష్ఠము నశించును.

లాక్షాది లేపః

మూ. లాక్షాశ్రీవేష్టకం కుష్ఠం హరిద్రా గౌరసర్షపాః
వ్యోషం మూలకబీజాని ప్రపున్నాటఫలానిచ. ౧౮౨
ఏతాన్యత్రి పదిపాని కుష్ఠే తూర్ణం పరమ్

ముల్లంగిగింజలు, తగిరిసగింజలు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి కుష్ఠరోగికి ఉద్వర్తనము చేయించవలయును. ఇయ్యది ముఖ్యముగ సిధ్మము; కిటిభము; దద్రు వీనిని పోగొట్టును.

### కార్పాసపత్రిలేపః

మూ. కార్పాసికాపత్రవిమిశ్రకాకజఙ్ఘాకృతో మూలకబీజయుక్తః
తక్రేణ లేపః క్షితిపుత్రవారే సిధ్మానిసద్యో నయతిప్రణాశమ్. ౧౮౪

పత్తియాకులు; వెలమసంధివేరు; ముల్లంగిగింజలు వీనిని సమభాగములుగగ్రహించి మజ్జిగతో నూరి మంగళవారమునాడు లేపము చేసినయెడల సిధ్మకుష్ఠము తత్క్షణమునవే నశించును.

### సిధ్మహరోలేపః

మూ. గోమూత్రేణాథ తక్రేణ జీర్ణసౌవీరకేణవా
పిష్టమూలకబీజానాం లేపనాత్సిధ్మనాశనమ్. ౧౮౫

తా:—ముల్లంగిగింజలను గోమూత్రము, మజ్జిగ, చాలకాలము నిలవయుంచిన అమ్లకాంజికము వీనిలో దేనితోనైననునూరి లేపము చేసినయెడల సిధ్మకుష్ఠము నశించును.

### విపాదికాచికిత్సా

మూ. ధత్తూరబీజకల్కేన మాణకక్షారవారిణా
కటుతైలంవిపక్వన్తు ద్రుతంహన్యాద్విపాదికామ్. ౧౮౬

తా:—ఉమ్మెత్తగింజలను కల్కముగజేసి కల్కమునకు నాలుగింతలు ఆవనూనెను; ఆవనూనెకు నాలుగింతలు మెట్టతామరదుంపను కాల్చి చేసిన క్షారోదకమును చేర్చి తైలపక్వముగకాచి వడియబోసి లేపముచేసినయెడల వైపాదికకుష్ఠము నశించును.

### తుణ్డీఘృతమ్.

మూ. తుణ్డీరసేనసంసిద్ధం ఘృతంహన్తి విపాదికామ్. ౧౮౭

మూ. సిన్దూరజీరద్వయ రాత్రియుగ్మమనశ్శిలా వల్లిజగన్ధకానామ్
రసాన్వితానాం ఘృతయోజితానాంపామావిజేద్దారతరంత్రిలేపాత్.

తా:—పామా, కణ్డూ, కచ్ఛ్వా, విసర్ప, విస్ఫోట, చర్మదల, విచర్చికావ్యాధులకు చికిత్సలు ఈక్రిందవివరింపబడును.

గంగసిందూరము, జిలకర, నల్లజిలకర, పసుపు, మ్రానిపసుపు, మనశ్శిల, మిరియాలు, గంధకము, పాదరసము వీనిని చూర్ణించి నేతితోకలిపి మూడుదినములు లేపముచేసినయెడల పామ నశించును. ఈయోగమునందు మ్రానిపసుపునకుబదులు కస్తూరిపసుపును చేర్చుటయు సంప్రదాయముకలదు.

## సైన్ధవాదిగ్గపామాహరః

మూ. సైన్ధవం చక్రిమర్దశ్చ సర్షపం పిప్పలీం తథా
సేచయే దారనాలేన పామాకణ్డూవినాశనమ్. ౧౮౯

తా:—సైంధవలవణము, తగిరిసగింజలు, ఆవాలు, పిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి కాంజికమునందుగలిపి సేచనముచేయుచుండినయెడల పామా, కండూ ఇవి నశించును.

## జీరకతైలమ్

మూ. జీరకస్యపలం పిష్ట్వా సిన్దూరార్ధపలం తథా
కటుతైలంపచేదాభ్యాం సద్యః పామాహరంపరమ్
వృద్ధవైద్యోపదేశేన పాచ్యంతైలం పలాష్టకమ్. ౧౯౦

తా:—జిలకర ఒకపలము, గంగసిందూరము అర్ధపలము ఈరెంటిని కల్కముజేసి యెనిమిది పలముల ఆవనూనెను, నాలుగింతల జలమునుచేర్చి తైలపక్వముగ కాచి పూసినయెడల వెంటనే పామా రోగము నశించును.

## బృహత్సిన్దూరాద్యంతైలమ్

మూ. సిన్దూరం చన్దనం మాంసీ విడఙ్గం రజనీద్వయమ్
ప్రియఙ్గు పద్మకం కుష్ఠం మఞ్జిష్ఠాం ఖదిరం వచామ్. ౧౯౧

శ్లేష్మపిత్తానిసర్వాణి యోజయే త్తైలమాత్రయా
అభ్యఙ్గేన ప్రయోజ్యం తద్వర్ణకృత్కుష్ఠనాశనమ్. ౧౯౩
పామాం విచర్చికాం కచ్ఛూం విసర్పం విషమేవచ
రక్తపిత్తోత్థితాన్హన్తి రోగానేవంవిధాన్నృహార్
సిన్దూరాద్యమిదం తైల మశ్విభ్యాం నిర్మితం పురా. ౧౯౪

తా:—గంగసిందూరము, రక్తచందనము, జటామాంసి, వాయువిడంగములు, పసుపు, మ్రాని పసుపు, ప్రేంకణము, పద్మకాష్ఠము, చెంగల్వకోష్టు, మంజిష్ఠ, కాచు, వస, జాజిఆకు, జిల్లేడువేరు, తెగడవేరు, వేపఇగుళ్ళు, కానుగగింజలు, నాభి, పిప్పళ్ళు, చిత్రమూలము, లొద్దుగపట్ట, తగిరిసగింజలు వీనిని సమభాగములుగగ్రహించి మృదుచూర్ణముచేసి చూర్ణమునకుసమముగ ఆవనూనెనుకలిపి మర్దించి వర్ణములపైపూసినయెడల శరీరవర్ణముతో సమానమైనవర్ణమును కలిగించును. మఱియు అశ్వినీదేవతలచే నిర్మింపబడిన ఈసిందూరాదితైలము పామ, విచర్చిక, కచ్ఛు మొదలగుకుష్ఠములు, విసర్పము, విషదోషము, రక్తమువలనను, పిత్తమువలననుగలిగిన చర్మవ్యాధులు వీనిని పోగొట్టును.

ఈసిందూరాదితైలమును పరిభాషానుసారముగ అనగా పైద్రవ్యములను కల్కముగ గ్రహించి కల్కమునకు నాలుగింతలు కటుతైలమును, తైలమునకునాలుగింతలు జలమునుగాని, గోమూత్రముగాని చేర్చి తైలపక్వముగ కాచియు నుపయోగించుట సంప్రదాయమై యున్నది.

## బృహన్మరిచాద్యంతైలమ్

మూ. మరిచం త్రివృతా దన్తీ క్షీరమార్కం శకృద్రసః
దేవదారు హరిద్రేద్వే మాంసీ కుష్ఠం సచన్దనమ్. ౧౯౫
విశాలా కరవీరఞ్చ హరితాలం మనశ్శిలా
చిత్రకో లాఙ్గలీ చవ్యం విడఙ్గం చక్రమర్దకమ్. ౧౯౬
శిరీషకుటజౌ నిమ్బ స్సప్తపర్ణోఽమృతా స్నుహీ
శమ్యాకోనక్తమాలోఽబ్దః ఖదిరః పిప్పలీవచా. ౧౯౭
జ్యోతిష్మతీచ పలికా విషస్యద్విపలంభవేత్
ఆఢకంకటుతైలస్య గోమూత్రఞ్చచతుర్గుణమ్. ౧౯౮
మృత్పాత్రే లోహపాత్రేవా శనైర్మృద్వగ్నినా పచేత్
పక్వాతైలంవరంహ్యేతన్మ్రక్షయే త్కుష్ఠకవర్ణినాన్. ౧౯౯
పామా విచర్చికా కణ్డూ దద్రువిస్ఫోటకానిచ

పసుపు, మ్రానిపసుపు, జటామాంసి, చెంగల్వకోష్టు, రక్తచందనము వెట్టివేరు, గన్నేరువేరు, తాళకము, మనశ్శిల, చిత్రమూలము, పొత్తిదుంప, చవ్యము, వాయువిడంగములు, తగిరిసగింజలు, దిరిశినపుపట్ట, కొడిశపాలపట్ట, వేపపట్ట, సప్తపర్ణ (ఏడాకులపొన్న) పట్ట, తిప్పతీగ, జెముడువేరు, కేలఆకు, కానుగగింజలు, తుంగగడ్డలు, చండ్రచేవ, పిప్పళ్ళు, వస, మాల్కంగినీపట్ట వీనిని ప్రత్యేకమొక్కొకపలమువంతునను, విషము (వత్సనాభి) రెండుపలములుగనుగ్రహించి కల్కముచేసి అందు నాలుగుప్రస్థముల ఆవనూనెను, పదునారు ప్రస్థముల గోమూత్రమును చేర్చి వీనినన్నిటిని మృత్పాత్రమునందుగాని లోహపాత్రమునందుగాని మృద్వగ్నిచే పక్వముచేసి వడియబోసి పైనరాచినయెడల కోశము, వ్రణములు, పామా, విచర్చిక, కండు, దద్రు, విస్ఫోటను, వలీపలితములు, నలుపు, నీలిక, వ్యంగము ఇవి నశించి చర్మమునకు మార్దవము కలుగును.

## మహేశ్వరఘృతమ్

మూ. కృత్వాకజ్జలికాం రసా కనటికా శ్వేజీరకే ద్వే నిశే
గోదన్తోషణ నాగ ఏడగజికా బాకుచ్చికా సర్పిషా
లోహే లోహవిమర్దితం దృఢతరం మాహేశ్వరాఖ్యంఘృతమ్
కణ్డూ కుష్ఠ విచర్చికాదిశమనం పామాహరం లేపనాత్. ౧౦౧

తా:—జిల్లేడుపాలతో నూరినరసగంధకకజ్జలి, మనశ్శిల, జిలకర, నల్లజిలకర, పసుపు, మ్రానిపసుపు, తాళకము, మిరియాలు, సీసభస్మము లేక గంగసిందూరము, తగిరిసగింజలు, బావంచాలు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి ఘృతమునుచేర్చి లోహపాత్రమునందు లోహదండముతో మర్దించి లేపనుచేసినయెడల కండూ, విచర్చిక, పామ మొదలగు చర్మరోగములను పోగొట్టును. దీనిని మహేశ్వరఘృతమనియెదరు.

## కణ్డూహరో మాంస్యాదిగణః.

మూ. మాంసీ చన్దన శమ్యాక కరఞ్జారిష్ట సర్షపమ్
యష్టీ కుటజ దార్వ్యబ్దం హన్తి కణ్డూ మయం గణః

తా:—జటామాంసి, చందనము, రేలఇగుళ్ళు, కానుగగింజలు, వేపఇగుళ్ళు, ఆవాలు, అతిమధురము, కొడిశపాలపట్ట, మానిపసుపు, తుంగగడ్డలు వీనిని సమభాగములుగ గ్రహించి మృదుచూర్ణముచేసి కాంజికముతో నూరి లేపముచేసినయెడల దురదనశించును.

## అవల్గుజాదిః

మూ. అవల్గుజం కాసమర్దం చక్రమర్దం నిశాయుతమ్
మాణిమన్థేనతుల్యాంశం మస్తుకాఞ్జికపేషితమ్

ములుగ గ్రహించి పెరుగుపై తేటతోడను, కాంజికముతోడను మర్దించి లేపముచేసినయెడల దురద కచ్ఛు ఇవి నశించును, ఇయ్యది సిద్ధయోగము.

సింహాస్యపల్లవలేపః

మూ. కోమలసింహాస్యదలంసనిశంసురభీజలేనసమ్పిష్టమ్
దివసత్రియేణనియతం శమయతికచ్ఛూం విలేపనతః. ౧౦౪

తా:—అడ్డసరపు ఇగుళ్ళు, పసుపు వీనిని గోమూత్రముతోనూరి మూడుదినములు లేపము చేసినయెడల కచ్ఛు అను క్షుద్రకుష్ఠము నశించును.

హారిద్రాదిలేపః

మూ. హరిద్రాకల్కసంయుక్తం గోమూత్రస్యపలద్వయమ్
పిబేన్నరఃకామచారీ కచ్ఛూపామావినాశనమ్. ౧౦౫

తా:—ఒకకర్షము పచ్చిపసుపును నూరి కల్కముచేసి రెండుపలముల గోమూత్రమునందు కలిపి పానముచేసినయెడల పామ, కచ్ఛు ఇవి నశించును. ఈయౌషధమును సేవించునపుడు పథ్యనియమ మును పాటించనక్కరలేదు.

మూ. గన్ధపాషాణచూర్ణన్తు కటుతైలేనయోజితమ్
లేపనాదథ పానాద్వా కచ్ఛూపామావినాశనమ్. ౧౦౬

తా:—గంధకమును ఆవనూనెతో కలిపి లేపముచేసినను సేవించినను పామ, కచ్ఛు ఇవి నశించును.

సిన్దూరాద్యంతైలమ్

మూ. సిన్దూర గుగ్గులు రసాఞ్జన సిక్థతుత్థైః
కల్కీకృతైః కటుకతైలమిదంసుపక్వమ్
కచ్ఛూంస్రవత్పిటికికామథవాఽపిశుష్కా
మభ్యఞ్జనేన సకృదుద్ధరతిప్రసహ్య. ౧౦౭

మును చేర్చి తైలపక్వముగ కాచి పైనపూసినయెడల నీరుకాయనుండు కురుపులుగాని ఎండినకురుపులుగాని ఒకపూతతో నశించును.

## అర్కతైలమ్

మూ. అర్కపత్రరసేపక్వం రజనీకల్కసంయుతమ్
కటుతైలంహరేత్తూర్ణం పామాకచ్ఛూవిచర్చికాః. ౧౦౮

తా:—పసుపునుకల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవనూనెను, ఆవనూనెకు నాలుగింతలు జిల్లేడుఆకులరసమును ఒకటిగచేర్చి తైలపక్వముగకాచి లేపనముచేసినయెడల పామ, కచ్ఛ, విచర్చిక ఇవి నశించును.

## చర్మదలలేపః

మూ. రాజికాగుడయుక్తేన సైన్ధవేనప్రలేపితమ్
విజలంచర్మణాబద్ధం నాశంచర్మదలంవ్రజేత్. ౧౦౯

తా:—ఆవాలు, బెల్లము, సైంధవలవణము వీనినినూరి లేపనముచేసినయెడల చిరకాలము నాటుకొనియుండి శుష్కముగనుండు చర్మదలకుష్ఠము నశించును.

## రకసాచికిత్సా నిమ్బపత్రియోగః

మూ. నిమ్బస్యపత్రాణి సదాఘృతేన ధాత్రీవిమిశ్రాణ్యథవోపయుఞ్జ్యాత్
విస్ఫోటకోఠంక్షతశీతపిత్తం కణ్డ్వస్రపిత్తం రకసాశ్చజహ్యాత్. ౧౧౦
(ఇతివృన్దాత్)

తా:—వేపఇగుళ్ళనునూరి ఘృతముతో కలిపి సేవించినను, వేపఇగుళ్ళు, ఉశిరికవరుగు చూర్ణము వీనిని మర్దించి ఘృతానుపానముతో సేవించినను విస్ఫోటము, కోఠము, క్షతము, శీతపిత్తము, దురద, రక్తపిత్తము, రకస ఇవి నశించును.

## విజయేశ్వరోరసః

మూ. శుద్ధతాలం ఘృతం సూతం తుల్యంతాభ్యాం చతుర్గుణామ్
భర్జిత్వా విజయా యోజ్యా సర్వతుల్యాం గుడంక్షిపేత్. ౧౧౧
శ్వేతకుష్ఠహరంనిష్కం రసోఽయం విజయేశ్వరః
దార్వీఖదిరనిమ్బానాం క్వాథం తదనుపాయయేత్. ౧౧౨

దాయానుసారముగ నూరి సిద్ధపరచిన ఔషధమును మర్దింపవలెను, చండ్రిచెట్టు, వవపట్ట వీని
కషాయానుపానముతో సేవించినయెడల శ్వేతకుష్ఠము నశించును, దీనిని విజయేశ్వరరసమందురు.

శ్విత్రాణాంచికిత్సా

మూ. శ్విత్రిణోహృతదోషస్య హృతరక్తస్యవాసకృత్
ఖదిరామ్బుయవాన్నానాం తృప్తస్యమలయూరసః
సగుడశ్శస్యతే పానే యవాగూమణ్డభోజనః ౨౧౩

తా:—శ్విత్రరోగిని పంచకర్మలచేతను రక్తమోక్షణముచేతను శుద్ధునిగ నొనర్చి చండ్రికషాయముచే సిద్ధముచేయబడిన ఆహారమునొసంగి బ్రహ్మమేడిపాలతో తడిపిన బెల్లమును ఔషధముగ నొసంగవలయును. దీనిని సేవించునపుడు పైపరిహారము ఖదిరకషాయముతో సిద్ధమైన యవాగువు, మండము వీనిని ఆహారముగ నుపయోగించవలయును.

ఖదిరాదికషాయశ్శ్విత్రహారః

మూ. ఖదిరామలకకషాయం బాకుచిబీజాన్వితం పిబేన్నిత్యమ్
శఙ్ఖేన్దుకున్దధవలం శ్విత్రం హన్తీహ తచ్చిత్రమ్. ౨౧౪

తా:—చండ్రిచేవ ఉసిరికవరుగు వీని కషాయమునందు బావంచిగింజల చూర్ణమును కలిపి సేవించుచుండినయెడల శంఖము, చంద్రుడు, మల్లెపుష్పము వీనివలె తెల్లగనుండు కుష్ఠమైనను చిత్రముగ నశించును.

శిలాదిలేపః

మూ. శిలాహ్వచూర్ణభసితలేపా చ్ఛ్విత్రం వినాశయేత్
కింపునర్యదియుజ్యేత ధనఞ్జయజటాత్వచా. ౨౧౫

తా:—మనశ్శిల, ఉత్తరేణుసమూలముగ కాల్చినబూడిద, చిత్రమూలమువలుపు వీనిని సమభాగములుగగ్రహించి గోమూత్రముతో గాని కాంజికముతో గాని నూరి లేపనము చేసినయెడల శ్విత్రకుష్ఠము నశించును. మొదటి రెండు వస్తువులే శ్విత్రమునుహరించుచుండ అందు చిత్రమూలమునుగూడ చేర్చినచో గుణమునొసంగుటయందిక చెప్పవలెనా? ఈ యోగమునందు చిత్రమూలమునకుబదులుగ మద్దిచెట్టు వేరువలుపును కొందరు ఉపయోగించుచున్నారు.

త్రిఫలాది శ్విత్రహారః

మూ. త్రిఫలా నీలినిపత్రం లోహచూర్ణం రసాఞ్జనమ్

దినమేకంతతోలిమ్పే న్మహుశ్వితేప్వాసుకృమాత్
శ్వితాణ్యానేనలేపేన నిజవర్ణంత్యజన్తినై. ౧౧౭

తా:—త్రిఫలములు, నీలిమాకు, లోహచూర్ణము, రసాంజనము, తెల్లగురిగింజలు, గజదంత భస్మము, మైలుతుత్థము, గుంటగలగర వీనిని సమభాగములుగగ్రహించిచూర్ణించి లోహపాత్రమునందు లోహదండముచే మేకపాలతోకలిపినూరి ఒకదినమంతయు లోహపాత్రమునందుంచి పలుమారు లేపను చేయుచుండినయెడల శ్వితృములు వర్ణము మారిపోవును. అనగా శరీరవర్ణము కలుగును.

## అయోరజఆదిలేపః

మూ. సాయోరజఃకృష్ణతిలాఞ్జనానిసావల్గుజాన్యామలకాని దగ్ధ్వా
పిష్టాని భృఙ్గస్య సకృద్రసేన హన్యా త్త్రిలాసం పరిఘృష్టలేపాత్. ౧౧౮

తా:—లోహచూర్ణము, నల్లనువ్వులు రసాంజనము, బావంచిగింజలు, ఉశిరికపరుగును కాల్చి బూడిద వీనిని సమభాగములుగగ్రహించి గుంటగలగరాకురసముచేనూరి లేపనుచేసినయెడల శ్విత్రి కుష్ఠము నశించును.

## శ్విత్రేబల్యాదిలేపః

మూ. బలివేల్లాగ్నిభల్లాత దన్తీశమ్యాకనిమ్బకైః
కాఞ్జికైఃపేషితైర్లేప శ్వేతకుష్ఠవినాశకృత్. ౧౧౯

తా:—గంధకము, వాయువిడంగములు, చిత్రమూలము, జీడిగింజలు, దంతీమూలము, రేల ఆకులు, వేపఇగుళ్ళు వీనిని చూర్ణించి కాంజికముతోనూరి లేపనుచేసినయెడల శ్వేతకుష్ఠమునశించును.

## విషతైలమ్

మూ. నక్తమాలో హరిద్రేద్వే అర్కం తగరమేవచ
కరవీరవచాకుష్ఠ మాస్ఫోతా రక్తచన్దనమ్. ౧౨౦
మాలతీసప్తపర్ణశ్చ మఞ్జిష్ఠాసిన్దువారికా
ఏషామర్ధపలాన్భాగా న్విషస్యద్విపలంభవేత్. ౧౨౧

విషతైలమిదంనామ సర్వవ్రణవిశోధనమ్. ౧౧౩

తా:—కానుగగింజలు, పసుపు, మానిపసుపు, జిల్లేడువేరు, గ్రంథితగరము, తెల్లగన్నేరు వేరు, వస, చెంగల్వకోష్టు, సుగంధిపాల లేక తెల్లజిల్లేడువేరు, రక్తచందనము, జాజిఆకు, సప్తపర్ణి, మంజిష్ఠ, వావిలివేరు వీనిని ప్రత్యేకము అర్ధపలమువంతునను, వత్సనాభిని రెండుపలములును గ్రహించి కల్కముచేసి అందు ఒకప్రస్థము ఆవనూనెను నాలుగుప్రస్థములు గోమూత్రమును చేర్చి తైలపక్వముగ కాచి వడియగట్టి లేపనముచేసినయెడల శ్విత్రము, విస్ఫోటము, కిటిభము, కీటలూతాదులవలనగలిగిన వ్రణములు, విచర్చికా, దురద, కచ్ఛు, విషదూషితవ్రణములు ఇవి నశించును. ఈ విషతైలము సమస్తవ్రణములయందును శోధనరోపణములను చేయును.

## జ్యోతిష్మతీతైలమ్

మూ. మయూరకక్షారజలే సప్తకృత్వః పరిశ్రుతమ్
సిద్ధంజ్యోతిష్మతీతైల మభ్యఙ్గాచ్ఛ్విత్రనాశనమ్. ౧౧౪

తా:—అపామార్గక్షారోదకమునందు జ్యోతిష్మతీ (మాల్కంగినీ) తైలమును యేడుసారులు కాచి లేపనముచేసినయెడల శ్విత్రకుష్ఠము నశించును. ఈ తైలమును కాచునపుడు ప్రతిసారియు తైలమునకు నాలుగింతలు అపామార్గక్షారోదకమును చేర్చి పక్వము చేయుచుండవలయును.

## శశిలేఖావటీ

మూ. శుద్ధసూతం సమం గన్ధం తుల్యాఙ్చమృతతామ్రకమ్.
మర్దితంబాకుచీక్వాథై ర్దినైకం వటకీకృతమ్. ౧౧౫
ముద్గ(నిష్క) మాత్రాంసదాఖాదే చ్ఛ్విత్రఘ్నీం శశిలేఖికామ్
బాకుచీతైలకర్షైకం సక్షౌద్రమనుపాయయేత్. ౧౧౬

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, తామ్రభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి ఒక దినమంతయు బావంచిగింజల కషాయముచే మర్దించి పెసరగింజలంత మాత్రలు చేసి ఒకమాత్రను మింగి వెంటనే ఒకకర్షము బావంచి గింజలతైలమును ఒకకర్షము తేనెను కలిపి అనుపానముగ త్రాగవలయును.

## కుష్ఠైకవర్గ్యాని

అథకన్యశ్చమసూరకాః

చక్రిమర్దదలంమమశృఙ్గిచ్ఛదాలమోచికా

కోశాతకీచవేత్రాగ్రం పక్వంతాలం పునర్నవా. ౧౨౮

గో ఖరోష్ట్రాశ్వ మహిషీమూత్రం సర్పిర్విరేచనమ్

నిఖిలానిచతిక్తాని కుష్ఠరోగే హితానిహి. ౧౨౯

తా:—ప్రాతబియ్యము, పెసలు, కందులు, చిరుశనగలు, యవలు, వేపఇగుళ్ళు, పొట్లకాయలు, ములకకాయలు, తగిరిసచెట్టుఇగుళ్ళు, ఒద్దికూర, హిలమోచికాశాకము, బీరకాయలు, పేముచిగుళ్ళు, తాటిపండు, గలిజేరు, ఆవు గాడిద ఒంటె గుఱ్ఱము బఱ్ఱె వీని మూత్రములు, ఘృతము, విరేచనౌషధ సేవనము, తిక్తరసద్రవ్యములన్నియు ఇవి కుష్ఠరోగికి హితకరములుగనుండును.

## కుష్ఠేఅపథ్యాని

మూ. అన్నపానంహితంకుష్ఠే నత్వామ్లలవణోషణమ్

దధిదుగ్ధగుడానూప తిలమాషాం స్త్యజేత్తరామ్. ౧౩౦

తా:—అమ్ల లవణ కటురసములుగల అన్నపానములు, పెరుగు, పాలు, బెల్లము. ఆనూపజంతువులమాంసము, నువ్వులు, మినుములు వీనిని కుష్ఠరోగులు ముఖ్యముగ విడువవలయును.

---

# శీతపిత్తోదర్ద కోఠనిదానం

మూ. శీతమారుతసంస్పర్శా త్ప్రదుష్టౌకఫమారుతౌ

పిత్తేనసహసమ్భూయ బహిరన్తర్విసర్పతః. ౧

తా:—శీతమారుతము శరీరమునకు తగులుటచే కఫవాతములు దుష్టములై పిత్తవర్ధకములగు కారణములచే వృద్ధినొందిన పిత్తముతోకూడి శరీరముపైను లోపలను అనగా రక్తమాంసాదులయందును వ్యాపించుటచే శీతపిత్తవ్యాధి కలుగుచున్నది.

## శీతపిత్తాదీనాంపూర్వరూపమాహ

నేత్రము లెఱ్ఱగనుండుట అనునివి శీతపిత్తోదర్దకోఠవ్యాధులకు పూర్వరూపములని యెఱుంగవలయును.

### ఉదర్దలక్షణమాహ

మూ. వరటీదష్టసంస్థాన శ్శోథ స్సఞ్జాయతేబహిః
సకణ్డూతోదబహుల శ్ఛర్దిజ్వరవిదాహవాన్. ౩
ఉదర్దమితితంవిద్యా చ్ఛీతపిత్తమథాపరే
వాతాధికం శీతపిత్త ముదర్దస్తుకఫాధికః. ౪

తా:—కణితిరీగలుకుట్టినటుల శరీరముపై దద్దుర్లుజనించి దురద, సూదులతో గ్రుచ్చినటుల పోటు, అధికముగ వాంతి, జ్వరము, విదాహము ఈ లక్షణములుగలది ఉదర్దమనిచెప్పెదరు. దీనినే శీతపిత్తమనియు కొందరు వచించెదరు. కాని ఈవ్యాధియందు త్రిదోషములలో వాతము అధికముగనుండిన శీతపిత్తమనియు కఫముఅధికముగనున్నయెడల ఉదర్దమనియు ఎరుంగవలెను.

### ఉదర్దస్యవిశేషలక్షణమాహ

మూ. సోత్సఙ్గైశ్చ సరాగైశ్చ కణ్డూమద్భిశ్చ మణ్డలైః
శైశిరః కఫజోవ్యాధి రుదర్దఃపరికీర్తితః. ౫

తా:—నడుమపల్లముగను, చుట్టునుఎత్తుగను, ఎఱ్ఱగను, దురదతోకూడినవిగనుండు దద్దులు జనించినయెడల ఉదర్దమనబడును. ఈవ్యాధి శిశిరఋతువునందు వృద్ధిబొందిన కఫమువలన జనించుచుండును. ఇదియే విశేషలక్షణము.

### ఉత్కోఠలక్షణమాహ

మూ. అసమ్యగ్వమనోదీర్ణ పిత్తశ్లేష్మాన్ననిగ్రహైః ౬
ఆరనాలైశ్చ శుక్తైశ్చ ఆసురీ లవణేనచ.
వర్షాకాలేప్రకుప్యేత్సి తథా దుష్టైశ్చ కారణైః
మణ్డలానిసకణ్డూని రాగవన్తి బహూనిచ ౭
ఉత్కోఠస్సానుబన్ధశ్చ కోఠఇత్యభిధీయతే.

తా:—వమనౌషధములను సేవించినపుడు చక్కగ వమనముకాకుండుట, ఊర్ధ్వముగ బయలు ... ఆరనాళము, శుక్తము, ఆవాలు, ఉప్పు వీని

శోథ ఇతి నిగద్య తేతద్ జ్ఞై అను ప్రకారము దద్దుర్లు జనించి వెంటనే శమించిపోవుచుండిన యెడల కోఠమని యు తెలియవలెను.

## శీతపిత్తోదర్దకోఠానాంచికిత్సా

మూ. అభ్యఙ్గః కటుతైలేన స్వేదశ్చోష్ణేన వారిణా
తథాఽఽశు వమనం కార్యం పటోలారిష్టవాసకైః. ౮

త్రిఫలాపురకృష్ణాభి ర్విరేకశ్చ ప్రశస్యతే
సర్పిః పీత్వా మహాతిక్తం కార్యం శోణితమోక్షణమ్
సక్షారసిన్ధుతైలేశ్చ గాత్రాభ్యఙ్గం ప్రకల్పయేత్. ౯

తా:—శీతపిత్తోదర్దకోఠోత్కోఠములను నీవ్యాధులయందు కటుతైలమును శరీరమునకుపూసి అభ్యంగము చేసి ఉష్ణోదకముచే స్వేదనము చేయుట, చేదుపొట్ల, వేపపట్ట, అడ్డసరపాకు వీనికషాయముచే వమనము చేయించుట, త్రిఫలకషాయమునందు శోధితగుగ్గులు పిప్పలిచూర్ణము వీనినికలిపి విరేచనముచే యించుట, కుష్ఠచికిత్సయందు చెప్పబడిన మహాతిక్తకఘృతమును పానముచేయించుట, రక్తమోక్షణము చేయించుట, కటుతైలమునందు యవక్షారమును, సైంధవలవణమును కలిపి అభ్యంగముచేయించుట అను చికిత్సలను చేయవలయును.

## గమ్భారికాఫలాదిసేవనమ్

మూ. గమ్భారికాఫలంపక్వం శుష్కముత్స్వేదితంపునః
క్షీరేణశీతపిత్తఘ్నం ఖాదితంపథ్యసేవినా. ౧౦

తా:—పెద్దగుమ్మడుపండును ఎండించి నీటియావిరియందుడికించి క్షీరానుపానముతో సేవించుచు హితాహారములను భుజించుచుండినయెడల శీతపిత్తము నశించును.

## యష్ట్యాదియోగః

మూ. యష్టీమధూకపుష్పైశ్చ సరాస్నం చన్దనద్వయమ్
నిర్గుణ్డీ సకణాక్వాథం శీతపిత్తహరంపిబేత్. ౧౧

మూ. అమృతారజనీనిమ్బ ధన్వయాసైః పృథక్కృతమ్
పాణినాంపాణిదంచైతచ్ఛీతపిత్తే సమాచరేత్. ౧౨

తా:—తిప్పతీగ, పసుపు, వేపపట్ట, దుగదగొండి వీనిలో దేనికషాయము నైనను పానము చేసిన యెడల శీతపిత్తము నశించును. ఇయ్యదిరోగులకు పాణిదానమొసంగునదిగ నుండును.

సగుడదీప్యకయోగః-సర్వదేహజోదర్దే

మూ. సగుడం దీప్యకంయస్తు ఖాదే త్పథ్యాన్నభుఙ్నరః
తస్యనశ్యతిసప్తాహా దుదర్దస్సర్వదేహజః. ౧౩

తా:—ఓమము, బెల్లము వీనినికలిపి యేడుదినములు సేవించుచు పథ్యకరాహారములనుభుజించుచుండినయెడల సర్వశరీరమును వ్యాపించిన ఉదర్దవ్యాధినశించును.

యవాన్యాదిచూర్ణమ్

మూ. యవానీంపాయయేద్వాఽపి సవ్యోషాంక్షీరసంయుతామ్
పిప్పలీవర్ధమానంవా లశునంవా ప్రయోజయేత్. ౧౪

తా:—ఓమము, త్రికటుకములు వీనిచూర్ణమును పాలలోకలపి సేవించినను, వర్ధమానపిప్పలిని గాని, వెల్లుల్లికల్కము క్షీరముతోగాని సేవించినను ఉదర్దవ్యాధినశించును.

అగ్నిమన్థయోగః

మూ. అగ్నిమన్థభవంమూలం పిష్టంపీతఞ్చసర్పిషా
శీతపిత్తోదర్దకోఠా న్సప్తాహాదేవ నాశయేత్. ౧౫

తా:—తక్కిలివేరునునూరి కల్కముచేసి ఘృతానుపానముతో యేడుదినములు సేవించినయెడల శీతపిత్తము, ఉదర్దము, కోఠము, ఉత్కోఠము ఇవినశించును.

మఱియు కుష్ఠప్రకరణమున రకసాచికిత్సయందు చెప్పబడిన నింబపత్రయోగమును సేవించినను శీతపిత్తాదులు నశించును.

కుష్ఠాదిచూర్ణమ్

మూ. కుష్ఠం హరిద్రేసురసం పటోలం నింబాశ్వగన్ధే సురదారుశిగ్రుః

తథాసకణ్డూః పిటికాసకోఠా కుష్ఠానిశోఫశ్చ శమంప్రజన్తి. ౧౭

తా:—మొదట రోగిశరీరమునకు ఆవనూనెనుపూసి పిమ్మట చెంగల్వకోష్టు, పసుపు, మానిపసుపు, తులసిఆకు, చేమపాట్లు, వేపపట్ట, పెన్నేరుగడ్డ, దేవదారు, మునగపట్ట, ఆవాలు, తుంబురులు, ధనియాలు, తుంగముస్తలు, లింగదొండవేరు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి మజ్జిగతోనూరి ఉద్వర్తనము (నలుగుపెట్టుట) చేసినయెడల దురదతోగూడిన దద్దులు, కోఠము, కుష్ఠము, శోఫ ఇవి నశించును.

## సైన్ధవాదియోగః

మూ. ససైన్ధవేన కుష్ఠేన సర్పిషా లేపనాచరేత్
సురసాస్వరసైర్వాఽథ లేపయే త్పరమౌషధమ్. ౧౮

తా:—సైంధవలవణము, చెంగల్వకోష్టు వీనిచూర్ణమును నేతితోగాని తులసీరసముతోగాని నూరి పూసినయెడల శీతపిత్తాదివ్యాధులు నశించును.

## సిద్ధార్థాదియోగః

మూ. సిద్ధార్థ రజనీ కుష్ఠ ప్రపున్నాటతిలైస్సహ
కటుతైలేనసమ్మిశ్ర మేతదుద్వర్తనంహితమ్.
శీతపిత్తఉదర్దేచ తథాకోఠాభిదే గదే. ౧౯

తా:—తెల్లఆవాలు, పసుపు, చెంగల్వకోష్టు, తగిరిసగింజలు, నువ్వులు వీనినిచూర్ణించి ఆవనూనెతోకలిపి శరీరమునకు నలుగుపెట్టుట శీతపిత్తము, ఉదర్దము, కోఠము వీనియందు హితకరముగ నుండును.

మూ. దూర్వానిశాయుతోలేపః కచ్ఛూపామావినాశనః
కృమిదద్రుహరశ్చైవ శీతపిత్తహరస్స్మృతః
కృమిదద్రుహరఃకార్య శ్శీతపిత్తేఽఖిలఃక్రమః. ౨౦

తా:—గరికవేళ్ళు పసుపు వీనినినూరి లేపముచేసినయెడల కచ్ఛూ, పామా, కృములు, దద్రుకుష్ఠము, శీతపిత్తము ఇవి నశించును. మఱియు శీతపిత్తమునందు కృమిచికిత్సలను దద్రుకుష్ఠచికిత్సలనుకూడ చేయవలయును.

స్నేహస్వేదములను శోధనచికిత్సలను చేసి పిమ్మట కుష్ఠహర చికిత్సలను చేయవలయును.

శీతపిత్తాదిషుపథ్యాపథ్యమ్

మూ. శాలిముద్గకులత్థాంశ్చ కారవేల్లముపోదికామ్
వేత్రాగ్రింతప్తనీరఞ్చ పిత్తశ్లేష్మహరాణిచ. ౨౨
శీతపిత్తోదర్దకోఠరోగిణాం పథ్యమీరితమ్
స్నానమాతపమమ్లఞ్చ గుర్వన్నఞ్చ వివర్జయేత్. ౨౩

తా:—శాలిధాన్యము, పెసలు, ఉలవలు, కాకరకాయలు, బచ్చలికూర, పేముఇగుర్లు, వేడినీరు, పిత్తశ్లేష్మహరములైన పదార్థములు ఇవి శీతపిత్తము, ఉదర్దము, కోఠము ఈవ్యాధులుగలవారికి హితకరములు. స్నానము, ఎండ, పుల్లనిపదార్థములు, గురుపదార్థములు వీనిని శీతపిత్తోదర్దకోఠరోగములు గలవారు విడువవలయును.

---

# అమ్లపిత్త నిదాన సమ్ప్రాప్తిః

మూ. విరుద్ధదుష్టామ్ల విదాహిపిత్తప్రకోపిపానాన్నభుజోవిదగ్ధమ్
పిత్తం స్వహేతూపచితం పురా యత్తదమ్లపిత్తం ప్రవదన్తి సన్తః ౧

తా:—పరస్పరవిరుద్ధములును, దుష్టములును, ఆమ్లరసముగలవియు, విదాహకరములును, పిత్తప్రకోపమును కలిగించునవియునగు అన్నపానములను సేవించుటవలన స్వకారణములచే ముందుగనే వృద్ధినొందియున్న పిత్తము ఆమ్లపాకమునొందును. దీనినే ఆమ్లపిత్తమని వచించెదరు.

అమ్లపిత్తస్యలిఙ్గమాహ

మూ. అవిపాకక్లమోత్క్లేశ తిక్తామ్లోద్గారగౌరవైః
హృత్కణ్ఠదాహారుచిభిశ్చామ్లపిత్తంవదేద్భిషక్. ౨

తా:—అన్నముజీర్ణముకాకుండుట, క్లమము, ఓకరింత, చేదుగను పుల్లగనుఉండు త్రేనుపు

అరుచి ఈలక్షణము

అమ్లపిత్తస్యకదాచిదధోగతిమాహ

మూ. తృడ్దాహమూర్ఛాభ్రమమోహకారిప్రయాత్యధోవావివిధప్రకారమ్
హృల్లాసకోఠానలసాదహర్ష స్వేదాఙ్గపీతత్వకరంకదాచిత్. 3

తా:—దప్పి, తాపము, మూర్ఛ, భ్రమ, మోహము, నోటనీరూరుట, దద్దులులేచుట, అగ్నిమాంద్యము, గగుర్పాటు, చెమటపట్టుట, శరీరవర్ణము పచ్చగనగుట ఈలక్షణములతోగూడి నానావిధములగ మలాదులు వెడలుచుండినయెడల అధోగతామ్లపిత్తమనియెఱుంగవలయును.

అమ్లపిత్తస్యకదాచిదూర్ధ్వగతిమాహ

మూ. వాన్తం హరిత్పీతకనీలకృష్ణమారక్తరక్తాభ మతీవచామ్లమ్
మాంసోదకాభన్త్వతిపిచ్ఛిలాచ్ఛం శ్లేష్మానుయాతంవివిధంరసేన- ౪

తా:—ఆకుపచ్చగనైనను, పసుపుపచ్చగనైనను, నీలవర్ణముగనైనను, నల్లగనైనను, కొంచెముఎఱ్ఱగనైనను, రక్తవర్ణముగనైనను, మిక్కిలిపుల్లగనైనను, మాంసముకడిగిననీటివలెనైనను, మిక్కిలిజిగురుగనైనను, తేటగనైనను, కఫముతోడను అనేకరసములతోడనుకూడి వమనమువెడలుచుండినయెడల ఊర్ధ్వగతామ్లపిత్తమని యెఱుంగవలయును.

మూ. భుక్తే విదగ్ధే ఽప్యథవాప్యభుక్తే కరోతితిక్తామ్లవమింకదాచిత్
ఉద్గారమేవంవిధమేవ కణ్ఠహృత్కుక్షిదాహం శిరసోరుజంవా. ౫

కరచరణదాహ మౌష్ణ్యం మహతీమరుచిం జ్వరఞ్చకఫపిత్తమ్
జనయతి కణ్డూమణ్డల పిటికాచితగాత్రరోగచయమ్. ౬

తా:—అమ్లపిత్తమునందు కఫపిత్తసంసర్గమువలన భుజించినయాహారము విదగ్ధమైనపుడును, ఒకప్పుడు భుజించకుండినసమయమందును చేదుగనైనను పుల్లగనైనను వాంతియగుట; చేదుగను పుల్లగనుండు తేన్పులుగలుగుట, కంఠము, హృదయము, కుక్షి వీనియందు మంటగలుగుట, తలనొప్పి, కరపాదదాహము, ఉష్ణము, తీవ్రమైనఅరుచి, జ్వరము, దురద, దద్దులు, బొబ్బలు మొదలగు చర్మవ్యాధులు జనించుట అనులక్షణములు గలుగును.

అమ్లపిత్తస్యసాధ్యాసాధ్యత్వమాహ

తగియుండును. అనగా కష్టసాధ్యముగనుండును. చిరకాలముగనుండినయెడల యాప్యముగగాని అహితాహారములసేవించకుండువానికి కృచ్ఛ్రసాధ్యముగగాని ఉండును.

అమ్లపిత్తేఅనిలకఫసంసర్గమాహ

మూ. సానిలం సానిలకఫం సకఫం తచ్చలక్షయేత్
దోషలిఙ్గేన మతిమా న్భిషజ్మోహకరం హితత్. ౮

తా:—ఈయమ్లపిత్తము వాతజమనియు, వాతకఫజన్యమనియు, కఫజమనియు తత్తద్దోషలక్షణములనుబట్టి తెలిసికొనవలయును. మఱియు నీవ్యాధి వమనాతిసారమువలె ఊర్ధ్వాధఃప్రసారముకలిగియుంకుటచే భేదమును కనిపెట్టుటకష్టముగానుండి వైద్యుని భ్రమింపజేయుచుండును. కావునబుద్ధిమంతుడగువైద్యుడు వమనాతీసారమువకును అమ్లపిత్తమునకునుగల భేదమును సూక్ష్మబుద్ధిచే నెఱుంగవలయును.

మూ. కమ్ప ప్రలాప మూర్ఛా చిమిచిమిగాత్రావసాదశూలాని
తమసోదర్శనభ్రమ ప్రమోహాహర్షా అనిలయుతే. ౯

తా:—వాతజామ్లపిత్తమునందువణకు, ప్రలాపము, మూర్ఛ, శరీరము చిమచిమలాడుట, కృశించుట, నొప్పికలుగుట, చీకటిలోనుండినటులుండుట, భ్రమము, మోహము, గగుర్పాటు ఈలక్షణములుకలుగును.

అమ్లపిత్తేకఫానుగతమాహ

మూ. కఫనిష్ఠీవనగౌరవజడతారుచిశీతసాదవమిలేపాః
దహనబలసాదకణ్డూ నిద్రాచిహ్నం కఫానుగతే. ౧౦

తా:—కఫజామ్లపిత్తమునందు కఫమునుమియుట, శరీరమునుబరువుగను మొద్దుగను ఉండుట, అరుచి, శైత్యము, అవయవశైథిల్యము, వాంతి, నోటియందు కఫముచే పూయబడినటులుండుట, అగ్నిమాంద్యము; దౌర్బల్యము, దురద, నిద్ర ఈలక్షణములుకలుగును.

అమ్లపిత్తేవాతశ్లేష్మానుగతమాహ

మూ. ఉభయమిదమేవచిహ్నం మారుతకఫసమ్భవేభవత్యమ్లే
కట్వమ్లలవణరసాసేవితే కోపంభజత్యేవ

లక్షణములన్నియు కలిగియుండును. మఱియు నియ్యాది కట్వమ్లలవణరసముల నధికముగసేవించుటచే ప్రకోపమునొంది చేదుగ, పుల్లగ, కారగనుండు త్రేపులు, వాంతులు, హృదయము, కంఠము వీని యందుమంట అనునీలక్షణములనుకూడ కలిగించును.

## అమ్లపిత్తేశ్లేష్మపిత్తానుబంధమాహ

మూ. భ్రమో మూర్ఛాఽరుచిశ్ఛర్ది రాలస్యశ్చ శిరోరుజా
ప్రసేకోముఖమాధుర్యం శ్లేష్మపిత్తస్యలక్షణమ్. ౧౨

తా:—శ్లేష్మపిత్తములవలనజనించిన అమ్లపిత్తమునందు భ్రమ, మూర్ఛ, అరుచి, వాంతి, ఆలస్యము, తలనొప్పి, నోటనీరూరుట, నోటితియ్యగనుండుట ఈ లక్షణములుజనించును.

## అమ్లపిత్తస్యచికిత్సా

మూ. అమ్లపిత్తేతువమనం పటోలారిష్టవారిణా
కారయేన్మదనక్షౌద్ర సిన్ధుయుక్తం తతోభిషక్
విరేచనంత్రివృచ్చూర్ణం మధునాత్రిఫలాద్రవైః. ౧౩
కృతవమనవిరేకస్యాపి దోషోపశాన్తి
ర్భవతినయదికార్యో రక్తమోక్షశ్చయుక్త్యా
కృతశిశిరవిలేపస్యామ్లపిత్తఘ్నభక్ష్య -
దనసముదితతృప్తే ర్వాతరక్షాచకార్యా. ౧౪

తా:—అమ్లపిత్తమునందు మొదట చేదుపొట్ల, వేపపట్ట వీనికషాయమునందు మంగకాయల చూర్ణము, సైంధవలవణము, తేనె వీనినిచేర్చి పానముచేయించి వమనముచేయించవలయును. పిమ్మట త్రిఫలాకషాయమునందు త్రివృచ్చూర్ణమును, తేనెనుచేర్చి విరేచనముచేయించవలయును. ఇటుల వమన విరేచనములనుచేయించినను దోషములుపశమించనియెడల యుక్తియుక్తముగ రక్తమోక్షణమునుచేయించవలయును. పిమ్మట శీతవీర్యములగు ద్రవ్యములకల్కముచే శరీరముపై లేపముచేసి అమ్లపిత్తహరము లగు భక్ష్యాన్నాదులచే తృప్తినికలుగజేసి వాతమును ప్రకోపించకుండునటులచేయవలయును.

మూ. జ్వలన్తమివచాఽఽత్మానం మన్యతేయోఽమ్లపిత్తవాన్
౧౫

చికిత్సను చేసి పిమ్మట అమ్లపిత్తహరములగు ఔషధముల నొసంగవలయును.

మూ. పూర్వన్తువమనంకార్యం పశ్చాన్మృదువిరేచనమ్
కృతవాన్తివిరేకస్య సుస్నిగ్ధస్యానువాసనమ్. ౧౬

తా:—అమ్లపిత్తమునందు మొదటవమనమును, పిమ్మట మృదువిరేచనమును చేయించి స్నేహపానముచే స్నిగ్ధునిగనొనర్చి పిమ్మట అనువాసవస్తిని చేయవలయును.

మూ. ఆస్థాపనంచిరోత్థేఽస్మి న్దేయందోషాద్యపేక్షయా
దోషసంసర్గజేకార్య మౌషధాహారకల్పనమ్. ౧౭

తా:—చిరకాలానుబంధమగు అమ్లపిత్తవ్యాధియందు ఆస్థాపనవస్తిని చేయవలయును. దోషసంసర్గమువలనజనించిన అమ్లపిత్తములందు తత్తద్దోషానుగుణములగు ఔషధాన్నపానములనొసంగవలయును.

మూ. ఊర్ధ్వదేహస్థితంవాన్త్యాఽప్యధస్థం రేచనైర్హరేత్
పాచనంతిక్తబహులం పథ్యఞ్చ పరికల్పయేత్. ౧౮
వికారాన్యవగోధూమకృతాం స్తీక్ష్ణవివర్జితాన్
భక్షయే ల్లాజసక్తూంశ్చ సితాక్షౌద్రియుతాన్పిబేత్. ౧౯

తా:—ఊర్ధ్వగతామ్లపిత్తమును వమనౌషధములచేతను, అధోగతామ్లపిత్తమును రేచనౌషధములచేతను హరింపజేసి తిక్తరసప్రధానములైన పాచనౌషధములనొసంగి తీక్ష్ణపదార్థములను చేర్చక యవలు, గోధుమలు, వీనిచే సిద్ధముచేయబడిన భక్ష్యములు, చక్కెర తేనె వీనితోకలిపిన పేలపిండి వీనిని ఆహారముగ నొసంగవలయును.

మూ. అమ్లపిత్తేప్రయోక్తవ్యః కఫపిత్తహరోవిధిః
గుడకూష్మాణ్డకఞ్చైవ తథాఖణ్డామలక్యపి. ఇతివృన్దాత్ ౨౦

తా:—అమ్లపిత్తమునందు కఫపిత్తహరములైన చికిత్సలను చేయవలయును. మఱియు గుడకూష్మాండలేహ్యము, ఖండామలకలేహ్యము అనునీయౌషధములుకూడ హితకరముగనుండును.

మూ. గుడక్షీరకణాసిద్ధం సర్పిరత్ర ప్రయోజయేత్
సవాతే సవిబన్ధేఽస్మి న్హితా కంసహరీతకీ. ౨౧

ఈయోగము నే బృందమాధవమునందు పరిణామశూలాధికారమున నీ క్రిందివిధముగ చెప్ప బడియున్నది. " సపిప్పలీసుడంసర్పిః సచేత్కీ రేచతుర్గుణే వినిహన్త్యమ్లపిత్తఞ్చ శూలఞ్చపరిణామజమ్ " అమ్లపిత్తము హాత్రప్రధానముగనున్నను మలబంధముతో కూడియుండినను కంసహరీతకి అనుపౌషధము నుపయోగించవలయును.

మూ. యవకృష్ణాపటోలానాం క్వాథంక్షౌద్రియుతంపిబేత్
నాశయే దమ్లపిత్తఞ్చ హ్యారుచిఞ్చ వమింతథా. ౧౨

తా:—యవలు, పిప్పళ్ళు, చేదుపొట్ల వీనికషాయమునందు తేనెను చేర్చి పానము చేసినయెడల అమ్లపిత్తము, అరుచి, వాంతి ఇవినశించును.

నిస్తుష యవాదిక్వాథః

మూ. నిస్తుషయవవృష ధాత్రీక్వాథం త్రిసుగన్ధిమధుయుతంపీత్వా
అపహరతిచామ్లపిత్తం యదిభుఙ్క్తే ముద్గయూషేణ. ౧౩

తా:—పొట్టుతీసినగోధుమలు, అడ్డసరపాకు, ఉసిరికపరుగు వీనికషాయమునందు లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి వీనిచూర్ణమును తేనెనుకలిపి పానముచేసి పెసరకట్టుతో ఆహారమును భుజించినయెడల అమ్లపిత్తమునశించును.

గుడూచ్యాదిక్వాథః

మూ. గుడూచీ చిత్రకారిష్టపటోలైః క్వథితంపిబేత్
క్షౌద్రయుక్తంనిహన్త్యేత చ్ఛర్దిం పిత్తామ్లసమ్భవామ్. ౧౪

తా:—తిప్పతీగ, చిత్రమూలము, వేపపట్ట, చేదుపొట్ల వీనికషాయమునందు తేనెనుకలిపి సేవించినయెడల అమ్లపిత్తమువలనకలిగిన వాంతినశించును.

భూనిమ్బాదిక్వాథః

మూ. భూనిమ్బనిమ్బ త్రిఫలా పటోలవాసామృతాపర్పటమార్కవాణామ్
క్వాథోహరే త్క్షౌద్రయుతోఽమ్లపిత్తంచిత్తంయథా వారవధూకటాక్షః.

మూ. పటోలత్రిఫలానిమ్బక్వాథం క్షౌద్రయుతంపిబేత్
అమ్లపిత్తంహరే చ్ఛర్ది దాహశూలకఫాన్వితమ్. ౨౬

తా:— చేదుపొట్ల, త్రిఫలములు, వేపపట్ట వీనికషాయమునందు తేనెనుకలిపి సేవించినయెడల వాంతి, మంట, శూల, కఫప్రకోపము వీనితోకూడిన అమ్లపిత్తమునశించును.

కణ్టకార్యాదిక్వాథః

మూ. కణ్టకార్యమృతావాసాకషాయం మధుసంయుతమ్
అమ్లపిత్తం జయేత్పీత్వా శ్వాసం కాసం వమిం జ్వరమ్. ౨౭

తా:— వాకుడువేళ్ళు, తిప్పతీగ, అడ్డసరము వీనికషాయమునందు తేనెనుకలిపి సేవించిన యెడల అమ్లపిత్తము, శ్వాస, కాస, వాంతి, జ్వరము ఇవి నశించును.

చిత్రకాదిక్వాథః

మూ. చిత్రకైరణ్డమూలాని యవాశ్చ సయవాసకాః
జలేన క్వథితం పీతం కోష్ఠదాహామ్లపిత్తజిత్. ౨౮

తా:— చిత్రిమూలము, ఆముదపువేళ్ళు, యవలు, దురదగొండివేళ్ళు వీనికషాయమును పానము చేసినయెడల కోష్ఠదాహము, అమ్లపిత్తము ఇవినశించును.

ఏలాదిచూర్ణమ్

మూ. ఏలాతుగాచోచశివాభయానాంసగ్రన్థిపాటీరదలాల్లకానామ్
చూర్ణంసితాతుల్యమపాకరోతి ప్రౌఢామ్లపిత్తందివసాన్యభుక్తమ్. ౨౯

తా:— ఏలకులు, వెదురుప్పు, లవంగపట్ట, ఉశీరికవరుగు, కరకవలుపు, కోడి, చందనము, ఆకుపత్రి, ధనియాలు వీనిని సమభాగముఃలగ్రహించి చూర్ణించి చూర్ణమునకుసమముగ చక్కెరనుకలిపి ప్రాతఃకాలమునసే సేవించినయెడల తీవ్రమైన అమ్లపిత్తవ్యాధి నశించును.

త్రికటుకాద్యంచూర్ణమ్

తిక్తామృణాలమలయజకలిఙ్గైలా కిరాతతిక్తానామ్

నవచాతివిషాకేసరదీప్యక మధుశిగ్రుబీజానామ్. 3౧

చూర్ణం పటఘృష్టమిదం పీతం శిశిరేణ వారిణాప్రాతః
క్షౌద్రేణచాథలీఢం ప్రామేణాధోగతంహన్తి
అతివిషమమమ్లపిత్తం పథ్యభుజో వాసరైః కైశ్చిత్. 3౨

తా:—త్రికటుకములు, వాకుడు, పర్పాటకము, కురువేరు, కొడిశపాలగింజలు, సౌరాష్ట్రి మృత్తిక, చేమపాట్ల, కలుకాంగనుగపట్ట, దేవదారు, చాగవేరు, కటుకరోహిణి. తామరకాడలు, చందనము, కొడిశపాలపట్ట, ఏలకులు, నేలవేము, వస, అతివస, నాగకేసరాలు, ఓమము, మునగవిత్తనములు వీనినన్నిటిని సమభాగములుగగ్రహించి చూర్ణించి వస్త్రగాళితముచేసి చల్లనినీటితోగాని తేనెతోగాని కొన్నిదినములు సేవించుచు పథ్యాహారములను భుజించుచుండినయెడల అతివిషముగనుండు అధోగతామ్లపిత్తము నశించును.

ద్రాక్షాదిగుటికా

మూ. ద్రాక్షాపథ్యేసమేకృత్వా తయోస్తుల్యాం సితాంక్షిపేత్
సఙ్కుట్యాక్షద్వయమితాం తత్పిణ్డీం కారయేద్భిషక్. 33

తాం ఖాదేదమ్లపిత్తార్తో హృత్కణ్ఠదహనాపహామ్
తృణ్మూర్ఛాభ్రమమన్దాగ్నినాశినీ మామవాతహామ్. 3౪

తా:—ద్రాక్ష, కరకవలుపుచూర్ణము ఇవి ఒక్కొకభాగము, చక్కెర రెండుభాగములు గ్రహించి వీనిని బాగుగదంచి ముద్దచేసి రెండుకర్షముల పరిమాణముగౌషధమును అమ్లపిత్తరోగి సేవించినయెడల హృదయము కంఠము వీనియందుకలుగుమంట, దప్పి, మూర్ఛ, భ్రమ, అగ్నిమాంద్యము, ఆమవాతము ఇవి నశించును.

అభయాద్యవలేహః

మూ. అభయా పిప్పలీ ద్రాక్షా సితాధన్వయవాసకమ్
మధునా కణ్ఠహృద్దాహ మూర్ఛాశ్లేష్మామ్లపిత్తనుత్. 3౫

తా:—కరకవలుపు, పిప్పళ్ళు, ద్రాక్ష, చక్కెర, దురదగొండివేళ్ళు వీనిని సమభాగములుగ

ఖండపిప్పల్యవలేహో యోగరత్నావల్యాః

మూ. పిప్పల్యాఃకుడవంచూర్ణం ఘృతస్యకుడవద్వయమ్
పలషోడశకంఖణ్డాచ్ఛతావర్యాఃపలాష్టకమ్. ౩౬

శివాయాస్స్వరసస్యాపి పలషోడశకంమతమ్
క్షీరప్రస్థద్వయేసాధ్యే లేహీభూతేఽత్రనిక్షిపేత్. ౩౭

త్రిజాతకాభయాజాజీ ధాన్యముస్తశివాతుగాః
ఏతేషాంకార్షికంచూర్ణం కర్షార్ధంకృష్ణజీరకమ్. ౩౮

నాగరం నాగకం జాతీఫలం సమరిచం హిమమ్
దత్వాపలత్రయంక్షౌద్రం స్నిగ్ధభాణ్డేవినిక్షిపేత్. ౩౯

ప్రాతర్యథాబలంలిహ్యా దమ్లపిత్తప్రశాన్తయే
హృల్లాసారోచకఛర్ది పిపాసాదాహనాశనమ్
శూలహృద్రోగశమనం హృద్యంచేదంరసాయనమ్. ౪౦

తా:—పిప్పలిచూర్ణము నాలుగుపలములు, ఘృతము యెనిమిదిపలములు, కలకండ పదహారు పలములు, శతావరీస్వరసము యెనిమిదిపలములు, ఉశిరికపండ్లరసము పదహారుపలములు, పాలు రెండు ప్రస్థములు వీనినన్నిటినొకటిగచేర్చి లేహ్యపక్వముగచేయుచు పాకసమయమున అందు త్రిజాతకములు' కరకపలుపు, జిలకర, ధనియాలు, తుంగగడ్డలు, ఉశిరికవరుగు, వెదురుప్పు వీనిని ఒక్కొకకర్షమువంతున ను, నల్లజిలకర, శుంఠి, నాగకేసరాలు, జాజికాయిలు, మిరియాలు, పచ్చకర్పూరము వీనిని ప్రత్యేకము అర్ధకర్షమువంతునను చూర్ణించివైచి కలియునటులచేసి చల్లారినపిమ్మట మూడుపలములతేనెనుచేర్చి నేతితో మాగినకుండయందుంచి ప్రాతఃకాలమునందు బలానుసారముగ సేవించినయెడల ఆమ్లపిత్తము, ఓకరింత, అరోచకము, వాంతి, దప్పి, తాపము, శూలరోగములు ఇవి నశించును. ఇయ్యది రసాయనగుణముగలది గను, హృద్యముగనునుండును.

నారికేలఖణ్డపాకో యోగరత్నావల్యాః

మూ. కుడవమితమిహాస్యా న్నారికేలంసుపిష్టం
పలపరిమితసర్పిః పాచితంతుల్యఖణ్డమ్
నిజపయసిత దేత త్రసమూ తేవిపక్వమ్

సాకంత్రిజాతక మథాపిచ కేసరఞ్చ

హన్త్యమ్లపిత్త మరుచిం క్షయ మస్రపిత్తమ్

శూలం వమిం సకలపౌరుషకారిపుంసామ్. ౪౨

తా:— పచ్చికొబ్బెరనుతురిమి మెత్తగనూరిపిండినముద్దను నాలుగుపలములుగ్రహించిఒకపలము ఆవునేతితో వేయించియుంచుకొని నాలుగుపలములకలకండను ఒకప్రస్థము కొంకాయనీటిలోవైచి పాకముచేయుచు బెల్లపుపాగువలెవచ్చినపిమ్మట పైనారికేళపిష్టమును అందువైచి కలియబెట్టి చల్లారినపిమ్మట అందుధనియాలు, పిప్పళ్ళు, తుంగగడ్డలు, వెదురుప్పు, జీలకర. నల్లజీలకర, లవంగపట్ట, యాలక్కాయలు, ఆకుపత్రి, నాగకేసరములు వీనిని ప్రత్యేకమొకశాణప్రమాణము గ్రహించి చూర్ణించివైచి బాగుగకలియునటులచేసి బలానుసారముగ సేవించినయెడల అమ్లపిత్తము, అరుచి, క్షయ, రక్తపిత్తము, శూల, వాంతి వీనిని పోగొట్టి సంభోగశక్తిని అధికముగ కలిగించును.

## గుడాద్యోమోదకః

మూ. గుడపిప్పలిపథ్యాభి స్తుల్యాభిర్మోదకఃకృతః

పిత్తశ్లేష్మహరఃప్రోక్తో మన్దాగ్నిత్వఞ్చనాశయేత్. ౪౩

తా:—బెల్లము రెండుభాగములు, పిప్పళ్ళచూర్ణము, కరకవలుపుచూర్ణము ఇవి ఒక్కొక్కభాగము ఇట్లుగ్రహించి మర్దించి మోదకములుచేసి సేవించినయెడల పిత్తశ్లేష్మవికారములు, అగ్నిమాంద్యము ఇవినశించును.

## ఖణ్డకూష్మాణ్డః

మూ. కూష్మాణ్డస్వరసోగాగ్రాహ్యః పలానాంశతమాత్రికః

రసతుల్యం గవాంక్షీరం ధాత్రీచూర్ణం పలాష్టకమ్. ౪౪

లఘ్వగ్నినా పచేత్తావద్యావద్భవతి పిణ్డితమ్

ధాత్రీతుల్యా సితా యోజ్యా పలార్ధంలేహయేదను

ఖణ్డకూష్మాణ్డకం ఖ్యాతి మమ్లపిత్తం నియచ్ఛతి. ౪౫

తా:—బూడిదగుమ్మడికాయరసము, ఆవుపాలు ఇవిప్రత్యేకము నూరేసిపలములు, ఉశిరికవరుగుచూర్ణము యెనిమిదిపలములు వీనినన్నిటినొకటిగచేర్చి మృద్వగ్నిచే పక్వముచేయుచు ముద్దవలెనై

మూ. పిప్పలీ మధుసంయుక్తా అమ్లపిత్తవినాశినీ
జమ్బీరస్వరసఃపీతః సాయంహన్త్యమ్లపిత్తకమ్. ౪౭

తా:—పిప్పలిచూర్ణమునందు తేనెనుకలిపిసేవించినను, సాయంకాలమునందు నిమ్మపండ్లరసమును తాగినను అమ్లపిత్తము నశించును.

## పిప్పలీఘృతమ్

మూ. పిప్పలీక్వాథకల్కేన ఘృతం సిద్ధంమధుప్లుతమ్
పిబేత్ప్రాతస్సముత్థాయ అమ్లపిత్తనివృత్తయే. ౪౮

తా:—పిప్పలికల్కము ఒకభాగము, ఘృతము నాలుగుభాగములు, పిప్పలికషాయము పదునారుభాగములు వీనినన్నిటినొకటిగజేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి అందు కొంచెము తేనెనుచేర్చి ప్రాతఃకాలముననే సేవించినయెడల అమ్లపిత్తము నశించును.

## ద్రాక్షాదిఘృతమ్

మూ. ద్రాక్షాభయాశక్రయటోలపత్రైః సోశీరధాత్రీయవచన్దనైశ్చ
త్రాయన్తికాపద్మకిరాతధాన్యైః కల్కైః పచేత్సర్పిరుపేతమేభిః
భుఞ్జీతమాత్రాం సహభోజనేన సర్వర్తుపానేతు భిషగ్విదధ్యాత్. ౪౯
వాతస్సపిత్తంగ్రహణీం ప్రవృద్ధాం కాసాగ్నిసాదంజ్వరమమ్లపిత్తమ్
సర్వం నిహన్యాద్ఘృతమేతదాశు సమ్యక్ప్రయుక్తంహ్యమృతోపమఞ్చ.

తా:—ద్రాక్ష, కరకవలుపు, కొడిశపాలగింజలు, చేదుపొట్ల, ఆకుపత్రి, వట్టివేరు, ఉశిరికపరుగు, యవలు, చందనము, కలుకారినుగపట్ట, పద్మకాష్ఠము లేక పద్మకేసరములు, నేలవేము, ధనియాలు వీనిని సమభాగములుగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతమును, ఘృతమునకు నాలుగింతలు జలమును చేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ భోజనమునందుచేర్చి భుజించినయెడల వాతపిత్తవికారములు, మిక్కిలి వృద్ధినొందిన గ్రహణీవ్యాధి, దగ్గు, అగ్నిమాంద్యము, జ్వరము, అమ్లపిత్తము ఈ వ్యాధులునశించును. ఈ ఘృతమును బలాదులనెరింగి ప్రయోగించినయెడల అమృతతుల్యముగనుండును. మరియు నియ్యాదిసమస్తఋతువులయందును సేవించతగియుండును.

## శతావరీఘృతమ్

నాశయదమ్లపిత్తఞ్చ వాతపిత్తోద్భవాన్గదాన్

రక్తపిత్తం తృషాం మూర్ఛాం శ్వాసం సన్తాపమేవచ. ౫౦

తా:—శతావరికల్కము నాలుగుపలములు, ఘృతము ఒకప్రస్థము, శతావరీరసము ఒక ప్రస్థము, పాలు నాలుగు ప్రస్థములు వీనినన్నిటినొకటిగజేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి బలాను సారముగ సేవించినయెడల అమ్లపిత్తము, వాతపిత్తవికారములు, రక్తపిత్తము, దప్పి, మూర్ఛ, శ్వాస, తాపము ఇవి నశించును.

## నారాయణఘృతమ్

మూ. జలేదశగుణేక్వాథ్యం పిప్పలీనాంపలాష్టకమ్

పాదశేషంహరేత్క్వాథం క్వాథతుల్యంఘృతంక్షిపేత్

అమ్లపిత్తహరంశ్రేష్ఠం ఘృతంనారాయణంమహత్. ౫౨

తా:—ఎనిమిదిపలములపిప్పళ్ళనుపదిరెట్లనీటిలోవైచి పాతికభాగముమిగులునటుల కషాయము కాచి వడియగట్టి కషాయమునకు సమముగ ఘృతమునుచేర్చి ఘృతపక్వముగకాచి సేవించినయెడల అమ్ల పిత్తము నశించును.

## లీలావిలాసరసః

మూ. శుద్ధసూతం సమంగన్ధం మృతతామ్రాభ్రరోచనమ్

తుల్యాంశంమర్దయేద్యామం రుద్ధ్వాలఘుపుటేపచేత్. ౫౩

అక్షధాత్రీహరీతకీః క్రమవృద్ధ్యావిపాచయేత్

జలేనాష్టగుణేనైవ గ్రాహ్యమష్టావశేషకమ్. ౫౪

అనేనభావయేత్పూర్వం పక్వసూతంపునఃపునః

పఞ్చవింశతివారఞ్చ తావతాభృఙ్గజద్రవైః. ౫౫

శుష్కంతచ్చూర్ణితంఖాదే త్పఞ్చగుఞ్జంమధుప్లుతమ్

రసోలీలావిలాసోఽయ మమ్లపిత్తంనియచ్ఛతి. ౫౬

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, తామ్రభస్మము, అభ్రకభస్మము, వెదురుప్పు వీనిని సమ భాగములుగగ్రహించి మర్దించి శరావసంపుటమునందుంచి సంధిబంధనముచేసి ఆరనిచ్చి లఘుపుటమువేయ వలయును. చల్లారినపిమ్మట అందలిఔషధమునుగ్రహించి తానికాయపలుపు ఒకభాగము, ఉశిరికపరుగు రెండుభాగములు, ...

ఔషధమును తేనెతో కలిపి సేవించినయెడల అమ్లపిత్తమునశించును. దీనిని లీలావిలాసరసమనియెదరు.

## రసామృతమ్

మూ. త్రికటుత్రిఫలాముస్తా విడఙ్గశ్చిత్రికంతథా
ఏషాంసఞ్చూర్ణితానాన్తు ప్రత్యేకన్తుపలంభవేత్. ౫౭
కర్షద్వయంగన్ధకస్య తదర్ధంపారదస్యచ
బిడాలపదమాత్రన్తు లిహ్యాత్తన్మధుసర్పిషా. ౫౮
శీతోదకఞ్చానుపిబే త్తక్రమాద్గవ్యంపయస్తథా
అమ్లపిత్తమగ్నిమాన్ద్యం పరిణామరుజంతథా
కామలాం పాణ్డురోగఞ్చ హన్యాదేతద్రసామృతమ్. ౫౯

తా:—శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, కరకపలుపు, తాడిపలుపు, ఉశిరికపరుగు, తుంగముస్తలు, వాయువిడంగములు, చిత్రమూలము వీని చూర్ణములను ప్రత్యేక మొక్కొకపలముచొప్పునగ్రహించి శుద్ధరసము ఒకకర్షము, శుద్ధగంధకము రెండుకర్షములు వీనిని ఖల్వమునందువైచి కజ్జలిచేసి పై చూర్ణములనుకలపి బాగుగకలియనూరి కర్షప్రమాణము ఔషధమును తేనెతోకలిపిసేవించి చల్లనినీటినిఅనుపానముగత్రాగి పిమ్మట గోక్షీరమును త్రాగవలయును. ఈ రసామృతమను ఔషధము అమ్లపిత్తము, అగ్నిమాంద్యము పరిణామశూల. కామల; పాండురోగము వీనిని పోగొట్టును.

## సూతశేఖరరసః సారసంగ్రహాత్

మూ. శుద్ధంసూతం మృతంస్వర్ణం టఙ్కణం వత్సనాభకమ్
వ్యోషమున్మత్తబీజఞ్చ గన్ధకం తామ్రభస్మకమ్. ౬౦
చతుర్జాతం శఙ్ఖభస్మ బిల్వమజ్జా కచోరకమ్.
సర్వంసమంక్షిపే త్ఖల్వే మర్ద్యంభృఙ్గరసైర్దినమ్. ౬౧
గుఞ్జామాత్రాంవటీంకృత్వా ద్విగుఞ్జేమధుసర్పిషీ
భక్షయే దమ్లపిత్తఘ్నో వాన్తిశూలామయాపహః. ౬౨
పఞ్చగుల్మాన్వఞ్చకాసా న్గ్రహణ్యామయనాశనః
త్రిదోషోత్థాతిసారఘ్న శ్శ్వాసమన్దాగ్నినాశనః. ౬౩
ఉగ్రహిక్కాముదావర్తం దేహయాప్యగదాపహః

తా:—శుద్ధరసము, స్వర్ణభస్మము, పొంగించినవెలిగారము, శుద్ధిచేసిన వత్సనాభి, శుంఠి, పిప్పుళ్ళు, మిరియాలు, శుద్ధిచేసిన ఉమ్మెత్తగింజలలోనిపప్పు, శుద్ధగంధకము, తామ్రభస్మము, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, శంఖభస్మము, మారేడుగుజ్జు, కచోరాలు వీనిని సమభాగములు గ్రహించి ముందుగరసగంధకములను ఖల్వమునందు కజ్జలిచేసి క్రమముగనన్నిటిని చేర్చి గుంటగలగరాకు రసముచే నొకదినమంతయు మర్దించి గురిగింజప్రమాణము మాత్రలనుజేసి అందొకమాత్రను గ్రహించి చూర్ణించి అందు రెండుగురిగింజలప్రమాణము తేనెను, రెండు గురిగింజలప్రమాణము నేతిని చేర్చి మండల మాదినములు సేవించినయెడల ఆమ్లపిత్తము, వాంతి, శూల, పంచగుల్మములు, పంచకాసలు, గ్రహణీ రోగము, త్రిదోషాతిసారము, శ్వాసము, అగ్నిమాంద్యము, ఎక్కిళ్ళు, ఉదావర్తము, యాప్యములగు ఇతరవ్యాధులు, రాజయక్ష్మ మొదలగు సమస్తవ్యాధులు నిస్సంశయముగ నశించును. ఇయ్యది సూతశేఖర రసమనబడును.

## అమ్లపిత్తేపథ్యాపథ్యమ్

మూ. యవగోధూమ ముద్గాశ్చ పురాణారక్తశాలయః
జలాని తప్తశీతాని శర్కరా మధుసక్తవః. ౬౫
కర్కోటకం కారవేల్లం రమ్భాపుష్పఞ్చ వాస్తుకమ్
వేత్రాగ్రం వృద్ధకూష్మాణ్డం పటోలం దాడిమంతథా. ౬౬
పానాన్నానిసమస్తాని కఫపిత్తహరాణిచ
అమ్లపిత్తామయేనిత్యా సేవితవ్యానిమానవైః. ౬౭
వమివేగంతిలాన్మాషాన్కులత్థాంస్తిలభక్షణమ్
అవిదుగ్ధఞ్చధాన్యామ్లం లవణామ్లకటూనిచ
గుర్వన్నందధిమద్యఞ్చ వర్జయే దమ్లపిత్తవాన్. ౬౮

తా:—యవలు, గోధుమలు, పెసలు, పాతవియగు ఎఱ్ఱవడ్లు, కాచిచల్లార్చిననీరు, చక్కెర, తేనె, పేలపిండి, దోసకాయలు, కాకరకాయలు, అరటిపువ్వు, చక్రవర్తికూర, పేముఇగుళ్ళు, బాగు గపండినబూడిద గుమ్మడిపండు, పొట్లకాయలు, దానిమ్మపండు, కఫపిత్తహరములగు అన్నపానములు ఇవి అన్నియు అమ్లపిత్తరోగులకు హితకరములుగనుండును.

వాంతిని నిరోధించుట, నువ్వులు; మినుములు; ఉలవలు; నువ్వులతో చేసినపిండివంటలు, గొఱ్ఱెపాలు, ధాన్యామ్లము (పుల్లగంజి); లవణామ్లకటురసములుగల పదార్థములు; గురుత్వముచేయు ఆహారపదార్థములు; పెరుగు; మద్యము వీనిని అమ్లపిత్తరోగులు వర్జించవలయును.

మూ. లవణామ్లకటూష్ణాది సంసేవా దోష కోపతః
విసర్ప స్సప్తధా జ్ఞేయ స్సర్వతః పరిసర్పణాత్. ౧
వాతికః పైత్తికశ్చైవ కఫజస్సాన్నిపాతికః
చత్వార ఏతే వీసర్పా వక్ష్యన్తేద్వన్ద్వజాస్త్రయః. ౨

తా:—ఉప్పు, పులుసు, కారము ఈరసములుగలపదార్థముల నధికముగ సేవించుటచేత వాతాది దోషములు ప్రకోపించి విసర్పమను వ్యాధినికలిగించుచున్నవి. ఈ వ్యాధి శరీరమునందంతటను ప్రాకు (వ్యాపించు) నట్టి స్వభావముగలదియగుటచే విసర్పమనబడుచున్నది. ఇయ్యది వాతికము, పైత్తికము, కఫజము, సాన్నిపాతికము, వాతపిత్తజము, కఫవాతజము, పిత్తకఫజముననియేడువిధములుగ జనించుచున్నది.

ద్వంద్వజవిసర్పాణాం నామాన్తరాణ్యాహ

మూ. ఆగ్నేయో వాతపిత్తాభ్యాం గ్రన్థ్యాఖ్యః కఫవాతజః
యస్తు కర్దమకో ఘోర స్స పిత్తకఫసమ్భవః. ౩

తా:—వాతపిత్తములవలన జనించిన విసర్పమునకు అగ్నివిసర్పమనియు, కఫవాతములవలన జనించిన విసర్పమునకు గ్రంథివిసర్పమనియు, పిత్తకఫములవలనజనించిన విసర్పమునకు కర్దమకమనియు నామాంతరములుగలవు.

విసర్పాణాం సప్తధాతుజన్యత్వమాహ

మూ. రక్తం లసీకా త్వఙ్మాంసం దూష్యందోషాస్త్రయోమలాః
విసర్పాణాంసముత్పత్తౌ విజ్ఞేయా స్సప్తధాతవః. ౪

తా:—రక్తము. లసీక; చర్మము, మాంసము అనుదూష్యములును వాతపిత్తకఫము లనుదోషములునుచేరి ఈ యేడును విసర్పవ్యాధులుజనించుటకు హేతువులగుచున్నవి.

వాతికవిసర్పమాహ

మూ. తత్రవాతాత్పరీసర్పో వాతజ్వరసమవ్యథః
శోఫ స్ఫురణ నిస్తోదభేదాయామార్తిహర్షవాన్. ౫

అదరుట, నూదులతో గుచ్చినటులపోటు, పగులగొట్టినటుల వేదన, ... కలుగును

ఈలక్షణములు కలుగును.

## పైత్తిక శ్లైష్మిక విసర్పౌ

మూ. పిత్తాద్దుతగతిః పిత్తజ్వరలిఙ్గోఽతిలోహితః
కఫాత్కణ్డూయుత స్స్నిగ్ధః కఫజ్వరసమానరుక్. ౬

తా.—పిత్తజవిసర్పమునందు శీఘ్రముగ వ్యాపించుట, పిత్తజ్వరలక్షణములు కలిగియుండుట, మిక్కిలి ఎఱ్ఱగనుండుట అను లక్షణములు కలుగును. కఫజవిసర్పమునందు దురద, స్నిగ్ధముగనుండుట, కఫజ్వరలక్షణములు అనునివి గలుగును.

## సాన్నిపాతికవిసర్పమాహ

మూ. సన్నిపాతసముత్థశ్చ సర్వలిఙ్గసమన్వితః. ౭

తా:—సన్నిపాతవిసర్పమునందు వాతజాదివిసర్పములకు ప్రత్యేకముగ చెప్పబడిన లక్షణము లన్నియు కలిగియుండును.

## అగ్నివిసర్పమాహ

మూ. వాతపిత్తా జ్జ్వర ఛర్ది మూర్ఛాతీసారతృడ్భ్రమైః
అస్థిభేదాగ్నిసదన తమకారోచకై ర్యుతః. ౮
కరోతిసర్వమఙ్గఞ్చ దీప్తాఙ్గారావకీర్ణవత్
యం యం దేశం విసర్పశ్చ విసర్పతి భవేత్ససః. ౯
శాన్తాఙ్గారాసితో నీలో రక్తోవాఽఽశుచ చీయతే
అగ్నిదగ్ధఇవస్ఫోటైః శీఘ్రగత్వాద్ద్రుతశ్చసః ౧౦
మర్మానుసారీ వీసర్పస్స్యాద్వాతోఽతిబలస్తతః
వ్యథేతాఙ్గం హరేత్సంజ్ఞాం నిద్రాఞ్చ శ్వాసమీరయేత్. ౧౧
హిధ్మాఞ్చసగతోఽవస్థా మీదృశీంలభతే న నా ౧౨
క్వచిచ్ఛర్మారతిగ్రస్తో భూమిశయ్యాసనాదిషు.

... ష్ప, అగ్నిమాంద్యము, తమకశ్వాస, అరుచి, శరీరముపై నిప్పులు చల్లినటులబాధ, ఈవిసర్పము శరీరమునందేయేభాగములను వ్యాపించునో అచ్చట బొగ్గువలె నల్లగగాని, నీలవర్ణముగగాని, ఎఱ్ఱగగాని వర్ణముమారుట, అగ్నిదగ్ధవ్రణమునందువలె బొబ్బలుజనించి అతి శీఘ్రముగ వ్యాపించుట అనునివి కలుగును. మఱియు నీవిసర్పము స్వభావముగనే శీఘ్రగమనముగలది యగుటవలన హృదయాదిమర్మల నావరించును. ఆకారణమువలన వాతము మిక్కిలి బలముగలదియై శరీరావయవములను బాధించుచు ప్రజ్ఞను నిద్రను నశింపజేసి శ్వాసను ఎక్కిళ్ళను కలిగించును. ఈయవస్థనుపొందిన మనుజుడు ఏవిషయమునందును ఇచ్ఛలేక నిలుచుండినను, కూర్చుండినను, పరుండినను విశ్రాంతిలేక పొరలాడుచు మనఃక్లేశము, శరీరకష్టము, మోహము ఈ లక్షణములు కలిగి మరణించును. దీనిని అగ్నివిసర్పమనియెదరు.

## గ్రంథివిసర్పమాహ

మూ. కఫేన రుద్ధః పవనో భిత్వా తం బహుధా కఫమ్
రక్తంవా వృద్ధరక్తస్య త్వక్సిరాస్నాయుమాంసగమ్. ౧౪
దూషయిత్వాచ దీర్ఘాణువృత్తస్థూలఖరాత్మనామ్
గ్రంథీనాం కురుతే మాలాం రక్తానాం తీవ్రరుగ్జ్వరామ్. ౧౫
శ్వాసకాసాతిసారాస్యశోషహిధ్మావమిభ్రమైః
మోహ వైవర్ణ్య మూర్ఛాంగభఙ్గాగ్నిసదనైర్యుతామ్
ఇత్యయం గ్రంథివీసర్పః కఫమారుతకోపజః. ౧౬

తా:—ప్రకోపించిన కఫముచే నిరోధింపబడినవాతము కఫమును పలువిధములఛేదించి రక్తము అధికముగవృద్ధినొందియుండు మనుజునియొక్క చర్మము, సిరలు, నాంసము వీనియందలి రక్తమును చెరచి దీర్ఘములును, సూక్ష్మములును, వర్తులములును, స్థూలములును, కఠినములును, నెఱ్ఱగనుండునవియు, తీవ్రమైనబాధ జ్వరము వీనితో కూడినవియు, శ్వాస, కాస, అతిసారము, నోరెండుట, ఎక్కిళ్ళు, వాంతి, భ్రమ, మోహము, వైవర్ణ్యము, మూర్ఛ, ఒడలువిరుపు, అగ్నిమాంద్యము వీనితో కూడినవియు నగు గ్రంథులయొక్క పంక్తిని కలిగించును. దీనిని గ్రంథివిసర్పమని యెదరు.

## కర్దమవిసర్పమాహ

మూ. కఫపిత్తాజ్జ్వరస్తమ్భో నిద్రాతన్ద్రాశిరోరుజా

ఆమాపవేశనం లవ స్రోతసాం సచసర్పతి
ప్రాయేణాఽమాశయంగృహ్ణ న్నేకదేశంనచాతిరుక్. ౧౮

పిటకై రవకీర్ణోఽతిపీత లోహిత పాణ్డురైః
స్నిగ్ధోఽసితో మేచకాభో మలిన శ్శోథవాన్గురుః. ౧౯

గమ్భీరపాకః ప్రాజ్యోష్మా స్పృష్టఃక్లిన్నోఽవదీర్యతే
పఙ్కవచ్ఛీర్ణమాంసశ్చ స్పష్టస్నాయుశిరాగణః. ౨౦

శవగన్ధి స్స వీసర్పః కర్దమాఖ్యముశన్తి తమ్
అగ్నికర్దమకోఘోర స్స పిత్తకఫసమ్భవః. ౨౧

తా:—కఫపిత్తముల ప్రకోపమువలన కర్దమకమను విసర్పవ్యాధిజనించును. ఈవ్యాధియందు జ్వరము, శరీరము స్తంభించుట, నిద్ర, కునికిపాటు, తలనొప్పి, అవయవశైథిల్యము, అవయవములను విదలించుట, అసంబద్ధముగమాటలాడుట, అరోచకము, భ్రమ, మూర్ఛ, అగ్నిమాంద్యము, ఎముకలయందు పగులగొట్టినటులబాధ, దప్పి, చక్షురాదీంద్రియములు బరువుగనుండుట, మలమునందు ఆమము వెడలుట, స్రోతస్సులన్నియు కఫముచేపూయబడినటులుండుట, ప్రాయికముగ కఫపిత్తములకు ముఖ్యస్థానమైన ఆమాశయమునందుజనించి శరీరమునందంతటను వ్యాపించుట, బాధలుకొంచెము తక్కువగనుండుట, పచ్చనివియు, తెల్లనివియు, ఎఱ్ఱనివియునగు బొబ్బలుజనించుట, విసర్పము జనించిన స్థలమునంను నున్నగను. నల్లగను, నీలవర్ణముగను, మలినముగనుండుట, వాపు, గురుత్వము, గంభీరపాకము (లోతుగ పక్వమగుట); ఉష్ణమధికముగనుండుట, చేతితోతాకినయెడల తడిసినటులుండుట, బొబ్బలయందలి మాంసము అడుసువలెనుండి చెడిఊడుచుండుట, మాంసమునశించుటచే స్నాయువులు, సిరలు, స్పష్టముగ నగుపడుచుండుట, శవగంధము అనునీలక్షణములుకలిగియుండును.

## క్షతజవిసర్పమాహ

మూ. బాహ్యహేతోఃక్షతాత్క్రుద్ధ స్స రక్తం పిత్తమీరయేత్
విసర్పం మారుతఃకుర్యా త్కులత్థసదృశైశ్చితమ్
స్ఫోటై శ్శోథజ్వరరుజాదాహాఢ్యం శ్యావలోహితమ్. ౨౨

తా:—శస్త్రాదిప్రహారములు మొదలగు బాహ్యకారణములవలన ప్రకోపించినవాతము రక్తమును పిత్తమును ప్రకోపింపజేసి ఉలవగింజలవంటి బొబ్బలచే వ్యాప్తమైన విసర్పమును కలిగించును. దీనిని క్షతజవిసర్పమనియెదరు. దీనియందు వాపు, జ్వరము, నొప్పి, మంట, శ్యామారుణవర్ణములు ఇవి కలుగును. ఈక్షతజవిసర్పము "పిత్త వీసర్పవలిజం తస్యశేషం వినిర్దిశేత్" అను భోజునివాక్యము ననున

మూ. సచాత్రాన్తర్బహిర్భేదా ద్విసర్పఃపరితోద్విధా
మర్మోపతాపా త్సమ్మోహాదయనానాంవిఘట్టనాత్
తృష్ణాతియోగా ద్వేగానాంవిషమప్రవర్తనాత్. ౨౩

విద్యా ద్విసర్పమన్తర్జ మాశుచాగ్నిబలక్షయాత్
అతో విసర్పణాద్బాహ్య మన్యం విద్యాత్సులక్షణైః. ౨౪

తా:—ఈవిసర్పవ్యాధులన్నియు అంతరాశ్రియమనియు, బాహ్యాశ్రియమనియు రెండు విధములుగ నుండును. అంతరాశ్రియ విసర్పమునందు హృదయాదిమర్మలయందు తాపము కలుగుట, మోహము, కర్ణనాసాదీంద్రియములందధికముగ స్పందనము, అధికముగదప్పి, మలమూత్రాదివేగములు విషమముగ వెడలుట, వ్యాధిజనించినవెంటనే జఠరాగ్ని శరీరబలము ఇవినశించుట అనునీలక్షణములు కలుగును. దీనికి విరుద్ధ లక్షణములుగలది బాహ్యాశ్రియవిసర్పమని యెరుంగవలయును.

విసర్పోపద్రవానాహ

మూ. జ్వరాతిసార వమథు త్వఙ్మాంసదరణక్లమాః
అరోచకావిపాకౌచ విసర్పాణాముపద్రవాః. ౨౫

తా:—జ్వరము, అతిసారము, వాంతి, చర్మము మాంసము ఇవిపగులుట, క్లమము, అరుచి, అజీర్ణము అనునివి విసర్పమునం దుపద్రవములుగ నుండును.

విసర్పాణాంసాధ్యాసాధ్యత్వమాహ

మూ. సిధ్యన్తి వాత కఫ పిత్తకృతా విసర్పాః
సర్వాత్మకః క్షతకృతశ్చ నసిద్ధిమేతి
పిత్తాత్మకోఽఞ్జనవపుశ్చ భవేదసాధ్యః
కృచ్ఛ్రాశ్చమర్మసు భవన్తిహి సర్వఏవ. ౨౬

తా:—వాతపిత్తకఫములచేజనించిన మూడువిసర్పములును సాధ్యములుగనుండును. సాన్నిపా

మూ. పూర్వమేవవిసర్పేషు కుర్యాల్లఙ్ఘనరూక్షణే
విరేక వమనాలేప సేచనాసృగ్విమోక్షణై:
ఉపాచరేద్యథాదోషం విసర్పానవిదాహిభి: ౨౭

తా:—విసర్పవ్యాధులయందు మొట్టమొదట లంఘనము, రౌక్ష్యమునుగలిగించు చికిత్సలు, విరేచనము, వమనము, పైపూతలు, కషాయాదులచేతడపుట, రక్తమోక్షణము, విదాహమునుకలిగించని అన్నపానములు ఇయ్యుట హితకరములుగనుండును. కనుక దోషానుగుణముగ వీనిచే నుపచరించవలయును.

విసర్పేవిరేచనమ్

మూ. త్రిఫలారససంయుక్తం సర్పిస్త్రివృతయాసహ
ప్రయోక్తవ్యంవిరేకార్థం విసర్పజ్వరశాన్తయే
త్రివృద్ధరీతకీభిర్వా విసర్పే శోధనంహితమ్. ౨౮

తా:—త్రిఫలాకషాయమునందు ఘృతమును త్రివృచ్చూర్ణమునుకలపి యొసంగినయెడల బాగుగవిరేచనమగును. విసర్పజ్వరము నశించును. లేక త్రివృచ్చూర్ణమును హరీతకీచూర్ణమును సమభాగములుగ కలపి విరేచనార్థము సేవించుట విసర్పజ్వరమునందు హితకరముగనుండును.

విసర్పేవమనమ్

మూ. పటోలపిచుమన్దాభ్యాం పిప్పల్యామదనేనచ
విసర్పే వమనం శస్తం తథాచేన్ద్రయవైస్సహ. ౨౯

తా:—విసర్పరోగికి చేదుపొట్ల, వేపపట్ట వీనికషాయమునందు పిప్పళ్ళు, మంగకాయ, కొడిశపాలగింజలు వీనిచూర్ణమునుకలపి పానముచేయించి వమనముచేయించుట హితకరముగనుండును.

వాతజేవిసర్పేరాస్నాదిలేపః

మూ. రాస్నా నీలోత్పలం దారు చన్దనం మధుకం బలా 30
పిష్ట్వాఽఽజ్యక్షీరవాంల్లేపో వాతవీసర్పనాశనః.

మూ. ప్రపౌణ్డరీకమఞ్జిష్ఠా పద్మకోశీరచన్దనైః
సయష్టీనీవరైః పైత్తే క్షీరపిష్టైఃప్రలేపనమ్. ౩౧

తా:—ప్రపౌండరీకము, మంజిష్ఠ, పద్మకాష్ఠము, వట్టివేళ్ళు, చందనము, అతిమధురము, నల్ల కలువ వీనిని పాలతోనూరి లేపముచేసినయెడల పిత్తవిసర్పమునశించును.

కసేర్వాది లేపః

మూ. కసేరుశృఙ్గాటక పద్మగుఞ్జా స్సశైవలాస్సోత్పలకర్దమాశ్చ
వస్త్రాన్తరాః పిత్తకృతేవిసర్పే లేపావిధేయా స్సఘృతాస్సుశీతాః. ౩౨

తా:—శీతవీర్యముగలిగినట్టి గిట్టిగడ్డలు, పక్కెరగడ్డలు, తామరపూలు, గురిగింజలు, నీటిపైపాచి, కలువపువ్వు, కలువలుగలకొలనులోని బురద వీనినినూరి నేతితోకలిపి వస్త్రముపైపూసి పైన వేసిన (లేపముచేసిన) యెడల పిత్తవిసర్పము నశించును.

కఫజవిసర్పచికిత్సామాహ

మూ. శ్లైష్మికేఽత్రివమిఃకార్యా పూర్వం రేచనకం తతః
మదనం మధుకం నిమ్బం వత్సకస్యఫలాని
ఏతైర్వమిర్విధాతవ్యా విసర్పేకఫసమ్భవే. 33

తా:—కఫవిసర్పమునందు మొదటమంగకాయలు, అతిమధురము, వేపపట్ట, కొడిశపాలగింజలు వీనిచూర్ణమును నీటితోకలపిత్రాగించి వమనముచేయించి పిమ్మట రేచనమును చేయించవలయును.

గాయత్ర్యాది లేపః

మూ. గాయత్రీ సప్తపర్ణాబ్ద వాసారగ్వధదారుభిః
కుటన్నటైర్భవేల్లేపో విసర్పేశ్లేష్మసమ్భవే. ౩౪

మూ. త్రిఫలాపద్మకోశీర సమఙ్గా కరవీరకమ్
నలమూలమనన్తాచ లేపశ్శ్లేష్మవిసర్పహా. ౩౫

తా:—త్రిఫలములు, పద్మకాష్ఠము, వట్టివేరు, మంజిష్ఠ, గన్నేరువేళ్ళు, కిక్కసగడ్డివేరు, పెద్దసుగంధిపాల వీనిని నీటిచేనూరి లేపముచేసినయెడల శ్లేష్మవిసర్పము నశించును.

శతధౌతసర్పిర్లేపః

మూ. సర్పిషాశతధౌతేన కృతోలేపోముహుర్ముహుః
నిహన్తి సర్వవీసర్పం సర్పం పతగరాడివ. ౩౬

తా:—శతధౌతఘృతమును మాటిమాటికి లేపముచేయుచుండినయెడల త్రిదోషములచే జనించిన విసర్పము నశించును.

అగ్నివిసర్పేమాంస్యాది లేపః

మూ. మాంసీసర్జరసోలోధ్రం మధుకంసహరేణుకమ్
మూర్వానీలోత్పలంపద్మం శిరీషకుసుమానిచ
ఏతైఃపరిదేహఃకథితో వహ్నివీసర్పనాశనః ౩౭

తా:—జటామాంసి, తెల్లగుగ్గులు, లొద్దుగపట్ట, అతిమధురము, రేణుకలు, చాగలు, నల్లకలువ, తామరపూలు, దిరిశెనపువ్వులు వీనిని నీటితోనూరి లేపముచేసినయెడల అగ్నివిసర్పము నశించును.

పఞ్చత్వగాది లేపః

మూ. శతధౌతఘృతవిమిశ్రైః కల్కైస్త్వక్పఞ్చకస్యలేపేన
బహుదాహకరముచ్చై రగ్నివిసర్పం వినాశయతి. ౩౮

తా:—మఱ్ఱి, అత్తి, రావి, జువ్వి, గంగరావి వీనిపట్టలను కల్కముచేసి అందు శతధౌతఘృతమును చేర్చి లేపముచేసినయెడల మిక్కిలి మంటతోకూడిన అగ్ని విసర్పము నశించును.

గ్రంథివిసర్పేన్యగ్రోధపాదాది లేపః

ఘృతమును చేర్చి లేపము చేసినయెడల గ్రంథి విసర్పము నశించును.

శిరీషత్వగాది లేపః

మూ. శతధౌతఘృతోన్మిశ్రై శ్శిరీషత్వగ్భిజైఃకృతః
లేపశ్శమయతి క్షిప్రం విసర్పం కర్దమాభిధమ్ ౪౦

తా:—దిరిశినపుపట్టచూర్ణమును శతధౌతఘృతమునందు చేర్చి లేపము చేసినయెడల కర్దమ విసర్పము నశించును.

దశాఙ్గ లేపః

మూ. శిరీషయష్టీ నతచన్దనైలామాంసీహరిద్రాద్వయకుష్ఠవాలైః
లేపోదశాఙ్గస్సఘృతః ప్రయోజ్యో విసర్పదుష్టవ్రణశోథహారీ. ౪౧

తా.—దిరిశినపుపట్ట, అతిమధురము, గ్రంథితగరము, రక్తచందనము, ఏలకులు, జటామాంసి, పసుపు, మాని పసుపు, చెంగల్వకోష్టు, కురువేరు వీనిని చూర్ణించి నేతితో కలిపి లేపము చేసినయెడల విసర్పము, దుష్టవ్రణములు, వాపు ఇవి నశించును.

పిత్తవిసర్పే లఘుపంచమూలక్వాథః

మూ. కనీయః పఞ్చమూలస్య యవవల్కలకస్య వా
కషాయః పిత్తవీసర్పే పానే సేకే౽పిశస్యతే. ౪౨

తా:—లఘుపంచమూలములు, యవలపొట్టు వీని కషాయము పిత్తవిసర్పరోగికి పానము చేయుట, సేకము (తడుపుట) అను చికిత్సలయందు హితకరముగనుండును.

పటోలాదిః

మూ. కులక వృష కిరాతాప్ట తిక్తాక్ష పథ్యా-
మలకమలయజానాం కౌశికాఢ్యః కషాయః
సకలగదసముత్థం హన్తి వీసర్పముగ్రమ్
జ్వర వమి విష దాహ భ్రాన్తి తృష్ణా రుజాభిః. ౪౩

జనించినదియైనను విసర్పరోగమునశించును.

గుడూచ్యాదిః

మూ. అమృతవృషపటోలం నిమ్బకల్కైరుపేతమ్
త్రిఫలఖదిరసారం వ్యాధిఘాతఞ్చతుల్యమ్
క్వథితమిదమశేషం గుగ్గులోఃపాదయుక్తమ్
హరతివిషవిసర్పాన్కుష్ఠసఙ్ఘాతమాశు. ౪౪

తా:—తిప్పతీగ, అడ్డసరము, చేదుపొట్ల, వేపపట్ట, త్రిఫలములు, కాచు, రేలఇగుళ్ళు వీనిని సమభాగములుగగ్రహించి నాలుగురెట్ల నీటిలోవైచి నాలవపాలుమిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందుకషాయమునకు నాల్గవవంతు శుద్ధగుగ్గులును చేర్చుకొని పానముచేసినయెడల విషదోషము, విసర్పము, కుష్ఠము ఇవి వెంటనేనశించును.

భూనిమ్బాది క్వాథః

మూ. భూనిమ్బ వాసా కటుకాపటోలంఫలత్రికంచన్దననిమ్బసిద్ధః
విసర్పదాహజ్వర శోఫకణ్డూవిస్ఫోటతృష్ణావమినుత్కషాయః. ౪౫

తా:—నేలవేము, అడ్డసరము, కటుకరోహిణి, చేదుపొట్ల, త్రిఫలములు, చందనము, వేపపట్ట వీని కషాయము విసర్పము, తాపము, జ్వరము, వాపు, దురద, బొబ్బలు, దప్పి, వాంతి వీనినిపోగొట్టును.

దురాలభాదిః

మూ. దురాలభా పర్పటకం గుడూచీ విశ్వభేషజమ్
నిశాపర్యుషితందద్యా త్తృష్ణావీసర్పశాన్తయే. ౪౬

తా:—దురదగొండివేళ్ళు, పర్పాటకము, తిప్పతీగ, శుంఠి అను వీని శీతకషాయము దప్పి విసర్పము వీనిని పోగొట్టును.

ద్వితీయఃపటోలాదిర్వృన్దాత్

మూ. పటోలం పిచుమన్దఞ్చ దార్వీం కటుకరోహిణీమ్
యష్ట్యాహ్వాం త్రాయమాణాఞ్చ దద్యాద్వీసర్పశాన్తయే. ౪౭

మూ. ముస్తారిష్టపటోలానాం క్వాథస్సర్వవిసర్పనుత్
ధాత్రీపటోలముద్గానా మథవా ఘృతసంయుతః. ౪౮

తా:—తుంగగడ్డలు, వేపపట్ట, చేదుపొట్ల వీనికషాయమునందుగాని, ఉసిరికవరుగు, చేదుపొట్ల, పెసలు వీనికషాయమునందుగాని ఘృతమునుకలపి పానముచేసినయెడల సమస్త విసర్పములు నశించును.

## గౌరాద్యంసర్పిః

మూ. ద్వేహరిద్రే స్థిరా మూర్వా సారివా చన్దనద్వయమ్
మధుకం మధుపర్ణీచ పద్మకం పద్మకేసరమ్. ౪౯
ఉశీరముత్పలం మేదా త్రిఫలా పఞ్చవల్కలమ్
కల్కైరక్షసమైరేభిర్ఘృతప్రస్థం విపాచయేత్. ౫౦
విష వీసర్ప విస్ఫోట కీటలూతావ్రణాపహమ్
గౌరాద్యమితివిఖ్యాతం సర్పిశ్శ్లేష్మమరుత్ప్రణుత్. ౫౧

తా:—పసుపు, మ్రానిపసుపు, శాలిపర్ణి, చాగవేరు, సుగంధిపాల, చందనము, రక్తచందనము, అతిమధురము, తిప్పతీగ, పద్మకాష్ఠము, తామరకేసరములు, వట్టివేరు, కలువగడ్డ. మేద, కరకవలుపు, తాడివలుపు, ఉశిరికవరుగు, మఱ్ఱి, రావి, అత్తి, జువ్వి, గంగరావి వీనిపట్టలు వీనిని ప్రత్యేకమొకకర్షముచొప్పునగ్రహించి కల్కముచేసి అందొకప్రస్థము ఘృతమును, నాలుగుప్రస్థముల జలమును చేర్చి ఘృతపక్వముగకాచి బలానుసారముగ సేవించినయెడల విషదోషము, విసర్పము, విస్ఫోటము, కీటలూతాది వ్రణములు ఇవి నశించును. మఱియు ప్రశస్తమైన ఈ గౌరాదిఘృతము కఫవాతవ్యాధులను గూడ పోగొట్టును.

## వృషాదిసర్పిః

మూ. వృషఖదిరపటోలపత్రనిమ్బై స్తమమృతా-మలకీ కషాయకల్కైః
ఘృతమభినవమేత దాశుపక్వంజయతిసదాఽస్రవిసర్పకుష్ఠగుల్మాన్.

తా:—అడ్డసరపాకు, చండ్రచేవ, పొట్లఆకులు, వేపఆకు, తిప్పతీగ, ఉశిరికవరుగు వీనికల్కము ఒక్కభాగము, వీనికషాయము పదునారుభాగములు, సద్యోఘృతము నాలుగుభాగములు ఇట్లు గ్రహించి

మూ. దూర్వావటోదుమ్బర జమ్బుసాలసప్తచ్ఛదాశ్వత్థకషాయకల్కైః
సిద్ధం విసర్ప జ్వరదాహపాక విస్ఫోటశోథాన్వినిహన్తి సర్పిః. ౫౩

తా:—గరికవేళ్ళు, మఱ్ఱిపట్ట, అత్తిపట్ట, నేరేడుపట్ట, మద్దిపట్ట, సప్తపర్ణ (ఏడాకులపొన్న పట్ట), రావిపట్ట వీని కషాయము నాలుగుభాగములును, వీనికల్కము పాతిక భాగమును, ఘృతమొకభాగమును గ్రహించి అన్నిటినొకటిగచేర్చి ఘృతపక్వముగ కాచి బలానుసారముగ సేవించుటకును, పైన పూయుటకును ఉపయోగించినయెడల విసర్పము, జ్వరము, తాపము, పుండగుట, విస్ఫోటము, శోథ వీనిని పోగొట్టును.

## కరఞ్జాదితైలమ్

మూ. కరఞ్జసప్తచ్ఛదలాఙ్గలీకా స్నుహ్యర్కదుగ్ధానలభృఙ్గరాజైః
తైలం నిశామూత్రవిషైర్విపక్వంవిసర్పవిస్ఫోటవిచర్చికాఘ్నమ్. ౫౪

తా:—కానుగఆకులు, ఏడాకులపొన్నపట్ట, నాగేటిపణతగడ్డ, జెముడుపాలు, జిల్లేడుపాలు, చిత్రమూలము, గుంటగలగర, పసుపు, నాభి వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవనూనెను ఆవనూనెకు నాలుగింతలు గోమూత్రమును చేర్చి తైలపక్వముగకాచి పైనపూసినయెడల విసర్పము, విస్ఫోటకము, విచర్చికాకుష్ఠము ఇవి నశించును.

## మఞ్జిష్ఠాద్యయా

మూ. మఞ్జిష్ఠా కుటజో ముస్తా గుడూచీ రజనీద్వయమ్
కణ్టకారీ వచా శుణ్ఠీ కుష్ఠారిష్టపటోలకమ్. ౫౫
వాగీ విడఙ్గ కామాచీ మోరటాప్లక్షదారుకమ్
కలిఙ్గభృఙ్గతాత్రియన్తీ పాఠా కాశ్మీరికా బలిః. ౫౬
గాయత్రీ త్రిఫలా తిక్తా సారివానక్తమాలకః
వాసోశీరమహావృక్ష సోమరాజీ ప్రియఙ్గుకాః. ౫౭
చన్దనం పర్పటానన్తా విశాలా త్రివృతా జలమ్
కటుత్రికం ఖురాసానం పలమేకంపృథక్పృథక్. ౫౮

మధుమధ్యేవినిక్షిప్య దినత్రిస్సప్తసఙ్ఖ్యయా. ౬౦

వినష్టంమధుసన్త్యజ్య మధుశ్రేష్ఠం పునఃక్షిపేత్
తతస్సుస్వాదసంపన్నాం పథ్యాతేభక్షయేచ్ఛివామ్ ౬౧

విసర్పాన్నాశయేత్సర్వా న్కుష్ఠాన్యష్టాదశాపిచ
ఖుడం పామాశ్చ కణ్డూశ్చ దద్రువిస్ఫోటవిద్రధీన్
అన్యాంస్త్వగ్దోషజానోగాంస్తథా రక్తసముద్భవాన్. ౬౨

తా:—మంజిష్ఠ, కొడిశపాలపాలపట్ట, తుంగముస్తెలు, తిప్పతీగ, పసుపు, మ్రానిపసుపు, వాకుడు, శుంఠి, చెంగల్వకోష్టు, వేపఆకు, పొట్లఆకు, ఆగాకరవేరు, వాయువిడంగములు, చిన్నకామంచి, చాగవేరు, జువ్విఇగుళ్ళు, దేవదారు, కొడిశపాలగింజలు, గుంటగలగర, కాకుఇగుళ్ళు, విషబొద్ది, పెద్దమ్ముడువేరు, గంధకము, చండ్రచేవ, త్రిఫలములు, కటుకరోహిణి, సుగంధిపాల, కలుకాగ్రుగ ఇగుళ్ళు, అడ్డసరపాకు, వట్టివేరు, జెముడువేరు, బావంచాలు, పేరింకణము, చందనము, పర్పాటకము, పెద్దసుగంధిపాల, వెత్తిపుచ్చవేరు, తెగడవలుపు, కురువేరు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, ఖురాసానివాము వీనిని ఒక్కొకపలము చొప్పునను పెద్దకరకకాయలను ఇరువదిరెండు పలములను; గ్రహించి అందు కరకకాయలనుమాత్రము గుడ్డను మూటకట్టి పైనద్రవ్యములను నలగగొట్టి కళాయిను పూసిన కటాహము నందువైచి ఒకద్రోణము జలమునుపోసి యెనిమిదవపాలు మిగులునట్లుగ పక్వముచేసిఅందుండి కరకకాయలనుమాత్రము గ్రహించి ఉక్కుసూదులతో ఒక్కొక కరకకాయను బాగుగగుచ్చి తేనెలోవైచి ఇరువదియొక్క దినములు ఉంచి పిమ్మట చెడిపోయిన తేనెను పారవైచి క్రొత్త తేనెనుచేర్చి కరకకాయలకు వగరునశించి మాధుర్యము కలుగువరకునుఉంచి పిమ్మట ప్రతిదినము ప్రాతఃకాలమున ఒక్కొక కరకకాయను తినుచుండినయెడల ఏడువిధములగు విసర్పములు, అష్టాదశకుష్ఠములు, ఖుడవాతము, పామా, దురద, దద్దులు, విస్ఫోటము, విద్రధి, రక్తకోపమువలన జనించిన చర్మవ్యాధులు ఇవి నశించును.

## ద్వన్ద్వజవిసర్పక్రియా

మూ. త్రిదోషఘ్నీం క్రియాంకుర్యాద్విసర్పే ద్వంద్వసమ్భవే
రసాయనానికుష్ఠేషు సర్పింషిక్వాథనానిచ
చూర్ణాదీన్యపిసర్వాణి విసర్పేష్వపితాన్యలమ్. ౬౩

తా:—ద్వంద్వజవిసర్ప వ్యాధులయందు త్రిదోషహరములైన చికిత్సలను చేయవలయును.

మూ. విరేకో వమనం లేపో లఙ్ఘనం రక్తమోక్షణమ్
పురాణయవగోధూమ కఙ్గుషష్టికశాలయః
ముద్గా మసూరా శ్చణకా స్తువర్యో జాఙ్గలోరసః. ౬౪
నవనీతం ఘృతం ద్రాక్షా దాడిమం కారవేల్లకమ్
వేత్రాగ్రం కులకం ధాత్రీ ఖదిరో నాగకేసరమ్. ౬౫
ద్రాక్షా శిరీష కర్పూరం చన్దనం తిలలేపనమ్
యథాదోషం పథ్యమిదం సేవితవ్యంవిసర్పిభిః. ౬౬

తా:—విరేచనము, వమనము; లేపములు; లంఘనము; రక్తమోక్షణము; పాతవియగు యవలు; గోధుమలు; కొఱ్ఱలు; షష్టికధాన్యము; శాలిధాన్యము; పెసలు; చిరుశనగలు; శనగలు; కందులు; జాంగలమాంసరసము; వెన్న; నెయ్యి; ద్రాక్ష; దానిమ్మపండు; కరకకాయ; పేముఇగుళ్ళు; పొట్లకాయలు; ఉశిరికకాయలు; చండ్రచేవ; నాగకేసరములు; ద్రాక్ష; దిరిశనము: కర్పూరము: చందనము; నువ్వులను నూరిపట్టువేయుట ఇవన్నియు విసర్పరోగులకు పథ్యకరములుగనుండును. గనుక దోషానుగుణముగ సేవించవలయును.

## విసర్పేఽపథ్యమ్

మూ. వ్యాయామమహ్నిశయనం సురతంప్రవాతమ్
క్రోధం శుచం వమనవేగవిధారణఞ్చ
గుర్వన్నపాన మఖిలం లశునం కులిత్థా-
న్మాషాంస్తిలా న్నకలమాంస మజాఙ్గలఞ్చ
స్వేదం విదాహి లవణామ్లకటూని మద్య
మర్కప్రభామపి విసర్పగదీ త్యజేచ్చ. ౬౭

తా:—శరీరపరిశ్రమము, పగటినిద్ర; మైథునము; గాలిలోతిరుగుట; క్రోధము; దుఃఖము; వమనమునునిరోధించుట; గురుత్వమును చేయు అన్నపానములు; వెల్లుల్లి; ఉలవలు, మినుములు; నువ్వులు; అనూపజంతుమాంసము: స్వేదకర్మ; విదాహముకలిగించునవియు; కట్వామ్లలవణరసములుగలవియునగు పదార్థములు; మద్యము; ఎండ వీనిని విసర్పరోగి వర్జించవలయును.

మూ. కట్వమ్లతీక్ష్ణోష్ణ విదాహిరూక్షక్షారై రజీర్ణాధ్యశనాతపైశ్చ
తథర్తుదోషేణ విపర్యయైశ్చకుప్యన్తిదోషాః పవనాదయస్తు. ౧
త్వచమాశ్రిత్య తే రక్తం మాంసాస్థీని ప్రదూష్యచ
ఘోరాన్కుర్వన్తివిస్ఫోటా న్సర్వాఞ్జ్వరపురస్సరాన్. ౨

తా:—కటురసమును, ఆమ్లరసమును, తీక్ష్ణగుణముగు, ఉష్ణవీర్యమునుగలిగినట్టియు, విదాహమును, రూక్షమును కలిగించునట్టియు, క్షారములునుగు పదార్థములను అధికముగసేవించుట, అజీర్ణపదార్థములను భుజించుట, భుజించిన ఆహారము జీర్ణముగాకమునుపే మరలభుజించుట, ఎండలోసంచరించుట; శీతోష్ణాది ఋతుధర్మములు అధికముగగాని విపరీతముగగానిఉండుట ఈకారణములచేత వాతాదిదోషములు ప్రకోపమునొంది రక్తము, మాంసము, అస్థులు వీనినిచెరచి చర్మమునాశ్రయించి జ్వరముతోకూడినభయంకరమగు బొబ్బలనుకలిగించును. దీనిని విస్ఫోటమని వచించెదరు. ఈవ్యాధియందు జ్వరము పూర్వరూపముగనుండును.

## విస్ఫోటలక్షణమ్

మూ. అగ్నిదగ్ధనిభాస్స్ఫోటా స్సజ్వరా రక్తపిత్తజాః
క్వచిత్సర్వత్రవాదేహే విస్ఫోటా ఇతిసంస్మృతాః. ౩

తా:—రక్తము, పిత్తము వీనివలన శరీరమునందొకచోటనైనను, శరీరమునందంతటనైనను కాలినబొబ్బలవలె జ్వరముతోకూడి జనించినయెడల విస్ఫోటమనబడును.

## వాతికవిస్ఫోటమాహ

మూ. శిరోరుక్శూలభూయిష్ఠం జ్వరతృట్పర్వభేదనమ్
సకృష్ణవర్ణతాచేతి వాతవిస్ఫోటలక్షణమ్. ౪

తా:—తలనొప్పి, శూల, అధికమైనజ్వరము, దప్పి, గణుపులయందుపగులుట, కృష్ణవర్ణము అనునివికలిగియుండినయెడల వాతవిస్ఫోటమనబడును.

## పైత్తికవిస్ఫోటమాహ

మూ. జ్వరదాహరుజాస్రావ పాకతృష్ణాభిరన్వితమ్

తా:—జ్వరము, తాపము, నొప్పి, [illegible] గలిగియుండుట అనులక్షణములు పిత్తజవిస్ఫోటము నందుకలుగును.

శ్లైష్మికవిస్ఫోటమాహ

ముా. ఛర్ద్యరోచకజాడ్యాని కణ్డూకాఠిన్యపాణ్డుతాః
అవేదనశ్చిరాత్పాకీ సవిస్ఫోటఃకఫాత్మకః. ౬

తా:—వాంతి, అరుచి, జాడ్యము (మొద్దుతనము), దురద, కఠినత్వము, పాండువర్ణము, నొప్పిలేకుండుట, చిరకాలమునకు పక్వమగుట ఈలక్షణములుకలది కఫజవిస్ఫోటమనబడును.

ద్వంద్వజవిస్ఫోటకమాహ

ముా. కణ్డూర్దాహోజ్వరశ్ఛర్ది రేతైస్తు కఫపైత్తికః
వాతపిత్తకృతోయస్తు కురుతే తీవ్రవేదనామ్
కణ్డూస్తైమిత్యగురుభి ర్జానీయాత్కఫవాతికమ్. ౭

తా:—దురద, తాపము, జ్వరము, వాంతి ఈలక్షణములుగలది కఫపిత్తజవిస్ఫోటమనబడును. వాతపిత్తజ విస్ఫోటమునందు తీవ్రమైన వేదనగలిగియుండును. కఫవాతజ విస్ఫోటమునందుదురద, స్తైమిత్యము, గురుత్వము ఈలక్షణములు కలిగియుండును.

త్రిదోషజ విస్ఫోటమాహ

ముా. నిమ్నమధ్యోన్నతోఽన్తేచ కఠినోఽల్పపరిపాకవాన్
దాహరాగతృషామోహచ్ఛర్ది మూర్ఛారుజోజ్వరః
ప్రలాపోవేపథుస్తన్ద్రాసోఽసాధ్యస్తుత్రిదోషజః. ౮

తా:—మధ్యభాగమున పల్లముగలిగి చుట్టును ఎత్తుగను, కఠినముగను, కొంచెముగ పక్వమైన స్ఫోటములు కలదిగను, తాపము, రక్తవర్ణము, దప్పి, మోహము, వాంతి, మూర్ఛ, నొప్పి, జ్వరము ప్రలాపము, వణకు; కునికిపాటు ఈలక్షణములుగలదిగనుఉండునదిత్రిదోషజ విస్ఫోటమని యెరుంగవలయును. ఇయ్యది అసాధ్యముగ నుండును.

రక్తజవిస్ఫోటమాహ

ముా. రక్తారక్తసముత్థానా గుఞ్జావిద్రుమసన్నిభాః

చును. దీనిని రక్తజ విస్ఫోటమని వచించెదరు. ఇయ్యది అనేకవిధములగు సిద్ధౌషధములచే చికిత్స చేసినను కుదురుట దుర్లభము.

## విస్ఫోటానాముపద్రవాః

మూ. హిక్కా-శ్వాసో౽రుచిస్తృష్ణాచాఙ్గమర్దో హృదివ్యథా
విసర్ప జ్వర హృల్లాస విస్ఫోటానాముపద్రవాః. ౧౦

తా:—ఎక్కిళ్ళు, శ్వాస, అరుచి, దప్పి, ఒడలువిరుపులు, హృదయమునందునొప్పి, విసర్పము, జ్వరము, ఓకరింత అనునివి విస్ఫోటవ్యాధియందు ఉపద్రవములుగానుండును.

## విస్ఫోటసాధ్యాసాధ్యత్వమాహ

మూ. ఏకదోషోత్థితస్సాధ్యః కృచ్ఛ్రసాధ్యోద్విదోషజః
సర్వదోషోత్థితో ఘోర స్త్వసాధ్యోభూర్యుపద్రవః. ౧౧

తా:—ఏకదోషజన్య విస్ఫోటము సాధ్యముగను, ద్విదోషజ విస్ఫోటము కష్టసాధ్యముగను, సన్నిపాతము చేజనించినదియు, సర్వోపద్రవములతో కూడినదియునగు విస్ఫోటము అసాధ్యముగనుండును.

## విస్ఫోటచికిత్సా

మూ. తత్రాదౌలఙ్ఘనంకార్యం వమనం పథ్యభోజనమ్
యథాదోషం బలం వీక్ష్య ప్రోక్తం యుక్తఞ్చరేచనమ్. ౧౨

తా:—విస్ఫోటవ్యాధియందు మొదటలంఘనము, వమనము, రేచనము వీనిచే దోషబలానుగుణముగ చికిత్సించిపథ్యాహారముల నొసంగవలయును.

## వాతికేవిస్ఫోటే ద్విపఞ్చమూలాదిః

మూ. ద్విపఞ్చమూలీం రాస్నాఞ్చ దార్వ్యుశీరం దురాలభామ్
సామృతం ధాన్యకం ముస్తాం క్వాథయిత్వా శృతంపిబేత్
విస్ఫోటంవాతసమ్భూతం నిహన్త్యేత న్నసంశయః. ౧౩

మూ. దాడిమాకాశ్మర్యఖర్జూర పటోలారిష్టవాసకైః
కటుకా లాజ దుస్పర్శైః క్వాథశ్శర్కరయాయుతః
విస్ఫోటం పిత్తజం హన్తి సోపద్రవమసంశయమ్ ౧౪

తా:—ద్రాక్ష, పెద్దగుమ్మడుపండ్లు, ఖర్జూరపుపండ్లు, చేదుపొట్ల, వేపపట్ట, అడ్డసరము, కటుకరోహిణి, పేలాలు, దురదగొండివేళ్ళు వీనికషాయమునందు చక్కెరను చేర్చి త్రాగినయెడల ఉపద్రవయుక్తమైన పిత్తజవిస్ఫోటము నిస్సంశయముగ నశించును.

కఫజే విస్ఫోటే భూనిమ్బాదిః

మూ. భూనిమ్బ సవచా వాసా త్రిఫలేన్ద్రజ యాసకాః
పిచుమన్దపటోలేచ క్వాథమేషాంసమాక్షికమ్
పీత్వావిముచ్యతేనూనం కఫవిస్ఫోటకాన్నరః ౧౫

తా:—నేలవేము, వస, అడ్డసరము, త్రిఫలములు, కొడిశపాలగింజలు, దురదగొండివేళ్ళు, వేపపట్ట, చేదుపొట్ల వీనికషాయమునందు తేనెను చేర్చి సేవించినయెడల కఫజవిస్ఫోటము నశించును.

ద్వాదశాఙ్గకషాయః

మూ. కిరాతతిక్తకారిష్ట యష్ట్యాహ్వామ్బుదపర్పటైః
పటోలవాసకోశీర త్రిఫలాకౌటజైశ్శృతమ్. ౧౬
ద్వాదశాఙ్గం నరఃపీత్వా విస్ఫోటేభ్యో విముచ్యతే
ద్వన్ద్వజేభ్య స్త్రిదోషోత్థా ద్రక్తజాచ్చహితాశనః. ౧౭

తా:—నేలవేము; వేపపట్ట; అతిమధురము; తుంగగడ్డలు; పర్పాటకము; చేదుపొట్ల; అడ్డసరము; వట్టివేరు; త్రిఫలములు; కొడశపాలగింజలు వీనికషాయమును పానముచేయుచు హితాహారములను భుజించుచుండినయెడల ద్వన్ద్వజవిస్ఫోటములు; సన్నిపాతజవిస్ఫోటము; రక్తజవిస్ఫోటము ఇవినశించును. దీనిని ద్వాదశాఙ్గకషాయమని యెదరు.

అమృతాదిక్వాథః

మూ. అమృతవృషపటోలం ముస్తకం సప్తపర్ణమ్
ఖదిర మసితవేత్రం నిమ్బపత్రం హరిద్రే

వేత్రిము (నల్లపేము ఇగుళ్ళు), వేపఆకు, పసుపు, మ్రానిపసుపు వీనికషాయము విసర్పము, కుష్ఠము, విస్ఫోటము, దురద, మసూరిక, శీతపిత్తము, జ్వరము వీనిని పోగొట్టును.

పటోలాదిక్వాథః వృన్దాత్

మూ. పటోలామృతభూనిమ్బ వాసారిష్టకపర్పటైః
ఖదిరాబ్దయుతైః క్వాథో విస్ఫోటజ్వరశాన్తయే. ౧౯

తా:—చేదుపొట్ల, తిప్పతీగ, నేలవేము, అడ్డసరపాకు, వేపాకు, చండ్రిచేవ, తుంగముస్తలు, వీనికషాయము విస్ఫోటజ్వరమును పోగొట్టును.

నిమ్బాదిక్వాథః

మూ. నిమ్బత్వఖ్ఖాదిరస్సారో గుడూచీశక్రిజోఽథవా
క్వాథోమాక్షికసంయుక్తో విస్ఫోటాదిజ్వరాపహః. ౨౦

తా:—వేపపట్ట, చండ్రిచేవ, తిప్పతీగ, కొడిశపాలగింజలు వీనికషాయమునందు తేనెనుచేర్చి సేవించినయెడల విస్ఫోటాది వ్యాధులయందు జనించుజ్వరములు నశించును.

భూనిమ్బాదిశ్చికిత్సాసారాత్

మూ. భూనిమ్బ వాసా కటుకా పటోలంఫలత్రికం చన్దననిమ్బసిద్ధః
విసర్ప దాహ జ్వర శోఫ కణ్డూ విస్ఫోట తృష్ణావమినుత్కషాయః.

తా:—నేలవేము, అడ్డసరము, కటుకరోహిణి, చేదుపొట్ల, త్రిఫలములు, చందనము, వేపపట్ట వీనికషాయము విసర్పము, తాపము, వాపు, దురద, విస్ఫోటము, దప్పి, వాంతి వీనిని పోగొట్టును.

పద్మకంఘృతమ్

మూ. పద్మకం మధుకం లోధ్రం నాగపుష్పస్య కేసరమ్
హరిద్రేద్వే విడఙ్గాని సూక్ష్మైలా తగరంతథా. ౨౨
కుష్ఠం లాక్షా పత్రికఞ్చ సిక్థకం తుత్థమేవచ
తోయేనాఽఽలోడ్యతత్సర్వం ఘృతప్రస్థం విపాచయేత్. ౨౩

నాడీషుగణ్డమాలాసు పరిభిన్నాసు విశేషతః
ఆస్తీకవిహితం ధన్యం పద్మకస్తుమహద్ఘృతమ్. ౧౫

తా:—పద్మకాష్ఠము, అతిమధురము, లొద్దుగపట్ట, నాగకేసరాలు, పసుపు, మానిపసుపు, విడంగములు, పిన్నయేలకులు, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, లక్క, ఆకుపత్రి, మైనము, మైలతుత్థము వీనిని సమభాగములుగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు గోఘృతమును, ఘృతమునకు నాలుగింతలు జలమును చేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి పైపూయుటను సేవించుటను ఉపయోగించినయెడల సర్పవిషము, కీటవిషము, ఎలుకవిషము, నాడీవ్రణములు, దుష్టవ్రణములు, విసర్పము, నానావిధవిస్ఫోటములు, లూతవ్రణములు, విషజంతువుల మూత్రముపడుటవలన గలిగినవ్రణములు, క్షతవ్రణములు, పగిలినగండమాలలు ఇవి నశించును. ఈమహాపద్మకఘృతము ఆస్తీకమహర్షిచే చెప్పబడినది.

## పఞ్చతిక్తకం ఘృతమ్

మూ. పటోల సప్తచ్ఛద నిమ్బవాసాఫలత్రికచ్ఛిన్నరుహావిపక్వమ్
తత్పఞ్చతిక్తం ఘృతమాశుహన్యాత్త్రిదోషవిస్ఫోటవిసర్పకణ్డూః. ౧౬

తా:—చేదుపొట్ల, ఏడాకులపొన్న, వేపపట్ట, అడ్డసరపాకు, త్రిఫలములు, తిప్పతీగ వీనిని కల్కముచేసి, కల్కమునకునాలుగింతలు ఘృతమును; ఘృతమునకు నాలుగింతలు జలమును చేర్చి ఘృతపక్వముగకాచి సేవించినయెడల సన్నిపాతవిస్ఫోటము, విసర్పము; దురద ఇవి నశించును.

## చన్దనాది లేపః

మూ. చన్దనం నాగపుష్పఞ్చ తణ్డులీయకవారిణా
శిరీషవల్కలం జాతీ లేపస్స్యాద్దాహనాశనః. ౧౭

తా:—చందనము; నాగకేసరాలు; దిరిశినపుపట్ట; జాజిఆకు వీనిని చిర్రియాకురసముతో నూరి శరీరమునకు లేపముచేసినయెడల విస్ఫోటాదులయందుకలుగు తాపము నశించును.

## విస్ఫోటేపథ్యాపథ్యమ్.

మూ. శోధితే లఙ్ఘితే వాన్తే జీర్ణశాలియవాదిభిః
ముద్గాఢకీమసూరాణాం రసైర్వావిశ్వసంయుతైః. ౧౮

తిక్తయూషసమాయుక్తై ర్భోజనం సంప్రయోజయేత్. ౩౦

తిలా న్మాషా న్కులిత్థాంశ్చ లవణామ్లకటూనిచ
విదాహి రూక్ష ముష్ణఞ్చ విస్ఫోటీ పరివర్జయేత్. ౩౧

తా:—రేచనముచేయించుట, లంఘనము, వమనకర్మ, పాతవియగు శాలిధాన్యము, యవలు మొదలగువానియన్నము, పెసలు, కందులు, చిరుశనగలు వీనియూషములు శుంఠి, చెంచలికూర, పేము ఇగుళ్ళు, చిత్తికూర, కాకరకాయలు, పొట్లకాయలు, పిల్లిగడ్డలు, పర్పాటకము! బటానాలఆకు; టంకార శాకము; (టెకారీ), విడంగములు; వేపఇగుళ్ళు; వేపపూత; మారేడుఇగుళ్ళు; మారేడుపూత; తిక్తరస ప్రధానద్రవ్యములచే చేయబడిన యూషములు వీనిని ఆహారాదులయం దుపయోగించుట విస్ఫోటవ్యాధి యందు హితకరములుగనుండును.

నువ్వులు; మినుములు; ఉలవలు; ఉప్పు; పులుసు; కారము; విదాహిపదార్థములు; రూక్ష పదార్థములు; ఉష్ణపదార్థములు వీనిని విస్ఫోటవ్యాధిగలరోగి వర్జించవలయును.

---

# స్నాయుకనిదానమ్

## పూర్వరూపమాహ

మూ. శాఖాసుకుపితోదోష శ్శోథంకృత్వావిసర్పవత్
భినత్తితత్ర తేతత్ర సోష్మాస్నాయుంవిశోష్యచ. ౧

కుర్యాత్తన్తునిభంజీవం వృత్తంశ్వేతద్యుతింబహిః
శనై శనైఃక్షతాద్యాతి ఛేదాత్కోపముపైతిసః. ౨

తత్పాతాచ్ఛోఫశాన్తిస్స్యా త్పునస్థానాన్తరేభవేత్
సస్నాయుకేతివిఖ్యాతః క్రియోక్తాతువిసర్పవత్. ౩

బాహ్వోర్వ్యదిప్రమాదేన జఙ్ఘయోస్త్రుట్యతిక్వచిత్
సఙ్కోచంఖఞ్జతాఞ్చైవ ఛిన్నతన్తుఃకరోత్యసౌ. ౪

(నారి) కుష్కించి తెల్లగను; గుండ్రిముగను; దారమువలెను ఉండు క్రిమి మెల్ల మెల్లగ గాయమునుండి వెడలుచుండును. అవ్యాధి తెగినయెడల వ్రణము ప్రకోపము నొందుచుండును. తెగక సంపూర్ణముగ బయలువెడలినయెడల నచ్చట వాపు శాంతించి వేరొకచోట మరల జనించుచుండును. ఇవ్యాధి స్నాయుకవ్రణమనబడును. విసర్పమునందు చెప్పబడిన చికిత్సల నన్నిటిని దీనియందును చేయదగును. ఈ వ్యాధి బాహువులయందును; పిక్కలయందును జనించి స్నాయువు తెగినయెడల ముడుచుకొనిపోవుటను కుంటితనమును కలిగించు.

వాతాదిభేదేనస్నాయుకలక్షణమాహ

మూ. వాతేనశ్యావరూక్ష స్సరుగథదహనా న్నీలపీత స్సదాహో
ఽథశ్వేత శ్శ్లేష్మణాస్యా త్పృథుగరిమయుతో ఽథద్విదోషోద్విలిఙ్గీ
రక్తేనాఽఽరక్తకాన్తి స్సమధికదహనో ఽథాఖిలై స్సర్వలిఙ్గో
రోగోఽసావష్టభేదం మునిభిరభిహిత స్నాయుక స్తన్తుకీటః ౫

తా:—ఈస్నాయుకవ్రణము వాతముచే జనించినపుడు శ్యావవర్ణము గలదిగను, రూక్షముగను, నొప్పితోగూడినదిగను; పిత్తముచేజనించినపుడు నీల పీత వర్ణములు గలదిగను; తాపయుక్తముగను; కఫముచేజనించినపుడు తెల్లగను మిక్కిలి పెద్దదిగను; భారముగను ఉండును. ద్విదోషములచే జనించినపుడు ద్విదోషలక్షణములు గలదిగను; రక్తముచేజనించినపుడు ఎఱ్ఱగను మిక్కిలి తాపముతో కూడినదిగను; సన్నిపాతముచే జనించినపుడు త్రిదోషలక్షణములు గలదిగను ఉండును. ఇట్లు స్నాయు కతంతుకీటకముచే జనించు ఈవ్యాధి యెనిమిదివిధములుగ నుండునని మునులువచించిరి.

స్నాయుకచికిత్సా

మూ. స్నేహస్వేదపరిలేపాది కర్మకుర్యాద్యథామలమ్
అహింస్రామూలగోమూత్రి కల్కాల్లేపస్తువాతజే ౬
పఞ్చవల్కలకల్కేన హితోలేపోఽత్రపిత్తజే
శ్లేష్మజేస్నాయుకే లేపః ప్రశస్తఃకాఞ్చనారజః ౭

తా:—ఈ స్నాయుకవ్రణమునందు దోషానుగుణముగ స్నేహస్వేదములు; లేపములు వీనిని చేయవలయును. వాతజస్నాయుకమునందు కంటకపాలీ వృక్షముయొక్కవేరును గోమూత్రిముచేనూరి లేపముచేయవలయును. పిత్తజస్నాయుకమునందు మఱ్ఱి; రావి; అత్తి; జువ్వి; గంగరావి అనువీనిపట్టల కల్కమును లేపముచేయవలయును. శ్లేష్మజస్నాయుకమునందు దేవకాంచనపుపట్టకల్కమును లేపము చేయవలయును.

మూ. తద్వాభ్యాంద్వన్ద్వజేలేప స్సర్వై స్సర్వజేహితః

సన్ని పాతస్నాయుకమునందు త్రికోషములకు ప్రత్యేకముగ జెప్పబడిన లేపములను, రక్తజస్నాయుకమునందు మత్తిపట్ట, రావిపట్ట వీనికల్కముయొక్క లేపమును ఉపయోగించవలయును, మరియు విసర్పవ్యాధియందు చేయు చికిత్సలనన్నిటిని స్నాయుకవ్రణమునందును చేయుట హితకరముగనుండును.

బబ్బూలబీజాది లేపః

మూ. బబ్బూలబీజం గోమూత్రపిష్టం హన్తి ప్రలేపనాత్
స్నాయుకాని సమస్తాని సశోథాని సరుజ్జిచ. ౯

తా:—తుమ్మగింజలను గోమూత్రముతో నూరి లేపము చేసినయెడల వాపు, బాధ వీనితో కూడియుండు సమస్త స్నాయుక వ్రణములు నశించును.

శిగ్రుమూలాది లేపః

మూ. శిగ్రుమూలదలైః పిష్టైః కాఞ్జికేనస సైన్ధవైః
లేపస్స్నాయుకరోగాణాం శమనః పరమస్స్మృతః. ౧౦

తా:—మునగ వేరు, మునగ ఆకు, సైంధవలవణము వీనిని కాంజికముతో నూరి పట్టువేసినయెడల స్నాయుకవ్రణములన్నియు నశించును.

సుధాది లేపః

మూ. సుధయా సహలోణారం జలేనాఽఽలోడ్య లేపయేత్
అనేనతు ప్రయోగేణ త్రిదినా దేవనశ్యతి. ౧౧

తా:—సున్నము, లోణారము ఈ రెంటిని నీటిలో కలిపి పూసినయెడల మూడుపూటలలో స్నాయుకవ్రణములు నశించును.

పాతాలగరుడీమూలయోగః

మూ. పాతాలగరుడీమూలం పిబేత్స్నాయుకనాశనమ్
తిలపిణ్యాకలేపోవా హ్యారనాలేనపేషితః. ౧౨

అశ్వగన్ధలేపః

మూ. తక్రేణవాఽథ తైలేన హ్యశ్వగన్ధాంప్రలేపయేత్
శ్వేతవిష్ణుకాన్త్రయా వా శిగ్రుమూలేనవాపునః. ౧౩

తా:—పెన్నేరుగడ్డ, తెల్లనివిష్ణుకాన్త, మునగవేరు వీనిలోదేనినైనను నువ్వులనూనెతో గాని మజ్జిగతో గాని నూరి లేపముచేసినయెడల స్నాయుకవ్రణము నశించును.

కాఞ్చనీలేపః

మూ: పుంమూత్రైః కాఞ్చనీంపిష్ట్వా లేపస్స్నాయుకజిద్భవేత్
వార్తాకమూలంపుంమూత్రైః పత్రైర్వాఽశ్వత్థజైశ్చవా
సుతప్తైర్బన్ధయేచ్ఛీఘ్రంశమయేః త్స్నాయుకంగదమ్. ౧౪

తా:—దేవకాంచనపుపట్టును గాని. వంగవేరును గాని నరమూత్రముతో నూరి పట్టువేసినను, రావియాకులనువాడ్చి కట్టుకట్టినను స్నాయుకవ్రణము నశించును.

రామఠాదియోగః

మూ. రామఠం టఙ్కణం క్షారం ప్రత్యేకంశాణసమ్మితమ్
చూర్ణయిత్వాసప్తదినం ఖాదే త్సన్ధ్యాద్వయేనరః
అనేనయోగరాజేన స్నాయుకోనశ్యతిధ్రువమ్. ౧౫

తా:—పొంగించినయింగువ, పొంగించిన వెలిగారము, యవక్షారము వీనిని ప్రత్యేకము శాణము వంతునగ్రహించిచూర్ణించి ప్రాతస్సాయంకాలములయందు యేడుదినములు సేవించినయెడల స్నాయుకవ్రణమునశించును.

అతివిషాద్యంచూర్ణమ్

మూ. అతివిషముస్తకభార్గీ విశ్వౌషధపిప్పలీ విభీతానామ్
చూర్ణంతన్తుక్రిమిఘ్నం పుంసాముష్ణేనవారిణాపీతమ్. ౧౬

తా:—అతివస, తుంగముస్తలు, భారంగి, శుంఠి, పిప్పళ్ళు, తానికాయవలుపు వీనిచూర్ణమును ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల స్నాయుకవ్రణమును కలిగించుతంతుక్రిములు నశించును.

కుష్ఠాదికల్కః

తుకీటములు నశించును.

గోఘృతాదిపానమ్

మూ. గవ్యం సర్పి స్త్ర్యహం పీత్వా నిర్గుణ్డీస్వరసం త్ర్యహమ్
పీత్వా స్నాయుకమత్యుగ్రం హన్త్యవశ్యం న సంశయః. ౧౮

తా:—ఆవునేతినిగాని వావిలాకురసమునుగాని మూడుదినములు పానముచేసినయెడల తీవ్రమైన స్నాయుకవ్రణము నిస్సంశయముగ నశించును.

సుషవీమూలాదియోగః

మూ. మూలంసుషవ్యా హిమవారిపిష్టం పానాద్దినాన్తేతు గదంప్రచణ్డమ్
శాన్తింనయే త్సవ్రణమాశుపుంసాంగన్ధర్వగన్ధశ్చ ఘృతేన పీతః. ౧౯

తా:—కాకరవేరును చల్లనీటితోనూరి కల్కముచేసి సాయంకాలమున సేవించినను, పెన్నేరుగడ్డచూర్ణమును నేతితోకలిపి ప్రాతస్సాయంకాలములందు సేవించినను స్నాయుకవ్రణము నశించును.

మూ. పారావతపురీషస్య మధునాకల్కితస్యచ
గిలితా గుటికా హన్తి స్నాయుకామనుద్ధృతమ్. ౨౦

తా:—పావురపుమలమును తేనెతోనూరి గుటికలుచేసి సేవించినయెడల భయంకరమగు స్నాయుకవ్రణము నశించును.

నిమ్బాదిః.

మూ. నిమ్బశమ్యాకజాత్యర్క సప్తపర్ణాశ్వమారకాః
క్రిమిఘ్నామూత్రసంయుక్తా స్సేకలేపనధావనైః. ౨౧

తా:—వేపపట్ట, రేలఇగుర్లు, జాజిఆకు, జిల్లేడువేరు, ఏడాకులపొన్నపట్ట, గన్నేరువేర్లు వీనిని గోమూత్రముతోనూరి లేపముచేసినను, వీనిని గోమూత్రమునందుచేర్చి కషాయముకాచి క్షాళనముచేసినను, తడుపుచుండినను స్నాయుకవ్రణము నశించును.

వృన్తాకయోగః.

మూ. వృన్తాకంభరితంభాణ్డే కృత్వాదధ్నాసహోపరి

కట్టుకట్టినయెడల స్నాయుకము వెలుపలికివచ్చి పడిపోవును. ఇట్లు యేడుదినములు కట్టుకట్టుచుండవలయును.

శణబీజాదియోగః

మూ. శణబీజచూర్ణంభాగమేకం గోధూమపిష్టంభాగమేకం
ద్వయమేకీకృత్యఘృతేనపక్తవ్యం గుడేనభక్షయేత్,
ఏవంత్రిదినంకార్యం స్నాయుకోనశ్యతి. ౧౩

తా:—జనపగింజలచూర్ణము ఒకభాగము, గోధుమపిండి ఒకభాగము ఈ రెంటిని బాగుగ కలిపి ముద్దచేసి మర్దించి చక్రికలుచేసి నేతిలోకాల్చి ఆచక్రికలను బెల్లముతోకలిపి భక్షించినయెడల స్నాయుకవ్రణమునశించును. ఇటుల మూడుదినములు చేయవలయును.

---

# మసూరికా నిదానమాహ.

మూ. కట్వామ్లలవణక్షార విరుద్ధాధ్యశనాశనైః
దుష్టనిష్పావశాకాద్యైః ప్రదుష్టైఃపవనోదకైః
క్రూరగ్రహేక్షణాద్వాఽపి దేహేదోషాస్సముద్ధతాః. ౧
జనయన్తి శరీరేస్మిన్దుష్టరక్తేన సఙ్గతాః
మసూరాకృతిసంస్థానాః పిటకాస్స్యుర్మసూరికాః. ౨

తా:—కటురసము, అమ్లరసము. లవణరసము, క్షారము ఇవి అధికముగగల పదార్థములను భుజించుట, భుజించిన ఆహారము జీర్ణముకాకమును పే మరలభుజించుట, పరస్పరవిరుద్ధాహారములను భుజించుట, చెడినఅనుములు చెడినకూరలు మొదలగువానిని భుజించుట, విషాదులచే దుష్టమైనగాలిని పీల్చుట, చెడిననీరును త్రాగుట, దేశమునకు శన్యంగారకాదిక్రూరగ్రహేక్షణము కలుగుట ఈకారణములచే శరీరమునందలి దోషములుప్రకోపించి దుష్టమైన రక్తముతోగూడి చిరుశనగలవంటి బొబ్బలను కలిగించును. దీనిని మసూరికయని వచించెదరు.

మసూరికాపూర్వరూపమాహా

ట్టినటుల బాధ, అరుచి; భ్రమ, చర్మముపై వాపు, వర్ణముమారుట; నేత్రములెఱ్ఱబడుట అను నీలక్షణములు కలుగును.

వాతజ మసూరికామాహ

మూ. స్ఫోటాః కృష్ణారుణా రూక్షా స్తీవ్రవేదనయాఽన్వితాః
కఠినా శ్చిరపాకాశ్చ భవన్త్యనిలసమ్భవాః. ౪
సన్ధ్యస్థిపర్వణాంభేదః కాసకమ్పారతిభ్రమాః
శోషస్తాల్వోష్ఠజిహ్వానాం తృష్ణాచారుచిసంయుతా. ౫

తా:—వాతజమసూరికావ్యాధియందు బొబ్బలు శ్యామారుణవర్ణములుగలవిగను, రూక్షములుగను, తీవ్రమైన వేదనగలవిగను, కఠినములుగను, చిరకాలమునకు పాకమునొందునవిగనుఉండును. మఱియు, కీళ్ళు, యెముకలు, గణుపులు వీనియందు పగులగొట్టినటులబాధ, కాస, వణకు, దేనియందును ఇచ్ఛలేకుండుట, భ్రమ, దవుడలు పెదవులు నాలుక ఇవి యెండినటులుండుట, దప్పి, అరుచి అను నీలక్షణములుకూడకలుగును.

పిత్తజరక్తజమసూరికే ఆహ

మూ. రక్తాః పీతా స్సితా స్స్ఫోటాస్సదాహా స్తీవ్రవేదనాః
మృదవోఽచిరపాకాశ్చ పిత్తకోపసముద్భవాః. ౬
విడ్భేదశ్చాఙ్గమర్దశ్చ దాహ స్తృష్ణాఽరుచిస్తథా
ముఖపాకోఽక్షిరాగశ్చ జ్వరస్తీవ్రస్సుదారుణః ౭
రక్తజాయాం భవన్త్యేతే వికారాః పిత్తలక్షణాః. ౮

తా:—పిత్తజమసూరికయందు బొబ్బలు యెఱ్ఱగ, పచ్చగ, నల్లగనుండునవిగను, మంటతో కూడినవిగను, మృదువుగను, శీఘ్రముగ పక్వమునొందునవిగనుఉండును. మఱియు మలముభేదించినటుల వెడలుట, ఒడలునొప్పులు, తాపము, దప్పి, అరుచి, నోరుపుండగుట, నేత్రములెఱ్ఱనగుట, జ్వరము తీవ్రముగను భయంకరముగనుఉండుట అనునీలక్షణములుకూడకలుగును.

రక్తజమసూరికయందును పిత్తజమసూరికా లక్షణములే కలిగియుండును.

కఫజమసూరికామాహ

మసూరికాఃకఫోత్థాశ్చ చిరపాకాఃపరికీర్తితాః. ౧౦

తా:—కఫజమసూరికయందు కఫము నోటవెడలుచుండుట, శరీరము తడిగుడ్డచే కప్పినట్లు మొద్దుగనుండుట, ఓకరింత, అరుచి, నిదుర; కునికిపాటు, సోమరితనము, బొబ్బలు తెల్లగను, నునుపుగను, మిక్కిలి పెద్దవిగను, స్వల్పమైన వేదనగలవిగను, చిరకాలమునకు పక్వములగునవిగను ఉండుట అనునీ లక్షణములు కలుగును.

సన్నిపాతమసూరికామాహ

మూ. నీలాశ్చిపిటవిస్తీర్ణా మధ్యేనిమ్నామహారుజాః
పరిభూతాశ్చిరపాకాశ్చ పూతిస్రావా స్త్రిదోషజాః. ౧౧

తా:—సన్నిపాతజమసూరికయందు బొబ్బలు నల్లగను, అటుకులవలె విస్తీర్ణముగలవిగను, నడుమపల్లముగలవిగను, తీవ్రమైన వేదనగలవిగను. అనేకములుగ జనించునవిగను, చిరకాలమునకు పాకమునొందునవిగను, దుర్గంధముతోకూడిన స్రావముకలవిగను ఉండును.

చర్మపిటికామసూరికామాహ

మూ. కణ్ఠరోధోఽరుచి స్తన్ద్రా ప్రలాపారతిసంయుతాః
దుశ్చికిత్స్యాస్సముద్దిష్టాః పిటికాశ్చర్మసంజ్ఞితాః. ౧౨

తా:—చర్మపిటికలను మసూరికయందు కంఠము అడ్డగింపబడుట, అరుచి, శరీరము స్తంభించియుండుట, అసంబద్ధముగమాటలాడుట, దేనియందును ఇచ్ఛలేకుండుట అనులక్షణములుకలుగును. ఇయ్యది అసాధ్యముగనుండును. ఈ బొబ్బలకు చర్మదళములనియు నామాంతరముగలదు.

రోమాన్తికామసూరికామాహ

మూ. రోమకూపోన్నతిసమా రాగిణ్యః కఫపిత్తజాః
కాసారోచకసంయుక్తా రోమాన్త్యోజ్వరపూర్వకాః. ౧౩

తా:—రోమాంతికమసూరికయందు బొబ్బలు రోమకూపములకు సమమైనఎత్తుకలవిగను, ఎఱ్ఱగనుండును. ఈ వ్యాధికఫపిత్తములవలనజనించును. మఱియునీవ్యాధియందు దగ్గు, అరుచిఇవికలుగును. ఈవ్యాధిజనించుటకు పూర్వము జ్వరముకలిగి వ్యాధిజనించినపిమ్మట జ్వరమునశించును.

త్వగ్గతా(రసజా)మసూరికా

నపుడు నీరును స్రవించుచుండును.

రక్తజామసూరికా

మూ. రక్తస్థా లోహితాకారా శ్శీఘ్రపాకాస్తనుత్వచః
సాధ్యా నాత్యర్థదుష్టాశ్చ భిన్నారక్తంస్రవన్తిచ. ౧౫

తా:—రక్తగతమసూరికయందు బొబ్బలుఎఱ్ఱగను, శీఘ్రముగ పక్వమగునవిగను, పలుచని చర్మముగలవిగను, కొంచెముగ దుష్టములైనవిగను, పగిలినపుడు రక్తమునుస్రవించునవిగను సాధ్యములుగను నుండును.

మాంసస్థామసూరికా

మూ. మాంసస్థాః కఠినా స్స్నిగ్ధా శ్చిరపాకా ఘనత్వచః
గాత్రశూల తృషా కణ్డూ జ్వరారతిసమన్వితాః. ౧౬

తా:—మాంసగతమసూరికయందు బొబ్బలుకఠినములుగను, స్నిగ్ధములుగను, చిరకాలమునకు పక్వమునొందునవిగను, మందమైనచర్మముకలవిగను, ఒడలునొప్పులు, దప్పి, దురద, జ్వరము, అరతి వీనితోకూడినవిగనుఉండును.

మేదోగతామసూరికా

మూ. మేదోజా మణ్డలాకారా మృదవః కిఞ్చిదున్నతాః
ఘోరజ్వరపరీతాశ్చ స్థూలా స్స్నిగ్ధా స్సవేదనాః
సమ్మోహారతిసన్తాపాః కశ్చిదాభ్యోవినిస్తరేత్. ౧౭

తా:—మేదోగతమసూరికయందు బొబ్బలు మండలాకారముగను, మృదువుగను, కొంచెము ఉన్నతముగను, తీవ్రమైనజ్వరముతోకూడినవిగను స్థూలముగను, నునుపుగను, వేదన, మోహము, అరతి, తాపము వీనితోకూడినవిగనుఉండును. ఈవ్యాధి కష్టసాధ్యముగనుండును. గనుక ఒకానొక డేజీవించును.

అస్థిమజ్జగతమసూరికయోర్లక్షణమ్.

మూ. క్షుద్రాశ్రి గాత్రసమా రూక్షా శ్చిపిటాః కిఞ్చిదున్నతాః
మజ్జోత్థాభృశసమ్మోహ వేదనారతిసంయుతాః. ౧౮

గలవిగను, రూక్షములుగను, అటుకులవలె వణిగి కొంచెము ఎత్తుగనుండునవిగను, మూర్ఛ, వేదన, అరతి ఈ లక్షణములతోకూడినవిగను, మర్మస్థానములను భేదించునవిగను, తుమ్మెదలు కొయ్యలకు రంధ్రము లనుకలిగించునటుల ఎముకలలో రంధ్రములను కలిగించునవిగను, శీఘ్రముగ ప్రాణములను హరించునవిగను ఉండును. మజ్జకు ఆధారమైన అస్థినికూడనిందుకలిపి చెప్పినందున అస్థిగతమసూరికలుసైతము పై లక్షణ ములనే కలిగియుండునునని ఎరుంగవలెను.

## శుక్రగతామసూరికా

**మూ.** పక్వాభాఃపిటికాస్స్నిగ్ధా స్సూక్ష్మాశ్చాత్యర్థవేదనాః
స్తైమిత్యారతి సమ్మోహ దాహోన్మాదసమన్వితాః. ౨౦
శుక్రజాయాం మసూర్యాన్తు లక్షణాని భవన్తిహి
నిర్దిష్టం కేవలంచిహ్నం దృశ్యతే నతు జీవితమ్
దోషమిశ్రాశ్చసప్తైతా ద్రష్టవ్యా దోషలక్షణైః. ౨౧

**తా:**—శుక్రగతమసూరికయందు బొబ్బలుపక్వమైనవిగను, నునుపుగను, సూక్ష్మములుగను, మిక్కిలివేదన, స్తైమిత్యము, అరతి, మూర్ఛ, తాపము, ఉన్మాదము ఈ లక్షణములతోకూడినవిగను ఉండును. అని లక్షణములుమాత్రము ఇందుచెప్పబడినవిగాని ఈవ్యాధిచే పీడింపబడినమనుజుడు జీవిం చుటదుర్లభము. వాతాదిదోష సంబంధములేకనే రసాదిధాతువులు దుష్టంబులగుటలేదు కావున ధాతుగత మసూరికలన్నిటియందును వాతాదిదోషలక్షణములను బాగుగ నెఱుంగవలయును. అనగా ఏదోషప్రకో పముచేత యేధాతువుదుష్టమై మసూరికజనించినదో దానిని ముఖ్యముగ నెఱింగి చికిత్సచేయవలయునని భావము.

## మసూరికాసాధ్యాసాధ్యత్వమాహ

**మూ.** త్వగ్గతారక్తజాశ్చైవ పిత్తజాశ్లేష్మజాస్తథా
శ్లేష్మపిత్తకృతాశ్చైవ సుఖసాధ్యామసూరికాః
ఏతా వినాఽపిక్రియయా ప్రశామ్యన్తి శరీరిణామ్. ౨౨

**తా:**—రసధాతువునందును, రక్తధాతువునందును జనించిన మసూరికయు, పిత్తజమసూరిక యు, కఫజమసూరికయు, శ్లేష్మపిత్తములవలనజనించిన మసూరికయును సుఖసాధ్యములుగనుండును. మఱియు నివ్యాధి ఏవిధమైన చికిత్సలనుచేయకున్నను తమంతటతామే శమించిపోవును.

నసిధ్యన్తియతస్తస్మా త్తాస్తు యత్నాదుపాచరేత్. ౧౪

తా:—వాతజమసూరికయు, వాతపిత్తజమసూరికయు, శ్లేష్మవాతజమసూరికయు కృచ్ఛ్రసాధ్యములుగనుండునుగనుక ప్రయత్నపూర్వకముగ చికిత్సించవలయును. మఱియు నిట్టిదోష సంసర్గజన్యములగు మసూరికలన్నియు తగిన చికిత్సలను చేయనిచో కుదురనేరవు గనుక కడుజాగరూకతతో చికిత్స చేయవలయును.

మూ. అసాధ్యాస్సన్నిపాతోత్థా స్తాసాంవక్ష్యామిలక్షణమ్
ప్రవాలసదృశాఃకాశ్చి త్కాశ్చిజ్జమ్బూఫలోపమాః. ౧౫

లోహజాలనిభాఃకాశ్చి దతసీఫలసన్నిభాః
ఆసాం బహువిధావర్ణా జాయన్తేదోషభేదతః. ౧౬

తా:—సన్నిపాతమువలన జనించిన మసూరికలు కొన్ని పగడములవలెను, కొన్ని నేరేడుపండ్లవలెను, కొన్ని యినుపగుండ్లవలెను, కొన్ని నల్లఅవిశెగింజలవలెను త్రిదోషజన్యములగుటచే తత్తద్దోషాల్బణము ననుసరించి నానావర్ణములుగలవిగను ఉండును. ఇయ్యవి అసాధ్యములుగనుండును.

మూ. కాసో హిక్కా ప్రమోహశ్చ జ్వరస్తీవ్ర సుదారుణః
ప్రలాప శ్చారతి ర్మూర్ఛా తృష్ణా దాహోఽతిఘూర్ణతా. ౧౭

ముఖేనప్రస్రవేద్రక్తం తథా ఘ్రాణేన చక్షుషా
కణ్ఠే ఘుర్ఘురకంకృత్వా శ్వసిత్యత్యర్థదారుణమ్. ౧౮

మసూరికాభిభూతస్య యస్యైతాని భిషగ్వరః
లక్షణానీహదృశ్యన్తే నదద్యాత్తత్రభేషజమ్. ౧౯

తా:—దగ్గు, ఎక్కిళ్ళు; ఇంద్రియజ్ఞానము నశించుట, తీవ్రమైనజ్వరము, ప్రలాపము, అరతి, మూర్ఛ, దప్పి, తాపము, అధికముగ పొరలాడుట, నోరు ముక్కు నేత్రములు వీనినుండి రక్తముస్రవించుట, కంఠమునందు గురగురయను శబ్దముగలుగుట, మిక్కిలిభయంకరముగ శ్వాసము విడుచుచుండుట, ఈలక్షణములు మసూరికావ్యాధియందు జనించెనేని చికిత్సచేయరాదు.

పీడింపబడి మృతినొందును.

**మూ.** మసూరికాన్తే శోథస్స్యా త్కూర్పరేమణిబన్ధకే
తథాంసఫలకేవాఽపి దుశ్చికిత్స్యస్సుదారుణః. ౩౦

తా:—మసూరికారోగము జనించినపిమ్మట- మోచేయి, మణికట్టు; భుజ శిరస్సులు వీని యందు అధికమైన వాపు జనించెనేని అసాధ్యముగనుండును.

మసూరికాచికిత్సామాహ

**మూ.** మసూరికాయాం కుష్ఠోక్తా లేపనాదిక్రియాహితా
పిత్తశ్లేష్మవిసర్పోక్తా క్రియావాఽత్రప్రశస్యతే. ౩౧

తా:—మసూరికావ్యాధియందు కుష్ఠమునందు జెప్పబడిన లేపనాది చికిత్సలును, పిత్త శ్లేష్మ విసర్పములందు చెప్పబడిన చికిత్సలును హితకరముగ నుండును.

**మూ.** సర్వాసాంవమనంపూర్వం పటోలారిష్టవాసకైః
కషాయశ్చ వచా వత్స యష్ట్యాహ్వా ఫలకల్కితైః
సక్షౌద్రంపాయయేద్బ్రాహ్మీ రసం వా హిలమోచకమ్. ౩౩

వాన్తస్యరేచనందేయం శమనన్త్వబలే నరే
ఉభాభ్యాంహృతదోషస్య విశుష్యన్తిమసూరికాః ౩౪

తా:—మసూరికావ్యాధులన్నిటియందును మొదట చేదుపొట్ల, వేపపట్ట, అడ్డసరపాకు వీని కషాయమునందు వస, కొడిశపాలగింజలు, అతిమధురము, మంగకాయ వీనిచూర్ణమును కలిపిగాని, బ్రాహ్మీస్వరసము లేక చిలుకకూర స్వరసము వీనియందు తేనెను కలిపిగాని త్రాగించి వమనము చేయించవలయును. అట్లు వమనము చేయించినపిమ్మట రోగి బలవంతుడుగనుండెనేని రేచనౌషధములను, రోగి దుర్బలుడుగ నుండెనేని శమనౌషధములను నొసంగవలయును. ఇటుల, ఊర్ధ్వాధశ్శోధనములను చేయుట వలన మసూరికలు శుష్కించిపోవును.

వేణుత్వగాదిధూపని

... ధూపమనం ప్రయోజయేత

అదావయంప్రయోక్తవ్యో నశ్యన్తి సమ్మసూరికాః

నగృహ్ణాన్తివిమంకేచి ద్యథాలాభం శ్రుతేరిహ. ౩౬

తా:—మసూరికలుజనించినవెంటనే వెరురుపైచెక్క, తులసి, లక్క, పత్తిగింజలు, చిరుశనగలు, గోధుమపిండి, వత్సనాభి, నెయ్యి, వస, నల్లారిఆకు, పొద్దుపాడుపుచెట్టు వీనిని యథాలాభముగగ్రహించి ధూపమునైచినచో మసూరికలు నశింమను. ఈయోగమునందు యథాలాభముగ గ్రహించమనిచెప్పియుండుటవలన కొందరు వత్సనాభినిమాత్రము గ్రహించుటలేదు.

## శ్వేతచన్దనాదిః

మూ. శ్వేతచన్దన కల్కాఢ్యం హిలమోచాభవంద్రవమ్

పిబేన్మసూరికారమ్భే నైమ్బంవా కేవలం రసమ్. ౩౭

తా:—మసూరికారోగారంభమున చిలుకకూరస్వరసమునందు శ్వేతచందనకల్కమునుచేర్చిగాని, కేవలము వేపాకురసమునుగాని పానముచేయుట హితకరముగనుండును.

## గుడూచ్యాదిః

మూ. గుడూచీ మధుకం ద్రాక్షా మోరటం దాడిమైస్సహ

పాకకాలేప్రదాతవ్యం భేషజం గుడసంయుతమ్

తేన కుప్యతి నో వాయుః పాకంయాన్తిమసూరికాః. ౩౮

తా:—మసూరికావ్యాధి పక్వమునొందునపుడు తిప్పతీగ, అతిమధురము, ద్రాక్ష: ఊడుగవేరు, దానిమ్మబెరడు వీనికషాయమునందు బెల్లమునుకలపి పానముచేయించినయెడల వాతమునకుప్రకోపముకలుగక మసూరికలు పక్వములగును.

## బృహత్పటోలాదిక్వాథః

మూ. పటోలం సారివా ముస్తం పాఠా కటుకరోహిణీ

ఖదిరః పిచుమన్దశ్చ బలా ధాత్రీ వికఙ్కతః

ఏషాంకషాయపానన్తు హన్తి వాతమసూరికామ్ ౩౯

తా:— వేపపట్ట, సుగంధిపాల, తుంగముస్తలు, విషబొది, కటుకరోహిణి, చండ్రి, వేప

మూ. ద్వే పఞ్చమూలే రాస్నాచ ధాత్ర్యుశీరం దురాలభా
సామృతం ధాన్యకం ముస్తం జయే ద్వాతమసూరికామ్. ౪౦

తా:—దశమూలములు, రాస్న, ఉసిరికవరుగు, వట్టివేళ్లు, దురదగొండివేరు, తిప్పతీగ, ధనియాలు, తుంగముస్తలు వీనికషాయము వాతజమసూరికను పోగొట్టును.

న్యగ్రోధాది లేపః

మూ. న్యగ్రోధ ప్లక్ష మఞ్జిష్ఠా శిరీషోదుమ్బరత్వచామ్
ససర్పిష్కం మసూర్యాన్తు వాతజాయాం ప్రలేపనమ్. ౪౧

తా:—మఱ్ఱిపట్ట, జువ్విపట్ట, మంజిష్ఠ, దిరిశనపుపట్ట, అత్తిపట్ట వీనిచూర్ణమును నేతితోకలపి లేపముచేసినయెడల వాతజమసూరికనశించును.

పిత్తజాయాం మసూరికాయాంక్రియా

మూ. శోధనం పిత్తజాయాం నకార్యంవై ద్యేన జానతా
తత్రాదౌతర్పణం కార్యంలాజచూర్ణైస్సశర్కరైః. ౪౨

తా:—పిత్తజమసూరికయందు మెఱుఁగట విజ్ఞుఁడగు వైద్యుడు శోధనచికిత్సనుచేయక పేలపిండిలో చక్కెరనుకలపి ఒసంగవలయును, దీనిఁ గేలాజతర్పణ మనియెదరు.

నిమ్బాదిక్వాథః

మూ. ఆదావేవమసూర్యాన్తు పిత్తజాయాంప్రయోజయేత్
నిమ్బాదిక్వథితంతేన ప్రశామ్యతిమసూరికా. ౪౩
నిమ్బఃపర్పటకంపాఠా పటోలంచన్దనద్వయమ్
వాసా దురాలభా ధాత్రీ సేవ్యంకటుకరోహిణీ. ౪౪
ఏతేషాంక్వథితంశీతం సితయామధురీకృతమ్
మసూరికాంపిత్తకృతాం హన్తి రక్తోత్థ రామపి

... ఊశిరికవరుగు, వట్టివేరు, కటుక
రోహిణి అనువీనిని సమభాగములుగగ్రహించి కషాయముకాచి చల్లార్చి అందుచక్కెరనుకలిపి త్రాగించవలయును. ఈకషాయము పిత్తజమసూరికను, జ్వరము విసర్పము మొదలగు ఉపద్రవములతోకూడిన సన్నిపాతజ మసూరికను పోగొట్టును.

దాడిమాదిః

మూ. దాడిమాకాశ్మర్యఖర్జూర పటోలారిష్టవాసకైః
లాజామలక ముస్తైశ్చ క్వథితంశర్కరాన్వితమ్
మసూరికాం పిత్తకృతాం రక్తజాఞ్చవినాశయేత్. ౮౬

తా:—దానిమ్మ, పెద్దగుమ్ముడు, ఖర్జూరపుపండ్లు, చేదుపొట్ల, వేపపట్ట, అడ్డసరము, పేలాలు ఉశిరికవరుగు, దురదగొండివేళ్ళు వీనిని సమభాగములుగగ్రహించి కషాయముకాచి వడియగట్టి చల్లారిన పిమ్మట చక్కెరనుచేర్చి పానము చేసినయెడల పిత్తజమసూరిక రక్తజమసూరిక ఇవి నశించును.

పఞ్చమూలాదిక్వాథః

మూ. బృహతఃపఞ్చమూలస్య వృషపత్రియుతస్యచ
కషాయశ్శమయేత్పీతః కఫోత్థాంతుమసూరికామ్. ౮౭

తా:—మారేడు, తక్కిలి, దుండిలము, పెద్దగుమ్మడు, పాటల వీని మూలములు, అడ్డసరపాకు వీనికషాయము కఫజమసూరికను పోగొట్టును.

వృషపత్రిరసః కఫజమసూరికాయామ్

మూ. వృషపత్రిరసందద్యా త్పానార్థంమధుసంయుతమ్
కఫజాయాంమసూర్యాన్తు కఠినాయాంవిశేషతః. ౮౮

తా:—కఠినముగనుండు కఫజమసూరికలయందు అడ్డసరపాకురసమును తేనెతోకలిపి పానము చేయించవలయును.

ఖదిరాదిలేపః

మూ. ఖదిరారిష్టపత్రైశ్చ శిరీషోదుమ్బరత్వచామ్
కుర్యాల్లేపం కఫోత్థాయాంమసూర్యాంభిషగుత్తమః. ౮౯

మూ. దురాలభా పర్పటకం పటోలం కటురోహిణి
పిబే న్మసూర్యామే తేషాం క్వాథం పిత్త కఫాత్మని. ౫౦

తా:—గురదగొండివేళ్ళు, పర్పాటకము, చేదుపొట్ల, కటుకరోహిణి అను వీని కషాయమును పానముచేసినయెడల పిత్తకఫములచేజనించిన మసూరికా వ్యాధి నశించును.

గుడూచ్యాదిః

మూ. గుడూచీ పర్పటానన్తాకటుకా క్వథితంపిబేత్
వాతపిత్త మసూర్యాంతు ఘోరోపద్రవభాజిచ. ౫౧

తా:—తిప్పతీగ, పర్పాటకము, పెద్దసుగంధిపాలవేరు, కటుకరోహిణి వీనికషాయమును పానముచేసినయెడల భయంకరములగు ఉపద్రవములతోకూడిన వాతపిత్తమసూరికనశించును.

నాగరాదిః

మూ. నాగర ముస్త గుడూచీధాన్యక భార్జీవృషైఃకృతఃక్వాథః
వాతశ్లేష్మమసూరీం దూరీకురుతేఽనుపానతస్సత్యమ్. ౫౨

తా:—శుంఠి, తుంగగడ్డలు, తిప్పతీగ, ధనియాలు, భారంగి, అడ్డసరము వీనికషాయమును పానముచేసినయెడల వాతశ్లేష్మమసూరికా వ్యాధినశించును.

కాఞ్చనారాదిక్వాథః

మూ. కాఞ్చనారత్వచఃక్వాథ స్తార్క్ష్యచూర్ణావచూర్ణితః
నిర్గత్యాన్తఃప్రవిష్టాంతు మసూరీంబాహ్యతోనయేత్. ౫౩

తా:—దేవకాంచనపుపట్టకషాయమునందు స్వర్ణమాక్షికభస్మమునుకలపి పానముచేసినయెడల లోపలికి అణగిపోయిన మసూరికను పైకి తేలివచ్చునటుల చేయును.

పటోలాదిః